# తెలుగులో సాంకేతిక శాస్త్ర వాఙ్మయం

హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి
పి.హెచ్.డి. పట్టంకోసం
సమర్పించిన పరిశోధనా సిద్ధాంత వ్యాసం


*పరిశోధన*

గుంటూరు మస్తాన్‌రావు

*పర్యవేక్షణ*

ఆచార్య రవ్వా శ్రీహరి



తెలుగు శాఖ

హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం

హైదరాబాదు **- 500 046**

జూన్ **1996**

# TELUGULO SANKETIKA SASTRA VANGMAYAM

A thesis submitted to the University of Hyderabad
in partial fulfilment of the requirments for the Award of the Degree of
**DOCTOR OF PHILOSOPHY**
in Telugu

By
**GUNTURU MASTHAN RAO**

Supervisor
**Prof. RAVVA SRIHARI**

**DEPARTMENT OF TELUGU**
**SCHOOL OF HUMANITIES**
**UNIVERSITY OF HYDERABAD**
**HYDERABAD - 500 046**
**JUNE, 1996**

**DEPARTMENT OF TELUGU**
**SCHOOL OF HUMANITIES**
**UNIVERSITY OF HYDERABAD**
**HYDERABAD - 500 046**

Date:

This is to certify that I, **G. Masthan Rao** have carried out the research embodied in the present thesis for the full period prescribed under Ph.D orinances of the University. The title of my Ph.D programme is **"TELUGULO SANKETIKA SASTRA VANGMAYAM"**.

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of research degree of any University.

**(G.MASTHAN RAO)**
**Enrollment No: OH5061**

29/6
**Signature of the Supervisor**

29/6
**Head of the Department.**
Dr R. SRIHARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134

**Dean of the School**
DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad,
Hyderabad-500 134.
27/8/?

## కృతజ్ఞతలు

ఆర్థికపరమైన ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ, ప్రాథమిక విద్యనుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఎంతో శ్రద్ధతో పెంచి, జన్మనిచ్చిన అమ్మానాన్నలకు -

నా పరిశోధన అంశం సూచించి, పరిశోధన ప్రారంభంనుండి పూర్తిఅయ్యేవరకు అనేక విలువైన పుస్తకాలు, సూచనలు ఇస్తూ, పరిశోధన పూర్తికావటానికి ఈ రూపు సంతరించుకోడానికి సహకరించి, ఆదరించి ఆసక్తిని కలిగించిన మృదుభాషి అయిన గురువు ఆచార్య రవ్వా శ్రీహరి గారికి -

నా పరిశోధన కాలంలో ఎన్నో అమూల్యమైన సలహాలనిచ్చి, వెన్నుతట్టి ప్రోత్సహించిన డా. కె. ఆళహ [illegible] సింగరాచార్యులు గారికి -

నేను కనిపించినప్పుడల్లా 'ఏమ్ మిత్రమా' అంటూ ప్రేమతో పలకరించే గురువులు ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి -

నేను కలసినప్పుడల్లా నా ఆరోగ్యం గురించి, పరిశోధన గురించి వివరాలడుగుతూ నన్ను ప్రోత్సహించిన గురువులు ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి -

అన్నివిధాలా నాకు సహకరించిన ఆచార్య సి. ఆనందారామం, డా. వీరభద్రయ్య, డా. ఎస్.ఎస్. రాజు గార్లకు - డా. పి. రామనరసింహం గారికి

ఆఫీస్‌కు సంబంధించిన విషయాలలో సహకరించిన మిత్రులు పరమేశ్వర్, భవాన్, ఆయూబ్ లకు -

... 2.

ఈ పరిశోధనా విషయసేకరణకు అన్నివిధాలా సహకరించిన హైదరాబాద్ హస్తలిఖిత పుస్తక భండాగారం సిబ్బందికి, మద్రాస్ హస్తలిఖిత గ్రంథాలయ తెలుగు పండితులకు, హైదరాబాద్ ఆయుర్వేదిక కళాశాల గ్రంథాలయ అధిపతికి, తెలుగు విశ్వవిద్యాలయ జ్యోతిష, సంగీతశాఖ పండితులకు -

తంజావూరు, ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ గ్రంథాలయ సిబ్బందికి -

హితులు, స్నేహితులు డా. అమృతశర్మ, మాధవరెడ్డి, వరప్రసాద్, పిళ్ళలమర్రి రాములు, నాగరాజు, ఇ. రాజేశ్వర్, వెంకటస్వామి లకు -

తమ్ముళ్ళు జయచంద్ర, నారాయణరావు, కోటేశ్వరరావు, మల్లికార్జున్, విజయానందరాజు, ప్రకాశరావు, కట్టా రవి లకు -

ధనలక్ష్మి వదిన, ఆంజనేయులన్నయ్య లకు -

శుద్ధప్రతిని తయారుచేసిన అన్న చిట్టిబాబు, ఉషాకిరణ్, రాజా, మోహన్‌బాబు లకు -

సదా నా మేలుకోరే అత్త, మామలకు -

నా కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ నా ఈ పరిశోధన పూర్తికావటానికి అన్నివిధాలా సహకరించిన నా ధర్మపత్ని ఝాన్సీరాజ్యలక్ష్మికి -

కృతజ్ఞతలు .

...

# విషయ సూచిక

పుట

1. ముందుమాట ....................................1

2. ఒకటవ అధ్యాయం - ఆయుర్వేదశాస్త్రం ....................4

i. ఆయుర్వేదం - నిర్వచనం ....................4

ii. ప్రాచీన భారతదేశ ఆయుర్వేద చరిత్ర ....................4

iii. ఆయుర్వేదం - విశిష్టత ....................6

iv. ఆయుర్వేదం - అభివృద్ధివిధానం ....................7

v. ఆయుర్వేదం - అంతర్భాగాలు ....................9

vi. శిశువైద్యం ....................9

గ్రంథ పరిచయం ....................10

vii. స్త్రీవైద్యంశాస్త్రం ....................14

గ్రంథ పరిచయం ....................14

viii. నేత్రవైద్యం ....................19

గ్రంథ పరిచయం ....................19

ix. అశ్వశాస్త్రం ....................24

గ్రంథ పరిచయం ....................25

x. వృక్ష వైద్యం ....................27

గ్రంథ పరిచయం ....................27

xi. సుఖరోగవైద్యం ....................29

గ్రంథ పరిచయం ....................29

xii. శస్త్ర చికిత్స ....................37

గ్రంథ పరిచయం ....................37

xiii. లేహ్యాలు, భస్మాలు, రసాలు తయారి - శుద్ధిచేసేశాస్త్రం.39

గ్రంథ పరిచయం ....................39

xiv. మూలికాగుణాలను తెలిపేశాస్త్రం ....................47

గ్రంథ పరిచయం ....................47

xv. కూరగాయల గుణాలను తెలిపే శాస్త్రం ....... 50
గ్రంథ పరిచయం ....... 50

xvi. పక్షి - పశు వైద్య శాస్త్రం ....... 52
గ్రంథ పరిచయం ....... 56

xvii. విష వైద్య శాస్త్రం ....... 55
గ్రంథ పరిచయం ....... 55

xviii. మంత్ర వైద్య శాస్త్రం ....... 58
గ్రంథ పరిచయం ....... 58

xix. యంత్ర వైద్య శాస్త్రం ....... 61
గ్రంథ పరిచయం ....... 61

xx. నానావిధ వైద్యం ....... 62
గ్రంథ పరిచయం ....... 62

xxi. వైద్య నిఘంటువులు ....... 74
గ్రంథ పరిచయం ....... 74

3. రెండవ అధ్యాయం - జ్యోతిష శాస్త్రం .......
i. జ్యోతిషం - నిర్వచనం ....... 77
ii. జ్యోతిషశాస్త్రావిర్భావం ....... 77
iii. జ్యోతిషశాస్త్ర చరిత్ర ....... 78
iv. జ్యోతిషశాస్త్ర ఆవశ్యకత ....... 79
v. జ్యోతిషశాస్త్రం - అంతర్భాగాలు ....... 79
vi. హస్తసాముద్రికం ....... 93
గ్రంథ పరిచయం ....... 93

vii. ప్రశ్నాశాస్త్రం ........................................97

అ). జాతకుని జన్మనక్షత్రాన్నిబట్టి జాతకం చెప్పటం............97

గ్రంథ పరిచయం ........................................97

ఆ). జాతకుని ప్రశ్నకు గవ్వలు - పాచికల సహాయంతో.....

జాతకం చెప్పటం ........................................102

గ్రంథ పరిచయం........................................102

viii. పక్షి శాస్త్రం ........................................105

గ్రంథ పరిచయం ........................................105

ix. నాడీ శాస్త్రం........................................108

గ్రంథ పరిచయం........................................108

x. పుట్టుమచ్చల శాస్త్రం........................................110

గ్రంథ పరిచయం ........................................110

xi. స్వప్న శాస్త్రం........................................112

గ్రంథ పరిచయం........................................112

xii. శకున శాస్త్రం........................................114

గ్రంథ పరిచయం........................................114

xiii. బల్లి శాస్త్రం........................................118

గ్రంథ పరిచయం........................................118

xiv. రెట్టమత శాస్త్రం........................................122

గ్రంథ పరిచయం........................................122

4. మూడవ అధ్యాయం - గణితశాస్త్రం........................................124

గ్రంథ పరిచయం ........................................126

5. నాల్గవ అధ్యాయం - వాస్తుశాస్త్రం .................. 149

i. వాస్తుశాస్త్రం - నిరూపనం .................. 149

ii. వాస్తుశాస్త్రం - చరిత్ర .................. 149

iii. వాస్తుశాస్త్రం - విశిష్టత .................. 150

iv. వాస్తుశాస్త్రం - ఆవశ్యకత .................. 151

గ్రంథ పరిచయం .................. 152

6. ఐదవ అధ్యాయం - సంగీతశాస్త్రం .................. 167

i. సంగీతం - నిరూపనం .................. 167

ii. సంగీతం - ఆవిర్భావం .................. 167

iii. సంగీత విభాగం .................. 167

iv. సంగీతం - చరిత్ర .................. 168

గ్రంథ పరిచయం .................. 169

7. ఆరవ అధ్యాయం - నాట్యశాస్త్రం .................. 179

ఆవిర్భావం .................. 179

గ్రంథ పరిచయం .................. 182

8. ఏడవ అధ్యాయం - యోగశాస్త్రం .................. 195

గ్రంథ పరిచయం .................. 197

9. ఎనిమిదవ అధ్యాయం - ఖగోళశాస్త్రం .................. 201

గ్రంథ పరిచయం .................. 204

10. తొమ్మిదవ అధ్యాయం - కామశాస్త్రం .................. 205

నిరూపనం .................. 205

గ్రంథ పరిచయం .................. 206

11. పదవ అధ్యాయం - రత్నశాస్త్రం.................... 211
గ్రంథ పరిచయం........................... 211

12. పదకొండవ అధ్యాయం - తుపాకిశాస్త్రం.............. 213
గ్రంథ పరిచయం........................... 213

13. ఉపసంహారం........................................ 214

14. అనుబంధం........................................ 216

15. ఉపయుక్త గ్రంథ సూచి............................ 276

...

## ముందు మాట

ప్రాచీన తెలుగుకవులు కేవలం తెలుగులో కావ్యప్రబంధాలనే కాకుండ సాంకేతికమైన శాస్త్రగ్రంథాలను కూడ రాసి తెలుగులో శాస్త్రవిజ్ఞానాభివృద్ధికి దోహదం చేశారన్న విషయం ప్రాచీన తాళపత్ర గ్రంథాలవల్ల, ముద్రిత గ్రంథాలవల్ల తెలుస్తుంది. తెలుగు భాషలో ఉన్న ఎన్నో శాస్త్రగ్రంథాలు ముద్రణకు నోచుకోక గ్రంథాలయాల్లో కొన ఊపిరితో ఉండడం గమనించవచ్చు.

తెలుగులో శాస్త్ర వాఙ్మయాన్నంతా ఒకచోట చేర్చి తెలుగువారు శాస్త్రవిజ్ఞానానికి చేసిన సేవను తెలియజేయాలన్న ఉద్దేశంతో ''తెలుగులో సాంకేతికశాస్త్ర వాఙ్మయం'' అన్న పేరుతో ఈ పరిశోధన ప్రారంభించడం జరిగింది. తెలుగులో సాంకేతిక శాస్త్రాలు ఎన్నున్నాయి? ఎక్కడున్నాయి? ఎవరు రాసారు? వాటి విశేషాలేమిటి? అన్న విషయాలను గూర్చి తెలియజేయడమే ఈ సిద్ధాంత వ్యాస ముఖ్యోద్దేశం.

తెలుగులోని శాస్త్రవిజ్ఞానంపై పరిశోధన చేయవలసిన ఆవశ్యకతను గూర్చి నిడుదవోలు వెంకటరావుగారు తమ ఆంధ్రకామందక పీఠికలో పేర్కొన్నారు.

తెలుగులో ఇలాంటి విషయాన్ని గురించి పరిశోధన చేసినట్లుగా ఎక్కడా కనిపించడంలేదు. కాని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ''ఆంధ్ర వాఙ్మయ సూచిక'' (1929) లో తెలుగుభాషలోని వివిధ శాస్త్రగ్రంథాలను కొన్నిటిని ఒకచోట చేర్చారు. కాని అందులో ఆయాశాస్త్ర గ్రంథాల్లో ప్రతిపాదించిన విషయాలు కనిపించవు. ఇదేవిధంగా మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక గ్రంథాలయం, తంజావూరు సరస్వతీ మహల్ లైబ్రరీ మొదలగు గ్రంథాలయాలు తమకు లభ్యమయినటువంటి ఎన్నో శాస్త్ర గ్రంథాలను తమ కేటలాగులలో పేర్కొన్నారు.

ఈ పరిశోధనలో భాగంగా పైన తెలిపిన కేటలాగుల సహాయంతో వివిధ ప్రాచ్యలిఖిత పుస్తక గ్రంథాలయాలను సంప్రదించగా తెలుగులో రచింపబడిన ఎన్నో గ్రంథాలు కనిపించాయి. అయితే వివిధ శాస్త్రాలకు సంబంధించిన ఈ తాళపత్ర గ్రంథాలు చదివి అర్థంచేసుకోవడం చాలా కష్టమైన పని. ఆయా గ్రంథాలయాల్లోని తెలుగు పరిశోధక పండితుల సహాయంతో శాస్త్ర గ్రంథాల్లోని ప్రధాన విషయాలను సేకరించడం జరిగింది. తెలుగులో పన్నెండు వందలకు పైగా శాస్త్రగ్రంథాల సమాచారాన్ని సేకరించగలిగాను. వీటిని నా పరిశోధనా సౌలభ్యం కోసం ఒక్కొక్క శాస్త్రాన్ని ఒక్కొక్క అధ్యాయంగా విభజించి అందులోని విషయాలను సులభతరం చేయడానికి విషయాల ఆధారంగా కొన్ని ఉపభాగాలుగా విభజించి రాయడం జరిగింది.

ఆయాశాస్త్రాల సంక్షిప్త వివరణ, వాటి చరిత్ర, ఉట్టంకిస్తూ, ఆయాశాస్త్రాలకు సంబంధించిన గ్రంథాలను, ఆగ్రంథాలనుండి కొన్ని విషయాలను వివరించడం జరిగింది. ఈశాస్త్రగ్రంథాల పరిశోధన ఒక మహాసముద్రంలాంటిది కనుక దీని అంతటిని పరిశోధన చేయడం ఒకరివల్ల అయ్యే పనికాదు. ఇది కొందరు వ్యక్తులు కలసి చేయవలసిన పని. దీనికెంతో ధనసహాయం కూడా అవసరం. కనుక తెలుగులోని సాంకేతికశాస్త్ర వాఙ్మయాన్ని ఒకచోట చేర్చి దానిని పరిచయం చేయడమే ఈ సిద్ధాంత గ్రంథంలో ప్రధానాంశంగా గ్రహింపబడింది.

తెలుగులోని ఈ శాస్త్రగ్రంథాలను బాగా అధ్యయనం చేస్తే వివిధ శాస్త్రాలకు సంబంధించిన ఎన్నో సాంకేతిక పదాలు (Technical Terms) మనకు లభించే అవకాశం ఉంది. వివిధ శాస్త్రాలను తెలుగు మాధ్యమంలో బోధిస్తున్న, ప్రస్తుతకాలంలో ఈ పారిభాషిక పదాలు మనకెంతో ఉపయోగపడవచ్చు.

ఈ సిద్ధాంత గ్రంథంలో కింద పేర్కొను వివిధ శాస్త్రాలకు సంబంధించిన గ్రంథాలు పరామర్శింపబడ్డాయి.

ఒకటవ అధ్యాయం : ఆయుర్వేదశాస్త్రం

రెండవ అధ్యాయం : జ్యోతిషశాస్త్రం

మూడవ అధ్యాయం : గణితశాస్త్రం

నాలుగవ అధ్యాయం : వాస్తుశాస్త్రం

ఐదవ అధ్యాయం : సంగీతశాస్త్రం

ఆరవ అధ్యాయం : నాట్యశాస్త్రం

ఏడవ అధ్యాయం : యోగశాస్త్రం

ఎనిమిదవ అధ్యాయం : ఖగోళశాస్త్రం

తొమ్మిదవ అధ్యాయం : కామశాస్త్రం

పదవ అధ్యాయం : రక్షశాస్త్రం

పదకొండవ అధ్యాయం : తుపాకీశాస్త్రం


...

ఒకటవ అధ్యాయం

# ఆయుర్వేదం

i. ఆయుర్వేద నిర్వచనం :

ఆయుః + వేదః = ఆయుర్వేదః

అంటే ఆయువును గురించి బోధించే శాస్త్రం ఆయుర్వేదం. 'దేహేంద్రియ సంయోగశ్చ ఆయుః' అని ఆయుర్వేదాచార్యులు ఆయుర్వేదాన్ని నిర్వచించారు. ఆయుర్వేదశాస్త్రం ఇంగ్లీషులో అని వ్యవహరింపబడుతోంది. దీర్ఘాయువు, సుఖజీవనం, ఆరోగ్య రక్షణ ఈ శాస్త్రం యొక్క ముఖ్య ఉద్దేశాలు. కాబట్టి ఈ శాస్త్రం ప్రతి ఒక్కరు తెలుసుకోదగినటువంటిది.

పై నిర్వచనాన్ని బట్టి ప్రపంచంలో ఉన్న అన్ని వైద్యశాస్త్రాలు మానవుల్ని కాపాడటానికి ఉపయోగపడేవే కాబట్టి వాటిని కూడ ఆయుర్వేదాలని చెప్పటంలో తప్పు లేదేమో ! నిజానికి ఈ శాస్త్రాన్ని పరిశీలించినట్లైతే భారతదేశంలో ఉన్న ఆయుర్వేదశాస్త్రం అతి ప్రాచీనమైనది. అంతేకాక ఇది గంగాప్రవాహం వంటిది. నది నుండి అనేక పాయలు చీలి స్వతంత్ర మార్గాలు పట్టి చివరికి ఆ మహానదిలోనే కలుస్తుంటాయి. ఈ విధంగానే ''ప్రపంచంలో ఉన్న వైద్యశాస్త్రాలన్నిటికి భారతీయులచే మొట్టమొదటిసారిగా నిర్మించబడ్డ ఆయుర్వేదమే తల్లి అని చరిత్రకారులు చెప్తున్నారు.''. [1]

ప్రాచీన భారత ఆయుర్వేద చరిత్ర :

''ప్రాచీన ఆయుర్వేదగ్రంథాల్లో, అంటే క్రీస్తు శకానికి 4 వేల ఏళ్ళ క్రితం రాసిన 'అగ్నివేశతంత్ర' అనే చరకసంహితలోను, క్రీ.పూ 2 వేల ఏళ్ళ క్రితం రాసిన సుశ్రుతసంహితలోను, క్రీ.శ. 14వ శతాబ్దంలో వాగ్భటుడు రాసిన 'అష్టాంగ హృదయం' లోను ఆయుర్వేదం యొక్క పుట్టుకను గురించి ఇంచుమించు ఒకే విధంగా చెప్పబడింది''. [2]

---

1. పుట సంఖ్య - 1, ఆయుర్వేద - ఆధునిక శాస్త్రీయ పద్ధతిని దాని వికాసము - శ్రీ ఆర్య సోమయాజుల సుబ్బారావు.
   గమనిక : విస్తార యతి లేశోక్తం, సంక్షిపత్యతి విస్తరం
   సంస్కర్తాకురుతే తంత్రం పురాణంచ పునర్నవం ॥
   ఇదియే యీ గ్రంథము యొక్క యుద్దేశము. (చరక సిద్ధిస్థానం)
2. పుటసంఖ్య - 7, ఆయుర్వేదము - ఆధునిక శాస్త్రీయ వికాసము (1959) - శ్రీ ఆర్య సోమయాజుల సుబ్బారావు.

అదేమిటంటే, ''మొదట బ్రహ్మదేవుడు మానవలోకాన్ని సృష్టిస్తూ, మానవకళ్యాణం కోసం వెయ్యి అధ్యాయాలున్న ఆయుర్వేద గ్రంథాన్ని సృష్టించి దాన్ని దక్షప్రజాపతికి బోధించాడట. దక్ష ప్రజాపతి దాన్ని అశ్విన్ దేవతలకు బోధించగా, అశ్విన్ దేవతలు ఇంద్రునికి, ఇంద్రుడు ధన్వంతరికి, ధన్వంతరి భరద్వాజుడికి, భరద్వాజుడు నిమికశ్యపుడికి, కశ్యపుడు లంటాయనుడికి, ఈ విధంగా అనేక మహర్షులకు ఉపదేశించగా వాళ్ళు క్రమంగా ఆత్రేయ మొదలైన ఋషులతోపాటుగా అగ్నివేశ, భేళ, జాతుకర్ణ, పరాశర, హారీత, క్షారపాణి మొదలైన వారితో కలిసి భూలోకంలో ప్రచారం చేశారట.'' 3.

ఈ విధంగా ఆయుర్వేదం బ్రహ్మముఖం నుండి పుట్టిన వేదాలకు సమానంగా భావించబడుతోంది. అంటే ఈ విజ్ఞానాన్ని వేదాలనుండి గ్రహించటం వల్ల ఆయుర్వేద కర్త బ్రహ్మ అని చెప్పటం సహజమే అవుతుంది. ఋగ్వేదం, యజుర్వేదాల్లోని విజ్ఞానం విస్తరించబడి అధర్వణ వేదంగా వెలసింది. అధర్వణ వేదంలో ఆయుర్వేద విషయాలు చాలా ఉన్నాయి. ఈ విజ్ఞానాన్నంతటిని క్రోడీకరించి, విస్తరించి ఆయుర్వేద గ్రంథకర్తలు సంహితలుగా రాశారు. లోకంలోని మనుషులంతా తమ విజ్ఞానాన్ని పెంచుకోవటానికి వేదాలు తెలుసుకోదగ్గవి, పరిశీలించదగ్గవి కావటం వల్ల ఋషులు వేద ద్రష్టలైనారు. అంటే, సృష్టి అంతా బ్రహ్మ నిర్మితం కాబట్టి ఈ సృష్టి పరిశీలనే బుద్ధిమంతులైన ఋషులు చేశారని అర్థం.

మొట్టమొదటిదైన ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదాల్లోంచి పుట్టిన అధర్వణవేదంలో అనేకరకాలైన ఔషధగుణాలు, రాజయక్ష్మ, కుష్ఠు, జ్వరం మొదలైన వాటి వివరాలు తెలియచేయబడ్డాయి. అసలు ఆరోగాలు రావటానికి కారణాలైన సూక్ష్మక్రిములు, వాటి పేర్లు, మొదలైన ఆయుర్వేద విషయాలు కూడ అధర్వణవేదం నుండే

---

3. వజ్రా చికిత్సలు (1960) - శ్రీ ధవళేశ్వరపు సోమలింగాచార్యులు.

తీసుకోబడ్డాయి. ఈ శాస్త్ర నిర్మాణానికి పునాది 'త్రిదోష సిద్ధాంతం'. 4. అంతేకాక యజ్ఞంలో పశువును చంపేటప్పుడు చెప్పిన మంత్రాల్లో, అస్థుల పేర్లు, అంగాలు, ప్రత్యంగాలు వంటి వాటి వివరాలు కన్పిస్తున్నాయి. ఉపనిషత్తుల్లో, గర్భోపనిషత్తు ప్రత్యేకంగా రాయబడింది. ఈ విధంగా అనేక సందర్భాల్లో, వెదజల్లబడ్డ ఆయుర్వేద జ్ఞానం అంతటిని క్రోడీకరించి ఆయుర్వేద తంత్రకర్తలు ఆయుర్వేదశాస్త్రాన్ని నిర్మించారు.

అగ్నివేశ తంత్రానికి (చరకసంహిత) ముందు వేరే గ్రంథాలున్నట్లు కన్పించదు. ఇది క్రీస్తు శకానికి ముందు 4వేల ఏళ్ళ క్రితం రాసిఉండవచ్చని చరిత్రకారుల అభిప్రాయం. అంటే ద్వాపరయుగం చివర్లో రాసిందన్నమాట (400 బి.సి.) ఈ అగ్నివేశతంత్రం భరద్వాజ సంప్రదాయాన్ని అనుసరించి కాయచికిత్సే ప్రధానంగా రాయబడింది. తర్వాత క్రీ.పూ 2500 కాలంలో దివోదాసు అనే ధన్వంతరి శిష్యుల్లో, ప్రథముడైన సుశ్రుతుడు శల్యతంత్రం ప్రధానంగా సుశ్రుతసంహితను, క్రీ.శ.8వ శతాబ్దంలో వాగ్భటుడు అష్టాంగ హృదయమనే గ్రంథాన్ని రాశారు. ఇందులో కాయ చికిత్స, శల్య చికిత్స, శాలాక్యవిషయాలు, దంష్ట్ర చికిత్సలు, కౌమారభృత్యం, భూతవిద్య, జరా, వృష్యాలు అనే ఆయుర్వేదం యొక్క 8 భాగాలు క్రోడీకరించబడ్డాయి. ఇంతకుముందు క్రీ.శ.7వ శతాబ్దంలో వాగ్భటుడు 'అష్టాంగ సంగ్రహం' అనే గ్రంథాన్ని రాశాడు. ఈ శతాబ్దంలోనే 'మాధవనిదాన' గ్రంథం కూడ రాయబడింది. మాధవకరుడు దాహరించిన పూర్వగ్రంథాలు దొరకలేదు.

### iii ఆయుర్వేదం - విశిష్టత :-

వైద్య చరిత్రలో ఆయుర్వేదం యొక్క ప్రయోజనం రోగాలను పోగొట్టి

---

4. ''త్రిర్నో అశ్వినాదివ్యాని భేషజాని : పార్థివాని త్రిర్ దత్తమద్భ్యః
ఓమానం శం యోర్మమకాయసూనవే త్రిధాతుశర్మ వహతం శుభస్పతీ''.

ఈ మంత్రానికి సాయనాచార్యులు వారు - ''త్రిధాతు వాతపిత్త, శ్లేష్మధాతు త్రయోప సమాన విషయం సుఖవహతం'' అని వ్యాఖ్యానించారు. అంటే మన శరీరంలోని వాతపిత్త, కఫాలనే మూడు ధాతువులు సామ్యంగా పనిచేసినంత వరకు సుఖంగా ఉంటాము వైషమ్యం పొందినపుడే రోగాలు వస్తుంటాయని అర్థం. ఈ స్థితులే త్రిదోషములన బడతాయి.

రోగులను కాపాడి వారి ఆయుస్సును పెంచటమేనని స్పష్టంగా తెలుస్తుంది. ప్రతి ఒక్కరు సుఖప్రదమైన ఆరోగ్యాన్ని కోరుకుంటారు. మనిషి ఎక్కువకాలం బ్రతికేది - ధర్మం, అర్థం, కామం, మోక్షం వీటిని సాధించుకోవటానికే కాని విలాసంగా జీవితాన్ని గడపటానికి కాదు అని భారతీయుల అభిప్రాయము. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను దేశదేశాల వారు ఎంతో గొప్పగా మెచ్చుకొని, వారుకూడా ఆచరించటానికి ప్రయత్నిస్తున్నారు. మరి అలాంటి దేశపు ప్రజల్లో, ఇంతటి పవిత్రమైన అభిప్రాయాలుండటం వింతేమీ కాదు కదా ! ఆరోగ్యంగా ఎక్కువకాలం జీవించినట్లైతే కృషిచేసి ధనాన్ని సంపాదించుకోవచ్చు. ధర్మాన్ని, న్యాయాన్ని పాటిస్తూ, ఎదుటివారికి సహాయపడే విధంగా జీవిస్తే మోక్షం దానంతట అదే దొరుకుతుంది.

iv. <u>ఆయుర్వేదం యొక్క అభివృద్ధి విధానం</u> :

ఏ విషయంలో ఐనా అభివృద్ధి అనేది మనిషి తెలివితేటలను బట్టి జరుగుతుంది. వైద్యశాస్త్రం కూడ అలాగే మనిషి జ్ఞానాన్నిబట్టి అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. మనుషులతో సహాసమస్త ప్రాణికోటి తమ అభివృద్ధికి ఆటంకం కలిగినపుడు దాన్ని అధిగమించటానికి రకరకాల ఉపాయాల కోసం వెతకటమనేది సృష్టిలోని ప్రకృతి విచిత్రం. ఉదాహరణకి నీటి ఎద్దడి ఉన్న ప్రదేశాల్లోని చెట్లు సమృద్ధిగా నీళ్ళు దొరికే రోజుల్లోనే అవసరాని కంటె ఎక్కువ నీటిని పీల్చుకొని పత్రకాండాల్లో దాచుకుని నీటి కరువు వచ్చినపుడు దాచుకున్న నీటివల్ల జీవించటం చూడొచ్చు. అలా దాచిపెట్టుకున్న నీళ్ళు ఎండాకాలంలో ఎక్కువగా ఆవిరైపోకుండా ఉండటం కోసం వసంతకాలంలోనే ఆకులన్నిటినీ రాల్చేస్తాయి. పక్షులు, జంతువులు, మనుషులు బాగా చలిగా ఉన్నపుడు వెచ్చదనం కోసం వెతకటం, అలాగే ఎండవేడిని భరించలేక చల్లటి వాతావరణం కోసం ఏర్పాట్లు చేసుకోవటం సాధారణమైన విషయం.

అన్ని కాలాల్లో, అన్ని సమయాల్లో ప్రాణులందరికి సహజ రోగాలు వస్తుంటాయి. వాటిని నివారించటానికి ఉపాయాలు కూడ సామాన్యమైనవే. అజీర్ణరోగాలకి లంఘనం పరమౌషధం అని పక్షులకు, జంతువులకు స్వతం తెలుసు. అజీర్ణం వల్ల పడే బాధను పోగొట్టుకోవటానికి పిల్లి, కుక్క, గడ్డిచిగుళ్ళు కొరికి వాంతి చేసుకుంటాయి. ఈ విధంగా బాధని నివారించే ఉపాయాలే ప్రతిక్రియలుగా తోచటం సహజం. ఇలాంటి సహజజ్ఞానాన్ని యిన్స్టింక్టు (Instincts) అంటారు. అలాగే ఉపాయంకోసం వెతకటాన్ని 'ఇన్ట్యూషన్' (Intusion) అని అంటారు. ఈ రెండు కలిస్తే సాధించలేనిదేమీ ఉండదు.

''పరిశీలన ద్వారా విజ్ఞానం అభివృద్ధి కాగా, దానికితోడు పరిశీలకుల అనుభవాలను కూడ చేర్చితే ఈ విజ్ఞాన సముదాయమే ఒక శాస్త్రంగా రూపొందుతుంది. ప్రపంచంలోని అన్నిరకాల శాస్త్రాలూ ఈ విధంగానే వృద్ధిలోకి వచ్చాయి. కాబట్టి ఆయుర్వేదశాస్త్రం కూడ ఇలాగే అభివృద్ధి చెందింద్ని ఊహించటం తప్పుకాదు.'' 5.

చాలాకాలం విదేశీయుల పరిపాలనలో ఉన్న భారతదేశం విదేశీ వైద్యపద్ధతుల్ని అనుసరించటం ప్రారంభించటం వల్ల ఆయుర్వేదశాస్త్రం కొంత మరుగున పడ్డా ఉత్తరభారతంలో దక్షిణ ప్రాంతాల్లో, విజయనగర సామ్రాజ్య పరిపాలనలో కొంత ఉద్ధరించబడింది. ఇతర వైద్యశాస్త్రాలూ, చికిత్సా పద్ధతులూ ఎన్ని వచ్చినప్పటికి అవన్నీ మాతృసంస్థ ఐన ఆయుర్వేదానికి అనుబంధాలుగానే ఉన్నాయి. ఆయుర్వేదానికి ఎప్పుడూ ఆదరాభిమానాలు పుష్కలంగానే ఉన్నా, ఈ మధ్యకాలంలో ప్రత్యేకించి ఆయుర్వేద వైద్య విజ్ఞానం మరీ ఎక్కువగా అభివృద్ధి చెంది విస్తృత ప్రచారాన్ని పొందుతుంది.

---

5. పుటసంఖ్య - 10, ఆయుర్వేదము - ఆధునిక శాస్త్రీయ వికాసము (1959)
- ఆర్య సోమయాజుల సుబ్బారావు.

## V. ఆయుర్వేదం- అంతర్భాగాలు:

ఆయుర్వేదంలో అనేక రకాల రోగాలకు చికిత్సలు తెలుపబడ్డాయి. ఇందులో ప్రతి జబ్బుకు చికిత్సను ఒక ప్రత్యేకమైన శాస్త్రంగా విభజించి వివరించబడినది. ఆ విధంగా విభజించిన వాటిలో ఈ వ్యాసకర్తకి లభించిన కొన్ని వైద్యశాస్త్ర గ్రంథాల గురించి ఈ క్రింద తెలుపబడినది.

ఆయుర్వేదంలో శిశువైద్య శాస్త్రం, స్త్రీల వైద్యశాస్త్రం, నేత్ర వైద్యశాస్త్రం, నాడీ విజ్ఞాన శాస్త్రం, వ్రణ వైద్యశాస్త్రం, యంత్రవైద్యశాస్త్రం, మంత్ర వైద్యశాస్త్రం, భూత వైద్యశాస్త్రం, శస్త్ర చికిత్సశాస్త్రం, విష వైద్యశాస్త్రం, శృంగార శాస్త్రం, సుఖరోగాల శాస్త్రం, పశు వైద్యశాస్త్రం పక్షి వైద్యశాస్త్రం, కూరగాయల శాస్త్రం, భస్మ శాస్త్రం, మూలికా గుణాలను తెలియజేసే శాస్త్రం, ఔషధాలు శుద్ధి చేసే శాస్త్రం మొదలగు శాస్త్రాలుగా ఏర్పడి విలసిల్లినవి.

## VI. శిశు వైద్యశాస్త్రం :

చంటి బిడ్డలకు వచ్చే సాధారణ వ్యాధులను గురించి తెలియజేసే శాస్త్రం అని అర్థం. చంటి బిడ్డలకు పుట్టిన నాటి నుండే జ్వరాలు రావడం, విరేచనాలు అవడం, తాగిన పాలువాంతి చేసుకోవడం, తీసుకున్న ఆహారాన్ని వాంతి చేసుకోవడం, పాలపళ్ళు వచ్చేటప్పుడు కలిగే బాధలు, దృష్టి దోషాలు, కామెర్లు, కురుపులు, మొదలైన వాటి వలన కలిగే బాధల నుండి బిడ్డలను కాపాడుకోవడం కోసం తీసుకొన వలసిన జాగ్రత్తలు గురించి, బిడ్డలకు వచ్చే జబ్బులకు చికిత్సలు చేసే విధానాల గురించి, ఆ ఔషధాల తయారీ విధానం గురించి తెలియ జేసే శాస్త్రమే శిశు వైద్యశాస్త్రంగా చెప్పవచ్చు.

తల్లి గర్భం నుండి బిడ్డ బయటకు వచ్చినప్పుడు ఈ గాలిలోని మార్పుల వలన, పరిసరాల అశుభ్రత వలన జ్వరం, కామెర్లు వస్తాయి. కనుక తల్లి

ప్రసవ వేదన సమయంలో పరిసరాలను శుభ్రంగా వుండాలి. తల్లి నుండి బిడ్డను వేరు చేయడంలో (బొడ్డు కత్తిరించుట) ఉపయోగించే కత్తులు, బ్లేడ్లు వేడి నీటితో శుభ్రపరచాలి. అలా చేయడం వల్ల పుట్టిన బిడ్డకు జ్వరం, గాని కామెర్లుగాని రావని ఈ క్రింది గ్రంథాలలో చెప్పబడింది. ఒకవేళ జ్వరం వస్తే దానిని తగ్గించడానికి బిళ్ళేడు ఆకు పసరు పెద్ద ఉల్లి పసరు కలిపి ముక్కులో పోయడం వలన జ్వరం తగ్గుతుంది. ఒకవేళ జ్వరం కాకుండా కామెర్లు వచ్చినట్లైతే సూర్యరశ్మి ద్వారా వైద్యం చేయాలని ఈ శాస్త్రంలో వివరించబడింది. అజీర్తి వలన బిడ్డకు జ్వరం రావడం, తద్వారా బిడ్డ అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంది. ఈ అజీర్ణంను పోగొట్టడానికి తమలపాకులకు కొంచెం నూనె రాసి ఆ ఆకును వేడి చేసి బిడ్డపొట్ట మీద వేసినట్లైతే బిడ్డకు తీసుకున్న ఆహారం జీర్ణమై జ్వరం లాంటి బాధల నుండి బిడ్డను కాపాడుకోవచ్చు. బిడ్డకు పాలపళ్ళు వచ్చేటప్పుడు సహజంగా విరేచనాలు అవుతాయి. మొదటి రెండు పళ్ళు వచ్చిన తరువాత వాటి అంతట అవే పూర్తిగా తగ్గుతాయని చెప్పబడింది. ఈ విధమైన అనేక విషయాలను తెలిపే కొన్ని గ్రంథాలు ఈ వ్యాసకర్తకు లభించాయి. అవి ఈ క్రింద పొందుపరచబడినవి. గమనించండి.

1. పిండోత్పత్తి ప్రకరణము :

ఇది తెలుగులో వ్రాసిన 17 పత్రాలును పిండోత్పత్తి ప్రకరణము అను తాళపత్ర గ్రంథం. ప్రతి పత్రంలో 5 వరుసలున్నాయి. దీని గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది సమగ్ర ప్రతి. ఈ గ్రంథ ప్రారంభంలో,

''మఱియు బార్వంబున బరమేశ్వరుండు పార్వతీ దేవితో చెప్పిన పిండోత్పత్తి, ప్రకరణం.

పృథివ్యాపస్తే జోవాయు రాకాశంబు లయిదును, చక్షు
శ్రోత్రత్వగ్జిహ్వాఘ్రాణంబు ల
యిదును, శబ్ద స్పర్శ రూపరస గంధంబు లయిదును -
వాక్ పాణిపాద పాయుగుదంబుల
యిదును, మనోబుద్ధి చిత్తాహంకారవ్యసనంబులని యెడ
నంతఃకరణ చతుష్టయంబును,
అటుగాన యిరవైనాలుగు తత్వంబులనంబడియెను. ఇరవై
అయిదో తత్వం జీవుడనంబడెను.

అని వ్రాయబడి వుంది.

ఈ గ్రంథాంతంలో,

''ధాతనామ సంవత్సర జ్యేష్ఠ బ 2 జయవారం వ్రాసి తారీఖు''
అని వ్రాయబడివుంది.

ఈ గ్రంథంలో స్థూల శరీరోత్పత్తి, తత్వశాస్త్ర విధము వివరించబడింది.

2. <u>రోగ చికిత్సా స్థానము</u> :

ఇది తెలుగులో రాసిన తాళపత్ర వైద్యగ్రంథం. 13 పత్రాలు గల అసమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలేమి తెలియలేదు.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2127.

ఈ గ్రంథంలో బాల్యంలో వచ్చే జబ్బులు, వాటికి వైద్యం చెప్పబడింది. వాటితో పాటు చూర్ణం, లేహ్యం, అంజనం మొదలగు వాటిని తయారు చేయు విధానమును, వాటి వలన చికిత్స పొందే రోగములను గురించి క్రింది విధంగా వ్రాయబడింది.

''వ॥ విషజ్వరానికి అవువేయు మాహాణ్ వజ్రసలవారు...... తెల్లగిలుకలు వేరు దొండ వేరు మదన గడ్డి వేరు ములు వెంపలి వేరు....... గ వేరు నేలి వేరు వగకుపలాలు తెచ్చివ్వె పట్టదీసి ఆ నేతిలో వేసి శొంఠి పిప్పలి మిరియాలు వోమం వెల్లుల్లి గడ్డలు యిది? పలాలు ఇంగువ గగ వాయు విళంగాలు కరక్కాయలు సైంధవల వణము చిత్రమూలము చవ్యము కోష్ఠము నల్ల జీలకఱ్ఱ ఇది...... లయకొట్టి నేతిలోవేసి కాంచి వడుచుకొనేది. ఇది రేపు మాపును... ... చేది. యిందున గర్భిణి ప్రతివోడు విషజ్వరి యివి మానును''. అని రాసి ఉంది.

3. <u>వైద్య గ్రంథం</u> :

ఇది తెలుగులో వ్రాసిన 18 పేజీల వైద్యగ్రంథం. ఈ గ్రంథకర్త, నామ, కాల వివరాలు దొరకలేదు. ఇది సమగ్రప్రతి.

ఈ గ్రంథంలో, శిశువైద్యంతో పాటు మారేపు పద్రవానకు, మోహ ఉపద్రవాలకు, పరు స గడ్డలకు, మేహపుండ్లు మొదలగు వ్యాధులకు మందులు తయారు చేసే విధానం తెలుపబడింది. ఇందు ప్రధానంగా బాల్య దశలో వచ్చే రోగాలు, వాటి పేర్లు, వానికి వైద్యం చెప్పబడింది.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు ఆర్.నం. 764.

చివరి రెండు పుటలందు ''క్షీర సిద్ధి కుమారిణి సూరి వాద్యహారిణ్'' అను మకుటంలో వొక కీర్తన వ్రాయబడి ఉంది.

4. <u>బసవరాజీయము</u> :

శ్రీ బసవరాజు తెలుగులో వ్రాసిన వైద్యశాస్త్ర గ్రంథమిది. 173 పేజీలున్న కాగితపు ప్రతి. ఇది అసమగ్రం. ఇది పద్యకావ్యం, ప్రతి పద్యానికి తెలుగులో టీక వ్రాసి ఉంది. ఇందులో ప్రతి విలేఖనంలో

<u>జ్వరోత్పత్తి</u> : యుగక్రమా ధరుః వరశ్యనాశో । తధాక్రమాజ్జీవగతః శరీరె ।
కృతాయుగే మస్థిగతః సజీవో । త్రేతాయుగె మజ్జిగతో విధేయః ।
ద్వాపారగే మాంసగతః సజీవో । కలౌయుగె శిష్టతి పాను పాన్యైః ।
జ్ఞాత్వా ప్రయోగంక్రియతే బుధ్యేకపిం । ప్రయోగ విశ్వాసుతారాంవ వైద్యః ॥

శెవ్యం, వోము, సంయిద్యలవణం, కోష్ఠయిండ్ల, లవంగాలు, కొడిశ విత్తులు, వెల్లిపాయలు, అల్లం, శొంఠి, పిప్పలి, మిరియాలు, యిలిసమముపాలు, పాలుకూడి చూర్ణంచేసి ముప్పాతుక యెత్తు, పాచినీళ్ళతో 7 దినాలు బుచ్చుకుంటే ఆకలి అగును, వాతం మానును, చర్ములు అణుగును, కడుపుబ్బును, కడుకుట్టు మానును

ఇలాంటి వైద్యాలు కోకొల్లలు. కవి సమస్త వైద్యశాస్త్రాలు పరిశీలించి తేలిక భాషలో సులువుగా అర్థమ్మెయేట్లుగా వ్రాసినట్లుగా కవి తన గ్రంథంలో తెలుపుకున్నాడు. అనేక రకాల వ్యాధులకు మందులు, మందులు తయారు చేసే విధానం యిందు వివరించెను.

ఈ ప్రతియందు గ్రంథం రెండు భాగాలుగా ఉంది. ఈ గ్రంథం ఆది ఉంది కాని అంతం లేదు.

---

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, ఏసిసి.నం.4046 , కాల్.నం. డి 7-6
4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, ఏసిసి.నం.660 , కాల్.నం. డి 7-1.

vii. స్త్రీ వైద్యశాస్త్రం :

స్త్రీలకు సంబంధించిన ఋతుస్రావపు జబ్బులు, రొమ్ము జబ్బులు, గర్భస్రావాలు, గర్భవతులుగా ఉన్నప్పుడు కలిగే అనేకర్మాలు, బాలింత జబ్బులు మొదలగు వాటి గురించి తెలియజేసే శాస్త్రాన్ని స్త్రీ వైద్యశాస్త్రం అని చెప్పవచ్చు.

స్త్రీకి ఋతుస్రావమయ్యేప్పుడు కడుపునొప్పి రావడం జరుగుతుంది. ఆ కడుపునొప్పితో పాటుగా ఎక్కువ రక్తస్రావం జరుగుతుంది. వాటిని అరికట్టేందుకు ''గసగసాలు, ఇందుప్పు, వోమం, శొంఠి, ఈ నాలుగును పొడిచేసి మంచి బెల్లం కూర్చి, మూడు దినాలు తినేది''. ఈ విధంగా చేసినట్లైతే కడుపునొప్పి తగ్గడమే గాక అధిక రక్తస్రావము జరగదని ఈ క్రింది గ్రంథాలలో చెప్పబడింది. స్త్రీలకు రొమ్ముల మీద వచ్చే గడ్డల గురించి వాటి వైద్యమును గురించి మరియు గర్భం రాని స్త్రీలకు గర్భం ఏ విధంగా వస్తుందో బిడ్డలు ఇష్టం లేనప్పుడు గర్భాన్ని ఎలా తీసివేసుకోవాలో ఆకుపసర్ల ద్వారా వైద్యం చేయవచ్చుని చెప్పబడింది. అంతేగాక బాలింతగా ఉన్నప్పుడు వచ్చే జబ్బులు, వాటిపేర్లు, ఈ క్రింది గ్రంథాలలో చక్కగా వివరించబడినవి. జబ్బులే గాక బిడ్డకు సరిపడ నన్ని పాలు కూడా తల్లికి ఎలా పడతాయోనను వైద్యం కూడా చెప్పబడింది. ఈ స్త్రీ వైద్యం గురించిన వైద్యగ్రంథాలలో వ్యాసకర్తకి లభించిన కొన్ని ఈ క్రింద పొందుపరచబడ్డాయి. గమనించండి.

1. ఔషధయోగములు :

ఇది తెలుగులో రాసిన 164 పత్రాలును ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథంలో,

రసశుద్ధి :- ఊడిగ చెక్క రసాన జాము, చిత్రమూల పురసాన జాము, కలుబందరసాన జాము, మరి ఏన్గుపొడుమున జాము, ఉమ్మెత్తాకు పసరున ఆ వెనుక మర్దించేది.

నాభిశుద్ధి :- మేక పంచితాన గాని, ఆవుపడ్డ పంచితానగాని రాత్రి వూరనిచ్చి తెల్లవారి కదుట గుడ్డి మెండించి ఆపి మూడు గడ్డి గేదెపేడ పలాసంగా కట్టి అందులో నాభి మూట అంతరాన వుండేట్లుగా వుంచి రెండు పొంగులు రానిచ్చి.... చిను ం యెత్తున ఔషధలలో వేసేది.

పసుపుకు పుట్ట వెదురు వేరు కలియనూరి ఒంటను పూసుకునేది. పథ్యం చేసి వరిగెలును జావను తాగేది. స్త్రీలకు పాలు పడ్తాయి.

2. ఔషధ యోగములు :-

ఇది తెలుగులో వ్రాసిన 70 పత్రాలును ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. ప్రతి పత్రంలో 5 వరుసలున్నవి. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథంలో ప్రాచీన వైద్య గ్రంథాలలోని శ్లోకాలు, వాటికి తెలుగులో తాత్పర్యాలు ఉన్నవి. ఇందు తేలుమంత్రం, పాము మంత్రం, గరుడ మంత్రం మొదలగు మంత్రాలు ఉన్నాయి. అంతేగాక వాడుకలో వునః కొన్ని ఔషధ యోగాలున్నవి. ఈ గ్రంథం నుండి వైద్యానికి సంబంధించిన ఒక ఉదాహరణ

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2413.

ముట్టుకుట్టు నొప్పికి పావుశేరు దిగుదాయమానె రెండు డబ్బుల యెత్తు, మిరియాలు,..... జీలకర్ర ఆకు డబుల యెత్తు, యెల్లు, పిల్లు, పుత్సరేణి ఆకు నూరిన ముద్ద నిమ్మకాయంత ఈ నాలుగు వన........ అనుపానం బెట్టి యిస్తే ముట్టు కుట్టు నొప్పి మానును.

3. ఔషధ యోగములు :

ఇది తెలుగులో వ్రాసిన 54 పత్రాలున్న ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. "ఇదిగాక ఆది వారం నాడు పాదరసాన్ని, విష్ణుకాంతాన్ని కలియ మర్దించి అరచేతుల రాసుకుని స్త్రీని పట్టుకుంటే స్త్రీవశమౌను. హంస పాదియాకు రసమున్ను, పాదరసమున్ను యీ రెండు దోయాలువ్రాత పట్టించుకుని, ఆ మీద నిమ్మపండ్ల పులుసు పట్టించుకుని అరిచేత స్త్రీల పట్టించుకుంటే స్త్రీలు వలసుదురు." లాంటి చిట్కాలు చెప్పబడ్డాయి.

4. అనుభవ వైద్యగ్రంథం :

శ్రీ వంకాయుల నరసింహము తెలుగులో వ్రాసిన 14 పేజీలు గల అనుభవ వైద్య గ్రంథం. ఇది తాళపత్ర సమగ్ర ప్రతి.

ఇది అనుభవ వైద్యగ్రంథమని గ్రంథకర్త స్వయంగా చెప్పుకున్నాడు. ఇందు స్త్రీల ఋతుస్రావాల జబ్బులను గూర్చి వివరించబడింది. మరియు అనేక వ్యాధుల పేర్లు, చికిత్స చేయుటకు ఉపయోగించవలసిన మందులు, వాటిని తయారు చేసే విధానం మాత్రమే ఉంది కాని వ్యాధి లక్షణాలు చెప్పబడలేదు.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2414.

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2417.

ఈ గ్రంథంలో సంస్కృత శ్లోకాలు కూడా వ్రాయబడినవి. వ్రాత చక్కగా వుంది.

5. వైద్య చింతామణి :

ఈ గ్రంథం యల్లుభట్టు కవి తెలుగులో వ్రాసిన తాళపత్ర వైద్య గ్రంథం. 56 పత్రాలు గల అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథం ఆరంభంలో గ్రంథకర్త తన ఇష్ట దైవాన్ని స్తుతి గావించెను. ఈ గ్రంథంలో ఒక సంస్కృత శ్లోకానికి తాత్పర్యము వ్రాయబడింది.

ఈ గ్రంథంలో,

"వ.॥ పచ్చ కర్పూరము పలుగు రాతి బొడి గమ్మగాల్చిన పొడి మిరియాలు మాన పసపు మంచి పసపు సైంధవలవణము పాలతుత్తమైలతుత్తము తేనెబోసి నాలుగు జాములు మర్దించి కణికెలు చేసి పెట్టుకొని తేనెలోను రాచి కన్నుల బెట్టి తేను సకలమైన నేత్ర రోగాలు మానును''. అని నేత్ర వ్యాధికి వైద్యం చెప్పబడింది.

6. వైద్యము :

ఇది తెలుగులో వ్రాసిన తాళపత్ర వైద్య గ్రంథం. 8 పత్రాలుగల అసమగ్ర ప్రతి. గ్రంథం పేరు ఎక్కడా వ్రాయబడలేదు. గ్రంథ కర్త నామ వివరాలు తెలియలేదు.

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం.3690, కాల్.నం.: బి 7 - 37.

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం: 765

ఈ గ్రంథప్రారంభంలో కవి తన ఇష్ట దైవాన్ని స్మరించెను. ఇది ఒక మూలికా వైద్య గ్రంథం.

ఈ గ్రంథంలో,

" వ. ॥ కడుపునొప్పి నెత్తురు పారేటందుకు గచ్చపప్పు, ఇందుప్పు, వోమం, శొంఠి యీ నాలుగును పొడిచేసి మంచి బెల్లము కూర్చి మూడు దినాలు తినేది.

---

6. ప్రభుత్వప్రాచ్యలిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నం: 766.

viii. నేత్రవైద్యం :

''సర్వేంద్రియాణాం నయనం ప్రధానం'' అని లోకోక్తి. మరి అతిముఖ్యమైన కళ్ళను వివిధ రకాల జబ్బుల నుండి కాపాడుకోవడానికి మనిషి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. ఇప్పుడైతే అత్యాధునిక శస్త్ర చికిత్సల ద్వారా కంటి రోగాలను నయం చేసుకుంటున్నారు. కాని ఇప్పటికీ, ఎప్పటికీ ఆదరింపబడుతున్న ఆయుర్వేదంలో నేత్రవైద్యం ప్రత్యేకంగా వివరించబడింది.

ఈ వైద్యశాస్త్రాలలో 'వైద్య గ్రంథం' అనే తాళపత్ర గ్రంథంలో కళ్ళునీళ్ళుగారి కనిపించని వారి కంటికి పెట్టేమందు, ప్రబలమైన కామెర్లకు, వివిధ రకాల నేత్ర రోగాలకు మందులు వాటి వివరాలు తెలియజేయబడ్డాయి.

1. ఔషధ యోగములు :

ఇది తెలుగులో వ్రాసిన 83 పత్రాలు గల ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథంలో,

1. కన్నుల కాటుక : బీడి విత్తులు కాల్చిన మసి తు.3, చాయపన్ను కాల్చిన మసి తు.3, కరక్కాయ కాల్చిన మసి, తు.3, పాత నల్లమందు తు॥, పొంగించిన మైల తుత్యం, తు.౧ , పాల తుత్యం, తు.౧ , పటిక తు.౧ , లవంగాలు, తు.౧ , యివి నూరి వస్త్ర ఘాళితం చేసి అన్ని కంచుకంచం మీద వేసి ఆవు వెన్న వేసి రెండు జాములు మర్దన చేసి రాగి కరాటాన వుంచి వాయువున పుట్టిన నేత్ర రోగాలకు కన్నుల బెట్టేది.

దీనితో పాటు మరికొన్ని ఇతర రోగాలకు కూడ చికిత్స చెప్పబడింది.

2. <u>ఔషధ యోగములు</u> :

ఇది తెలుగులో వ్రాసిన 488 పత్రాలున్న తాళపత్ర ఆయుర్వేద వైద్య గ్రంథం. ఈ గ్రంథకర్త, నామ వివరాలు తెలియ లేదు.

ఇది పలువురి వైద్యుల అభిప్రాయాల వలె తోచుచున్నది. కొన్ని ప్రాచీన సంస్కృత గ్రంథాలలోని ఔషధయోగ శ్లోకాలు వున్నాయి. వానికి తెలుగులో తాత్పర్యాలు వున్నాయి. అక్కడక్కడ కొన్ని మంత్రాలు కూడా వున్నాయి. ఈ పుస్తకం ముఖ పత్రం మీద ''మాదేటి సర్వేశ లింగం వైద్యశాస్త్రము'' అని వ్రాయబడివుంది.

"ఖాసాను వ్రాసిన పుస్తకం, జ్వరాలకు ఔషదం. కర్పూరం తులం, రస సింధూరం తులం, శుద్ధిచేసిన గంధకం అరతులం, శుద్ధి చేసిన నాభి పావుతులం, పిప్పళ్ళు తులం, చిత్రమూలం నిమ్మకాయ అంతమున యీ వస్తువులు కలియనూరి నేళ్ళుపోసి కలియనూరి జాముసేపు నూరి, గురివింద గింజలం తేసి మాత్రలు చేసేది. నీడను యెండించి గడ్డి బెల్లంతో మాత్రలు నూరి యిచ్చేది. జ్వరము కొలిది రెండేసి పుంజీలు వగాడు పుంజీలు యిచ్చేది. ఈ ఔషధం పేరు భేది జ్వరాంకుశము"అని జ్వరానికి వైద్యాన్ని, మరియు కంటి జబ్బులకు కాటుక యోగం అను పేరుతో నల్ల జీడిగింజలు 3, నల్లగా బొగ్గు లాగున మాడ్చి మాడిన బొగ్గులు కంచం మీద వేసి రాగి ముంతతో మెత్తగా నూరి అందులో పచ్చ చినుం వేరిగించి దాని మీద వేసి బాగా మదించి

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2412.

నిమ్మకాయంత వెన్నవేసి బాగా మర్ధించి కవాటాన వుంచి వాయుకున్న కన్నులకు పెట్టితే కల్లులు, దురదలు, నీళ్ళు గారేది, మామనూ ఇది చేస్ని క్రియ అని వైద్యాన్ని వివరించెను.

3. రోగ చికిత్సా స్థానము :

ఇది తెలుగులో వ్రాసిన తాళపత్ర వైద్యగ్రంథం. 29 పత్రాలు గల అసమగ్ర ప్రతి. దీని గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఈ గ్రంథం మొదటి పత్రమున ''నానావిధ వైద్యము'' అని వ్రాయబడి ఉంది.

ఈ గ్రంథ ప్రారంభంలో,

''మా భస్మమౌను అది కండ్లకు పెసరు బేటంత వేసేది. గోకుడు, కండ్లు, నేత్ర దాహముది....... కంటి పువులు అయిరెలు కోడి రెషులు పసిబిడ్డ నేత్ర రోగాలు యివి మానును'' అని రాసి ఉంది.

ఇంకా ఈ గ్రంథంలో భస్మములు, చూర్ణములు, లేహ్యములు అంజనములు మొదలగు మందులను తయారు చేయు విధానములు వాటి వలన మాను రోగాల గురించి వ్రాయబడినది.

4. వైద్య గ్రంథం :

ఇది తెలుగులో వ్రాసిన 13 పేజీలును వైద్య గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇది అసమగ్ర ప్రతి.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2408.
3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 763.

ఇందులో వెంట్రుకలు నలుపు చేయు విధం, కళ్ళు, నీళ్ళు కారి కనిపించని వారికి కంటికి పెట్టే మందు, ప్రబలమైన కామెర్లకు, యెక్కిళ్ళకు, రక్తానికి, బాలింతలకి పెట్టు మందు, వూడి పడేందుకు, రాచపుండుకి, నేత్ర రోగాలకు, శూలాలకు వాత జ్వరాలకు, పైత్య జ్వరాలకు, జ్వరాలకు వాత పైత్య జ్వరాలకు, అజీర్ణం చేత వచ్చే జ్వరాలకు మొదలగు వాటికి మందులు, వాటి వివరాలు తెలుపబడ్డాయి.

5. <u>వైద్య గ్రంథం</u> :

ఇది తెలుగులో వ్రాసిన 41 పేజీలున్న వైద్య గ్రంథం. ఈ గ్రంథకర్త, నామ వివరాలు దొరకలేదు. ఇది అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథం మూడు అధ్యాయాలుగా ఉంది.

మొదటి అధ్యాయంలో :

1. రేచీకట్లకు,
2. నామ ముని అచేటందుకు,
3. పులిపిర్లకు
4. దమ్ము
5. సురుకు తెలుపు (సుర్య ను తెల్పే)

అవేగాక ఇందులో బహుమూత్రం, మధుమేహం, గ్రహణి, కడుపు నొప్పి మొదలగు వ్యాధులు చెప్పబడినవి.

రెండో అధ్యాయంలో పైన తెల్పిన రోగాలకు తగిన ఔషధాల తయారీలో ఉపయోగించవలసిన ద్రవ్యాలు, వాటి మానాలు తెలియ చేయబడింది.

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3947, కాల్.నం. డి 7 - 5.

మూడో అధ్యాయంలో తాంబ్ర భస్మం, శుద్ధ ధవళ భస్మం వాటిని తయారు చేసే విధానం తెలుపబడింది.

---

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3933, కాల్.నం. బి. 7 - 4.

IX. **అశ్వశాస్త్రం :**

ప్రాచీన కాలంలో రాజులకు, రాజ్యాలకు సహాయపడే వారిలో సైనికులు, ఏనుగులతో పాటుగా అశ్వాలు కూడా ప్రధానపాత్ర వహించాయి. బహుశా ! మానవుడు అశ్వాలను మచ్చిక చేసుకోవడంలో వున్న అంతర్యం అదే అయివుండవచ్చు. అంతేగాక రాజులు, మంత్రులు స్వారీ చేయడంలోనూ ప్రయాణ నిమిత్తం బండ్లను లాగడంలోనూ సహాయ పడడం అయివుండవచ్చు.

అశ్వాలు ఎన్ని రకాలో, ఎలాంటి అశ్వం ఎటువంటి పనికి వుపయోగపడుతుందో, ఏ జాతి అశ్వాన్ని యుద్ధంలో వుపయోగిస్తే జయం వరిస్తుందో, ఏ జాతి అశ్వాన్ని విలాసమైనటువంటి స్వారీలో వుపయోగిస్తారో, ఎలాంటి అశ్వాలు ఎక్కువగా బండ్లు లాగగలవో మొదలైన విషయాలను తెలియ జేసే శాస్త్రాన్నే ''అశ్వశాస్త్రం'' అనవచ్చు.

ఈ అశ్వాల గురించి మనదేశ చరిత్రను తిరగేస్తున్నపుడు ఛత్రపతి శివాజీ తెల్లని అశ్వాన్ని వాడినట్లుగా తెలుస్తుంది. శివాజీ తెల్లని అశ్వాన్ని వాడడానికి కారణం దానిని అశ్వాలలో మేలిమి జాతిగా గుర్తించి అయివుండవచ్చు లేక ఆ తెల్లని అశ్వం యుద్ధాల్లోనూ, దండయాత్రల్లోనూ తనకి విజయాన్ని చేకూర్చడంలో తోడ్పడి వుండడం వల్ల అయి వుండవచ్చు. ఏది ఏమయినా తెల్లని అశ్వాన్ని శివాజీ చేపట్టినప్పటి నుండి శివాజీ సామ్రాజ్యం విస్తరిల్లిందని ప్రతీతి.

ఈ వ్యాసకర్తకి లభించిన అనేక గ్రంథంలో అశ్వాల సుళ్ళు, రంగు , రూపు, గుణదోషాలు మొదలైన వాటి గురించి ఈ క్రింది విధంగా తెలియజేయబడింది.

1. <u>అశ్వశాస్త్రము</u> :

ఇది తెలుగులో వ్రాసిన 10 పేజీలున్న అశ్వశాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. సింహాద్రి నృసింహస్వామి కిది అంకితమిచ్చినట్లుగా గ్రంథకర్త గ్రంథాంతంలో చెప్పుకొనెను. ఇది అసమగ్ర ప్రతి.

గ్రంథకర్తలందరిలాగే ఈ అశ్వశాస్త్ర గ్రంథకర్త కూడ గ్రంథ ప్రారంభంలో తన ఇష్టదైవాన్ని

శ్రీవాణి అహిహాదిసేవితవచ శ్రీకాంత సద్భారతీ
లావణ్యాంగి విధాత రాణి నినునే లక్ష్యంబుగా నమ్మితిన్....

అని స్తోత్రము చేసెను.

ఈ గ్రంథంలో గుఱ్ఱముల సుళ్ళు, రంగు, రూపు గుణదోషాలు మొదలైన వాటి గురించి తెలియజేయబడ్డది.

ఉదాహరణకు,

మసవాక యింతలేక శశిమండలి మీద వినీలరోమమున్
విసవిస్సైన నీలమణి నిల్చిన జాడ్మున దెల్పజాయతో
మసలిన మేనన దెనుగు మస్తకముం ధనరారు చుండగా
ద్విసరి యనంగ బేరగు నధీశ్వర సర్వధనాపహారియై ?

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2402.

2. **అశ్వ చికిత్సాయోగములు :**

ఇది తెలుగులో వ్రాసిన 18 పత్రాలున్న పశువైద్య తాళపత్ర గ్రంథం. పేజీకి 8 వరుసలున్నాయి. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి. ఇది పద్య గ్రంథం.

ఈ గ్రంథంలో, గుర్రం లక్షణాలు, వాని రోగ లక్షణాలు తగిన చికిత్సలు వ్రాయబడ్డవి. ఇది తెలుగులో వ్రాసిన గ్రంథమైనా అక్కడక్కడ సంస్కృత శ్లోకాలు ఉన్నవి. వాటిలో కొన్నిటికి మాత్రమే తాత్పర్యాలు ఉన్నవి.

గుర్రం శరీరంలో వ్యాధికి గురయ్యే ప్రధాన అవయవాలుగా చెవి, మెడ, ముంచు, మోరను గుర్తించబడ్డాయి. ఈ గ్రంథం నుండి ఉదాహరణకు ఒక వైద్యం,

గుర్రానికి వచ్చే అతిసార వ్యాధి లక్షణాలు :

వాత నేత్రాలు తెల్లనై యుండును. శ్లేష్మనేత్రాలు..... వెన్నెరుగమ్ముగా వుండును. పైత్య నేత్రం యెర్రగా రక్తబిందువు వలె వుండును. జ్వర నేత్రం పచ్చగా బీర పూవుల వలె ఉండును. మంచి నేత్రాలు తెల్ల తామర పద్మం వలె ఉండును.

ఈ వ్యాధికి చికిత్సా విధానం :

పచ్చిబియ్యం రెండు అద్దలు యిగర బెట్టించుకొని దించుకొను అక్షణమందే పక్కియాకు కమికెడు తొక్కి ఆ ముద్ద ఆ వంటకం నట్టనడుమ గుంట చేసి ఆ యాకు ముద్ద అందులో పెట్టి వుడికిన తర్వాత చల్లార నిచ్చి ఆ యాకును, ఆ వంటకమును పిసికి గాత్రించేది. ఈ ప్రకారం మూన్నాళ్ళు చేస్తే అతిసారలు నిలుచును.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2400.

· <u>వ్రణవైద్య శాస్త్రం</u> :

సూక్ష్మక్రిముల వల్ల, పడిన దెబ్బల వల్ల, మట్టి వల్ల ఇంకా ఇతర కారణాల వల్ల ఏర్పడే కురుపులకు ఆయుర్వేదంలో చికిత్స చాలా చక్కగా చెప్పబడింది.

ఉదాహరణకి, "వ్రణ వైద్యం" అనే తెలుగు తాళపత్ర గ్రంథంలో కురుపులు వచ్చిన వారికి వైద్యం ఈ క్రింది విధంగా చెప్పబడింది.

"కాగిన వెనక వడగట్టి తీసుకుని భరణిలో వుంచి బట్ట కత్తిరించి చరిమి కురుపులకు వేయను కురుపులు మానును. ఇది రేఘట్టి మందుని పావుశేరు మైనం పావుశేరు నల్లగుగ్గిలం దుడ్డెత్తు, తెల్లగుగ్గిలం దుడ్డెత్తు, నునుగుడుపట్టు దుడ్డెత్తు, సన్నల వంగపట్టు ముక్కాలు పలం నూనెలో వేసి హింగు విరుగకాచి వడకట్టుకొని భరణిలో నుంచుకొని బట్టలు కత్తిరించి బట్టను చరిమి కురుపులకు వేయను కురుపులు మానును ఇది ఘట్టిమందు." అని చెప్పబడింది.

1. <u>వ్రణ చికిత్సలు</u> :

ఇది ధవళేశ్వరపు సోమలింగాచార్యులు గారిచే తెలుగులో రాయబడిన 80 పేజీల వైద్య విజ్ఞాన గ్రంథం.

ఇందులో ఎనిమిది ప్రకరణాలున్నాయి. వ్రణ రోగ కర్మ విపాకము, శారీరక వ్రణ విధానము, వ్రణ వైద్య గుణదోషము, వాతాదిక వ్రణనిదానము,

షైత్యాదిక వ్రణ నిదానము, రక్తాది దోష వ్రణ నిదానము, సుఖవ్రణ నిదానము, పక్వ వ్రణ లక్షణము, అసాధ్య వ్రణ లక్షణము, కుట్టతగిన వ్రణములు, క్రిమియుక్త వ్రణ చికిత్స, హస్త్రిదనాది లేపనము, దుష్ట వ్రణ లేపనము మొదలగు రోగాలకు చికిత్సలు వివరించడంతో పాటు కోష్ట లక్షణము, విద్ధ లక్షణములను శ్లోకాల ద్వారా వివరించడం జరిగింది.

వీటితోపాటు ధాతకీ చూర్ణము, త్రిఫలా చూర్ణము, చందనాది తైలము లను గురించి తెల్పబడినాయి.

2. <u>వ్రణ వైద్యము</u> :

ఇది తెలుగులో వ్రాసిన తాళపత్ర వైద్య గ్రంథం. 107 పత్రాలు గల అసమగ్ర ప్రతి. గ్రంథకర్త పేరుకాని, వివరాలుకాని తెలియ లేదు.

ఈ గ్రంథం ఆరంభంలో,

"వ ॥ కాగిన వెనక వడిగట్టి తీసుకొని భరణిలో వుంచి బట్టలు కత్తిరించి చరిమి కురుపు లకు వేయను కురుపులు మానును. ఇది రేఘట్టియందు ౨ పావు శేరు మైనంపావు శేరునల్ల గుగ్గిలం దుడ్డెత్తు, తెల్లగుగ్గిలం దుడ్డెత్తునురుగుడు పట్ట దుడ్డెత్తుసన్నుల వహ పట్ట ముక్కలు పలం నూనెలో వేసి పొంగు విరుగ కాచి వడకట్టుకొని భరణిలో నుంచుకొని బట్టలు కత్తిరించి బట్టను చరిమి కురుపులకు వేయను కురుపులు మానును. ఇది ఘట్టి మందు." అని వ్రాసి ఉంది.

ఈ గ్రంథంలో వ్రణ చికిత్స గురించి చెప్పబడింది.

---

1. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం హైదరాబాదు, ఏసిసి.నం. 11545 కాల్.నం. : 617, యస్ 15 వి.

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. : 768.

సుఖరోగ శాస్త్రం :

మానవులకు ప్రధానంగా వచ్చే జబ్బుల్లో, ఇప్పటి వరకు చెప్పిన రోగాలు ఒక ఎత్తైతే సాంసారిక జీవితం వలన వచ్చే సుఖరోగాలు ఒక ఎత్తు. ఇవి మనిషి జీవితాన్నే నాశనం చేస్తాయి. ఈ సుఖరోగాలు స్త్రీ పురుషులకి ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తాయి. స్త్రీ పురుష సంపర్కం వల్ల వచ్చే రోగాలను సుఖ రోగాలందురు. మానవులకు వచ్చే రకరకాల సుఖవ్యాధుల గురించి వాటికి చేయవలసిన వైద్యాన్ని గురించి, ఆ రోగాలు రాకుండా జాగ్రత్త పడవలసిన ఆవశ్యకతను గురించి ఈ క్రింది గ్రంథాల్లో చక్కగా వివరించబడింది. ఈ గ్రంథాల్లో చెప్పిన వైద్యాన్ని పరిశీలిద్దాం.

"సుఖ వ్యాధులు - చికిత్స" అనే తాళపత్ర గ్రంథంలో సుఖ వ్యాధులకు చికిత్సలు మందులు తయారు చేయు విధానం, ఆ ఔషధాలను సేవించే విధానం, పత్యాలు వివరంగా తెలియచేయబడ్డాయి. ఇందులో ఇవ్వబడిన కొన్ని చికిత్సలను గమనిస్తే....

1. చికిత్సా సారము :

తెలుగులో వ్రాసిన 'చికిత్సా సారము' అను ఆయుర్వేద వైద్యశాస్త్ర గ్రంథమిది. ఇది 434 పేజీలును సమగ్ర కాగిత ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలేమీ తెలియవు. ఇందు ప్రధానంగా సుఖరోగాలను గూర్చి విపులంగా రోగాల పేర్లు, వాటికి వైద్యం చెప్పటం జరిగింది.

ఈ గ్రంథం మొదటి పత్రంలో "ఇది ముడుంబ రామయ్యది చికిత్సా సారం" అని వ్రాసి ఉంది. 365 వ మరియొక పత్రంలో 'ధన్వంతరి నిఘంటువులో వలె చెట్ల పేర్లు శ్లోకాల్లో వ్రాయక ఇందులో కేవలం చెట్ల యొక్క

గుణాలు మాత్రమే వ్రాసినారు. ఈ భాగం కొంత సంస్కృతంలోను మరికొంత తెలుగులో వ్రాసి ఉంది.

ఇందులో పైన తెలిపిన విషయాలే గాక ,

| | |
|---|---|
| మరుగు రోగాలకు | - వాయు కషాయం, |
| బహు మూత్ర వ్యాధికి | - పంచకోళ్ళ కషాయం, |
| మేహశాంతికి | - జ్వరకషాయం, గోకుడుకు , తలనొప్పికి, |

దగ్గుకు, జ్వరతాపం, మొదలగు పెక్కు ఆయుర్వేద విషయాలిందు గలవు.

2. <u>నానావిధ వైద్యము</u> :

ఇది తెలుగులో వ్రాసిన తాళపత్ర గవైద్య గ్రంథం. 112 పత్రాలు గల అసమగ్ర ప్రతి. గ్రంథ కర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో,

"వ|| చిత్రమూలపు వేరు పట్టునూరి ముందు నిమ్మకాయంత మంచిబెల్లము నిమ్మకాయంత..... నూనె అరపడెడులో వేసి కలిపి పోయి మీద పెట్టి మంటవేసేది. రెండు పొంగులువస్తే దింపేది. గంటెడేసి లోనికి పుచ్చు కొనేది. వాడిశి బిల్లలు కరిగి పోవును. పథ్యము పుష్పులు సువర్జితము." అని వాడిశె బిల్లలకు చికిత్స పద్ధతి వ్రాయబడింది. ఈ విధంగానే అనేక రోగాలకు వైద్యం చెప్పబడింది.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 662, కాల్.నం. : డి 7 - 2.

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 759.

3. వైద్య గ్రంథములు :

తెలుగులో వ్రాసిన 37 పత్రాలును అసమగ్ర తాళపత్ర గ్రంథం ఇది. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇందు సుఖరోగాలకు కషాయాలు, మూత్రకుచ్చికి, మోగఊపిరికి, బిళ్ళకు మొదలగు వాటికి చక్కగా వివరించెను వీనితో పాటుగా కొన్ని గోషాలు చిట్కాలున్నాయి.

1. ఇంద్రియం నిలిచేటందుకు మందు :-

తెల్లదంతి, నల్లేరు గంధం తీసి గానుగ గింజదొలసి గంధం జేసి వేటన్నిందిన్ కలిపి గంధంలా చేసి వాన్ని మాత్రలాగా చేసుకొని నోట్లో వేసికొని కూడితే ఎంత సేపున్నను ఇంద్రియం నిలుచును.

2. పరమ రహస్యం :-

పాదర'సం, హంసపాది ఆకురసం కలిపి చేతులకు రాసుకొని స్త్రీని ముట్టుకుంటే ఆ స్త్రీ వశమగును.

ఈ విధంగా ఎన్నో రకాలు వివరించిన '' గోషాయి చిట్కాలు'' లాంటి గ్రంథం ఇది.

ఈ వైద్య గ్రంథము నందు వేరే ఆకులలో భగవంతుని సంబోధనా రూపమగు ప్రార్థన ఉంది. ఈ ప్రతిలో ఉన్న చివర పత్రాలు ఈ గ్రంథానికి సంబంధించినవి కావు. 1వ పత్రం నుండి వైద్య గ్రంథం అను పేరుతో ఆయుర్వేద వైద్య సలహాలున్నవి. ఏ వ్యాధికి ఏ ఔషధం ఇవ్వాలో, ఆ ఔషధం తయారు చేయు పద్ధతి ఎలాంటిదో ఇందులో వివరించబడింది.

ఇందులో వాడిన భాష వ్యావహారిక భాష అయినప్పటికీ ఈ భాష కొంత యాసగా ఉంది.

---

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, ఏసిసి.నం. 2822, కాల్.నం. డి 7 - 17.

4. సుఖరోగ చికిత్సా సంగ్రహము :

ఇది తెలుగులో వ్రాసిన 112 పేజీలున్న సుఖరోగ చికిత్సా సంగ్రహము అను వైద్య గ్రంథం. దీని గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది సమగ్ర కాగితపు ప్రతి.

ఈ గ్రంథ ప్రారంభంలో కొన్ని వ్యాధులకు చికిత్స చెప్పబడింది.

ఈ గ్రంథాంతంలో,

''వంగ భస్మము - వగయిరా శగనకు అనుపానము
రత్న పురుష - 3 షె
పల్లేరు కాయలు - 3 షె
గోబీ గింజలు - 3 షె
నేల తాడి - 3 షె
సపెద మిశ్రి - తులం ll 9 షె

ఇవి అన్నియు చూర్ణము చేసి మందులో కలిపి పంచదారతో యిచ్చేది.

ఏకాదశి చూర్ణము :

తెల్లమద్ది చెక్క - 4 తు ll, తంగేడు పువ్వు - 1 తు ll సుగంధి - 1 తు, చంగలువ కోష్టు - 1 తు, యష్టి మధుకం - 1 తు, తెల్ల గల్జేరు - 1 తు, తిప్ప తీగె 1 తు ll, జాజికాయ - 1 తు ll జాపత్రి - 1 తు, కళింగ రాష్ట్ర - 1/2 తు ll, దుంప రాష్ట్రము - 1/2 తు ll, వీటిని చూర్ణించి వస్త్ర కళికము చేసి పూటకు 1 తు ll చొప్పున చూర్ణమును కాఫీ చేసుకొని పుచ్చుకొనినచో పొత్తి, కడుపు శూలలు, ముట్టు శూలలు, ఋతు రక్తము,

జారుటగుట, కృత్రిమ గర్భము, పోవుట, బల నేరుము మొదలగునవి తగ్గి అర్ధమండలము దినములు అగుసరికి మిక్కిలి బలవంతులుగా నగుదురు ఇది స్త్రీలకు ఎక్కువగా పని చేయును''. అని చికిత్స చెప్పబడింది.

ఈ గ్రంథంలో సుఖరోగ చికిత్సలే కాక మరికొన్ని రసశుద్ధులు, తేలుకాటు మున్నగు వానికి చికిత్సలు చెప్పబడినవి. ఈ గ్రంథంలో ఆంగ్ల పదములు, ఆంగ్లమున ఔషధముల పేర్లు ఉన్నాయి. కొంత పెన్సిలు వ్రాత కలదు.

5. <u>సుఖ వ్యాధుల చికిత్స</u> :

ఇది తెలుగులో వ్రాసిన సుఖ వ్యాధుల చికిత్స అను వైద్య గ్రంథం. 13 పత్రాలు గల తాళపత్ర అసమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో సుఖవ్యాధులకు చికిత్సలు, మందు తయారు చేయు విధానము, సేవించు విధానములు తెలుపబడినవి. ఉదాహరణకు,

ఋతు శూలలకు :

నువ్వులు - తు- ౧
యెల్లివుల్లి - తు- ౧
జీడిగింజలు - తు- ౧
బెల్లము - తు- ౧

యివి నాలుగు నూరి మాత్రలు చేసి మూడు రోజులు సేవించేది. పెసిడి పత్యము.

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3407, కాల్.నం : డి. 7 - 24.

సవాయలకు :

| | | |
|---|---|---|
| ఇంగిలీకం | - | తు ౧ |
| కొరంజీవామం | - | తు ౧ |
| కూరాసానివామం | - | తు ౧ |
| వామం | - | తు ౧ |

జీడిగింజల రసాన్ని నూరి శనగ గింజలంత వేసి మాత్రలు చేసేది. పత్యం లేదు.

6. <u>సుఖరోగ చికిత్సాసార సంగ్రహము</u> :

ఇది తెలుగులో వ్రాసిన 149 పేజీలున్న వైద్యశాస్త్ర గ్రంథం. దీని గ్రంథకర్త శ్రీ అగస్త్యుడు. ఇది అసమగ్ర కాగితపు ప్రతి.

ఈ గ్రంథాంతంలో,

"దగ్గుకు :- కుంకుమ పువ్వు ? గురిగింజల యెత్తు, మిరియాలు 1 తులము, తేనె 1/2 తులం, నల్లమందు 3 ..... ల యెత్తు, యివి మెత్తగా నూరి 10 మాత్రలు చేసి 5 రోజులు యిచ్చేది. యిచ్ఛా పత్యము" అని రోగముకు చికిత్స చెప్పబడింది.

ఈ గ్రంథంలో వైద్యమునకు సంబంధించిన శాస్త్రీయ కొలమానములు, ఔషధములు వండే యంత్ర వివరాలు, పుటము చేయు రీతులు, రోగ లక్షణములు, ఔషధ వివరములు, ఔషధములు శుద్ధి చేయు విధానములు మొదలగు వాటిని గురించి వ్రాయబడినది. ''ఇది అగస్త్య ప్రోక్తము'' అని గ్రంథంపైన వ్రాయబడింది.

---

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3625, కాల్.నం : టి. 7 - 30.

6. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3406 కాల్.నం : టి. 7 - 25.

7. <u>సుఖరోగ చికిత్సా సారసంగ్రహము:</u>

శ్రీ అగస్త్యుడు వ్రాసిన ''సుఖరోగ చికిత్సాసార సంగ్రహము అను 149 పేజీలున్న ఆయుర్వేద వైద్యశాస్త్ర గ్రంథం. ఇది అసమగ్ర ప్రతి. ఇది తెలుగులో వ్రాయబడింది.

ఇందు సుఖరోగాలను తెలియజేస్తూ, వాటికి తగిన వైద్యాన్ని చెప్పారు. అంతేగాక వైద్యానికి సంబంధించిన శాస్త్రీయ కొలమానములు

| | | |
|---|---|---|
| 8 ఆవగింజలు | - | 1 యవ |
| 4 యవలు | - | 1 గురిగింజ ఎత్తు |
| 3 గురిగింజల ఎత్తు | - | 1 వల్లము |
| 7/8 గురిగింజల ఎత్తు | - | 1 మాసము |
| 4 మాషముల ఎత్తు | - | 1 శాణము / నిష్కము |
| 6 మాషముల ఎత్తు | - | 1 గద్యాణము |
| 10 మాషముల ఎత్తు | - | 1 కర్షము |
| 4 కర్షముల ఎత్తు | - | 1 పలము |
| 4 పలముల ఎత్తు | - | 1 కుడువము ...... |

ఈ విధంగా తెలియజేస్తూ, వీనితో పాటుగా ఔషధాలు వండే యంత్ర వివరాలు, పుటము తయారు చేయు రీతులు, రోగలక్షణాలు, ఔషధ వివరాలు, ఔషధాలు శుద్ధి చేయు విధానము మొదలగున్నవి తెలియజేయబడినవి.

ఈ గ్రంథములో సుఖరోగాలతో పాటుగా మానవులకు వచ్చే సాధారణ జబ్బులను గురించికూడ చక్కగా వివరించటం జరిగింది.

---

7. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం, హైదరాబాదు, ఎసిసి.నం:3406, కాల్.నం.టి7-25

౮ . సుఖరోగ చికిత్సా సంగ్రహము :

ఇది సుఖరోగాలకు సంబంధించిన ఆయుర్వేద వైద్యశాస్త్ర గ్రంథం. ఇది తెలుగులో వ్రాసిన 112 పేజీలున్న కాగితపు ప్రతి.

ఈ గ్రంథంలో వివిధ సుఖరోగాలు తెలియజేస్తూ, వాటి అన్నింటికి వైద్యాన్ని కూడా చెప్పటం జరిగింది. వాటిలో మచ్చుకి —

పచ్చసెగకు చికిత్సలు :

{అ} కన్నెమామిడి చెక్కరసము తు॥ ½ ఏలకల చూర్ణం ½ తు॥
కలిపి ప్రతి దినము పూట పూటకు యిచ్చేది —

{ఆ} సూరెకారము - 1తు॥ రెవలచిన్ని - 1తు॥ రాతి నార - 1 తు॥
కర్పూర శిలాజిత్తు - 2 తు॥..... జకాయం 4౦తు॥ కేడి - 1తు॥
పచ్చకర్పూరము ½ తు॥ ఏలకులు - 2తు॥ దాల్చిన....1 తు॥
ఇవి చూర్ణము చేసి ముప్పది తులముల పంచదార పాకముబట్టి అందు....
చి పూటకు - 1తు ॥ చొప్పున పుచ్చుకొనవలెను.

{ఇ} వరగొకి వేరు చెక్క - 2తు ॥ తోంగముస్తెలు - 2 తు ॥, చలవ
మిరియాలు - 2తు॥, అత్వరువు - 1 తు ॥, ఇవి కలిపి పూటకు
½ తు ॥ చొప్పున అరటి పండులో ఉంచి పుచ్చుకొనేది. ఈ
విధంగా వైద్యాన్ని చెప్తూ, కొన్ని రోగాలకు చూర్ణాలు తెలియజేస్తూ, అవి
తయారు చేయు పద్ధతి చెప్పబడింది.

---

౮. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3407, కాట్.నం. డి 7 - 24.

xii . శస్త్ర చికిత్స :

ఆయుర్వేదంలో ఇప్పటివరకు చర్చించిన వైద్యాలన్నీ ఔషధ వైద్యాలుగా చెప్పబడుతున్నాయి. వీటితోపాటుగా శస్త్రవైద్యం మరొకటుంది. ఆయుర్వేదాన్నంతటినీ ఔషధ వైద్యమనీ, శస్త్ర వైద్యమని రెండు భాగాలుగా విభజించవచ్చు. ఔషధ వైద్యం అంటే కేవలం మందులతో రోగాలకు చికిత్స చేయుటమన్నమాట. కొన్ని వ్యాధులకు కేవలం ఔషధాలు చాలు, మరే ఇతర చికిత్సా అవసరం లేదు. అలా కాకుండా కొన్ని వ్యాధులు కేవలం ఔషధ చికిత్స వల్ల నయం కావు. వాటికి శస్త్రచికిత్స అవసరం ఉంటుంది. కాబట్టి కత్తికోత పడితీరాల్సిందే. ఈ శస్త్రచికిత్సలను గురించి వివరించే శాస్త్రాన్నే శస్త్రవైద్య శాస్త్రం అంటారు. ఈ శస్త్ర చికిత్స అనేది చరక సుశ్రుతుల కాలం నుండే ఉన్నదనీ ఆనాడే దానికి నాంది ఏర్పడిందనీ చరిత్ర ద్వారా మనకు తెలుస్తుంది. శరీరంలోని ప్రతి అవయవానికీ ఈ శస్త్ర చికిత్స చేయబడుతుంది. దీనికి సంబంధించిన వివరాలు ఎక్కువగా ఆధునిక వైద్య గ్రంథాల్లో కనిపిస్తున్నాయి.

''నేటి కాలంలో చేయబడుతున్న పెద్ద పెద్ద ఆపరేషన్లన్నీ సుశ్రుత సంహితలో వర్ణించబడ్డాయి. ఈ సంహితలో ఈ దిగువ పేర్కొనబడ్డ విషయాలు కనిపిస్తాయి. 1. సూత్ర స్థానము, 2. నిదాన స్థానము 3. శారీర స్థానము, 4. చికిత్సా స్థానము, 5. కల్ప స్థానము, 6. ఉత్తర స్థానము అనే ఆరు అధ్యాయాలు ఈ గ్రంథంలో ఉండగా నాలుగో అధ్యాయమైనటువంటి చికిత్సా స్థానంలో పలురకాల వ్యాధులకు సామాన్య చికిత్సలు, ఆపరేషన్లు, విపులంగా చెప్పబడ్డాయి.

---

1. పుటసంఖ్యలు 17 - 18, ఆయుర్వేదము - ఆధునిక శాస్త్రీయ పద్ధతిని దాని వికాసము - డా॥ ఆర్యసోమయాజుల సుబ్బారావు.

'సేద్యం - వైద్యం' అనే 235 పేజీల తెలుగు గ్రంథంలో పూర్వ కాలంలో శస్త్రచికిత్స నిపుణులు సుశ్రుతాచార్యులేనని ఈ గ్రంథకర్త ఐన శ్రీ పించెళి లింబాద్రి రెడ్డి పేర్కొన్నారు. ఇంకా ఈ గ్రంథంలో వనమూలికల ప్రభావం, సమతుల్యాహారం, పండ్లు - రసాలు, ఆకుకూరలు, పువ్వులు, గడ్డలు (దుంపలు) మొదలైన వాటి గురించి కూడ చక్కగా వివరించారు. [2]

---

2. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, , హైదరాబాదు, ఏసిసి.నం.32625 కాల్.నం. 615.537, యల్629యస్

xiii. లేహ్యాలు - భస్మాలు - రసాలు - తయారు చేయుట - శుద్ధిచేయు శాస్త్రం :

ఆయుర్వేద వైద్య విధానంలో కొన్ని రకాల రోగాల చికిత్స కోసం భస్మాలను, లేహ్యాలను రసాలను ఉపయోగించడం జరుగుతుంది. వాటికి సంబంధించిన కొన్ని ఆయుర్వేద వైద్య గ్రంథాలను పరిశీలించినట్లైతే అనేక రకాల భస్మాలు లేహ్యాలు, రసాలు వాటిని తయారు చేయు విధానం చెప్పబడింది. ఉదాహరణకు ఈ వ్యాసకర్తకి లభించిన గ్రంథాలను గమనించండి.

1. రసములు - కషాయములు తయారు చేసే పద్ధతులు - ఉపయోగాలు :

ఇది తెలుగులో రాసిన 16 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. ఇది పద్య రూపంలో ఉంది. ఈ గ్రంథకర్త నామ వివరాలేమీ దొరకలేదు.

ఈ ప్రతిలో ప్రారంభం ఉంది కాని చివరి భాగం లేదు. మధ్య పత్రాలు కూడా కొన్ని లేవు.

ఈ గ్రంథంలో ఆయుర్వేద ఔషధాలు, కషాయాలు తయారు చేసే పద్ధతి, వాటి ఉపయోగాలు వివరించబడి ఉన్నాయి.

2. రసప్రదీపిక :

ఇది శ్రీ ముడుంబ వేంకటాచార్యులు తెలుగులో రాసిన 126 పేజీల గ్రంథం.

ఈ గ్రంథం 3 ఆశ్వాసాలుగా విభజింపబడి ఉంది. ఇందులో పాదరసం పుట్టుకను గురించి, మహా రసాలు, ఉపరసాలు, సామాన్య రసాలు,

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, ఏసిసి.నం. 3621,
కాల్.నం : డి. 7 - 26.

పాషాణ భేదాలు, వజ్రాలు, రత్నాలు, బంగారం మొదలైన లోహాల గురించి వివరించబడి ఉంది. ఇంకా ఔషధాల తయారీ, వాటి నుపయోగించే విధానం తెలియజేయబడింది. ఉదాహరణంగా సంస్కృత శ్లోకాలు, వాటికి తాత్పర్యాలు ఇవ్వబడ్డాయి.

3. ఔషధ యోగములు[3] :

ఇది తెలుగులో వ్రాసిన 172 పత్రాలున్న ఆయుర్వేద వైద్య శాస్త్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర తాళపత్ర ప్రతి.

ఈ గ్రంథంలో,

''పాదరసం పెంకులో పోసి జిల్లేడు పాలు చురుకు యిస్తే భస్మం అవుతుంది. ఇది అన్ని రకాల రోగాలకు యివ్వవచ్చు. ఆ భస్మం తో టి వీరము, నవాక్షారము చేర్చి నూరితే బాల రసమౌతుంది.

గంధకానకు - నెల్లికాయ గంధకము చట్టిలో పెట్టి నేలి ఆకు రసం చురుకు యిచ్చి యెత్తుకునేది. అది యెనక కరిగిస్తే పూస అవుతుంది. ఇది అన్ని రకాల వ్యాధుల్ని మాన్పుతుంది. ఈ గంధకము, బాలరసము కూర్చుకుంటే ఏ వేళన్నైనా అవసరపడుతుంది. అని పాదరసం, గంధకం తయారు చేసే విధానం చెప్పి, ఇంకా రసకట్టు, కల్లుము మొదలైన మందులను తయారు చేసే పద్ధతులు తెలుపబడ్డాయి.

---

2. హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయం, హైదరాబాదు, ఏసిసి.నం. 255, కాల్.నం.: టి 610, పి 55 ఆర్.

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2415.

4. ఔషధ యోగములు :

ఇది తెలుగులో వ్రాసిన 206 పేజీలున్న వైద్య గ్రంథం. ఇది సమగ్ర కాగితపు ప్రతి. ఈ గ్రంథ కర్త నామ వివరాలు తెలియలేదు. ఇది పద్య గ్రంథం.

ఉదాహరణకి ఈ గ్రంథంలో చెప్పిన వైద్యాలలో ఒకటి,

"వసనాభి గంధక రస హేమమాక్షికల్ - సమము గూర్చియు వాటి సమము వుక్కు
భస్మంబు లడి తామ్ర భస్మంబు నొకపాలు - హంసపాదియు దమలపాకు రసము
గూర్చి మర్దనచేసి గుళికలు గావించి - చేర మన్నులు లెస్స చేసినట్టి
కుప్పె బోసియు యిసుక కుండకు ముప్పాలు - నించి కుప్పెయు మీద నుంచి యిసుక
చల్లనైనను నాభి చతురంశ మొసగియు - మరిచముల్ నంతటి సరియ వేసి
ఆర్ద్రక స్వరసాన యహమెల్ల మర్ది ంచి - గుంజెత్తు పూటకు గొనెయనేని"

5. దర్పణము :

ఇది తెలుగులో వ్రాసిన దర్పణము అను ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. 100 పత్రాలున్న అసమగ్ర ప్రతి. దీని గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో మందులు శుద్ధిచేయు విధములు, భస్మాదులు తయారు చేయు విధములు, వివిధ రకములైన మందుల తయారీలు, వాటి నుపయోగించు విధములు, పథ్యాను పానాదులు వ్రాయబడినాయి. ఉదాహరణకు,

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2407.

"పచ్చ [పత్య] శెకకూ !

కొండ్లపిండిఆకు, హంసపాది ఆకు, కన్నెముగాకు, ఆ దొండ్ల ఆకు, సమభాగం నూరి, గెచ్చకాయం త్నెశి మాత్రలు, పూటకు మూడు మాత్రలు చొప్పున, మొగిలి చన్నుల రసం వొంతున్ను, దిగు మట్టు నూనె వొంతున్నూ, రెండూ గిద్దెడు శెశి, అందు ...... యీ మూడు మాత్ర పడవేశిసూనే, వొక్కక్క మాత్ర తేస్కుని మింగ్గేది. తరువాత యీ వుండ్లిపోయ్యి అనుపానం పుచ్చుకొనేది. ఇచొప్పున.... డు రోజులు శేవించేది.

6. <u>రసప్రదీపిక</u> :

ఈ రసప్రదీపిక అనువైద్యశాస్త్ర గ్రంథం శ్రీ ముడుంబ వెంకటాచార్య వ్రాసెను. ఈ కవి తన బంధువు అయిన శ్రీ బట్టరు నరసింహాచార్యుని ఉద్దేశించి వ్రాసెను. అన్ని కావ్యములు వలె కవి ఇందు ఇష్ట దేవతా, గురువు, వైద్యకవులనుప్రార్థించి కావ్యము ప్రారంభించెను. ఇది పద్య గ్రంథం. ఇందు మూడాశ్వాసములు కలవు.

ఇందు రోగోత్పత్తి, ప్రభావం, దోష నిర్ణయం, శుద్ధ, అంతర్గత రస సంభవం, రస భస్మమార్గాలు, సేవా విధానం, ధంప, మహా సాధారణ రస వివరాలు, నవరత్న, లోహలక్షణ, శుద్ధ భస్మ, సింధూర సేవా మహాత్యాలున్నవి.

---

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం.606, కాల్.నం. బి 7 - 22.

6. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3550, కాల్.నం. బి 7 - 32.

7. దర్పణము :

ఇది తెలుగులో వ్రాసిన ఆయుర్వేద వైద్యశాస్త్ర గ్రంథం. నూరు పత్రాలున్న తాళపత్ర గ్రంథం. ఇది అసమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియవు.

ఈ గ్రంథం పేరు ముఖ పత్రంలో "దర్పణము" అని ఉంది కాని గ్రంథంలో ఈ పేరు ఎక్కడా కనిపించదు.

ఇందు మందులు శుద్ధి చేయు విధానం, తాళక భస్మం, కూష్మాండిక భస్మం మొదలగు భస్మాలు తయారు చేయు విధానములు, పలు రకాల మందుల తయారు, వాన్ని ఉపయోగించు విధం., పత్యానుపానాదులున్నవి.

8. తాళకాది శుద్ధి :

ఇది తెలుగులో వ్రాసిన తాళకాది ద్రవ్య శుద్ధి శాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథము వైద్య గ్రంథం. ఈ గ్రంథ కర్త నామము తెలియలేదు.

ఈ గ్రంథ ప్రారంభములో,

"వ ॥ తమలపాకుల రసము, కాక రాకు రసము, నేల తాడిగెడ్డల రసము
దొండాకు రసము దుష్టపాకు రసము మోదుగ చెక్కరసము, చిత్రమూలపు వేరు చెక్క రసము
ఊడుగ వేళ్ళ చెక్క రసము రేల వేళ్ళు ఉమ్మెత్త, గుంటకలగరాకు గలిజేరాకు
ఈ చెప్పిన పసళ్ళ చేత నొక్కక్క పసరున -ఒసి ఘడియలు మర్దన చేసిన ద్రావక

---

7. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 606,
కాల్.నం. : బి. 7 - 22.

ముగాను మర్దించేది. ఆ రసము శుద్ధి అవును. అవుషధాలకు కూర్చుకునేరు. తాళక శుద్ధి. అథ తాళక రస శుద్ధి : ''. అని వ్రాసి ఉంది.

ఈ గ్రంథం ఒక సంస్కృత గ్రంథమునకు అనువాద గ్రంథము. ఈ గ్రంథము నందు లోహమును శుద్ధి చేయు విధానమును గురించి తెలుపబడినవి.

9. <u>భిషక్కు ధా:ర్యమ్ము :</u>

ఇది శ్రీ కంథముసాటి వెంకట భట్టు తెలుగులో వ్రాసిన ఆయుర్వేద వైద్యశాస్త్ర గ్రంథం. ఇది పదునాలుగు పత్రాలున్న తాళపత్ర గ్రంథం. ఇది అసమగ్ర ప్రతి, పద్య గ్రంథం.

ఈ ప్రతిలో ఆది నుండి రెండాశ్వాసాలున్నవి. ఈ గ్రంథం పూర్తి నట్టుగా ఇందు ఎక్కడా వ్రాయలేదు. కాని గ్రంథాన్ని గురించిన వివరాలు గ్రంథకర్త, ప్రతి విలేఖనంలో, ''ఇతి శ్రీమదన ఘోరాష్ట్ర వరప్రసాద నాధి ప కవితా ధురీణ సకల విద్యాప్రవీణ వరితస గో .................. పవిత్రాప స్తంబ సూత్ర కంథ .................. రాము నాంవ్వాయ పుత్ర కవితా వైద్య సముద్ర వెంకటభట్టు ప్రణీతంబైన భిషక్కు ధారణావంబోను మహా ప్రబంధంబు నందు సర్వ జ్వర నిదాన రీతి లంఘన ప్రకారంబులం గలయ ద్వితియాశ్వాసము సంపూర్ణం ఐ ం'' అని వ్రాయడం వల్ల ఈ ప్రతి అసమగ్రం అని చెప్పవచ్చు.

ఇందు వైద్య ప్రశంస, దూత లక్షణం, శకున సాముద్రిక,

---

8. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం, హైదరాబాదు, ఎసిసి.నం:5326, కాల్.నం: టి7-11.

చంద్ర గర్భ నిర్ణయం, జ్వర నక్షత్ర పరిమితం, దేహ అష్టస్థాన పరీక్ష, అజీర్ణ నిర్ణయం అనే అంశాలు ప్రథమాశ్వాస మందును, సర్వ జ్వర నిదాన రీతి లంఘన ప్రకారాలు ద్వితీయాశ్వాసం నందు ఉన్నవి.

10. రసములు, కషాయములు తయారు చేయు పద్ధతులు - ఉపయోగములు :

తెలుగులో వ్రాసిన 16 పత్రాలున్న ఆయుర్వేద వైద్యశాస్త్ర అసమగ్ర తాళపత్ర గ్రంథమిది. ఇది పద్య కావ్యం. దీని కృతికర్త, నామ వివరాలు తెలియవు. ఈ గ్రంథంనందు ఆయుర్వేద ఔషధాలు, కషాయములు తయారు చేయు పద్ధతి, వాటి ఉపయోగాలున్నవి. అందుచే దీనికి ఈ పేరు వచ్చింది. కాని ప్రతిలో గ్రంథం పేరు లేదు.

ఈ ప్రతిలో గ్రంథాది ఉంది, కాని గ్రంథాంతం లేదు. ప్రతి మధ్య పత్రాలు పోయినవి. (16 వ పత్రం నుండి 23 పత్రం వరకు) ఈ ప్రతి స్వల్పంగా క్రిమి దష్టమైంది. కొన్ని పత్రాలు మాత్రం బాగా శిథిలమైనవి. లిపి కూడ స్పష్టంగా లేదు. ప్రతి విలేఖనంలో స్వల్పంగా దోషాలున్నవి. ఈ ప్రతిలో సంస్కృత శ్లోకాలు, వాని అన్నింటికి తెలుగులో టీకలున్నవి. ఇది అముద్రిత గ్రంథం.

11. రస ప్రదీపిక :

ఇది శ్రీ ముడుంబ వెంకటాచార్యుడు తెలుగులో వ్రాసిన ఇరవై ఏడు పత్రాలున్న ఆయుర్వేద వైద్యశాస్త్ర గ్రంథం. ఈ గ్రంథం అంతా పద్యాలలో వ్రాసి ఉంది. ఇది అసమగ్ర ప్రతి.

---

9. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 5326, కాల్.నం. టి 7 - 11,

10. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3621, కాల్.నం. టి 7 - 26.

ఇందు ప్రతి విలేఖనంలో, '' ఇదిశ్రీమద్వైద్య వినోద శ్రీవత్స గోత్రాను మోద వేదాంతాచార్య పుత్ర శ్రీ నరసింహ ప్రసాద లబ్ధ కవితాచాతుర్య ముడుంబ వెంకటాచార్య ప్రణీతంబైన రస ప్రదీపికయనే వైద్యశాస్త్రంబు నందు నవరత్న సిధాన, శుద్ధి భస్మయోగంబులం గల చతుర్థాశ్వాసము'' మరియు '' రుధిరోద్గారి నామ సంవత్సర వైశాఖ శుద్ధ ఆదివారం రోజుకు దాంగంగ రాజు వేదాంతం జగన్నాథాచార్యుల గారి ప్రతినున్న ప్రకారం ఈ రస ప్రదీపిక వ్రాసుకోవడమైనది''. అని ఉంది.

ఇందు వ్యాధులు, వాటి చికిత్సా విధానం వ్రాసి ఉంది. ప్రస్తుతం ఈ ప్రతిలో నాలుగాశ్వాసాలున్నవి. ప్రథమ, ద్వితీయాశ్వాసాలు అసమగ్రంగాను తృతీయ, చతుర్థాశ్వాసాలు సమగ్రంగా ఉన్నవి.

---

11. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3530, కాల్.నం. : డి 7 - 12.

xiv <u>మూలికా గుణాలు</u> :

ప్రకృతిలో దొరికే వనమూలికలే ఆయుర్వేద వైద్యంలో ఎక్కువగా వాడబడుతున్నాయి.

ఈ వ్యాసకర్తకి లభించిన ఈ గ్రంథంలో క్రింది విధంగా వ్రాయబడింది.

" వ ॥ కుసుమకు మందు పల్లేరు ముండ్లు నిమ్మకాయ లే .....కుసుమ మానును.

§18 - ప్రత్తి వాకుడు గింజలు నేతిలో నూరి, గుళికలు చేసి గుంట గలజేరు వేరున్ను కాకరాకు పసరున్ను చలువ మిరియాలున్ను కూడా నేతితో సేవింప నుబ్బసము కాశలు మానును'' అని రాసి వుంది.

అంతేగాక ఈ గ్రంథంలో కొన్ని రోగాలకి చికిత్స చెప్పడమే కాకుండ వివిధ రకాల మూలికలను ఉపయోగించే పద్ధతి కూడా చెప్పబడింది.

1. <u>మూలికా ప్రయోగము</u> :

తెలుగులో వ్రాసిన మూలికా ప్రయోగము అను తాళపత్ర గ్రంథం. 119 పత్రాలు గల అసమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలేమీ తెలియలేదు.

ఈ గ్రంథ ప్రారంభంలో కుసుమ రోగానికి వైద్యంగా

'' వ ॥ కుసుమకు మందు పల్లేరు ముండ్లు నిమ్మకాయంత ...... కుసుమ మానును

§18 - ప్రత్తి వాకుడు గింజలు నేతిలో నూరి, గుళికెలు చేసి గుంట గల జేరు వేరున్ను కాకరాకు పసరున్ను చలువ మిరియాలున్న కూడా

నేతితో సేవింప నుబ్బసము కాశలు మానును''. అని వ్రాసి ఉంది.

ఈ గ్రంథ మందు కొన్ని రోగాలకు చికిత్స చెప్పబడింది. మరియు వివిధ రకముల మూలికలను ఉపయోగించు పద్ధతి చెప్పబడినది.

2. దివ్య మూలికా విజ్ఞాన దీపిక :

ఇది వరదా సూర్యారావు గారు తెలుగులో రాసిన 210 పేజీల గ్రంథం.

ఈ గ్రంథంలో రకరకాల మూలికలు, వాటి ఉపయోగాలు, అవి ఏఏ రోగాల్ని నివారించటానికి ఉపయోగపడతాయో వివరించారు. ఇందులో వృక్ష జీవ నిర్ణయం, మూలికా గ్రహణం, దివ్య మూలికలు, మూలికా ప్రభావం, వంధ్యాస్త్రీ చికిత్స, జ్వర హర యోగం, బాలరక్షాకర యోగం, వృక్ష విచిత్ర కల్పం, రోగ హరం, శిరోజ సంరక్షకం, విషహర చికిత్స, పశురోగ చికిత్స, మొదలైన అంశాలు చక్కగా వివరించబడ్డాయి.

ఇందులో రోగాలు, చికిత్సా విధానాలు మూలికా గుణాలు, వాటి ఉపయోగాలు శ్లోకాలు ప్రమాణంగా చూపుతూ తెలియజేయబడ్డాయి.

3. దివ్యమూలికా విజ్ఞాన దీపిక :

ఇది వరదా సూర్యారావు గారు తెలుగులో రాసిన 210 పేజీల గ్రంథం.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 760.
2. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం హైదరాబాదు, వెసిసి.నం. 9818, కాల్.నం. 610, యస్ 77 డి.

ఇందులో రకరకాల మూలికలు, వాటి ఉపయోగాలు, అవి ఏఏ రోగాలను నివారించటానికి ఉపయోగపడతాయో వివరించటంతో పాటుగా వివిధ రకాల రోగాలకు చికిత్సలు చాలా చక్కగా వివరించబడ్డాయి. విషహర చికిత్స కూడా ఈ గ్రంథంలో ఒక అంశంగా చెప్పబడింది. ఇందులో రోగాలకు చికిత్సా విధానాలు, మూలికా గుణాలు, వాటి ఉపయోగాలు శ్లోకాల ద్వారా తెలియజేయబడ్డాయి.

---

3. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నం. 9818, కాల్.నం. : 615.532, వి 617 ఏ.

కూరగాయల గుణాలు :

వన మూలికలతో పాటు మనం ప్రతిరోజూ ఉపయోగించే ఆకు కూరల్లో, కూరగాయల్లో కూడా కొన్ని రోగాలను నిరోధించడానికి, శరీరంలో కొన్ని గుణాలను పెంచడానికి ఉపయోగపడే ధాతువులున్నాయని ఆయుర్వేద శాస్త్రం చెప్తుంది.

ఈ వ్యాసకర్తకి లభించిన కొన్ని గ్రంథాలలో వైద్యానికి సంబంధించిన విషయాలు, ప్రకృతిలో దొరికే కూరలు, ఆకులు మొదలైన వాటి లక్షణాలను గురించి వ్రాయబడింది.

ఉదాహరణకు :

* "బలుసు కూర గుణం !

చలువగు తిక్త గుణంబగు
వెలయు గురుత్వంబు జేయు వింశతి మేహం
బులు గ్రహిణి వ్యాధులుడుగును
కొలదిగ రుచికరము బలుసుకూర ధరిత్రిన్ ।

"తులసి కరివేము గుణం ।

శ్రీ తులసి కరివేములు
ప్రీతిగ రుచి దీపనంబడెంపును కాననే
బాగ్యిగ నటు గ్రాహియునగు
వాత శ్లేష్మంబు లణచు వసుమతిలోనన్ ।

" గోరిమిడాకు గుణం ।

వాతంబు రెల్ల జాడ్య విఘాతము
పాషాణ మూత్ర గదలణంచున్
జాతమగు శ్లేష్మ రోగము
ఖాత శితిక్యంబు గొలిమిడాకు ధరిత్రిన్ ।

అని వివరించబడింది.

---

* ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం, హైదరాబాదు,
ఎసిసి.నం:3624, కాల్.నం:టి7-29

## XVI. పక్షి - పశువైద్య శాస్త్రం :

పక్షులకు సంబంధించిన వైద్యం ఆయుర్వేదంలో ఏనాటి నుండో వున్నది. ముఖ్యంగా ఇళ్ళల్లో పెంచుకునే పావురాలకు, కోళ్ళకు వచ్చే జబ్బుల గురించి, వాటికి చేయవలసిన వైద్యాన్ని గురించి చాలా చక్కగా చెప్పబడింది. అంతేగాక పక్షులలో ఉన్న రకాలు, వాటి పేర్లు, వానికి వచ్చే జబ్బులు వానికి చేయవలసిన వైద్యాన్ని గురించి తెలియజేసే శాస్త్రాన్ని పక్షిశాస్త్రమని చెప్పవచ్చు. వార్తలు పంపించడానికి ఉపయోగపడే పావురాలు పందాలకు ఉపయోగపడే కోళ్ళు అలాగే కోడిపుంజులలోని రకాలు, వాటి రంగును బట్టి డేగపుంజు అని కాకి పుంజు అని పేర్లుపెట్టడం, ఏయే పుంజులైతే ఏయే సందర్భాలలో పోటికి వదిలితే విజయాన్ని, సాధిస్తాయో మొదలగు విషయాల గురించి ఆయుర్వేదంలో చక్కగా వివరించబడింది. అలాగే కుందేళ్ళ, పావురాల రంగుని బట్టి వాటిని జాతులుగా నిర్ణయించి ఏ జాతి ఇంటి బయట వుండాలో, ఏ జాతి ఇంటిలో వుంటే ఆ ఇంటి యజమానికి లాభం కలుగుతుందో మొదలైన వాటి గురించి ఈ క్రింది గ్రంథాలలో చక్కగా వివరించబడింది.

అలాగే మానవుడు కుక్కలు, గేదెలు, ఆవులు, గుర్రాలు, ఏనుగులు మొదలైన వాటిని మచ్చిక చేసుకుని వాటితో సహజీవనాన్ని గడుపుతూ వాటి ద్వారా కొంత ప్రయోజనాన్ని పొందగలుగుతున్నాడు. అటువంటప్పుడు వాటి ఆరోగ్యాన్ని కూడా కాపాడవలసిన విధి మానవుని మీద ఉంది. ఆ నేపథ్యంలోనే పశువైద్యశాస్త్రం ఆవిర్భవించిందని చెప్పవచ్చు. పశువులకు వచ్చే గాలికుంటు, పారుడు జబ్బు (విరేచనాలు), జ్వరాలు, గాయాలు, మొదలైన వ్యాధులకు సంబంధించిన వైద్యం ఆయుర్వేదంలో చాలా చక్కగా చెప్పబడింది. అవేగాక రకరకాల వ్యాధుల పేర్లు కూడా వ్రాయబడ్డాయి.

మన చరిత్రను గమనిస్తే పశువైద్య శాస్త్రం కూడా ప్రాచీనమైనదే. ''మెగస్తనీసు మన దేశానికి వచ్చినప్పుడు ఏనుగులకు అశ్వాలకు చేయించినట్లు వ్రాసివుంది. అశోక సామ్రాజ్యం (క్రీ.పూ.3వ శతాబ్దం) లో పశువులకు సంబంధించిన వైద్యశాస్త్రాలు వున్నట్లుగా శిలాశాసనాల ద్వారా మనకి తెలుస్తుంది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో సింహళ రాజైన బుద్ధ దత్తుని కాలంలో మనుషులకు, పశువులకు వైద్యం చేయడానికి వైద్యశాలలు నెలకొల్పబడ్డాయట. పశువైద్యం క్రీ.శ. 1930 లో టిబెట్, అరబ్బీ భాషల్లోకి అనువదించబడింది. 14 వ శతాబ్దంలో అశ్వవైద్యం, 17వ శతాబ్దంలో గజవైద్యం పర్షియా భాషలోకి అనువదించబడింది. ఈ విషయాన్నే ఎర్షిన్ అనే ఆంగ్లేయుడు 1788లో పేర్కొన్నారు. పశు చికిత్స గ్రంథాలలో చాలా ప్రాచీనమైన వాటిలో ఒకటి ''పాలకావ్య సంహిత'', (పశువులకు చికిత్స - ముద్రితం) రెండు జయదత్తునిచే వ్రాయబడిన ''అశ్వ వైద్యం'' లేక ''శాలిహోత్ర శాస్త్రం.''1

ఈ విషయాలను తెలిపే గ్రంథాలలో వ్యాసకర్తకి లభించిన కొన్ని ఈ క్రింద పొందుపరచబడ్డాయి.

1. సహదేవ పశువైద్యము :

శ్రీ నారనార్యుడు తెలుగులో వ్రాసిన 22 పత్రాలున్న అసమగ్ర వైద్యశాస్త్ర గ్రంథం. ఇది పద్య కావ్యం.

ప్రతి విలేఖనంలో ఈ క్రింది విధంగా ఉంది.

''వృష నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ ..........''

---

1. పుట : 13, ఆయుర్వేదము - ఆధునిక శాస్త్రీయ పద్ధతిని దాని వికాసము (మొదటి భాగము) - ఆర్యసోమయాజులు సుబ్బారావు.

ఈ గ్రంథంలో చివరి పత్రం పూర్తిగా శిథిలమై ంది. గ్రంథంలోని పత్రాలన్నీ సగ భాగంకు పైగా శిథిలమైనవి. వ్రాత స్పష్టంగా లేదు, వ్రాత బాగులేదు. ఇది పశువైద్యమునకు సంబంధించిన గ్రంథం.

ఇందులో పశువులకు సాధారణంగా వచ్చు దొమ్ము, చాలి దొమ్ము, పారుట, దగ్గు మొదలగు వ్యాధులు గురించి వివరంగా నివారణోపాయాలతో వ్రాయబడింది. ఇది అముద్రితం.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, ఏసిసి.నం. 822, కాలీ.నం. డి 7 - 18.

XVii. విషవైద్య శాస్త్రం :

''విషానికి విషం విరుగుడు'' అనేది పాతకాలం నుండి వస్తున్న నమ్మకం. కీటకాలు, పాములు, తేళ్ళు, ఆకులు, పళ్ళు, వంటకాలు మొదలైన వాటి వలన విషం శరీరంలోకి ప్రవేశిస్తే దాని వలన మనిషి చనిపోతాడు. వాటి బారి నుండి రక్షించుకోవడానికి ఆయుర్వేదంలో చికిత్స చెప్పబడింది. అంతేగాకుండా రాజుల చరిత్రలు తిరగేసినప్పుడు రాజులు శత్రువులను చంపడానికి కొందరు స్త్రీలను విషకన్యలుగా తయారు చేసి వారిని శత్రువుల మీదకు ప్రయోగించే వారట. ఆ విషకన్య ఎదుటి వారిని కరచినా, గిచ్చినా వారు మరణించేవారట.

ఈ వ్యాసకర్తకి లభించిన కొన్ని గ్రంథాలలో చెప్పబడిన వైద్యాన్ని ఈ క్రింద గమనించండి.

పాము కరిస్తే చనిపోకుండా వుండాలంటే మరొక పాము కోర నుండి విషాన్ని అద్దం మీద తీసి అది ఆరిన తరువాత పొడిచేసి ఆ పొడిని ఏ అరటి పండు ద్వారానో పాము కాటుకు గురైన వ్యక్తికి తినిపిస్తే ఆ వ్యక్తి శరీరంలో వున్న విషం విరిగిపోయి ఆ వ్యక్తి ప్రాణాపాయం నుండి బయటపడతాడట. అలాగే బాగా వయసు ముదిరిన త్రాచుపాముల తలలో రాళ్ళు (మణులు) వుంటాయని, వాటి కోసం పాములను చంపి ఏ వ్యక్తైనా పాము కాటుకి గురైతే ఆ గాయం మీద ఆ రాళ్ళను పెడితే విషాన్ని లాగుతుందని, అసలు ఆ రాయిని దగ్గర వుంచుకుని పాముని పట్టుకుంటే అది కరవకుండా వశమౌతుందని, ఇవేగాక కొన్ని చెట్ల, వేర్లు దగ్గర వుంచుకుని కూడా పాముని పట్టుకుంటే కరవదని నమ్మకం ఇంకా జానపదులలో వుంది. అంతేగాక పాములన్నీ విషపూరితాలైనవి కావట. ఏ పామైనా విషపూరితమైనదా కాదా అని తెలుసుకోవాలంటే పాము కరచిన వ్యక్తికి వేపాకు చిగురు తినిపిస్తే ఆ వ్యక్తి తియ్యగా

ఉందని చెప్పినప్పుడు అతని శరీరంలోకి పాము యొక్క విషం ఎక్కిందనీ ఆ పాము విషపూరితమైనదని భావించేవారట. అలాకాక ఆ వ్యక్తి నోటికి తినిన చిగురు చేదుగా వున్నట్లైతే అతని శరీరంలోకి విషం ఎక్కలేదని ఆ పాము విషపూరితమైనది కాదని నిర్ధారించేవారట. ఆదే విధంగా మనిషికి తేలు కుట్టినట్లైతే పైన చెప్పిన విధంగానే పరీక్షించి ఆ తేలు కుట్టిన చోట చల్లని మీగడతో గంధపు చెక్కని రంగరించి ఆ తెల్లని గుజ్జును గాయం మీద పూసి ఆ వ్యక్తిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చు. అంతేగాక వడగళ్ళ వర్షం పడినప్పుడు భూమి మీద పడిన ఆ వడగళ్ళను ఏరి సీసాలలో భద్రపరచి తేలు కుట్టిన వ్యక్తి గాయం మీద ఆ నీటిని పోస్తే తేలుకాటు బాధ నుండి మనిషిని కాపాడవచ్చు.

అలాగే పిచ్చికుక్క కరచిన వ్యక్తి గాయం మీద ఇంటిలో వుండే పొగతో కూడిన బూజును కొబ్బరినూనెలో రంగరించి పూస్తే ఆ గాయం పూర్తిగా నయమవుతుందట. ఈ విధంగా ఎన్నో రకాల విషవైద్యాలు ఆయుర్వేద గ్రంథాలలో చెప్పబడ్డాయి.

ఇట్టి గ్రంథాలలో వ్యాసకర్తకి లభించిన కొన్ని గ్రంథాలు ఈ క్రింద పొందుపరచబడ్డాయి.

1. <u>రస ప్రదీపిక</u> :

శ్రీ ముదుంబ వెంకటాచార్యులు తెలుగులో వ్రాసిన 24 పేజీలున్న రసప్రదీపిక వైద్య గ్రంథం. ఇది తాళపత్ర అసమగ్ర గ్రంథం.

ఈ గ్రంథ ప్రారంభములో కందము, సీసము, గీతిక, పద్యాల్లో వివరణ జరిగినది. ఇది మూడాశ్వాసములు గల గ్రంథం. ఈ గ్రంథం యొక్క మొదట చివర పేజీలు లేవు. 3వ పత్రం నుండి 18 వ పత్రం

వరకు మాత్రమే ఉన్నది. ఇందు ప్రథమాశ్వాసము, ద్వితీయాశ్వాసమున కొంత భాగం కలదు. దీనిలో,

1. కుక్క కాటుకు.
2. సోపాయికి
3. ప్రమేహాలు ,
4. పైనే,
5. యిందుకు పత్యం
6. సన్యయ లోపరికి యిశది (సవాలు రోగికి ఇచ్చేటి మందులు)
7. బిళ్లలకు
8. మరి వంక ప్రకారం
9. సముద్ర లవణమును

మొదలగున్నవి వ్రాయబడినవి.

ఈ ప్రతి చివరన ఇతర వైద్య గ్రంథమునకు సంబంధించిన 8 పత్రాలు కూడా ఉన్నవి.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 308, కాల్.నం. : డి. 7 - 14.

## XVIII. మంత్ర వైద్య శాస్త్రం :

యంత్రాలతో పాటుగా మంత్రాల ద్వారా చిన్నా పెద్దా తేడా లేకుండా రోగాలని నయం చేసే పద్ధతి ఆయుర్వేదంలో మనకి కనిపిస్తుంది. ఈ మంత్రాలు రోగాలను నయం చేయడమే గాక మనుషులను వశం చేసుకోవడం కోసం వశీకరణ మంత్రాలని, పాములు కదలకుండా బంధించడం కోసం పాము కట్టు మంత్రాలనీ, గేదెలు పాలు ఇవ్వకపోతే ఉప్పును మంత్రించి, కుడితిలో వేసి గేదెకు తాగించినట్లైతే ఆ గేదె యధా ప్రకారం పాలు ఇస్తుంది. దీనిని దృష్టి మంత్రమనీ, అలాగే గేదె తిన్నది అరక్కపోయినా జనపనార తాడుగా పేని ఆ తాడుకి ఏడు ముళ్ళు వేసి మంత్రించి గేదె మెడలో కట్టినట్లైతే దృష్టి తగ్గడమే కాకుండా దయ్యాలు, భూతాలు వంటివి కూడా గేదె సమీపానికి రాకుండా పోతాయనీ అంటారు. ఇవేగాక మనుషులు దడుచుకున్నప్పుడు వచ్చే జ్వరాలను (సహజంగా పిల్లలలో) దడుపు జ్వరాలనీ, ఆ దడుపు జ్వరాలు పోవడానికి విభూది మంత్రించి ఆ విభూదిని భయపడిన వ్యక్తి, నుదుట వేపున, ఎదురొమ్మున్నైన పూసినట్లైతే దడుపు జ్వరాలు తగ్గుతాయని పూర్వి నమ్మకం. ఇలాంటి మంత్రాలు చెప్పుకుంటూపోతే మానవుని నిత్య జీవితంలో ఉదయం నిద్ర లేచినది మొదలు తిరిగి నిద్రించే వరకు చేసే ప్రతి కార్యానికి సంబంధించిన మంత్రాలు ఎన్నో వున్నవి. వీటన్నింటిని తెలియచేసే శాస్త్రాన్ని మంత్ర శాస్త్రమని అనవచ్చు.

ఈ వ్యాసకర్తకి లభించిన కొన్ని గ్రంథాలు ఈ క్రింద పొందుపరచబడ్డాయి.

### 1. బాలగ్రహ దోష చికిత్స :

ఇది 18 పత్రాల సమగ్ర మంత్రశాస్త్ర కాగితపు ప్రతి. గ్రంథ కర్త, వివరాలు తెలియదు.

ఇందులో, 10 రోజుల బిడ్డలకు, నెలరోజుల బిడ్డలకు, 12 సంవత్సరాల బిడ్డలకు ప్రతి సంవత్సరం బాలలకు ఏఏ గ్రహాలు సోకుతాయో, అవి సోకినపుడు వచ్చే రోగాలు గుణాలు, వాటికి వాడవలసిన మంత్రాలు చూపబడ్డాయి.

2. <u>మంత్ర విషయాలు</u> :

ఇది 10 పత్రాల సమగ్ర కాగితపు ప్రతి. గ్రంథ కర్త నామ వివరాలు తెలియదు.

ఇందులో సంస్కృత, ఆంధ్ర, కర్ణాటక మొదలైన భాషల్లోని గ్రహోచ్చాటనాదిక మంత్రాలు కొన్ని ఉన్నాయి.

3. <u>మంత్ర విషయము</u> :

ఇది 15 పత్రాల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త వివరాలు తెలియవు. ఇది సంస్కృత గ్రంథానికి అనువాదం. ఇందులో వివిధ విషయాలకు సంబంధించిన మంత్రతంత్రాలు ఉన్నాయి.

ఈ గ్రంథంలోని ఈ క్రింది మంత్రాన్ని పరిశీలించండి.




---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 1912, కాల్.నం : బి. 4 - 1

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2078.

ఈ యంత్రం రాసి కడితే పగవానికి నాలుక ఆడదట. ఇంతేకాక ఇందులో వివిధ గ్రహదోషాలు పోవడానికి మంత్ర తంత్రాలు చూపబడ్డాయి.

---

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 880.

xix . యంత్ర వైద్యశాస్త్రం (అంత్ర శాస్త్రం) :

పూర్వం వైద్య విధానంలో పసి వారికి గాని పెద్ద వారికి గాని రోగాలు వచ్చినట్లైతే ఆ రోగాలకు యంత్రాల ద్వారా నయం చేసే పద్ధతి మనకి కనిపిస్తుంది. ఈ యంత్రం రక్షరేకు (రాగిరేకు) తో తయారు చేస్తారు. ఈ రేకు మీద రోగానికి తగినట్లుగా రకరకాలుగా దేవుని బొమ్మలను రేకు మీద చిత్రించి సన్నని, చిన్నని రేకు గొట్టంలో ముడిచి పెడతారు. ఈ గొట్టానికి నలుపు, ఎరుపు, తెలుపు అనే మూడు రంగుల దారాలను కట్టి, మొలతాడుకి గాని, చేతికి గాని, మెడలో గాని కడతారు. ఆ విధంగా కట్టడం వలన వచ్చిన రోగం నయమవుతుందని నమ్మకం. ఈ యంత్రాలు కూడా గురు,శుక్ర, శని, ఆది వారాలలో మాత్రమే తయారుచేస్తారు. మందులకు లొంగని రోగాలు కూడా ఈ అంత్రాలకి నయమవుతాయన్న నమ్మకం ఏనాటి నుండో వాడుకలో ఉంది. అదే ఇప్పుడు కూడా ఆచరణలో వుంది. ఇది ఆయుర్వేదాలలో ప్రత్యేకంగా వివరించబడింది.

ఉదాహరణకి ''వైద్యయంత్రములు'' అనే గ్రంథంలో ఎప్పుడు ఏడ్చే బిడ్డలకు, సరిగా పాలు తాగని బిడ్డలకు ఈ క్రింది యంత్రాన్ని కట్టినట్లైతే ఏడుపు, మానుతారని, సరిగా పాలు తాగుతారని వైద్యం చెప్పబడింది.




అలాగే ''మొగని వొల్లని స్త్రీకి కట్టేది. మొగుడు వలచును'' అని కూడా రాసి ఉంది.

XX . నానావిధ వైద్య గ్రంథాలు :

ఆధునిక వైద్యంలో చెవి, ముక్కు, గొంతు, గుండె, కన్ను, మొదలగు రోగాలకు వేరువేరుగా వైద్యులున్నారు, గ్రంథాలున్నాయి. ఆయుర్వేదంలో వేరు వేరు వైద్యాలు, గ్రంథాలు ఉండటం అతి తక్కువని చెప్పవచ్చు. కాని ఆయుర్వేద వైద్యులు (గ్రంథ రచయితలు) అనేక రోగాలు, వాటికి వైద్యాలు, ఔషధాలు తయారీ పద్ధతిని మొదలగు విషయాలన్నింటిని ఒకే గ్రంథంలో చెప్పినారు. అలాంటి గ్రంథాలన్నింటిని ఈ వ్యాసకర్త ''నానావిధ వైద్య గ్రంథాలు'' అన్న పేరుతో ఒక్క చోట చేర్చటం జరిగింది. వాటిని గమనించండి.

1. ఆష్టాంగ సంగ్రహము :

ఇది వాగ్భటునిచే సంస్కృతంలో రాయబడిన గ్రంథానికి టి. రంగాచార్యులు గారు తెలుగులోకి అనువదించిన గ్రంథం. ఇందులో 308 పేజీలున్నాయి.

ఈ గ్రంథంలో ఔషధాలు తయారు చేసే విధానం చాలా వివరంగా తెలియజేయడంతో పాటు ఏఏ ఔషధాలు ఏఏ జబ్బుల్ని తగ్గిస్తాయో కూడ వివరించబడింది.

ఈ గ్రంథంలో శ్లోకాలు వాటికి తాత్పర్యాలు రాయబడి ఉన్నాయి. ఇది ఆయుర్వేద విద్యార్థులకు చాలా ఉపయోగకరమైనది.

2. అష్టాంగ హృదయము (సటీకము) :

ఇది తెలుగులో వ్రాసిన 360 పత్రాలున్న తాళపత్ర గ్రంథం.

---

1. హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయ గ్రంథాలయం, ఏసిసి. నం. 8882, కాల్. నం. టి 610, ఆర్ 16 ఏ.

గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి. ఇది ఒక వైద్యశాస్త్రం. ఇందులో ఏడు ఆశ్వాసాలున్నాయి. వాగ్భటుడు సంస్కృతంలో రాసిన గ్రంథానికి ఇది తెలుగు అనువాదం.

ఈ గ్రంథంలో రోగాన్ని గురించి ఈ విధంగా అన్నారు.
''రోగః పాప్మా జ్వరో వ్యాధి ర్వికారో దుఃఖ మామయః ।
యక్ష్మాతంక గదాబాధాశ్శబ్దాః పర్యాయ వాచకాః ॥''.

మనష్యున్ని పీడించేది కాంగాను రోగమనిపించును. పాపానకు ఫలంకాంగాను పాప్మ అనిపించును. మనుష్యుని తపింపజేసేది కాగాను జ్వరమనిపించును. మనస్సుకు వ్యథను చేసేది కాగాను వ్యాధి అనిపించును. మనసును వికారం చేసేది కాగాను వికారమనిపించును. మనుష్యున్ని పీడించేది కాగాను ఆమయమనిపించును. ఉపద్రవాలతో గూడ గాను యక్ష్మ అనిపించును. మనుష్యున్ని కష్టపడజేసేది కాగాను గద అని పించును. శరీరమును బాధ పెట్టుగాను బాధ అనిపించును. ఇవి పర్యాయ వాచకాలు.

3. <u>ఆయుర్వేద సార సంగ్రహము</u> :

ఇది శ్రీ అనంతనామాత్యుని కుమారుడు శ్రీ కృష్ణయ్య తెలుగులో వ్రాసిన ఆయుర్వేద సారసంగ్రహము అను తాళపత్ర వైద్య గ్రంథం. ఇది అసమగ్ర పద్యగద్యాల గ్రంథం.

ఈ గ్రంథప్రారంభంలో గ్రంథకర్త రోగాలను పద్య రూపమున వివరించినాడు. ఉదాహరణకు

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2404.

''మునుమున్ను కుక్షిశూలము
తనువున నెల్లడను నొప్పి తండ్రియుదగ్గున్
ఘనమగు నను తాపంబును
బెనగొనునది సన్ని కండ్రు పంకజనాథా ॥ అని వ్రాయబడింది.

ఈ గ్రంథంలో క్షయరోగ విధానంను, హిక్కా విధానమును, పాండురోగ లక్షణమును, కుంభకామిల విధానమును, హతిముఖ లక్షణమును, శ్వయథు విజ్ఞానంబును, మహా రోగాల లక్షణములను, వాల, శీత వాతములను, చర్మవాత రక్తవాత కఫవాత ఏకాంత వాత షైత్యవాత అశ్మరి మూత్రకృచ్ఛ్ర అసాధ్యమూత్ర కృచ్ఛ్ర కుష్ఠువు విసర్పి వింశతి మేహాంగములును, అష్టోదర నిదానమును, యోని శూల విద్రధి భగంధర మూల వ్యాధి మొదలగు రోగ నిదానములు వానికి చికిత్సలు వివరించబడినవి.

ఈ గ్రంథంలో ప్రథమ, ద్వితీయాశ్వాసములున్నాయి. తృతీయా శ్వాసమున కొంత భాగము మాత్రమే ఉంది.

4. <u>ఆయుర్వేద గ్రంథం</u> :

ఇది తెలుగులో వ్రాసిన 30 పేజీలున్న ఆయుర్వేద గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇది అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథంలో వ్రాతదోషాలు చాలా ఎక్కువ. క్రిమిదష్ట శైథిల్యములు గలవు. అక్షరాలు కూడా నిర్దుష్టంగా, స్పష్టంగా లేవు. బహుశా వ్రాసుకున్న వారికి తప్ప ఇతరులకు అర్థం కాకూడదు అన్న అభిప్రాయంతో వ్రాసుకున్న పుస్తకం వలె గోచరిస్తుంది.

---

3.

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 1488, కాల్.నం. బి. 7 - 13.

5. ఔషధ యోగములు :

ఇది తెలుగులో వ్రాసిన 33 పేజీలున్న వైద్య గ్రంథం. ఇది కాగితపు సమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఇందు ఔషధాలు తయారు చేయు విధానం వివరించబడింది. ఇందు రెండు ఆశ్వాసములు కలవు. మొదటి ఆశ్వాసంలో రోగాలు, వాటి లక్షణాలు వివరించబడినవి. రెండో ఆశ్వాసంలో వాటి చికిత్సకు తయారు చేసే ఔషధాల గురించి వ్రాసి ఉంది.

ఇందు అక్షర దోషాలు కలవు. వ్రాత స్పష్టంగా ఉంది. ఈ గ్రంథం చివర్లో ఈ క్రింది విధంగా వ్రాయబడింది.

ఉదాహరణకి ఈ గ్రంథంలో చెముడును, కాళ్ళనొప్పులను నివారించుటకు ఉపయోగించే ఔషధాలను చెప్పెను.

చెముడుకు : సాగ నార దుంపలు, తెల్లవుష్టి వేళ్ళు, వెల్లుల్లి, మిరియాలు చూర్ణం చేసి నూనెలో పోసి మూడు రోజులు చెవిలో పోస్తే చెముడు పోతుంది.

మరికొన్ని వైద్యాలతోపాటు స్త్రీలు కండికి పెట్టుకునే కాటుక తయారు చేసే విధానం చెప్పబడింది.

---

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 5593, కాల్.నం. : డి 7 - 38.

6. ఔషధ యోగములు :

ఇది తెలుగులో వ్రాసిన 34 పత్రాలున్న ఔషధ యోగములు అను తాళపత్ర వైద్య గ్రంథం. దీని గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి.

ఈ గ్రంథ ప్రారంభంలో,

''వాతోన్మాద పీడనం

అజ్ఞాన జ్ఞాన శూన్యత్వం సంచారం నచ భాషణం
బలం తేజర్ది కాయమద్ధి రగ్నిమాంద్యం శిరోవ్యథా ।
నచ వస్త్రశుచిత్వం చన భుక్తం నచ సుప్తకం
మాంద్యం మూత్ర పురీషాణా మశుచి స్సర్వదానరః
వాతోన్మాదం మహాపాపం యతిహత్యాది కారణం ॥'' అని

వాతోన్మాదానికి లక్షణాలు వివరించబడ్డాయి.

ఇవికాక మరి కొన్ని రోగ లక్షణములు వానికి చికిత్సలు, కొన్ని ఔషధయోగములు మొదలగు వాని గూర్చి వ్రాయబడింది.

7. ఔషధ యోగములు :

ఇది తెలుగులో వ్రాసిన 38 పత్రాలున్న ఆయుర్వేద వైద్య శాస్త్ర తాళపత్ర గ్రంథం. ఇది అసమగ్రప్రతి.

---

6. ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్.నం: 996

ఈ గ్రంథంలో,

''పలం మృదుపూర్ణవళం రసేంద్రం, పలాష్టకం షోడశ గంధకం చ
శోణ్నేను కారాసభన్మైః పునూన్మైః లత్కారకుంభే నికితం నుగాథం
ముతురుట్మెన్మధ్ధిం వసత్రయాచ పచ్యేత్ర మాగ్నెసిక తాళ్య యంత్ర
తతోరజః పల్లవ రాగ రమ్యమ్.

'సౌవర్ణ ............ యోగేషు చయోజనీయమ్
నిగ్రహ్య చేతస్యపలం పలాని చత్వారి కర్పూర రజస్య థ్మివ
జాతీఫలం చోషణ మింద్రపుష్పం కస్తూరి కాయా.........
చంద్రోదయో యం కథితషుమాహో, ఫుకో, పి వల్లీదళ మధ్య వర్తి
మదోన్నతానాం పమదీశ తానాం గర్వాధికత్వం శ్లధయత్యకాండే
శుతం ఘనీభూత మతీవ.............. స. ఘంటపాని,
నవాన్ను ముషాంన్ను మతీవ పథ్యమ్'' అని శ్లోకాలు కొన్ని ఉన్నాయి. ఇంకా
ఇతర వైద్య విషయాలు తెలుపబడ్డాయి.

8. <u>ఔషధ యోగములు</u> :

ఇది తెలుగులో వ్రాసిన 325 పత్రాలున్న ఆయుర్వేద <u>వైద్య</u>శాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామవివరాలు తెలియలేదు. ఇది సమగ్ర ప్రతి.

ఇందులో కొన్ని రకాల రోగాలకు ఔషధాలు తెలియజేయబడ్డవి. అందులో ఉదాహరణకు రెండు రోగాలకి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

---

7. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2411.

<u>సవాయి రోగాలకు</u> : పాదరసంమాడ, మణిశిలమాడ, మస్తకిమాడ, యాలక్కులు మాడ, తెల్లంగాను అరపలిమెడు, శరకడం పలిమెడు, కండమణి శిలమాడ, యింతవట్టున్ను కల్వాన్నం బెట్టి మొత్తంగా నూరి నేళ్లను పదను యిచ్చి నూరేది. ఇది వుండలు నేసి పదారు దినాలు రేపు వొకటి మాపు వొకటి తినేది. కంతులున్నూ వుండ్లున్నూ మానును. పత్యం చేసేది.

<u>పారిశవు నొప్పికి</u> : ఆవునెయ్యి ముద్దగాబోసి వొడ్లు తేసి బెట్టి తుడి జిల్లేడు పాలు పోసి సురుసురుమన్న తరువాత వొడ్లేది. ఎడమవైపు అయితే కుడిచెవిలో పోసేది. కుడి వైపు అయితే ఎడమచెవిలో పోసేది. పత్యం కందికట్టు అన్నం పెట్టేది. ఆవునేతితో తల అంటి తాండ్ర చినపల్లులతో తల రుద్దుకొని స్నానం చేసేది. ఈ చొప్పున చేస్తే పారిశవు నొప్పి యెన్నటికి పుట్టదు.

ఈ విధంగా కొన్ని రోగాలకు వైద్యాలను గురించి వ్రాయడమేగాక,

ఆదివారం అస్తమానం వేళ పుత్తరం బారిన నిర్గుండి వేరు
దెచ్చి పారేనేళ్లను ముంచితేసి సంకెళ్ల జమిరితేను వూడిపడును.
పొన్నగంటి వేరు నోట్లో వేసుకుంటే కంటిలో యిసుక పోసుకో వచ్చును.
ఈగను నేళ్లలో వేసి చంపి బూడిదలో వేస్తే ను బ్రదుకును.
కత్తికి పత్తిపువ్వురాచి నిమ్మకాయ కోస్తేను పులుసు రక్తం వలె కారును.

లాంటి కొన్ని చిట్కాలు కూడ వ్రాసెను.

9. <u>ఔషధ ప్రయోగములు</u> :

ఇది తెలుగులో వ్రాసిన ఏభైనాల్గు పత్రాలున్న ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలేమి తెలియలేదు. ఇది అసమగ్ర ప్రతి.

---

8. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2409.

ఈ గ్రంథంలో ''ఆదివారం నాడు, పాదరసం, విష్ణుకాంతను బాగా కలిపి అరచేతులకు రాసుకొని, ఆ చేతులతో కోరుకున్న స్త్రీని పట్టుకున్నట్లైతే ఆ స్త్రీ వశమగును లేదా హంసపాది ఆకురసం, పాదరసం ఈ రెండు సమపాళ్లలో కలిపిన తర్వాత అరి చేతులకు రాసుకొను ఆ తర్వాత అదే చేతులకు నిమ్మ రసాన్ని అరిచేతులకు రాసుకొని స్త్రీలను ముట్టుకుంటే ఆ స్త్రీలు వశమౌతారు.'' ఇలాంటి ఎన్నో యోగాలతోపాటుగా ''నవలాచింతామణిః - కర్పూరం - పాలు, సింధూరం -౧ పాలు, పాదరసం - ౧ పాలు, గంధకం - ౧ పాలు, తాళకం - ౧ పాలు, లోహరావడి - ౧ పాలు, వెండిపాతిక పాలు, బంగారం పాతికపాలు, మణిశిల - ౧ పాలు, ఇవి నూరి కుప్పెలో వండి అది పాకమ్మైన తర్వాత తింటే సన్నిపాతాలు, క్షయ పూర్తిగా మానును''. ఇలాంటి ఎన్నో రోగాలకు వైద్యాలు, వానికి తగిన విధంగా ఔషధాల తయారి విధానం వ్రాసి ఉంది. ముఖ్యంగా వీర్యవృద్ధికి అనేక యోగాలు ఈ గ్రంథంలో చెప్పబడ్డాయి.

10. <u>రస ప్రయోగములు</u> :

ఇది తెలుగులో వ్రాసిన రసప్రయోగములు అను తాళపత్ర గ్రంథం. 22 పత్రాలు గల అసమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో,

''వ ॥ వండి ఆ నెయ్యి ఆరేసి బిందువులు నస్యము చేయ శిరో రోగాలు మానును. యాలకు కల్లు.....మణిశిల శిలాజితు పిప్పళ్లు ఇవి పొడి చేసి పసి కడుగుగాని బెల్లముతో గాని ఇయ్యను మూత్ర కృఛ్రాలు మానును. అరకాంది బెట్ట నానెను వండగాను సైంధవలవణము శొంఠి పిప్పరి మిరియాలు వగకు మాడ యెత్తు వేసి నుండి నస్యము చేయ శిరోరోగము మానును''. అని శిరోరోగానికి వైద్యం చెప్పబడింది.

---

9. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2417.

ఈ గ్రంథంలో అతిసార కషాయము, వాత జ్వరకషాయము, అజీర్ణ జ్వర కషాయము, వాతపిత్త, శ్లేష్మ జ్వరకషాయములు, భూత భైరవ రసము, నారాయణ రసము త్రివిక్రమ రసము మొదలగు కషాయ రస ప్రయోగముల గురించి చెప్పబడినది.

11. రస ప్రదీపిక :

శ్రీ ముడుంబ వేంకటాచార్యులు తెలుగులో వ్రాసిన రస ప్రదీపిక అను తాళపత్ర వైద్య గ్రంథం. 18 పత్రాలున్న సమగ్ర ప్రతి. ఇది పద్య గ్రంథం.

ఈ గ్రంథ ప్రారంభంలో గ్రంథకర్త తన ఇష్టదైవాలను స్మరించెను. ఇందు మూడు ఆశ్వాసములున్నాయి. చివర బాలసూర్యోదయమును గూర్చిన సంస్కృత శ్లోకము తెలుగు తాత్పర్యము కలవు. ఈ ప్రతి యందు రసముల పుట్టుక, శుద్ధుల గూర్చిన వివరాలున్నాయి.

12. వైద్య గ్రంథం :

ఇది తెలుగులో వ్రాసిన 37 పేజీలు గల వైద్య గ్రంథం. ఇది తాళపత్ర అసమగ్ర ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో జ్వర లక్షణాలు వాటిని పరీక్షించి గుర్తించే విధానాలు తెలుపబడినవి. మరియు ఆయా రోగాలకు చికిత్సలు కూడా చెప్పబడినవి. ఇది ఒకే రకమైన గ్రంథమైనప్పటికీ, చదివేటప్పుడు రెండు ప్రతులు కలిసినవిగా అనిపిస్తుంది. ఈ గ్రంథం మొదట్లో శ్లోకాలు, దానికి టీకలు వ్రాసి ఉన్నవి.

---

10.

11. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 5330
కాల్.నం. టి 7 - 31.

ఈ గ్రంథ ఆరంభం కాని అంతం గాని లేదు. కాని మధ్య గ్రంథమే ఉంది. ఈ ప్రతిని ఎక్కువగా పురుగులు కొరుక్కుతిన్నవి. కొంత శిథిలమ్మైంది. లిపి స్పష్టంగా లేదు. వ్రాతలో దోషాలున్నవి. ఇది అముద్రిత గ్రంథం.

ఉదాహరణకి ఈ గ్రంథంలో షైత్య జ్వరాన్ని గుర్తించే విధానాన్ని గమనించండి.

షైత్య జ్వరం లక్షణాలు,

టీ ॥ అతి నిద్ర కల్గుట, పారుట, మూత్ర పురీషాలు యెర్రనై యుండుట, ఎక్కువగా మాట్లాడుట, రొమ్ము లెండుట, దాహం వేయుట, చెమటలు పట్టుట, దప్పిక కల్గుట, కన్నీళ్ళు వచ్చుట, సంతాపం కల్గుట .

13. <u>వైద్య గ్రంథం</u> :

తెలుగులో వ్రాసిన 62 పత్రాలున్న ఆయుర్వేద వైద్య గ్రంథం. ఇది అసమగ్ర గ్రంథం. ఇందు,

తెల్లమచ్చలకు వైద్యం :-

1. దిరిశపాకు, గంజేరు ఆకు కలిపి 40 రోజులు తినాలి.

లేదా

2. చిత్ర మూలం మా3, కరక్కాయలు మా 3, నిమ్మరసం మర్ధించి శరీరానికి రోజుకు మూడుసార్లు పూయవలెను.

లేదా

---

12. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 1511, కాల్.నం.: టీ. 7 - 8.

3. కారుగెత్తు విత్తులు, నల్ల మేక పంచితంలో రాత్రి నాన బోసి పగలు రోజుకు మూడు సార్లు (ఇలా 7 భావనలు) ఇలా ఒక మండలం రోజులు పుచ్చుకోవాలి.

ఈ వైద్యానికి పత్యం : ఆవాలు, నూనె, పులుసు, తినరాదు.

ఈ విధంగా ఈ గ్రంధకర్త రకరకాల వైద్యాల ను గురించి వివరించెను.

ఈ గ్రంథకర్త నామ వివరాలు లభ్యం కాలేదు. ఈ గ్రంథంలో గ్రంథాంతం, ప్రథమ పత్రం లేవు.

14. వైద్య విషయము :

ఇది తెలుగులో వ్రాసిన 36 పేజీలున్న వైద్య గ్రంథం. దీని గ్రంథకర్త నామ వివరాలు తెలియ లేదు. ఇది అసమగ్ర కాగితపు ప్రతి.

ఈ గ్రంథప్రారంభంలో,

''వెలగయు నావయు ముద్దగ
గలయగ మర్దించి యదియు ఖాదము సేయు
ఇలలో మనుజు లకరచిన
పులికోరల విషము తిరిగిపోవు మహాత్మా ॥'' అని

వైద్యము చెప్పబడినది.

---

13. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3552, కాల్.నం. బి. 7 - 34.

ఈ గ్రంథంలో కొన్ని తెలుగు పద్యములతోను, కొన్ని మాటలతోనూ, ఔషధయోగములు వ్రాయబడినవి. ఇవి అనుభవముచే వ్రాసినవిగా కనపడుతున్నాయి. ఇది ఆర్.నం.668 రున వర్ణిత గ్రంథమునకు ప్రతిక యగును.

15. <u>ఔషధ యోగములు</u> :

ఇది తెలుగులో వ్రాసిన 236 పత్రాలున్న ఆయుర్వేద వైద్యశాస్త్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు. ఇది అసమగ్రప్రతి.

ఈ గ్రంథంలో,

"అత్రిమోని తెచ్చి చూర్ణం చేసి, పాలువెట్టును, చూర్ణం చేసి యీ రెండును సమంపాలు వెట్టు అనగా సురాకారం తు.3, అత్రిమోని అనగా నీలాంజనం, తు.1, ఈ రెండు వేరే వేరే చూర్ణం చేసి కొత్త, పెంకు అయినా ప్రమిదలు అయినా తెచ్చి యీ సురేకారం పొడి సగం పోసి దానిమీద నీలాంజనం, పొడిపోసి ఆ పైని సురేకారం పొడి పోసి పెంచు మూసి మంచి నిప్పుల మీద వుంచి దాని మీద కొంచెం నిప్పు తగిలించితే భస్మం అగును. అది గడ్డ కట్టును. ఆ నీళ్ళు పోసి వూరనిచ్చేది. ఈ నలభైయాభై మార్లు నీళ్ళు పోసి వూరనిచ్చి వాడిచి వేసేది. ఆ వెన్న పొడి నూరి సీసాలో దాచేది. ఈ మందు ఒక సీసా నీళ్ళకు మూడు గ్రాములు వేసేది. అది బాగా గిలకరించి పాతిక బుడ్డి యిచ్చేది. వాంతి అవకపోతే మళ్ళీ మళ్ళీ నీళ్ళు ఇచ్చేది. వాంతులు అయితే మానేది. ఇందుకు పథ్యం పొంగు నీళ్ళు అన్నం గంజి యిచ్చేది." అని ఇంకా మరి కొన్ని రోగాలకు వైద్యం చెప్పబడింది.

---

14. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం.1023

15. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2410.

xxi. <u>ఆయుర్వేద వైద్య నిఘంటువులు</u> :

ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే వివిధ రకాల పదార్థాల పేర్లు, తూనికలు, కొలతలు, కొన్ని సంస్కృత పదాలకు అర్థాలు మొదలైన వాటి గురించి ఈ వైద్య నిఘంటువులు తెలియజేస్తున్నాయి.

1. <u>వైద్య నిఘంటువు</u> :

ఇది తెలుగులో రాసిన 16 పత్రాల తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు తెలియ లేదు. ఈ గ్రంథాలలో కొన్ని రకాల కొలతలు, తూనికలు ఈ క్రింది విధంగా వివరించబడ్డాయి.

| | | |
|---|---|---|
| " 8 ఆవగింజలు | - | 1 యవ |
| 4 యవలు | - | 1 గురిగింజ ఎత్తు |
| 3 గురిగింజల ఎత్తు | - | 1 వల్లము |
| 7 లేక 8 గురిగింజల ఎత్తు | - | 1 మాషము |
| 4 మాషములు ఎత్తు | - | 1 శాణము లేక నిష్కము |
| 6 మాషముల ఎత్తు | - | 1 గద్యాణము |
| 10మాషముల ఎత్తు | - | 1 కర్షము |
| 4 కర్షముల ఎత్తు | - | 1 పలము |
| 4 పలముల ఎత్తు | - | 1 కడువము....ఒరంగు ". |

ఇవేగాక అభ్రకాది రస లక్షణాలు, ముషాది యంత్ర లక్షణాలు వాటికి వైద్యాలతో పాటు ప్రతి చివర వైద్యానికి సంబంధించిన నిఘంటువు కూడా ఉంది.

మరియు ద్రవ్యరత్నావళి, ధన్వంతరి నిఘంటువులలోని ద్రవ్య గుణాలు తెలిపే శ్లోకాలు కొన్ని, సన్నిపాతాది వ్యాధులకు ప్రసిద్ధమైన ఔషధయోగాలు, జలాల గుణాలను తెలుపుతూ కొన్ని శ్లోకాలు కొన్ని పాటలు, చెట్లు,కాయలు, మూలికలకు సంబంధించిన సంస్కృత పదాలకు తెలుగు అర్థాలు మొదలగునవి వ్రాయబడ్డాయి.

ఈ వ్యాసకర్తకు లభించిన ఇంకా కొన్ని గ్రంథాలు చూద్దాము.

2. <u>వైద్య (గ్రంథము) నిఘంటువు</u> :

ఇది తెలుగులో వ్రాసిన 55 పేజీలున్న వైద్య నిఘంటువు. ఇది తాళపత్ర అసమగ్ర ప్రతి. ఈ ప్రతి మీద ఎక్కడను గ్రంథనామము కాని, గ్రంథకర్త నామము గాని లేవు.

ఇందు సంస్కృత పదాలు వాటికి సరియైన తెలుగు పదాలు వ్రాయబడినవి. ఇవి చెట్లు కాయలు, మూలికలు మొదలగు వాటికి సంబంధించినవి. ఇవి బహుశా ఆయుర్వేదమునకు వచ్చు సంస్కృత పదాలు వాటికి సరియైన తెలుగు పదాలు కనుక దీనిని వైద్య నిఘంటువు అని అనవచ్చు.

3. <u>నానార్థము</u> :

శ్రీకాశిరామస్వామి తెలుగులో వ్రాసిన 50 పత్రాలున్న వైద్యశాస్త్ర అసమగ్ర తాళపత్ర గ్రంథం. కవి ఈ గ్రంథాన్ని శివునకు అంకితమిచ్చెను.

ఇందు వైద్యశాస్త్రంలో వచ్చే పదాలకు అనేక అర్థాలు కంద పద్యాల ద్వారా వివరించెను.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 937.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏపిసి.నం. 2821 ఆర్.నం. డి 7 - 16.

ఈ ప్రతి యందు మొదటి పత్రం తప్ప మిగిలిన గ్రంథం అంతా ఉంది. ఈ ప్రతిలో ఈ గ్రంథమే గాక ప్రతి చివర ఇతర పత్రాలు పదిహేడు ఉన్నవి. ఇందు పలురకాల జలాల గుణాల ను తెలుపుతూ కొన్ని శ్లోకాలు, కొన్ని పాటలు, ఉన్నవి. మరియు కొన్ని కషాయాలు తయారు చేయు విధం, లేహ్యాలు తయారి, ఇరుకు మంత్రము, దిష్టి మంత్రం మొదలగు మంత్రాలు ఇందున్నవి.

4. <u>వైద్య విషయము</u> :

ఇది తెలుగులో వ్రాసిన 47 పత్రాలున్న తాళపత్ర వైద్య గ్రంథం. ఇది అసమగ్ర ప్రతి. గ్రంథకర్త, నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో ద్రవ్యరత్నావళి, ధన్వంతరి నిఘంటువులలోని ద్రవ్య గుణములు తెలుపు శ్లోకములు కొన్ని, సన్నిపాతాది వ్యాధులకు ప్రసిద్ధమైన ఔషధ యోగములు కొన్ని కలవు.

---

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3424, కాల్.నం. డి 7 - 36.

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 937.

రెండవ అధ్యాయం

# జ్యోతిష శాస్త్రం

1. జ్యోతిష్యం - నిర్వచనం:

ఆకాశంలో అద్భుతంగా విరజిమ్మిన చిత్రాల వలె ఆకాశమంతటా నక్షత్ర సముదాయం కనిపిస్తున్నది. అందులో కాంతివంతంగా వెలుగొందుతున్న సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు మొదలైన గోళాలకు 'జ్యోతు' లని పేరు. జ్యోతులను గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ' జ్యోతిష శాస్త్రం' అని అంటారు.

2. జ్యోతిష శాస్త్రావిర్భావం:

నక్షత్రాలంటే చలనం లేనవని, స్థిరమైనవని అర్థం. వీటినే జ్యోతులని కూడా అంటారు. ఈ నక్షత్రాలు ఆకాశంలో కోట్లకొలదిగా ఉన్నాయి. వాటిలో సమస్తగోళాలకు మిక్కిలి ఉపయోగకరమైన నక్షత్రాలు సుమారు 200 లకు పైగా ఉన్నాయి. గుంపులు గుంపులుగా చేరి అశ్విని నక్షత్రం మొదలుకొని రేవతి నక్షత్రం వరకు ఉన్న నక్షత్రమార్గాన్ని మన శాస్త్రజ్ఞులు ఏర్పరిచారు. ఇవి 27 నక్షత్రాలైనాయి. అంటే ''3 నక్షత్రాలు కలిసి అశ్విని నక్షత్రంగాను, 3 నక్షత్రాలు కలిసి భరణి నక్షత్రంగాను, 6 నక్షత్రాలు కలిసి కృత్తిక నక్షత్రంగా ఏర్పడినవి. ఈ విధంగా సుమారు 200 నక్షత్రాల వరకు గుంపులుగుంపులుగా ఉన్నవి. మొట్టమొదట అశ్విని నక్షత్రం, అశ్వినికి తూర్పున భరణి నక్షత్రము, దానికి తూర్పున కృత్తిక నక్షత్రంను ఈ విధంగా ఒకదాని తర్వాత మరొకటి చొప్పున 27 నక్షత్రాలు మండలాకారంగా కలిగి తూర్పు ముఖంగా ఉన్నాయి. దీనికే భచక్రమని పేరు. ఈ 27 నక్షత్రాలు ఆకాశాన్నంతటిని ఆవరించుకొని ఉన్నవి.''[1]

ఈ భచక్రాన్ననుసరించి దాని క్రింద భాగాన శని కక్ష్య, దానికి క్రింద భాగాన గురు కక్ష్య, దాని క్రింద భాగాన కుజ కక్ష్య దాని క్రింద సూర్య కక్ష్య, దాని క్రింద శుక్ర కక్ష్య, దాని క్రింద బుధ కక్ష్య దాని క్రింద భూగోళం ఉన్నాయి. చంద్రుడు మాత్రం భూమి ననుసరించి తిరుగుతున్నాడు. మొత్తం మీద ఈ గ్రహాలన్నీ,

---

1. పుట సంఖ్య: 6, శ్రీ వెంకటేశ్వర జ్యోతిష గ్రంథమాల - శ్రీ దివాకరుని వెంకట సుబ్బారావు.




పై చక్రంలోనే తిరుగుతున్నాయని కొందరి అభిప్రాయం. సూర్యుడుచుట్టూ బుధుడు, బుధుడి చుట్టూ శుక్రుడు, శుక్రుడి పైన భూమి, భూమికి పైన కుజుడు, కుజుడికి పైన గురుడు, గురుడికి పైన శని, శనికి పైన భచక్రం ఉన్నాయని, చంద్రుడు మాత్రం భూమి చుట్టు తిరుగుతున్నాడని మరి కొందరి అభిప్రాయం. ఏదేలా ఉన్నా అన్ని గ్రహాలూ భచక్రాన్ననుసరించి దాని లోపలే సూర్య చుట్టూ తిరుగుతున్నాయి. ఈ జ్యోతులలో మహాద్భుతమైనవి, మనం చూడటానికి శక్యం కానివి ఎన్నో ఉన్నాయి. అయితే సహజ తేజస్సు గల సూర్యబింబాన్నే గ్రహరాజు అంటారు. తక్కిన గ్రహాల కంటే సూర్యునిలో విశేషమైన ఆకర్షణ శక్తి, వెలుతురు, వేడి మొదలైన మహాశక్తులు ఉండటం వల్ల ఈ సూర్యుని అనుసరించే తక్కిన గ్రహాలు, భూమి తిరుగుతున్నాయి.''

సూర్య చంద్రుల స్థానాలు, మిగిలిన గ్రహాలు, వాటి లక్షణాలు మొదలైన వాటిని బట్టి జ్యోతిషశాస్త్రం ఆవిర్భవించింది.

iii. <u>జ్యోతిషం - చరిత్ర</u> : భోజమహారాజు ఆస్థానంలోని నవరత్నాలనే కవులలో వరాహాచార్యుడు ఒకడు. ఈ వరాహాచార్యుడు మహాకవి కాళిదాసుకు సమకాలికుడు. వీరికాలంలో జ్యోతిషశాస్త్రం బాగా అభివృద్ధి చెందింది. గ్రీసు, అరబ్, ఈజిప్టు దేశాలకు వెళ్ళి

జ్యోతిషశాస్త్రం పద్ధతులను బాగా తెలుసుకుని నూతన పద్ధతులను జ్యోతిషశాస్త్రంలో ప్రవేశపెట్టాడని ఈ శాస్త్రాన్ని బాగా అధ్యయనం చేసిన ఉపద్రష్ట కామేశ్వర రావు తన ''బృహజ్జాతకము'' లో తెలియజేసారు.

IV. జ్యోతిషశాస్త్రం - అవశ్యకత :

సూర్యచంద్రుల స్థానాలు, గ్రహాలు, వాటి లక్షణాలు కార్యాలు ఇవన్నీ పంచాగకర్తలు చెప్పినట్లుగా ఉండటం చేత దేశారిష్టాల్లైన తోకచుక్కలు ప్రత్యక్ష ఫలాలు ఇవ్వటం చేత జ్యోతిషశాస్త్రం వేదతుల్యమైంది. ఈ శాస్త్రం ప్రాచీన, భారతీయ గుప్త విద్యా విజ్ఞానానికి తలమానికమైందిగా జ్యోతిష పండితులు చెప్పున్నారు.

అద్వేషియు, నిత్యసంతుష్టుడు ఐన జ్యోతిషశాస్త్రవేత్త ఆత్మబలంతో శాస్త్ర మర్యాదల ననుసరించి చెప్పే జాతకఫలం వ్యర్థం కాదు. కొందరు గుప్త విద్యా ప్రవీణులు పుట్టిన తేదీలను బట్టి ఆ వ్యక్తి జేబులో ఉన్న ధనాన్ని కూడ చెప్పగలరు. మన భారతీయుల శాస్త్ర విద్యా ప్రావీణ్యానికి ఇది ఒక చక్కటి నిదర్శనం. ''పండిత మదనమోహన మాలవ్యా జ్యోతిష సభలో మాట్లాడుతూ జ్యోతిష్కులు నాటి జీవితంలో ఎప్పుడు ఏమి జరుగుతుందని చెప్పుదురో అవి యన్నియు నా విషయములో తప్పక జరిగినవి (1936 సంవత్సరము)''.[2] ఈ విధంగా మానవుడు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను జ్యోతిషం ద్వారా తెలుసుకుని వాటి నివారణోపాయాలను జ్యోతిష శాస్త్ర పండితుల ద్వారా గ్రహించి తమ జీవితాలను సుఖమయం చేసుకోగలరు.

V. జ్యోతిషశాస్త్రం - అంతర్భాగాలు:-

01. ఆకాశములో నక్షత్రాలు : ఇది శ్రీ నేమాని సిద్ధాంతి తెలుగులో రాసిన 152 పేజీల జ్యోతిషగ్రంథం. ఇందులో 1983 నుండి సంవత్సర ఫలాలు రాశారు. అంతేకాక ఆకాశంలోని 27 నక్షత్రాలను గురించి కూడ పూర్తిగా వివరించారు.

02. గుప్తజ్యోతిష ప్రశ్నార్ణవము: ఈ గ్రంథం శ్రీ దొగుపర్తి స్వామిగుప్త సిద్ధాంతిచే తెలుగులో రాయబడింది. ఇందులో 8 భాగాలున్నాయి. అవి జాతక భాగం, ముహూర్త భాగం,

---

2. పుటసంఖ్య - 12, సాముద్రిక పారిజాతము - శ్రీ యడవల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి.

01. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నెం. 18816.

వాస్తుభాగం, ప్రయాణ భాగం, పశుభాగం, గోచార భాగం, శకున స్వప్న భాగం, సిద్ధాంత భాగం.

ఈ గ్రంథంలో జ్యోతిషంతో పాటుగా వాస్తువు కూడ చాలా చక్కగా వివరించబడింది.

03. <u>గ్రహబలము</u>: ఇది శ్రీ బి.యన్. కృష్ణమూర్తిచే తెలుగులో రాయబడిన 237 పేజీల పరిశోధనాత్మక జ్యోతిశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో ఆదిమూల స్వరూపులు, నవగ్రహాలు, సూర్య చంద్ర పౌరాక్రమము, రాసులు - రాశ్యధిపతులు - రాశి స్వభావాలు, నవగ్రహ వివరాలు, అష్ట లగ్నాధి పతిక్రమం, జాతకుని పోలికలు, రాశిలోని నవాంశాధిపతులు, రాశి- నవాంశ చక్రాల్లో లగ్నము - నవగ్రహాల నిర్ణయం, వర్ణ వృద్ధికర్మల దినపూజా క్రమం, శరీరావయవాలపై నవగ్రహాధిపత్యము, బుధలగ్న జాతకులు, అష్టయోగ కర్మలచే ఏర్పడెడి విద్యా, వృత్తి, నివాస ఫలితాలు, జన్మ నక్షత్ర ఫలాలు, జననకాల మహార్దశాకాల ప్రమాణ నిర్ణయపట్టిక నవ మహార్దశలు - వాటి అంతర్దశలు, లగ్నాన్ని బట్టి అష్ట లగ్న విభజన, సప్తగ్రహాల ద్వాదశాంశ ఫలితాలు, సప్తగ్రహ శుభాశుభ ఫలితాలు , సప్తగ్రహ ద్వాదశరాశి ఫలితాలు, రెండు గ్రహాలు కలిసిన ఏర్పడే వృత్తియోగాలు, గ్రహబలాన్ని తెలుసుకొనే విధానం, రేఖా నిర్మాణ విధానం, స్వతంత్ర భారతావరణ - గ్రహబలం, భారతరాజ్యాంగ అవతరణ - నాటి గ్రహబలం - రేఖానిర్మాణ (పవర్ గ్రాఫ్) ఫలకము - గ్రాఫ్ విధానం ద్వారా దేశ భవిష్యత్ఫలితాలు, గ్రహణస్థ జాతకులు, పైశాచిక దోషాలు అనే 28 అంశాలు వివరించబడ్డాయి.

04. <u>జాతకాలంకారము</u>: ఇది తెలుగులో రాయబడిన 20 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో సవ్యాపసవ్య నక్షత్రాలు, గ్రహావస్థలు, మొదలైన అనేక జ్యోతిష విషయాలు వివరింపబడ్డాయి.

---

02. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసెస్.నెం.1335, కాల్.నెం. యస్ 11 డి
03. ముద్రణ - 1980, శ్రీ గణేశ్ పబ్లికేషన్స్ - గుంటూరు.

ఉదాహరణకు,

''సూర్యునికి తూర్పు, శుక్రునికి ఆగ్నేయం, కేతువుకు వాయవ్యాన, కుజునకు దక్షిణం, రాహునకు నైరుతి, శనికి పడమర, చంద్రునికి వాయవ్యం, బుధునికి ఉత్తరం, బృహస్పతికి యీశాన్యం ఈ క్రమాన ఫలం చెప్పేది. పాపగ్రహములు శుభగ్రహములు దెలిసి చెప్పేది. ఆదిత్యాది నవగ్రహములున్ను ఉపగ్రహములున్ను ఏకాదశ స్థాన ఫలములున్ను ఇచ్చి రక్షింతురు గాక ! జాతకాలంకారం అరవములో వచన పూర్వకముగా వ్రాసినది గనుక తెనుగు భాషను వచన పూర్వకముగా వ్రాసిన శుభమస్తు''. అని రాసి ఉంది.

05. జాతక చంద్రిక టీక : ఇది తెలుగులో రాసిన 16 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. పేరును బట్టి ఇది సంస్కృత జాతక చంద్రికకు టీకా గ్రంథమని తెలుస్తుంది. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో జాతకచంద్రిక శ్లోకాలకే గాక, సారావళి శ్లోకాలకు కూడా టీక ఉన్నది. ఇందులో ఉదాహరణకు,

''సిద్ధాంతమౌపనిషదం శుద్ధాంతం పరమేష్ఠినః
శోణాధరం మహః కించి ద్వీణాధర ముపాస్మహే !
ఫలాని నక్షత్ర దశాః ప్రకారేణ వివృణ్మహే
వయం పారాశరీం హోరామను సృత్య యథామతి
బుధైర్యా వాద యస్సర్వే జ్ఞేయాస్సా మాన్య శాస్త్రతః
ఏతచ్ఛాస్త్రానుసారేణ సంజ్ఞాం బ్రూమో విశేషతః''

కాలసాధన, లగ్నసాధన, భావసాధన, రశ్మిసాధన, షడ్బల సాధనాదులు శ్రీపతి మొదలయిన గ్రంథాలచేత తెలుసుకోవలెను. ఈ శాస్త్ర ప్రకారానను ఇతర శాస్త్రాల కంటే విశేషాలు చెప్పేము'' అని రాసి ఉంది.

---

04. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2336.

05. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2332.

06. జాతక కర్మ పద్ధతి (సమూలము) : ఇది తెలుగులో రాయబడిన 120 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో శ్రీపతి రచించిన సంస్కృత జాతక కర్మ పద్ధతిలోని ప్రథమాధ్యాయం నుండి చతుర్థాధ్యాయం వరకు గల భాగానికి తెలుగులో తాత్పర్యం ఉంది. ఆది నుండి అష్టమాధ్యాయం వరకు గల సంస్కృత మూల గ్రంథం ఇందులో ఉంది. ఈ గ్రంథంలో మానవుని షట్ గ్రహాల ప్రభావం ఏ విధంగా ఉంటుందో చెప్పిన విధానం,

''ఇష్టకష్టాధ్యాయ మందు తెల్పిన గ్రహాల యొక్క స్ఫుటకష్టం కంటే స్ఫుట యిష్టం అధికమాయెనా ఆగ్రహం యొక్క దశ యందు శుభమధికమని చెప్పేది. ఏ గ్రహానకైనా నేమి ఇష్టకష్టాలలోపలను ఇష్టషష్ట్యంశల రాశి కంటేను కష్టషష్ట్యంశల రాశి అధికమాయెనా ఆగ్రహాల యొక్క దశయందు కష్టమ్మెయుండును. ఏ గ్రహదశ యందైనా నేమి ఇష్టకష్టరాసులు సమానాల్మెయుండెనా ఆగ్రహం యొక్క దశయందు శుభాశుభాలు కూడా వచ్చును. సప్తవర్గజ ఫలస్య సూరిభిః'' అని రాసి ఉంది.

07. జాతక ఫలదీపిక : సంస్కృతం లో రాయబడిన ఈ గ్రంథాన్ని ఉపద్రష్ట కామేశ్వరరావు తెలుగులోకి అనువదించారు.

ప్రాచీన సంప్రదాయ జ్యోతిష గ్రంథాల్లో ఫలదీపిక ఒక మహోన్నత గ్రంథం. ఈ గ్రంథం వివిధ విషయాలకు అధిక వివరణతో మొత్తం 28 అధ్యాయాలలో రాయబడింది.

ఇందులో జాతకుడి జనన కాల గ్రహయోగాలను బట్టి అతని జీవితం ఏ విధంగా ఉంటుందో వివరించబడింది. అదే విధంగా స్త్రీకి తన భర్త జీవితాన్ని బట్టి ఆమె జీవితం ఎలా ఉంటుందో వివరించబడింది. అలాగే వివిధ గ్రహాలను బట్టి, రూపాన్ని బట్టి, గుణాన్ని బట్టి వ్యక్తి యొక్క జాతకం చెప్పే పద్ధతి ఇందులో వివరించబడింది. అంతేకాకుండ జీవి మరణ ప్రాప్తి ఎప్పుడు జరుగునో కూడ వ్యక్తి జాతకాన్ని బట్టి చెప్పటం

---

06. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2330.

ఇందులో వివరించబడింది. గోచార విషయాలలో ఏ గ్రహం, ఏరాశిలో, ఏభాగంలో ఉంటే ఏమి జరుగుతుందో ఇందులో వివరించారు.

08. <u>జాతకఫల నారాయణీయము</u> : ఈ గ్రంథాన్ని జ్యోతిషవిశారద వడ్లాది వీర్రాజు సిద్ధాంతిగారు తెలుగులో రాశారు.

ఈ గ్రంథాన్ని, సిద్ధాంత భాగం, జాతకభాగం, ముహూర్తభాగం అని 3 భాగాలుగా విభజించి జాతకాన్ని చెప్పే విధానాన్ని చక్కగా వివరించారు. అంతేకాక ఈ గ్రంథకర్త ''ఈ శాస్త్రం మానవునికి మూడవ నేత్రంవంటి'' దని చెప్పి ముఖ్యంగా నక్షత్రాలు, రాశులు, వాటి సంబంధాలు, గ్రహాలు మొదలైన విషయాలను వివరించారు.

09. <u>జాతక నారాయణీయము</u>: ఇది శ్రీ వాడ్రేవు సూర్యనారాయణరావు తెలుగులో రాసిన 155 పేజీల జ్యోతిష గ్రంథం.

ఇది పరాశరుడు సంస్కృతంలో రాసిన 'పూర్వపరాశర' అనే శ్లోకాల రూపంలో ఉన్న గ్రంథానికి తెలుగు అనువాదం. ఇది అనువాద గ్రంథం అయినప్పటికి దీనికి ''జాతక నారాయణీయము'' అని అనువాద కర్త గ్రంథానికి పేరు పెట్టుకున్నారు.

గ్రంథాన్ని 1.యోగావళి ఖండం, 2. బాలారిష్ట ఖండం, 3. ఆయుర్దాయ ఖండం, 4. మిశ్రఫల ఖండం అని నాలుగు ఖండాలు విభజించి వివరించారు.

10. <u>జ్యోతిష విషయము</u>: ఇది తెలుగులో రాయబడిన 39 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో పాదాచార గుణిత సూత్రం, కలిదినానయన సూత్రం, జ్యోతిష సిద్ధాంత విషయాలు రాయబడ్డాయి. అంకెల పథకాలు కూడ ఉన్నాయి. చివర్లో తలకిందులుగా దైవజ్ఞ విలాసమనే సంస్కృత గ్రంథంలోని విషయసూచిక, శ్రీ భాష్యకారుల జాతకం ఉన్నాయి.

---

07. తెలుగు యూనివర్సిటీ గ్రంథాలయం హైదరాబాదు, ఏసిసి.నెం. 133.5
08. తెలుగు యూనివర్సిటీ గ్రంథాలయం హైదరాబాదు, ఏసిసి.నెం. 1335
09. ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 7943.
10. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్.నెం.2346.

11. జ్యోతిష విషయము: ఇది తెలుగులో రాసిన 17 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త, నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో రాశ్యధిపతులు, ఉచ్ఛనీచగ్రహాలు, గ్రహదృష్టి మైత్రులు, తారాబల చంద్రబల లక్షణాలు మొదలైన జ్యోతిష విషయాలు రాయబడ్డాయి.

ఉదాహరణకు,

మీనమేషాలకు 4 1/4 గడియలు,
వృషభ, కుంభాలకు 4 1/2 గడియలు
కన్య, తులకు 5 గడియలు,
ధనస్సు, కర్కటాలకు 5 1/2 గడియలు,
వృశ్చిక, మకర, సింహ, మిథునలకు 5 1/4 గడియలు,
చొప్పున లగ్న ప్రమాణాలు ఈ గ్రంథంలో చెప్పబడ్డాయి.

12. జ్యోతిష విషయము : ఇది తెలుగులో రాసిన 22 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త, నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో తారాబలం, తారాధిపతుల వల్ల కలిగే ఫలం, నిత్యగ్రహఫలం, రజస్వలా విషయం మొదలైన జ్యోతిష విషయాలను తెల్పే శ్లోకాలు వాటికి తెలుగులో టీక రాయబడ్డాయి.

ఉదాహరణకు,

'' తారాబలానకు,
జన్మ నక్షత్రమారభ్య నిత్య నక్షత్ర గణ్యతే
నవ సంఖ్యా హరేద్భాగం తారాబల మిదం శ్రుతమ్.

టీక. జన్మ నక్షత్రం మొదలుకొని నిత్య నక్షత్రం దాకా లెఖ్ఖచేసి

---

11. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం.2344.

తొమ్మిదింట భాగించి మిగిలిన దానితో తారాబలం తెలియువలయును.

అనేక రోగ సంయుక్తో, మలినో మాన విగ్రహః

నిర్ధనశ్చపలో ధీరో యోజాతో మందవాసరే.

టీక. శనివారం నాడు పుట్టిన పురుషుడు అనేక రోగములు గలవాడును, మాసిన వస్త్రాలు కట్టుకునే వాడున్ను, అభిమానం గలవాడున్ను, చపలుండున్ను, దరిద్రుడునవును'' అని రాసి ఉంది.

13. ~~జ్యోతిష్య~~ అంశలు: ఇది తెలుగులో రాసిన 8 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. ప్రతి పేజీకి 5 వరుసలున్నాయి. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో జాతక విషయానికుపయోగించే మేషాంశ మొదలైన అంశాలు వివరించబడ్డాయి. కనుక దీనికి జ్యోతిష అంశాలు అన్న పేరు సార్థకం.

జాతకుడు పుట్టిన సమయాన్ని బట్టి జాతకం చెప్పే పద్ధతి ఈ క్రింది విధంగా చెప్పబడింది.

''అశ్విని ప్రథమ చరణం మేషాంశ, అశ్విని ద్వితీయ చరణం వృషభాంశ, అశ్విని తృతీయ చరణం మిధునాంశ, అశ్విని చతుర్థ చరణం కర్కటకాంశ, భరణి ప్రథమ చరణం సింహాంశ.'' అనియు,

''అనగా మేషాలకు కల విఘడియలు 240 ఘడియన్నరకు 90 విఘడియలు అయినవి గనుక ఆ సమయంలో పుట్టిన వానికి సూర్యనవాంశ అని గుర్తించాలి. యిట్లుగ్గుంచతధా, ఏన్నో ద్వాదశాంశలో పుట్టితే ఆ పుట్టిన లగ్నం మొదలుకొని అన్నో లగ్నాధిపతి ద్వాదశాంశ అని గమనించాలి'' అని చెప్పబడింది.

---

12. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2343.

13. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2304.

14. <u>జ్యోతిష గ్రంథం</u> : ఇది తెలుగులో రాయబడిన 16 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. దీన్ని రచించిన వారి పేరు వివరాలు తెలియలేదు.

ఇందులో జన్మనక్షత్రాలు, వాటి ఫలితాలు, జాతక ఫలాలు, నామకరణం, అన్న ప్రాశన మొదలైన వాటి గురించి చెప్పటమే కాక శుభ, అశుభ నక్షత్రాలను గురించి కూడ వివరించటం జరిగింది.

15. <u>జ్యోతిషం చెప్పడం ఎలా ?</u> : ఇది డా॥ కంభంపాటి రామ గోపాల కృష్ణమూర్తిగారు తెలుగులో రాసిన గ్రంథం.

ఈ గ్రంథంలో అసలు జ్యోతిషం అంటే ఏమిటో చెప్పి తర్వాత జ్యోతిషాన్ని ఎలా అధ్యయనం చేయాలో, జ్యోతిషం ఎలా చెప్పాలో వివరించారు. ఈ గ్రంథం జ్యోతిష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనది.

16. <u>జ్యోతిష విద్యాప్రకాశిక</u> : ఇది ఆకెళ్ళ వెంకటశాస్త్రి తెలుగులో రాసిన జ్యోతిషశాస్త్ర గ్రంథం. ఈ గ్రంథంలో జ్యోతిషం అంటే ఏమిటి ? నక్షత్రం అంటే ఏమిటి ? అన్న విషయాలను వివరించారు. వీటితోపాటుగా వరరుచి వాక్యాలు, రాశుల యొక్క నిర్మాణం, రాశి చక్రాలు, స్వక్షేత్రాలను తెలిపే చక్రాలు, కాల పురుషుని యొక్క అంగాలు, రాశుల స్వభావాలు - తత్వాలు, రాశుల యొక్క శబ్దాలు, దినబలరాశులు, జలరాశులు, నరాధిరాశులు, వర్గోత్తమాంశరాశి వర్ణాలు, హ్రస్వాదిరాశులు, రాశుల జాతులు, మూల త్రికోణం, సంతాన విషయాలను తెలిపే రాశులు, రాశుల దిశలు, 12 రాశుల గుణాలు, రాశి - జన్మరాశి, జన్మ లగ్నం, లగ్న ప్రమాణాలు, నవగ్రహాలు, శుభగ్రహాలు, దుష్ట గ్రహాలు, గ్రహ లింగాలు - గ్రహ జాతులు, గ్రహవర్ణాలు - గుణాలు - దిక్కులు, ఋతువుల కధిపతులు, గ్రహదేశగతులు, గ్రహరుచులు, గ్రహాల దిగ్బలాలు, చరస్థిరాది గ్రహాలు, రాజాది గ్రహాలు, గ్రహధాతువులు, గ్రహోదయ స్వరూపాలు, గ్రహదృష్టులు, గ్రహాల మిత్రశత్రుత్వాలు మొదలైన విషయాలను గురించి కూలంకుషంగా పండితులకు, పామరులకు, అర్థమయ్యే రీతిలో రాయటం జరిగింది.

---

14. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3646, కాల్.నెం. డి. 4 - 23.

15. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, ఏసిసి.నం.1335, కాల్. నెం. ఆర్ 14 జె.

16. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, ఏసిసి.నం.133.5, కాల్.నెం. వి 55 జె.

17· జ్యోతిష కథలు : ఇది 70 పేజీల సమగ్ర జ్యోతిష కథల గ్రంథం. దీన్ని శ్రీ శ్రీ కోలచల సీతారామాంజనేయులు స్వయంగా తాను పరిశోధించి, పరిశీలించి స్వానుభవంతో రాశారు. మనుషులమీదేకాక జంతువులు, పక్షుల మీద కూడ గ్రహాల ప్రభావముంటుందని, వీటిని బట్టే వాటి జాతకాలుంటాయని ఈ జాతక కథల ద్వారా నిరూపింపబడింది.

18· దైవజ్ఞ దృష్టి ప్రథమ్ము : ఇది శ్రీరామ కవచం వేంకటేశ్వర శర్మ తెలుగులో రాసిన 88 పేజీల జ్యోతిష గ్రంథం.

ఇందులో జ్యోతిషశాస్త్ర ప్రయోజనం, జ్యోతిష శాస్త్ర శాపాదులూ - జ్యోతిష శక్తి, రాశిలగ్న ప్రధానం, స్త్రీ జాతక విశేషాలు, వధూవరుల ప్రాప్తి, స్థానాలు మొదలైన అంశాలున్నాయి.

19· దైవజ్ఞ కల్పలత : ఇది కోటికలపూడి కోదండరామయ్య తెలుగులో రాసిన 123 పత్రాల సమగ్ర తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథంలో 10 భాగాలున్నాయి. ఇవి మధ్యాధికారం, స్ఫుటాధికారం, గ్రహణ ధ్రువాధికారం, ఉపకరణాధ్యాయం, ముహూర్తాధ్యాయం, పతక సాధకాధ్యాయాలతో పాటుగా చివర జ్యోతిషానికి సంబంధించిన గణితాలున్నాయి.

ఈ గ్రంథం జ్యోతిష పండితులకు ప్రీతికరమైన విచిత్ర గణితాలున్న గ్రంథమని కవి గ్రంథం చివర్లో చెప్పుకున్నాడు. ఇందులో జ్యోతిషానికి సంబంధించిన నక్షత్రాలు శ్లోకాల్లో రాయబడ్డాయి. కాని, వాటికి టీకలు మాత్రం రాయలేదు.

20· నిమిత్త చూడామణి : ఇది తెలుగులో రాసిన 56 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఈ గ్రంథంలో ప్రతి రోజులో ప్రతియామానికి దిక్ఫలాలు రాయబడ్డాయి.

ఉదాహరణకు,

---

17· తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి·నం·1335
18· రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి·నం· 4030·
19· ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి·నం·2755, కాల్·నం· డి· 4 - 10·

ఆదివారం పురుషుడు ఏదైనా పని మీద తూర్పుదిక్కుగా ప్రయాణిస్తే కలిగే ఫలితాన్ని ఈ క్రింది విధంగా వివరించారు.

ఈ గ్రంథంలో,

| ఆదివారము | - | తూర్పున |
|---|---|---|
| 1వ జామున | - | విఫలం |
| 2వ జామున | - | శుభం |
| 3వ జామున | - | లాభం |
| 4వ జామున | - | అర్థము కల్గును. |

అదే విధంగా శనివారం నాడు ఇంటిలో ఈశాన్య దిక్కున అమ్మాయి జన్మిస్తే కలిగే ఫలితాన్ని ఈ క్రింది విధంగా వివరించారు.

| | | |
|---|---|---|
| 1వ జామున | - | మరణము |
| 2వ జామున | - | మేలువార్త |
| 3వ జామున | - | కలహము |
| 4వ జామున | - | మేలువార్త '' అని రాసి ఉంది. |

21. పారాశర హోర : ఇది శ్రీ పూసపాటి విజయరామరాజుచే సంస్కృతం నుండి తెలుగులోకి అనువదింపబడిన 14 పత్రాల సమగ్ర తాళపత్ర గ్రంథం. ఇది పద్య గ్రంథం. కవి ఈ గ్రంథాన్ని సీతారాముల కంకితమిచ్చాడు.

ఈ గ్రంథంలో గ్రహ, రాశి, నక్షత్ర, దశాది జ్యోతిష వివరాలున్నాయి. మీనరాశిలో పుట్టిన వారి ఫలితాన్ని తెలియ జేసే ఇందులోని ఒక పద్యాన్ని గమనించండి

''మీనము :

ఫంగుడిన కవి సౌమ్యులు పాపులిందు
కుజులు శుభులు, మహీసుత గురులు యోగ

---

20. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం.2354.

కారకులు కుజుడల్లు, మారకుండ
మీనమందు బుట్టిన మానవులకు''.

మీనరాశిలో పుట్టిన జాతకునికి సూర్య, శుక్ర, బుధులు శుభాన్ని కలిగిస్తారని, చంద్రుడు, అంగారకుడు, శుభఫలాన్నిస్తారని, కుజ బృహస్పతులు గొప్ప యోగాన్ని కలిగిస్తారని ఈ గ్రంథంలో చెప్పబడింది.

22. <u>పుట్టిన నక్షత్రం</u> : ఇది శ్రీ నేమాని శ్రీరామ శాస్త్రి తెలుగులో రాసిన 89 పేజీల జ్యోతిష గ్రంథం.

ఇందులో తెలుగు సంవత్సరాలు, నక్షత్రాలు, నామనక్షత్రాలు, యోగాలు మొదలైన విషయాలున్నాయి.

23. <u>మీ భవిష్యత్తు</u> : ఇది తెలుగులో రాసిన, ముద్రకళా జ్యోతిషాలయం - గజపతి నగరం వారు ప్రచురించిన 20 పేజీల జ్యోతిష గ్రంథం.

ఇందులో అన్ని రాశులవారికి రాశిఫలాలు చెప్పబడ్డాయి.

24. <u>బృహజ్జాతకము</u> : ఇది తెలుగులో రాయబడిన 38 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథ రచయిత వివరాలు దొరకలేదు.

ఇది బృహజ్జాతకంలో నష్టజాతక గణన భాగానికి తెలుగు టీక. ఇందు జాతకుడు జన్మించిన కాలాన్ని బట్టి జాతకాన్ని చెప్పే విధానం విపులంగా ఉంది.

25. <u>ముహూర్త దర్పణము</u> : ఇది శ్రీ మద్దూరి శ్రీరామమూర్తి కవి తెలుగులో రాసిన 124 పేజీల జ్యోతిషశాస్త్ర గ్రంథం.

ఇందులో నామ నక్షత్ర విధానం, నక్షత్రాలు, నామకరణం,

---

21. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం.3676,
కాట్.నెం: బి. 4 - 15.
22. రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నెం. 1294.
23. రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయం ,హైదరాబాదు, ఏసిసి. నెం. 1335.
24. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారం, మద్రాసు, ఆర్.నెం. 2362.

వివాహ వేదికా లక్షణం వివాహయోగ్య మాసం మొదలైన విషయాలు చెప్పారు. జ్యోతిష విషయాలకు సంబంధించిన కొన్ని శ్లోకాలు వాటికి తాత్పర్యాలు కూడ ఇందులో ఉన్నాయి.

26. <u>ముహూర్త దర్పణము:</u> ఇది శ్రీ వడ్డాది వీరాజు సిద్ధాంతిచే తెలుగులో రాయబడిన 140 పేజీల జ్యోతిష గ్రంథం.

ఈ గ్రంథంలో సిద్ధాంత భాగం, జాతక భాగం, ముహూర్తభాగం, ప్రశ్న శాస్త్రం, వాస్తుశాస్త్రం, సాముద్రికం, ధర్మశాస్త్రాలు వివరించబడ్డాయి. వీటిలో ముహూర్తభాగం నిత్య జీవితానికి అత్యంత ఉపయోగకరమైనది. పుట్టుక మొదలు జాతక కర్మకు, నామకరణానికి, చెవులు కుట్టటానికి, పుట్టు వెంట్రుకలు తీయటానికి, అక్షరాభ్యాసానికి, ఉపనయనాలకు, వివాహాలకు, గర్భాధానాలకు, ప్రయాణాలకు, గృహప్రవేశ, నిర్మాణాలకు ఈ విధంగా మనం చేసే అన్ని పనులకి ముహూర్తాలు కావాలి. ఈ ముహూర్తాలకు సంబంధించిన విషయాలన్నీ ఈ గ్రంథంలో సవివరంగా తెలుపబడ్డాయి.

27. <u>వాంఛార్థీయము:</u> ఇది శ్రీ కొంపెల్ల నరసింహశాస్త్రి తెలుగులో రాసిన 90 పేజీల జ్యోతిష గ్రంథం.

ఇందులో రాశులు, వాటి ఫలాలు, జ్యోతిషం ఎలా చెప్పాలి, జాతక విషయాలు మొదలైనవి చెప్పారు.

28. <u>శ్రీ కృష్ణ పరమాత్మ జాతకము</u> : ఇది శ్రీ టంకాల సత్యనారాయణ తెలుగులో రాసిన 64 పేజీల జ్యోతిష గ్రంథం.

ఇది శ్రీ కృష్ణుని జాతకాన్ని గురించి చెప్పిన గ్రంథం.

29. <u>శ్రీ వేంకటేశ్వర జ్యోతిష గ్రంథమాల</u> : ఈ గ్రంథాన్ని దైవజ్ఞ రత్న, వైద్య విశారద దివాకరుని వెంకట సుబ్బారావుగారు రాశారు.

---

25. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 1297.
26. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 31988, కాల్.నెం. 1335 / వి 517 యమ్.
27. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 31175.
28. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 12792.

ఇందులో గ్రహాల శుభ, అశుభ లక్షణాలు భాగ్య భావ స్థిత గ్రహఫలాలు, భాగ్య స్థిత భావాధిపతుల ఫలాలు, ద్వాదశ లగ్నాలకు భాగ్యగత గ్రహఫలాలు, భాగ్యాధిపతి దశాఫలాలు, భాగ్యాధిపతికారక ఉత్తమయోగాలు, భాగ్యాధిపతి కారక స్వభావం - స్వరూపం, భాగ్యాధిపతి కారక ధనం భాగ్యాధిపతి కారక సోదరులు, భాగ్యాధిపతి కారక స్వ - మాతృ సుఖాదులు, భాగ్యాధిపతి కారక పుత్ర శత్రు కళత్రాలు, పుణ్యం, భాగ్యం రాజ్యలాభం, పితృ భాగం మొదలైన వాటి గురించి వివరించటం జరిగింది.

30. <u>సకల శుభఫల అదృష్ట దీపిక</u> : ఇది దామరాజు శివరామయ్య గారు తెలుగులో రాసిన 56 పేజీల జ్యోతిష గ్రంథం.

ఈ గ్రంథం ప్రతి ఒక్కరికి అర్థమయ్యేట్లు రాయబడింది. మానవునికి కష్టాలు తప్పవు. అలాంటి కష్టాలు సంభవించినపుడు తమ భవిష్యత్తు ఎలా ఉందో తెలుసుకోవటానికి ఈ గ్రంథం మిక్కిలి ఉపయోగమైంది. ఇందులో సుమారు 200 జ్యోతిష విషయాలు రాయబడ్డాయి. గోచార ఫలితాలు తెలుసుకునే విధానం, గృహవాస్తు, ప్రశ్న ఫలాలు చెప్పటం, తారాబల చంద్రబల వివరణం, గ్రహ శాంతులు, సమస్త శాంతి విధానాలు, ప్రయాణానికి ఉపయుక్త తిథి, వార నక్షత్రాదులు, తెలుసుకోవటం, శకున ఫలాలు, స్వప్న ఫలాలు, పంచ పక్షి ప్రశ్న, శ్రీరామ ప్రశ్న, కోర్టువ్యవహారాలు, ఆరోగ్యం, వివాహం, ఉద్యోగం, ఆయుర్దాయం, మొదలైన సమస్త విషయాలు తెలుసుకొనే పద్ధతుల్లో, ప్రతి వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో రాయబడింది. ఈ గ్రంథంలోని విషయాలు అనేక తాళపత్ర గ్రంథాల నుండి గ్రహించబడ్డాయి.

31. <u>సాముద్రిక పారిజాతం</u> : ఈ గ్రంథాన్ని సాముద్రిక విశారద శ్రీయడవల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి తెలుగులో రచించారు.

---

29. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 1335, కాల్. నెం: వి.55 బి.

30. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 10924, కాల్.నెం : ఏ 37 ఏ.

ఈ గ్రంథంలో జ్యోతిష్యం - నాడీశాస్త్రం, శునకశాస్త్రాలు - శకునాలు, అంతరాత్మ ప్రబోధము, స్వప్న శకునాలు, శుభ శకునాలు - ప్రయాణానికి తగిన కాలం , జీవులపై గ్రహాల ప్రభావం, గ్రహ వేదికలు - వాటి ప్రభావం, గ్రహ సమ్మేళనం, వివిధ చిహ్నాలు, హస్తం లోని ప్రధాన రేఖలు, హస్తత్రయం, శవ పరీక్ష అనే అంశాలు చాలా చక్కగా వివరించబడ్డాయి.

---

31. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏ. 1336, సి. యస్ 14 యస్.

మానవుని జాతకం వారివారి జన్మనక్షత్రాలు, రాశులు, గ్రహాలను బట్టి చెప్పటం జరుగుతుంది. మనిషి జాతకాన్ని చెప్పేటటువంటి అనేకరకాలైన శాస్త్రాలు ఈ జ్యోతిషంలోని అంతర్భాగాలు. అయితే ఈ విభిన్న శాస్త్రాల ముఖ్యోద్దేశం మానవ కళ్యాణమే. జ్యోతిషంలో ఎన్ని విభాగాలున్నప్పటికీ శాస్త్రం బాగా అధ్యయనం చేసిన పండితులు ఎవరి చేతనైన చెప్పించుకున్నప్పటికీ జాతకం ఒకే విధంగా ఉంటుందన్నది జగమెరిగిన సత్యం.

ఈ జ్యోతిషంలో హస్తసాముద్రికం, ప్రశ్నశాస్త్రం, పక్షిశాస్త్రం, నాడీశాస్త్రం, పుట్టుమచ్చలశాస్త్రం, స్వప్నశాస్త్రం, శకునశాస్త్రం, బల్లిశాస్త్రం, రెట్ట మత శాస్త్రాలు మొదలగున్నవి అంతర్భాగాలు.

vi. హస్తసాముద్రికం :

మానవుని జాతకాన్ని తెలియజేసే పద్ధతుల్లో ఈ హస్తసాముద్రికం ఒకటి. హస్తము అంటే అరచేయి. ఆ అరచేతిని మనం గమనించినట్లైతే గజిబిజిగా ఉండే గీతలు మనకు కనిపిస్తాయి. అలా కనిపించే గీతలు ఒక్కొక్కటి ఒక్కొక్కదానికి నిదర్శనంగా ఉన్నాయి. ఈ గీతల గురించి తెలియజేసే శాస్త్రమే 'హస్తసాముద్రికం'. హస్తంలో ఉండే రేఖలను బట్టి జాతకుడు ఎన్నిరోజులు జీవిస్తాడో, అతనికి వివాహం ఎప్పుడౌతుందో, పిల్లలెంత మంది పుడతారో, అతను విద్యావంతుడవుతాడా, లేదా ?, ధనప్రాప్తి, మొదలైన విషయాలన్నీ హస్తాన్ని చూసే అతని జాతకాన్ని చెప్పవచ్చు. ఈ శాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు నేడు కోకొల్లలుగా ఉన్నాయి. వీటిలో ఇతర భాషల నుండి తెలుగులోకి అనువదించినవి కొన్నైతే మరికొన్ని స్వతంత్రంగా తెలుగులో రాసినవి. అందులో వ్యాసకర్తకు లభ్యమైన కొన్నింటిని గమనించండి.

1. సాముద్రికము : ఇది తెలుగులో రాసిన 23 పేజీల సమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త భారద్వాజగోత్రుడు మారయామాత్య పుత్రుడున్నైన నన్నామాత్యుడు. కవి

ఈ గ్రంథాన్ని కాశ్యపగోత్రుడు రేచమాంబా లింగ మంత్రుల పుత్రుడైన కనువామాత్యునికి అంకితమిచ్చాడు.

ఈ గ్రంథం స్త్రీ సాముద్రికం, పురుష సాముద్రికం అని రెండు భాగాలు, రెండు ఆశ్వాసాలుగా ఉంది. ఈ గ్రంథం లో పురుష సాముద్రిక విభాగంలో అని పురుష జాతకాన్ని చెప్పారు.

1. చేతులు, కన్నులు, దౌడ, నాలుక, స్తనాలు, నడుము, పురుషునికి పొడవుగా ఉంటే ఎక్కువ సంపదలు కలుగుతాయి.

2. చేతి వ్రేళ్ళు, వెంట్రుకలు, దంతాలు, గోళ్ళు, పురుషునికి సన్నగా ఉన్నట్లైతే అధిక సంపదలు కలుగుతాయి.

అని రెండు పద్యాలలో చెప్పబడింది.

2. సాముద్రికము : ఇది నన్నమాత్యునిచే తెలుగులోకి అనువదింపబడిన 25 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథంలో స్త్రీ సాముద్రికాన్ని గూర్చి ఈ క్రింది విధంగా చెప్పబడింది.

''చ. శిరముగ రెండు వంకలను దీర్ఘములై కడురోమరాజి వెం
పరుదుగ నుండెనేని నరుడద్భుత శోభుల నొందు బంచంత
బరువడినట్లుగాకయును భూమధనంబును సర్వధాన్యము
బొరి బొరి జేర.... మితను బొందు నిజంబు సితాంతవేదన

క. చేతులు పదములు వదనము, లాతతముగ నొందియున్న
నయ్యంగన వి
ఖ్యాతిని మంగళయుతగా, నీతి బ్రహ్మోదు డడుగ నెమ్మిన్
జెప్పు''.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2391.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం.2394.

3. సాముద్రికము (సటీకము) : ఇది కూడ నన్నమాత్యుడు తెలుగులో రాసిన 108 పేజీల తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథంలో శకున విషయం, ఇదే మళ్ళీ అర్థములతోను, స్త్రీ సాముద్రికం, పురుష సాముద్రికం అని వేరు వేరుగ్గా హస్త సాముద్రికం చాలా చక్కగా వివరించారు.

4. సాముద్రిక లక్షణము : శ్రీ అన్నమా మాత్యుడు తెలుగులో రాసిన 18 పేజీల కాగితపు ప్రతి. ఇది రెండాశ్వాసాల గ్రంథం. ఈ గ్రంథాన్ని లింగయ మంత్రికక్షపునకు అంకితమిచ్చినట్టుగా రాసి ఉంది. ఈ గ్రంథంలో స్త్రీ పురుషుల హస్త రేఖల స్వభావ స్వరూపాలు, వాటి లక్షణాలు, స్త్రీ పురుష శరీర లక్షణాలు మొదలైన విషయాలున్నాయి.

ఈ గ్రంథంనుండి ఒక ఉదాహరణ,

''కామ మృణాళాంకుశ ధ్వజ
సామోద్భవ శంఖ చక్ర జలచర రేఖల్
శ్రీ మహిత కరతలంబున
నే మనుజునకున్ను ధరణి యేల వలయున్''

అని రాయబడింది.

ఈ విధంగా హస్తరేఖల్ని బట్టి జాతకాలు పద్య రూపంలో రాయబడ్డాయి.

5. హస్త రేఖాశాస్త్రము : ఇది జ్యోతిష విశారద శ్రీ వడ్డాది వీర్రాజు సిద్ధాంతిచే తెలుగులో రాయబడిన గ్రంథం.

ఈ గ్రంథాన్ని చదివిన వారు హస్తంలోని రేఖలను బట్టి తమ భవిష్యత్తును సులభంగా తెలుసుకోవచ్చు. ఇతరులకు కూడ చూచి చెప్పవచ్చు.

---

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2395.
4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం.4045,
కాల్.నం.: బి. 4 - 20.

ఏ రేఖ ఎక్కడుందో, ఏ ఫలితాల నిస్తుందో, అరచేతిలోని సమస్త రేఖలకు ఫలితాలు ఈ గ్రంథంలో చెప్పబడ్డాయి. ధనం, ఆయుర్దాయం, సంతానం, లాటరీ, భూమి, గృహం మొదలైన సంపాదనలను గురించిన సమస్త విషయాలు సులభంగా తెలుసుకునే విధానం రాయబడింది. అంతేకాక ఉదాహరణలతో కూడినటువంటి హస్తరేఖల చిత్రపటాలు కూడ ఇవ్వబడ్డాయి.

---

5. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.1326.

vii <u>ప్రశ్న శాస్త్రం</u> :

నిత్య జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకుల నుండి తనను తాను రక్షించుకోటానికి మనిషి ఎన్నో ప్రయత్నాలు చేస్తాడు. ఆ ప్రయత్నాల్లో భాగంగా జాతకుడు తనకు వచ్చిన కష్టాల నుండి ఒడ్డు చేరేందుకు తన కష్టాలను ప్రశ్న రూపంలో జ్యోతిష పండితులను అడుగుతాడు. జ్యోతిష్కులు ఆ ప్రశ్న వేసిన వారి జన్మ నక్షత్రాన్ని ఆధారంగా చేసుకుని ఆ ప్రశ్న వేసిన సమయాన్ని కూడ దృష్టిలో ఉంచుకుని ప్రశ్న అడిగిన వారి జాతకాన్ని బట్టి సమాధానం చెప్తారు. దీన్నే ప్రశ్న శాస్త్రం అని అంటారు.

ఈ ప్రశ్నలు వేసే విధానం ఒకేరకంగా ఉన్నప్పటికీ, సమాధానాలు చెప్పే పద్ధతి మాత్రం పలురకాలు.

(అ) <u>జాతకుని జన్మ నక్షత్రాన్ని బట్టి జాతకం చెప్పటం</u> :

ఈ విధానంలో జాతకుడు జ్యోతిష్కుని ప్రశ్న అడిగితే ఆ పండితుడు తన ఇష్టదైవాన్ని ప్రార్థించి, ఆ జాతకుని జన్మ నక్షత్రాన్ని బట్టి అతడడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తాడు.

1. <u>అక్షర ప్రశ్నము</u> : ఇది తెలుగులో రాసిన 45 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో ప్రశ్నాక్షరాలను బట్టి, ప్రశ్న ఫలాలు చెప్పబడ్డాయి ఒక్కొక్క వర్ణానికి ఒక్కొక్క సంస్కృత శ్లోకం ఉంది.

ఉదాహరణకు,

శ్లోకం: ఆకారే శోక సంతాపం వియోగం శిశుబాంధవే ?
నేవేత ఏకక్షరోగం విత్తహానిర్భవిష్యతి.

ఫలం: ఈ ప్రశ్న ఫలం అసుర స్త్రీలు ఋష్యశృంగుని అడవిలో పొడగన్నదావు, మధ్యమం.

శ్లోకం : శకారేణ వరంశ్రేష్ఠం భోజనం వ్యాధినాశనం
అర్థలాభం ఫలం ప్రాప్తం సర్వదేశేషు సంభవేత్.

ఫలం : శ్రీరాములు అగస్త్యాశ్రమానకు వచ్చి ఋషులకు సహాయమై అసుర సంహారం చేసి మునులచేత స్తుతింబొందిన దావు, ఉత్తమం. ''

2. అథర్వణ శాస్త్ర ప్రశ్నలు : ఇది సంస్కృతంలో ఉన్న 'అథర్వణ శాస్త్ర ప్రశ్నలు' అనే గ్రంథానికి తెలుగు అనువాదం. ఇది 9 పేజీల కాగితపు ప్రతి. ఈ గ్రంథ కర్త, నామ వివరాలు దొరకలేదు. ఈ గ్రంథంలో,

పృచ్ఛక ఏ తాత్కార్యం దైవ బలం సహితం, శత్రు
బహుళం తేవ విజయో భవిష్యతి నాత్ర సందేహః
ఇతః పరః మిత్రేణాలోచనం కురు ప్రశ్న శ్రీ
శ్రీ రామోదేవతా ఉత్తమ...

టీక ॥ ఓయీ, యీ కార్యముదేవబల యుక్తమైనది. శత్రువులు బహుళంగా నున్నను, శ్రీరామ సహాయం వల్ల జయం కాగలదు. సంచయము ''. ఈ విధంగా ప్రతి ప్రశ్నకి జవాబులు రాయబడి ఉన్నాయి.

3. ఆరూఢ రత్న సిద్ధాంజనము: ఇది శ్రీ వడ్డాది వీరాజు సిద్ధాంతి తెలుగులో అనువదించిన 80 పేజీల గ్రంథం.

ఈ గ్రంథంలో అంగ స్పర్శ ప్రశ్న ఫలాలు, దేశాంతరం పోయిన వాని విషయమై అడిగిన ప్రశ్న ఫలాలు, ఆవిర్భావ, భూస్థాపిత, ధన, పశు విషయాలు మొదలైన ప్రశ్న ఫలాలు రాయబడ్డాయి.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2305.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి. నం. 5597, కాల్. నెం.:బి. 4 - 24.

ఇంతేకాక గ్రహాలకు నిర్దేశింపబడిన ప్రదేశాలు, గ్రహదృష్టులు, గ్రహాల రూపాలు, జాతులు, రంగులు, రసాలు, రాశులు నిరూపణ, వివక్షత, పాద భేదాలు మొదలైనవి ఈ గ్రంథంలో వివరించబడ్డాయి.

4. జగచ్చంద్రిక : ఇది శ్రీ చింతలపాటి లక్ష్మీ నరసింహశాస్త్రి తెలుగులోకి అనువదించిన 58 పేజీల ప్రశ్న శాస్త్ర గ్రంథం.

ఇందులో లగ్న కేంద్రాయుః పరిజ్ఞానం, లగ్నాది ద్వాదశ భావ లక్షణాలు, ఆర్ఘాన ప్రశ్నకాలం, ధాతుమూల చింత, చోర ప్రశ్న, కన్యాలాభం, వివాహ విషయం, స్త్రీ పురుష సంతాన విషయం మొదలైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పబడ్డాయి.

5. జ్యోతిష విషయము : ఇది తెలుగులో రాయబడిన 54 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో నామ నక్షత్రాలు చూసేవిధం, ఇంకా అనేక విధాలైన శుభాశుభ సమయాల నిర్ణయాలు, నవగ్రహాలు ద్వాదశ రాశులలో ఎక్కడెక్కడుంటే ఏమేమి ఫలాలో, అవి ప్రశ్నా ఫలాలు రాయబడి ఉన్నాయి.

6. జ్యోతిష విషయము : ఇది తెలుగులో రాయబడిన 90 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. ప్రతి పేజీలో 6 వరుసలున్నాయి.

ఈ గ్రంథంలో ప్రశ్న చూసే విధానం, ప్రయాణాదుల శుభాశుభ తిథివారాదుల పరిజ్ఞానం మొదలైన జ్యోతిషోప యుక్తాంశాలు కొన్ని ఉన్నాయి. మూల శ్లోకాలు వాటికి టీక ఇందులో ఉన్నాయి.

7. నవగ్రహ చింతామణి : ఇది తెలుగులో రాసిన 91 పత్రాల తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

---

3. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.7752, కాల్.నం.:133.5, యస్ 13 ఏ
4. ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం. : 24489.
5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్. నం.: 2343.
6. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్. నం.: 2342.

ఈ గ్రంథంపై 'ప్రశ్న శాస్త్రం' అని పేరుంది కాని ఈ గ్రంథంలో నవగ్రహాల ప్రభావం, వాటి వల్ల కలిగే లాభనష్టాలు వివరంగా చెప్పబడ్డాయి. ఈ గ్రంథంలో ఒక ప్రశ్నకి తొమ్మిది జవాబుల చొప్పున ఉన్నాయి. అందులోను ఎక్కువ శాతం వ్యవసాయానికి సంబంధించినవి.

8. <u>నవగ్రహ చింతామణి</u> : ఇది తెలుగులో రాసిన 21 పేజీల ప్రశ్న శాస్త్రం (జ్యోతిష) గ్రంథం. ఇది అసమగ్ర కాగితపు ప్రతి. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో ప్రశ్న వేసిన పద్ధతి, వానికి సమాధానం చెప్పే పద్ధతి ఈ క్రింది విధంగా ఉంది.

''ప్రశ్న : యీ ఊరికి పోయిన పని అయ్యెనో ? కాదో ?

జ : యీ ఊరికి పోయిన పని తెగక వత్తురు.

2. : యీ ఊరికి పోయిన వారు వేగిరము వత్తురు, చింత వద్దు.

3. : యీ నక్షత్రమున తునపాద మహావాన కురిసిన.....

4. : యీ యేడు వానలు ఘనలు, సంకటాలు మ......

5. : యీ కాలువ ధారణ అగ్గువ అయ్యేని

6. : యీ పుట్టినోపి కల్ల అవును విచారపడవద్దు.

7. : యీ పట్టు మరివక రాజుకయ్యేని......నివ వద్దు.

8. : యీ యేడు రాజరికం జయమవును.

9. : యీ రాజు పొడగంటి సంపద గలుగును.

ఈ విధంగా ప్రతి ప్రశ్నకి తొమ్మిది జవాబులు చెప్పబడ్డాయి. జ్యోతిషాన్ని చెప్పబోయే ముందుగా పండితులు తగు పూజా విధానాన్ని ఆచరించి ఆ తర్వాతే ఈ గ్రంథం చదివి చెప్పడం ఆచారం. ఈ గ్రంథంలో మొత్తం 90 ప్రశ్నలున్నాయి.

---

7. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 1603, కాల్ నెం.:బి. 4 - 7.

8. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3891, కాల్ నెం: బి. 4 - 18.

9. రోగ నివృత్తి ప్రశ్న :

శ్లో. ॥ తిథివారాది సమాయోగో ద్వాభ్యాం గుణిత వేదమున్ వర్గా

టీక ॥ తిథి ఘడియలు కలిపి రెండుచే గుణించి, నాలుగు కలిపి, ప్రశ్నాక్షరాలు రెండుచే గుణించి నాలుగు కలిపి రాశి చేసి మూడుచే భాగించిన శేషం ౧ మిగిలితే మృత్యువు లేదు. ౨ మిగిలితే బహుకాలం జాడ్యం ఉంటుంది. శూన్యమైతే మృత్యువు కలుగుతుంది.

10. వాక్య ప్రశ్న సారము : ఇది శ్రీ చల్లా లక్ష్మీ నృసింహశాస్త్రి రాసిన 35 పేజీల ప్రశ్నశాస్త్ర గ్రంథం.

ఇందులో మూల శ్లోకాలు, వాటికి తాత్పర్యాలు ఉన్నాయి.

11. సప్తర్షి చింతామణి : ఇది తెలుగులో రాసిన 65 పత్రాల కాగితపు ప్రతి. ఇది ప్రశ్న రూపంలో ఉన్న జ్యోతిష గ్రంథం. ఈ గ్రంథ రచయిత అతని వివరాలు దొరకలేదు.

ఇందులో కవి తన ఇష్టదైవాన్ని ప్రార్థించి, విభవ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ సప్తమి గురువారం సాయంత్రం రాయటం ప్రారంభించి సప్తర్షి మండలాన్ని గురించి తెలియజేసే ప్రశ్న గ్రంథం. అంటే ఉమామహేశ్వర శ్రీశైల ఉత్తర ద్వారాధిష్ఠిత శ్రీశైల గిరి మఠం, మరుళ్ళ సిద్ధేశ్వర పీఠాధ్యక్షులైన రుద్ర పసుప స్వాముల వారికి ఈ గ్రంథం నచ్చినట్లుగా గ్రంథకర్త ఈ గ్రంథంలో చెప్పుకున్నాడు.

---

9. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు.
10. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు.
11. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, ఏసిసి.నం. 4047, కాల్.నెం: డి. 4 - 21.

(ఆ) జాతకుడు వేసే ప్రశ్నలకు గవ్వలు, పాచికలు సహాయంతో జాతకం చెప్పటం :

మానవుడు తన సమస్యలను ప్రశ్నల రూపంలో అడిగినపుడు జ్యోతిష పండితులు కొందరు గవ్వలు, పాచికల సహాయంతో జాతకుని ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ విధమైన ప్రశ్నశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు కూడా తెలుగులో ఉన్నాయి. వాటిని పరామర్శిద్దాం.

1. నవగ్రహ చింతామణి : ఇది తెలుగులో ఉన్న 43 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథాన్ని ఎలా ఉపయోగించుకోవాలో, ప్రశ్నలకు జవాబులు ఎలా తెలుసుకోవాలో గ్రంథం చివర చెప్పబడింది. ఈ గ్రంథంలో చిలకజోస్యం లాగానే గవ్వల సహాయంతో జ్యోతిషాన్ని తెలపటం రాసి ఉంది.

2. త్రిలోక త్రిమూర్తి చింతామణి : ఇది అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో పాచికల సహాయంతో జాతకుడు వేసే ప్రశ్నలకు జవాబు చెప్పే పద్ధతి వివరించబడింది. చిలుక ప్రశ్న, జ్యోతిషం వంటిదే ఇది. ఈ పాచికలను చెక్కతో తయారు చేస్తారు. వాటిపై అక్షరాలను చెక్కుతారు. ఆ పాచికలను మూడు సార్లు వేసి ఆ పాచికల మీద ఉన్న అక్షరాల ఆధారంగా ప్రశ్నకు సమాధానం చెప్తారు. అని వివరించబడింది.

3. నవగ్రహ చింతామణి : ఇది 218 పేజీల సమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో గవ్వలతో పందెం వేసి నిర్దిష్ట ప్రకారం ప్రశ్న చూస్తే ఆయా పత్రాల్లో సమాధానం వస్తుందని చెప్పబడింది.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 3193, కాల్.నం : డి. 4 - 12.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం.1753, కాల్.నం. : డి. 4 - 22.

ఉదాహరణకు,

''ఈ పుస్తకము శుచిగా నుండి అర్చించి తొమ్మి ది గవ్వలను తొమ్మిది మాట్లు వేసి చూడగా వెంత లేసి అవునో ఆ లెఖ్ఖ తొమ్మిదింట భాగించి యెన్ని మిగులుచున్ను ఉన్నవో అన్నో యాకు అన్నో బంతి చూచేది.

ఇంకా,

ఈ వస్తువు అమ్మదు నష్టి అవును. ఈ తనికి బలం చాలదు. గృహపూజ చేసేది. ఈ కోట పెట్టితే లెసు అగును. ఈ చెర్వు కట్టితే లెసు అవును''. అని ఈ విధమ్మైన సమాధానాలు ఇందులో కనిపిస్తాయి.

4. <u>నవరత్న చింతామణి</u> : ఇది తెలుగులో రాయబడిన 2 పత్రాల తాళపత్రప్రతి. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

ఒక ప్రశ్న భూచు పద్ధతి చెప్పారు. ఇందులో 9 గవ్వలతో పందెం వేసి ప్రశ్నలకు జవాబులు చెప్పు పద్ధతి ఇందు కలదు. కాని లిపి స్పష్టంగా లేదు.

5. <u>నిమిత్త చూడామణి</u> : ఇది తెలుగులో రాయబడిన 66 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో,

''శ్రీ గంధపు చక్క నాల్గు పల్కలుగా పాచిక చేసి వొక పల్కమీద నూరు, రెండో పల్కను పది, మూడో పల్కను రెండు, నాలుగో పలకను వొకటి యీ యీ చొప్పున వ్రాసిన పల్క పాశిక తన కరతలంబున బట్టికొని హరిహర హిరణ్యగర్భులను లక్ష్మీదేవి, యుమాదేవి, సరస్వతీ దేవిని వినాయక దేవునిం దలంచి ముమ్మారు వేసి చూడగా నందున్న శుభాశుభములు కానంబడును. దీని పేరు నిమిత్త చూడామణి

---

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2349.
4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 2351.

ఈ నిమిత్త చూడామణి మునుపు శ్రీ కృష్ణ దేవ ధర్మజ భీమార్జున నకుల సహదేవులు చూచుకొన్నందు చేత మహైశ్వర్య పదవులు గలిగి వెలసినారు. అది గన్క దీన శకునము వలసినప్పుడు చూచుకొనేది. ఇది మహాధారశుద్ధి. దీని శకునము దృష్టాంతమౌను. శ్రీ పరాభవ నామ సంవత్సర భాద్రపద బ౹౹ బుధవారము రోజునను ముగుళ్ల నారాయణుని పుత్రికమానను గోపరాజు రామజోగిబండా..... కామయ్య గారి నిమిత్తము శ్రీరామార్పితంగాను వ్రాసితిని'' అని రాసి ఉంది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

'' ౧
౨
౨ } ఈ శకునము మేలు. నీవు మమ్ము అడిగిన పని శ్రీ పార్వతీ దేవి కృపను ఆ పని ఫలించును. ఒకరితో చుట్ట రికం చేసినా మేలు. ఆ చుట్టరికము కీడు సేయవద్దు.

౧౦
౧౦౦
౧౦౦ } ఈ శకునము మేలు. నీవు అడిగిన పని అల్లాది నాథుని కృపను దోషములు తొలంగిపోవును. నీవు తలంచిన పని సిద్ధించును. మేలు గలుగును. శషుదు.''

అని వివరించబడింది.

ఇదే పద్ధతిలో పాచికల సహాయంతో వివిధ ప్రశ్నలకు జవాబులను సంపాదించే పద్ధతులు మరికొన్ని దీనిలో చెప్పబడ్డాయి.

---

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. : 2353.

viii. పక్షిశాస్త్రం :

మానవ జీవితానికి ప్రధానంగా అవసరమయ్యేవి కూడు, గుడ్డ. ఇవి లేకపోతే మనుగడ లేదు. నివసించే ఇంటిని బట్టి (వాస్తు ప్రకారం) ఆ ఇంటి యజమాని జీవితం ఎలా ఉంటుందో చెప్పవచ్చు. అదే విధంగా కొన్నిరకాల పక్షులు ఇంటి మీద వాలినా, ఇంట్లో ఉన్నా వాటివల్ల ఆ ఇంట్లో ఉండే కుటుంబానికి నష్టం వాటిల్లుతుందని జానపదుల నమ్మకం. ఉదాహరణకి ఇంటి మీద గుడ్లగూబ వాలినట్లైతే ఆ ఇంటికి అరిష్టం కలుగుతుందని కొందరి నమ్మకం. ఆ అరిష్టాన్నుండి తప్పించుకునేందుకు అనేక విధాలుగా శాంతులు జరిపిస్తుంటారు. అంతేకాక ఇంటిముందు కాకి అరిస్తే చుట్టాలొస్తారని, ఇంటినుండి ముఖ్యమైన పని మీద బయటకు వెళ్ళేటప్పుడు ఎడమ దిక్కు నుండి కుడిదిక్కుగా గాని కాకి వెళితే ఆ పని జరగదని, ప్రయాణమైన వ్యక్తికి కుడి నుండి ఎడమదిక్కుగా గాని వెళ్ళే పనికి ఆటంకం ఉండదని జానపదుల నమ్మకం. ఇది ఒక రకమైన శకున శాస్త్రమనే చెప్పవచ్చు. కాని ఇది కేవలం పక్షులు, పక్షుల ప్రభావాలు మానవుని జీవితంపై ఎలా ఉంటాయో తెలియజేస్తుంది. కనుక ఇది పక్షిశాస్త్రంగా పిలువబడుతోంది.

ఇవేకాక ఈ పక్షిశాస్త్రంలో ఎన్నిరకాల పక్షులున్నాయో, ఏఏ పక్షులు ఏఏ ప్రాంతాల్లో ఉంటాయో కూడా తెలుస్తుంది. అంతేకాక పెంచదగిన పక్షులేవో, ఇళ్ళలో పెంచరాని పక్షులేవో కూడా ఈ శాస్త్రం తెలియజేస్తుంది. వీటన్నిటితో పాటుగా చిలుకల వల్ల మానవుని జాతకం చెప్పే విధానం కూడ ఈ పక్షిశాస్త్రంలో కనిపిస్తుంది.

ఇన్ని రకాల విషయాలను తెలియజేస్తున్న ఈ శాస్త్ర గ్రంథాలు కొన్ని ఈ వ్యాసకర్తకు లభించాయి. వాటిని గమనించండి

1. <u>పంచపక్షి శాస్త్రము</u> : ఇది తెలుగులో రాసిన 8 పేజీల సమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త శ్రీ తడకమళ్ళ కృష్ణారావు. ఈ గ్రంథాన్ని కవి మునిస్వామి శెట్టి కోసం రచించాడు.

ఈ గ్రంథం పద్య రూపంలో రాయబడింది.

ఈ గ్రంథంలోని రెండు పద్యాలు గమనించండి.

గీ. ఇట్లు పక్షి శకున మెల్ల సంగ్రహముగ - బల్కనయ్యె శుభము బహుళ లాభ
ములును శివుని చేత మునులకు గాలత్ర - యములు దెలియు నట్లి గమకముగను.

క. పలువితముల శకునంబుల , గలు గదు ప్రశ్నముల సిద్ధికడ భ్రమ ములె యో
బులు గుల శకునము లందును, గలయట్లుల నెందు విధుల గలుగునె సిద్ధుల్

క. వ్రజని సామి శ్రేష్ఠికొటకయి, తెను గున రచియించె దీని గ్రుష్టక వేశుం
డనఘులు దీని క్రమంబున , గను గొని హిర బాటు గలుగ గరుణ నణ చు డీ !

క. వృషవత్సర వైశాఖపు, వృషమాసపు బార్శ్వమమున వేంకటకృష్ణుం
డిషికాగ్రామతుల కొటకయి, వృషవాహను కరుణదీని వివరించె జు డీ !
॥ఇటు తర్వాత, పయి శాస్త్ర విషయము చక్ర రూపముగా
బ్రదర్శింపబడెను. ॥

అని రాసి ఉంది. గ్రంథం చివర్లో తుమ్ము ఫలం చెప్పే పద్యం కూడా రాయబడింది.

2. <u>పంచపక్షిశాస్త్ర టీక</u> : ఇది పంచపక్షి శాస్త్రమని సంస్కృతాన గల ప్రశ్న శాస్త్ర గ్రంథానికి తెలుగు టీకా గ్రంథం. ఇందులో 22 పత్రాలున్నాయి. గ్రంథకర్త నామ వివరాలు గ్రంథంపై రాయబడలేదు.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2355.

ఉదాహరణకు,

''పంచపక్షి శాస్త్రం చూచే క్రమం యెట్లన్నను, షష్ఠ ఆరూఢం నుంచిన్ని తత్కాలిక సూర్యోదయం గతుల నెరింగి ప్రశ్న చేసిన ప్రథమాక్షరం నుంచిన్ని ఆ దూత చేష్ట నుంచిన్ని శ్యేన, పింగళ, వాయస, కుక్కుట మయూర ప్రియాగతుల నెఱింగి ప్రశ్నలు తెలియవలెను.

మరియు,

''ప్రథమం రవి భౌమంచ ద్వితీయం చంద్రచంద్ర జౌ
తృతీయం గురువారే చ చతుర్థం భృగువాసరే
పంచమం మందవారే చ శుక్లపక్షే యథాక్రమమ్
మంద చంద్ర మయూరే చ భాను భౌమే చ కుక్కుటౌ
వాయునౌ బుధవారే చ వాగీశో పింగళి స్తథా
భేరుండ భార్గవారే చ కృష్ణ పక్షే యథాక్రమమ్''.

3. జ్యోతిష గ్రంథం : ఇది తెలుగులో రాయబడిన 20 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇది చిలుక జ్యోతిషం తెలిపే గ్రంథం. గ్రంథం మొదటి, చివరి భాగాలు, మధ్యలో కొన్ని పత్రాలు కూడ లేవు. చిలక సహాయంతో జాతకాన్ని చెప్పే పద్ధతి ఇందు కలదు. కాని లిపి స్పష్టంగా లేనందున ఈ గ్రంథం నుండి ఎక్కువ విషయాలు స్వీకరించలేదు.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2356.

3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి. నం. 2225
కాల్.నం.: టి. 4 - 14.

ix. <u>నాడీశాస్త్రం</u> :

జ్యోతిషశాస్త్రం, సర్వ శాస్త్రాల సమన్వయమే 'నాడీశాస్త్రం' 'నాడి' అంటే అక్షరాలు గల కాలమని అర్థం. జ్యోతిషశాస్త్రాన అంతర్గతమై ఉన్న కాలజ్ఞానాన్ని, స్వర జ్ఞానాన్ని మేళవించి పండితులు ఫలితాలను చెప్పారు. జ్యోతిష శాస్త్రాన నాడీశాఖ, నాడీకూటము, నాడీ చక్రము, నాడీ నక్షత్రాలు ఉన్నాయి. ఇందులో నక్షత్రాల పుంతనాలు నాడ్యాకారముగా గీచిన రేఖలుగా వర్ణించబడ్డాయి.

స్వరశాస్త్రము (నాడీ శాస్త్రము) అంటే 'ఇడ, పింగళ, సుషుమ్న నాడులలో ఒకటని అర్థము.'" ఏ నాడీ ఎప్పుడు ప్రవహించిన ఏ ఫలితాన్నిస్తుందో నాడి చూసి పండితులు చెప్పారు. స్వర శాస్త్రజ్ఞులు (యోగ దృష్టి కలవారు) మాత్రమే ఈ స్వరశాస్త్ర ఫలితాలు చక్కగా చెప్పగలరు.

యోగ దృష్టి గల మితాహారుల వద్దకు పోయి ప్రశ్నించినచో ఆ ప్రశ్న వేసే సమయాన వచ్చే శ్వాస ననుసరించి అప్పటి కాలాన్ననుసరించి కాలాన్నీ, శ్వాసనూ సమన్వయ పరచి కుడి ముక్కు పార్శ్వము నుండి గాలి వచ్చినచో అది సూర్యనాడి అని తలచి దాని ఫలితమైన రాజకీయం, కోర్టు వ్యవహారాలందు విజయం సాధిస్తారని యోగ శాస్త్రవేత్తలు చెప్పారు.

ఈ నాడీ విజ్ఞానానికి సంబంధించిన గ్రంథాల్లో, వ్యాసకర్తకు లభించిన గ్రంథాలు కొన్నింటిని గమనించండి.

1. <u>జ్యోతిష విషయాలు</u> : ఇది తెలుగులో రాయబడిన 31 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో నాడీ జ్యోతిషం, కొన్ని జాతకాలు వివరించబడ్డాయి. ఉదాహరణకు,

"శత్రు జయంక రుడున్నై అసాధ్యపీతంబునకు సాధ్యుండున్నై

అవనియందున నవతరించిన దినాదియై చతుష్షష్టి కళా సంపూర్ణుడని...... నకు నాథుండనై మఱియు షడంశాధిపుడనై షడ్వర్గ నాధిపుల అభివాద్యమంది సకల ధర్మ స్వరూపియై శాస్త్ర కళాసిద్ధియై సప్తవత్సరంబులు. .... . గ్రహ సంఖ్యయు గలిగిన వత్సరంబున నొక్క ద్విజోత్తముని గృహంబున నవత రించిన నతివ రక్తశ్యామాంగియై స్వరూప రేఖా విలాసియై''. అని రాసి ఉంది.

2. స్వరచింతామణి : ఇది 28 పత్రాల తెలుగు అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. గ్రంథంలో అక్కడక్కడ, గ్రంథం చివర పత్రాలు లేవు.

ఈ గ్రంథంలో నాడీ జ్యోతిషం వివరించబడింది. ఇది ద్విపదలో ఉంది.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 974.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి. నం. 4023, కాట్. నం. : బి. 4 - 16.

X. పుట్టుమచ్చల శాస్త్రం :

పుట్టుమచ్చలతోటి శరీరంపైన వచ్చే మచ్చలు కొన్ని ఆ వ్యక్తి యొక్క జీవితాన్ని, మనస్తత్వాన్ని తెలియజేస్తాయన్నది ప్రజల నమ్మకం. మానవుని శరీరం మీద పుట్టుకతోనే ఉన్నటువంటి ఎరుపు నలుపు మచ్చలను పుట్టుమచ్చలని, వాటిని గురించి తెలియజేసేశాస్త్రాన్ని 'పుట్టుమచ్చల శాస్త్రం' అని అంటారు. స్ఫోటీ, బొల్లి, తెల్లమచ్చలు ఈ శాస్త్ర పంచాలు రావు.

ఆడవారికి, మగవారికి చిన్నా పెద్దా అనే భేదం లేకుండా పుట్టుమచ్చలు ఉన్న స్థానాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క జాతకాన్ని చెప్పవచ్చు. ఉదాహరణకి పురుషుని పొట్ట మీద కుడివైపు పుట్టుమచ్చ ఉన్నట్లైతే ఆ వ్యక్తికి అదృష్టమని, ఆడవారికి ఎడమ పక్క ఉన్నట్లయితే అది వారికి అదృష్టమని నమ్ముతారు. ఎవరికైనా మంచపుకోడు తగలని ప్రదేశంలో పుట్టుమచ్చ ఉన్నట్లయితే అది అదృష్టంగా భావించటం జరుగుతుంది.

ఇటువంటి అనేక విషయాలు చేర్చించే పుట్టుమచ్చలశాస్త్రానికి సంబంధించిన గ్రంథాల్లో వ్యాసకర్తకి లభించిన కొన్నింటిని గమనించండి.

1. పురుష సాముద్రిక లక్షణము : ఇది అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇందులో 6 పత్రాలున్నాయి.

ఈ గ్రంథంలో పురుషుని యొక్క అంగలక్షణాలు మచ్చలను బట్టి జోశిషం చెప్పే విధానం తెలియజేయబడింది. ఇది పద్యకావ్యం. ఇందలో కొన్ని పత్రాలు లేవు.

2. సాముద్రిక లక్షణము : ఇది లింగనూరు అగసాల నాగన్న రాసిన అసమగ్ర తాళపత్ర గ్రంథం.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి. నం. 2485, కాల్. నం.: డి. 74 - 13

ఈ గ్రంథంలో స్త్రీ యొక్క సాముద్రిక లక్షణాలు, స్త్రీ రజస్వలకు సంబంధించిన గుణదోషాలు పద్య రూపంలో రాయబడ్డాయి. సాముద్రిక లక్షణమని పుస్తకానికి పేరున్నప్పటికి దీనిలో పుట్టుమచ్చల ఫలితాలను గూర్చి ప్రధానంగా చెప్పబడింది.

''గీ॥ యెడమకందిలోన నేపాటి నల్లని
పొడపుయున్న నెడమ తొడన గల్గు
అట్టికాంత పురుష నాలింగనము జేయ
నారిమణుల కెల్ల నమరు సుఖము.

కం॥ కుడి కందిలోన నల్లని
పొడయున్నను భాగ్యశాలి భోగిని నట్టున్
కుడి తొడ కల్గు పతికిని
నడరును సుఖమెల్ల కాల మాశ్రయమగుచును''.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 4030,
కాట్.నం : డి 4 - 19.

xi. స్వప్నశాస్త్రం :

శరీరానికి బాల్యం, యౌవనం, వార్ధక్యం అనే అవస్థలున్నట్లు గానే జీవికి జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే అవస్థలున్నాయి.

కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాల తోను, మనో బుద్ధి చిత్తాహంకారాల తోను, కర్మదానాలు, అభిమానాల తోను, అభ్యాసాలతోను, సాంసర్గిక, నైసర్గికాలతోను కూడి మనసు సుఖదుఃఖ ఆత్మనందైన బాహ్యప్రపంచంలో క్రీడించటాన్ని జాగ్రుతి అని అంటారు.

'' జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలనే బాహ్య వ్యాపారాల నుండి మరల్చి మనసులో విశ్రమింపజేయటాన్ని స్వప్నం అంటారు. స్వప్నంలో మనసు కామంతో నిండి ఇంద్రియ వాసనా జనిత సంస్కారాలతోను, సంసర్గ కారణాలైన విషయ వేదనలతోను కూడుకున్నదై స్వప్న దేహాన్ని మాయదేహం వలె నిర్మించుకుని ఈ జన్మ, గత జన్మల అనుభవాలను పడుగు పేకల వలె మేళవించుకొంటూ దానివల్ల పుట్టిన సుఖదుఃఖాలే (స్వప్నాలుగా) లక్షణాలుగా పొందుతారు. ''

ఈ శాస్త్రాలకు సంబంధించి గ్రంథాలను పరిశీలిధాం.

1. స్వప్నాధ్యాయము : ఇది 6 పత్రాల తెలుగు తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథ కర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో గ్రంథకర్త తన ఇష్టదైవస్తుతితో పాటుగా రామాయణంలో ఉన్న కొన్ని సంఘటనలను ఉదాహరణలుగా తీసుకున్నాడు.

ఇందులో,'' ఇది బాలకాండ, అయోధ్య కాండ, వాల్మీకి మహాముని చేసిన రామాయణంబులో దీని యందు అదనంబు తోచిన మంత్రంబు వచన రూపంబుగా చేసిన కథ సంపూరణము '', అని రాసి ఉంది.

ఈ గ్రంథం స్వప్నాలకు వివరణ తెలియజేసేదిగా ఉంది.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 835.

2. స్వప్నాధ్యాయము : ఇది 17 పేజీల సమగ్ర తెలుగు కాగితపు ప్రతి. ఈ గ్రంథ కర్త నామ వివరాలు దొరక లేదు.

ఈ గ్రంథంలో ఎలాంటి స్వప్నాలు మంచి ఫలాన్నిస్తాయో, ఎలాంటివి చెడ్డ ఫలాన్నిస్తాయో తెలుపబడింది. సంస్కృత శ్లోకాలకు తెలుగు టీక రాయబడింది. చివర్న అభ్యంగనానికి, విద్యాభ్యాసానికి, ప్రయాణానికి, సంబంధించిన స్వప్నాలకు మంచి చెడ్డలు తెలిపే పద్యాలు రాయబడ్డాయి.

ఈ గ్రంథం నుండి ఒక ఉదాహరణ,

''స్వప్నస్తు ప్రథమే యామే సంవత్సర శుభాశుభమ్
ద్వితీయే చాష్టభిర్మాసైః తృతీయే చార్థ వత్సరే
అరుణోదయ వేళాయాం దశాహేన ఫలం లభేత్
గో విసర్జన వేళాయాం సద్యస్స్వప్న ఫలం లభేత్.

తొలి జామున కల కంటే సంవత్సరానకు శుభాశుభం కనిపించును. రెండో జామున ఎనిమిది నెలలకు అగపడును. మూడోజామున ఆరు నెలలకు అగపడును. సూర్యోదయవ్యాళ అయినా అప్పుడే ఫలం కనిపించును.''

శాల్యన్నం ఘృతసం యుక్తం సౌవర్ణే యస్తు పాత్రకే
భుక్త్వా స్వప్నే విబుధ్యేత ఆయుశ్శ్రీ కీర్తి వర్ధనమ్

వరి అన్నం నేతితో కూడా బంగారు పాత్రలో భోజనం చేసినట్లుగా కలగన్న వారికి ఆయుర్వృద్ధిని, కీర్తిని, ఐశ్వర్యమును కలుగును.

అని కొన్ని స్వప్న ఫలాలు తెలియజేయబడ్డాయి.

---

2. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్.నం: 836

xii. శకునశాస్త్రం :

శకునం అంటే మంచికాలం, శుభలగ్నం అని అర్థం చెప్పవచ్చు. 'శక్నోతీతి శకునః' అనే వ్యుత్పత్తిని అనుసరించి ప్రయాణానికి సమర్థమైన కాలమనే అర్థాన్ని చెప్పవచ్చు.

శకున పరీక్షలు హృదయంలో కలిగే ఆలోచనలకు నిదర్శనాలు, లేనివి కాబట్టి ఇటువంటివి లెక్క చేయనవసరం లేదని కొందరంటే 'మనోజవంతు మాండవ్యః' అనే సూక్తి ననుసరించి మనసులో వచ్చిన ఆలోచనలే ప్రధానమని భావించేవారూ ఉన్నారు. కాని కాల కర్మ దైవాలు భేదించినపుడు పురుష కార్యం వ్యర్థమౌతుంది. అట్టి పురుష కార్యం యొక్క వ్యర్థతను, సమర్థతాన్ని సూచించేదే శకున శాస్త్రం.

ఈ శాస్త్రానికి సంబంధించి వ్యాసకర్తకి లభించిన కొన్ని గ్రంథాలు గమనించండి.

1. అక్షర శకునము : ఇది తెలుగులో రాయబడిన 4 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. శకునం చెప్పే పద్ధతి ఈ గ్రంథంలో ఈ విధంగా వివరింపబడింది.

''శకునం చూచేటాగు తాను తలచుకొన్న అక్షరం మొదలుకొని తొమ్మిదో అక్షరం దాకా లెక్కించి ఆ యక్షరం గ్రాహ్యం వుంచేది. ఆ చొప్పున పదివేను బంతులు తొమ్మిదిండికాడికి ఆ అక్షరములు అన్ని యేకం చేసి చదివితే అందుల ఫలం అగపడును. చివర దాకా సరిపడ్డాకాడికి మొదటి నుంచి లెక్కచూ చేది. అందుల ఫలాఫలాలు అగుపడును.

ఇందులో తలచుకోవాల్సిన అక్షరములేవో కొన్ని నిడువు పదిహేను, అడ్డము పదిహేను గళ్ళు గల చక్రమున చూపబడ్డాయి.

2. శకునశాస్త్రము : ఇది తెలుగు తాళపత్ర గ్రంథం. ఇది అసమగ్ర ప్రతి. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ప్రతిపత్రంలో 1, 10, 100, 1000 - 2 ఈ అంకెల్లో ఏవైన మూడు అంకెలు ఉండి వాటికి శకునాలు, ఫలితాలు రాసి ఉన్నాయి. ఇది చిలుకశాస్త్రం, మరియు పాచికల శాస్త్రం వంటి శకున శాస్త్రం.

3. శకున విషయము : ఇది తెలుగులో రాయబడిన 8 పేజీల సమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త వారి వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో పోచిళ్ళు, గౌళిపల్కు, తుమ్ము స్థానాస్థానాల అదురు, గార్ధభశకునం, కాకి విష్టించిన ఫలం, తొండపాటు ఫలం, బల్లిపాటు ఫలం వివరించబడ్డాయి. ఉదాహరణకు ఇందులో నుండి,

పోచిళ్ళు : శకునము చూచుటక్కై ఇరుగుపొరుగు అక్షింతలు, నీళ్ళు చల్లుట.

''పోచిళ్ళు

ఆదివారేచ చండాల్ సోమవారేచ నర్తక్
రజకే కుజవారే చ బుధే విప్రగృహాంతథా ।
గురువారే సభామధ్యే శుక్రే హర్మ్యాంగణే తథా
శనివారే చ దాసీ చ ఇత్యుప శ్రుతి లక్షణమ్

ఈ చొప్పున ఈ వారాలు యెర్గి యిండ్లు యెర్గి పోచిళ్ళు పట్టేది. గౌళి పలికి నందుకు తుమ్మినందుకు వకటే ఫలం.

ఆదివారం లాభముండును. తుమ్మినా గౌళిపల్కినా భయం కల్గును. ఆది దిక్కున చెడు వార్త ఆగ్నేయాన కేతువుండును, మరణవార్త.'' అని వివరించారు.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2306.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏపిసి.నం.788, కాల్.నం.: బి. 4 - 9.
3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2377.

4. శకున విషయము : ఇది కూడా ఒకే పత్రమున్న సమగ్ర తాళపత్ర ప్రతి. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో ప్రయాణసమయాన నక్క కూతకు, బల్లి పలుకు, తుమ్ములకు ఫలాలు చెప్పబడ్డాయి.

ఉదాహరణకు,

''ఆదివారం ॥ నక్క బల్లి పల్కు, తుమ్మినందుకు దిక్కులకు 8కి వారాలకు 2 కి ఒకటే ఫలము.

స్త్రీ లాభం, విజయము, శుభం, అనర్థం, కలహం, మృత్యు '' అని రాయబడింది.

5. శకున విషయము : ఇది తెలుగులో రాయబడిన 68 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం గ్రంథకర్త నామవివరాలు దొరకలేదు .

ఈ గ్రంథంలో గౌళిపలుకు, తుమ్ముల ఫలాలు వివరించబడ్డాయి.

ఉదాహరణకు,

''గౌళి శకునము,
అరయగ తూర్పున నాలస్య మొనరించు నాగ్నేయ......
దక్షిణంబున నుంచి ధన లాభ మొస..............
..................................
పడమట కలహంబు.....................

| | |
|---|---|
| 1వ జామున | మేలు |
| 2వ జామున | మేలు వార్త |
| 3వ జామున | కలహము |
| 4వ జామున | శుభము ''. అని రాయబడింది. |

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2378.
5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము , మద్రాసు, ఆర్. నం. 2379.

6· శకున విష్యయము : ఇది తెలుగులో రాయబడిన 37 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం· గ్రంథకర్త, వివరాలు దొరకలేదు·

ఈ గ్రంథంలో శకున విషయం రాయబడింది·

ఉదాహరణకు,

'' దక్షిణము,

శ్రీరాములు దారువ నాన అనంత విజ్ఞాపం శేశినాడు {?}

కార్యసిద్ధి·

| | |
|---|---|
| జామున | విఫలం |
| జామున | శుభం |
| జామున | చుట్టాలు వత్తురు |
| జామున | మరణం |
| జామున | ఫలం గల్గును |
| జామున | కలహం విందురు· |
| జామున | వార్త విందురు· |

ఈశాన్యం

హనుమంతుడు అమ్మవారి క్షేమానికి బోయి లంకారాజ్యం కాల్చినాడు· కార్యాను కూలం

| | |
|---|---|
| జామున | మరణం |
| జామున | మేలు వార్త |
| జామున | కలహం |
| జామున | వార్త విందురు ''· అని వివరించబడింది· |

'జామున' అనే దానికి ముందుగల అంకెలు శిథిలమ్మైనాయి· కాని అవి క్రమంగా 1 నుండి 4, మరియు 1 నుండి 8 అని ఊహించవచ్చు·

---

6· ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం: 2380

xiii **బల్లిశాస్త్రం :**

మానవుని యొక్క సుఖశాంతులపై (జీవితం) శకునాల ప్రభావం ఉన్నట్లుగానే అతని నిత్యజీవితంలో బల్లి ప్రభావం కూడా ఉంటుందని జనంలో విశ్వాసం ఉంది. బల్లి ప్రభావం మనిషి జీవితం మీద ఎలా ఉంటుందో వివరించే శాస్త్రాన్ని 'బల్లిశాస్త్రం' అంటారు.

బల్లి మనిషిపై పడినట్లైతే అది పడిన భాగాన్ని బట్టి, బల్లి పడిన రోజు ఆ వ్యక్తి జీవనం ఎలా ఉంటుందో ఈ శాస్త్రం తెలియజేస్తుంది. దీన్ని బల్లిపాటు ఫలంగా వర్ణించారు. అంతేకాక వ్యక్తి ఎక్కడికైనా ప్రయాణమైనప్పుడు బల్లి అరిస్తే ఆ ప్రయాణం విజయవంతమౌతుందా, కాదా అనే విషయం కూడా ఈ శాస్త్రంలో చెప్పబడింది. మనిషి నిత్య జీవితంలో ప్రారంభించే ప్రతి పనికి బల్లి అరవటానికి సంబంధం ఉన్నదని ఈ శాస్త్రాన్ని నమ్మేవాళ్ళ విశ్వాసం. ఏదైనా ఒక కార్యం తలపెట్టినపుడు ఆ సమయంలో బల్లి ఇంటిలో ఏ దిక్కున ఉండి అరిస్తే ఆ కార్యం విజయవంతమౌతుంది అనే విషయాలను కూడా ఈ శాస్త్రం వివరిస్తుంది. దీన్ని బల్లి పలుకు ఫలంగా చెప్పవచ్చు.

బల్లిశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలను పరిశీలిద్దాం.

1. **జ్యోతిష విషయము :** ఇది 9 పత్రాల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో రాహుకాల తారాబల చంద్రబల లక్షణాలు, బల్లి పలుకులకు తుమ్ములకు ఫలాలు మొదలైన విషయాలు రాయబడ్డాయి. ఇందు జ్యోతిష విషయాలు కూడా కొన్ని ఉన్నప్పటికీ, ఎక్కువగా బల్లిశాస్త్రానికి సంబంధించిన అంశాలున్నందునే ఈ విభాగంలో చేర్చటమైంది.

ఉదాహరణకు,

''ఆగ్నేయమూల యెప్పుడున్నూ యేగ్రహం ఉండేది లేదు. గనుక ఆగ్నేయమూల తుమ్మినా బల్లి పల్కినా మంచి పల్కు అని చెప్పేది. దీనికి ఫలం. పద్యం - అది పాడుమూల గనుక.

గీ. పాడుమూల బల్కు భయమింతయును లేదు
పానశయన గమన వర్జితంబు
వత్తురన్న వారు వత్తురు వేగమే
....................''.

2. బల్లి పలుకు ఫలము : ఇది సమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో బల్లిఫలం వర్ణింపబడింది.

ఒక ఉదాహరణ,

''శనిరాత్రి ముష్టది చందాంశుదివమున - దక్షిణంబున నుండు తథ్యముగను
ఇను రాత్రితో గూడి యిందువారిబెల్ల - నైరృత్యమున నుండు నయముగాను
పదియు తక్కువగాను భౌమవారంబెల - పశ్చిమంబున నుండు పంథమరయ
భూపుత్రశేషంబు బుధవారదినమును - వరుసతో గృహముండు వాయుదెసను
సోమసుతుని రాత్రి సురగురుయేబడి - యుత్తరంబున నుండు నున్నతముగ
సురగురు దశకంబు శుక్రవారంబెల్ల - శంకరు దెసనుండు జక్కతోడ (?)
శనియు వారంబు దినమందు చెలగియుండు - రాహుకును గౌళికేరీతి జెలగియుండు''

బల్లిపల్కిన వారము, దిక్కు, పగలు, రాత్రి అనే భేదాలను బట్టి కలిగే ఫలితాలు ఇందు వివరించబడ్డాయి.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2345.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం.2360.

3. <u>బల్లిపలుకు, తుమ్ము ఫలములు</u> : ఇది తెలుగులో రాయబడిన 54 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో బల్లిపాటు, బల్లి పలుకు, తుమ్ములు, వీటికి ఫలితాలు తెలుపబడ్డాయి.

ఉదాహరణకు,

''బల్లిపల్కు ॥ తూర్పున పల్కిన పల్కు త్వరత్వరగా ఫలమిచ్చును.

తుమ్మున ముష్టి ॥ ఆదివారం, తూర్పున -

1వ జామున - బలం

2వ జామున - శుభం

3వ జామున - లాభం

4వ జామున - అర్థం కలుగును.

ఈశాన్యాను -

1వ జామున - మరణము

2వ జామున - మేలువార్త

3వ జామున - కలహము

4వ జామున - మేలువార్త

'' ఇది తుమ్ములు ముష్టి రెండు విధాలు, జాములకు వక విధం, దినమునకు బల్లిపల్కు ...... బల్లిపాటును, స్థానాస్థానాలు అదరడానకును కాకిరెట్ట వేసినందుకును, గార్ధభం కూసినందుకును, పొచికలును ఇవి ఈ పుస్తకంలో ఉన్నవి.'' అని రాయబడింది.

---

3. ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం: 2360

4. శకున విషయము : ఇది తెలుగులో రాయబడిన 8 పేజీల తెలుగు కాగితపు ప్రతి. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో పొచిళ్ళు, గౌళిపల్కు, తుమ్ము, స్థానాస్థానాల ఆదురు, గార్ధభ శకునము, కాకి విష్టించిన ఫలము, తొండపాటు ఫలము, బల్లిపాటు ఫలము రాయబడ్డాయి. ఉదాహరణకు,

''బల్లిపాటు

కలహం శిరస్థానే లలాటే బంధు దర్శనమ్

భ్రూమధ్యే రాజ సమ్మానం ఉత్తరోష్ఠే ధనక్షయః

అధరోష్ఠే ధనైశ్వర్యం నాసాగ్రే వేది సంకులమ్

ఱ ఱ ఱ

ఆద్యనం ? దక్షిణేపాదే పాదబంధే వినాశనమ్''.

ఈ గ్రంథానికి 'శకున విషయము' అని పేరున్నప్పటికి, దీనిలో బల్లి, తొండపాటు ఫలము, గౌళిపల్కు, కాకిరెట్ట వేసిన ఫలితాలు ముఖ్యంగా చెప్పినందువల్ల ఇక్కడ పొందుపరచన్నైనది.

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2377.

XIV. రెట్టమత శాస్త్రము :

రెట్టమతమనే ఈశాస్త్రం చెట్ల పూతలను బట్టి, పక్షుల కూతలను బట్టి, వర్షము పడుతుందా ? లేదా ? అన్న విషయాన్ని తెలియజేస్తుంది. ఇదేకాక వ్యవసాయానికి సహాయపడే పక్షులను గురించి, ఎరువు రూపాన సహాయపడే పుష్పాలు, ఆకులను గురించి తెలియజేసే శాస్త్రమిది.

వాస్తవానికి 'రెట్టమతం' అని ఈ శాస్త్రానికి పేరు రావటానికి కారణం - కర్నాటకలోని 'రట్టుడు' అనే శాస్త్రజ్ఞుడు పక్షుల మీద, చెట్లమీద, పుష్పాల మీద విశాలంగా పరిశోధన చేసి వాటి వల్ల రైతులకు, పంటలకు ఉపయోగాలు కనుగొనటం. అందులో భాగంగానే వర్షం వచ్చే ముందుగా ఆకాశంలో 'చందగుడి' ఎలా కనిపిస్తుందో అదే విధంగా, వర్షాలు వచ్చే ముందుగా కొన్ని రకాలైన పక్షులు కూడ వింతైన అరుపులు అరుస్తాయని వీరు గుర్తించారు. అందుకే ఈ శాస్త్రానికి ఈ పేరొచ్చింది. వ్యవహారంలో 'ర' కారం కాస్త 'రె' గా మారి 'రెట్టమతశాస్త్రం' అయ్యింది.

ఈ శాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు గమనించండి.

1. రట్ట మతము : ఇది కన్నడం నుండి తెలుగులోకి అనువదింపబడిన 124 పేజీల సమగ్ర తాళపత్ర గ్రంథం. అనువదించిన గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో చెట్లపూతలను బట్టి, పక్షి కూతలనుబట్టి, ఇంకా ఇతర విధాలను, వానరాకను గుర్తించుట, మొదలైన కృషియొక్క విషయాలనేకాలు తెలుపబడ్డాయి. ఈ గ్రంథం నుండి ఉదాహరణకు కొన్ని పంక్తులు గమనించండి.

''వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా మాయెనర్థుంబూనిన రట్ట శాస్త్రంబునకు ననుక్రమం బెట్టిదనిన, వర్షాదిహేతువులయిన భూజాత పుష్ప ఫలపరీక్షయు గోవర్జార్థున శకునంబును, పక్షి శకునంబును, దూత

లక్షణంబును, మేఘ లక్షణంబును, విద్యుల్లక్షణంబును, గర్జిత లక్షణంబును, సింద్ర చాపలక్షణంబును, పరివేష లక్షణంబును, ప్రతి సూర్యాతప వాయు లక్షణంబును, బీజా వాపనంబును, వర్షఖండంబును, గ్రహణఫలంబును, నాకస్మిక లక్షణంబును, గ్రహచారాస్తమయోదయలక్షణంబులును, గ్రహ యుద్ధ లక్షణంబులును, గురూద యాబ్ద ఫలంబులును, సంవత్సరాధిపతి ఫలంబును వివరించి యుండునందు.

సీ. వరుసగార్గ్యాచార్య వర్యుని మతమున మతశాలి హరిభట్టు మతము నందు
ధనకీర్తియను జైన ధన్యుని మతమున ప్రతిభచే నలరు శ్రీపతి మతమున
మేటియైన వరాహ మిహిరార్యు మతమున - సన్మేఘమాలికా శాస్త్రమునను
నుదిత కీర్తుఖచే నొనరు నారాయణ - భట్టు మతంబును ప్రబలుడైన
జనుల యుక్తిని జ్యోతిష సారమునను - శకున నయమున గల యర్థ
చయమున దెలిసి
కృతి యొనర్చిన రట్టుని మతము నేము - వేడ్క దెనిగించెదము మీకు
వేంకటేంద్ర''.

అని రాసి ఉంది.

2. <u>రెట్టమత శాస్త్రము</u> : ఇది తెలుగులో రాయబడిన 25 పత్రాల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథం చివర ప్రతి విలేఖనమున ౧౭౯౭ ఫసలీచం, ౧౭ మహేషవాలున్ను ౧౭౯లా హంజరి పంతులు వెంకయ్య స్వహస్తం'' అని రాసి ఉంది.

ఈ గ్రంథం ఐదు ఆశ్వాసాలుగా ఉంది. ఇందులో శకున లక్షణం, మేఘ లక్షణం, పరివేష లక్షణం, గురుచరం మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2364.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నం. 4001, కాల్.నం.: బి. 4 - 26.

మూడవ అధ్యాయం

# గణిత శాస్త్రం

''గణితంలో మనం ఏం మాట్లాడుతున్నామో మనకే తెలియదు. అసలు విషయాలు సత్యాలో, అసత్యాలో అను పుసక్తే లేక శాస్త్రాధ్యయనం చేస్తాము'' అని బెర్ట్రాండ్ రసెల్ (1872-1969) మహాశయుడు గణితశాస్త్రాన్ని నిర్వచించాడు.[1]

''గణితశాస్త్రం మహాసాగరం వంటిది. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, భూగర్భశాస్త్రం, ఖగోళశాస్త్రం, ఇంజనీరింగు, టెక్నాలజీ, స్టాటిస్టిక్కు మొదలైన శాఖల్లో గణితం ఉపయోగపడుతుంది. వైద్యశాస్త్రం వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, అర్థశాస్త్రం, సామర్థ్య సైకాలజీ మొదలైన అనేక విద్యల్లో కూడ గణితం నేడు ఉపయోగపడుతుంది.''[2]

చరిత్రలో ఆనాటి నుండి నాగరికతాభివృద్ధి, గణితశాస్త్రాభివృద్ధిని అనుసరించి వస్తుంది. నాగరికులంతా గణితశాస్త్ర పురోగమనానికి చాలా శ్రద్ధ వహించారు.

''ప్రాచీన శతాబ్దాల్లో ఈజిప్టు - బాబిలోనియా లోని వికాసానుభవంలో నుండి గణితశాస్త్రం ఏర్పడింది. సుమేర్ - బాబిలోనియా యుగంలో క్రీ.పూ. 3500 నుండి 2,500 వరకు గల కాలంలో గణితశాస్త్రం వికసనం పొందింది. అప్పటి వివిధ గణిత పరిశోధనలు క్రీ.పూ. 2181 - 1961 మధ్యకాలంలో గ్రంథాల్లో లిఖించబడ్డాయి. క్రీ.పూ. 2500 నాటికే సుమేరియాలోని వ్యాపారులకు కొలతలు, తూకాల గురించి క్షుణ్ణంగా తెలుసు. క్రీ.పూ. 1650 నాటికి అంకగణితంలో కూడిక, తీసివేత, గుణకార, భాగాహారాలు ఏర్పడ్డాయి. క్రీ.పూ.2200 నుండి 2000 వరకు బాబిలోనియాలో గణితశాస్త్రం చాలా ముందడుగు వేసింది.

గ్రీకు సంప్రదాయం ప్రకారం ఆర్కిమెడిస్ నవీన గణితానికి జన్మనిచ్చాడు. 2000 సంవత్సరాల తర్వాత డెకార్టే, న్యూటన్‌లు దానికి జీవం పోశారు. 13వ శతాబ్దం నుండి 16వ శతాబ్దం వరకు గణితం క్రమంగా అభివృద్ధి చెంది ఆధునిక గణితంగా రూపొందింది. 16వ శతాబ్దపు విజ్ఞాన శాస్త్రజ్ఞులందర్లో నవీన విజ్ఞాన శాస్త్రాన్ని కనిపెట్టడంతో గెలీలియో (1564 - 1642) విశ్వవిఖ్యాతి చెందాడు.

---

1. పుట. 58, విజ్ఞాన దీపిక - II సం॥ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ముద్రణ: 1984
2. పుట. 42, విజ్ఞాన దీపిక - II సం॥ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ముద్రణ: 1984.

న్యూటన్ మరణానంతరం నుండి 20వ శతాబ్దం వరకు విజ్ఞానశాస్త్రం గణితశాస్త్ర పరిశోధనలను పోషిస్తూ వచ్చింది. గణితశాస్త్రం నాగరికతాభివృద్ధికి రెండు విధాల తోడ్పడింది.

1. సాంకేతిక గణితశాస్త్రంలో పురోగమించిన ఉత్పాదక వాదం.

2. ప్రకృతిని గణితరీతిలో అర్థం చేసుకోవడం. ఉత్పాదక వాదం మొదటి సారిగా గణితశాస్త్రం లోనే పుట్టి, దాని ద్వారానే వ్యాపించి పురోగమించింది. ఇతరశాస్త్రాల కన్నా గణితశాస్త్రం విభిన్నమైంది. ఆలోచనాపూరిత, ఆలోచనాప్రేరిత, విజ్ఞానశాస్త్ర సమస్యల్ని అర్థం చేసుకోవడానికి, సాధించటానికి గణిత పద్ధతుల కన్న సమర్థవంతం, ప్రతిభావంతమైన పద్ధతులు ఇంతవరకు సృష్టింపబడలేదు''.[3]

''ఇతర విజ్ఞాన శాస్త్రాల్లాగానే గణితశాస్త్రం సంస్కృతి నాగరికతల వికాసానికి దోహదపడుతుంది. అందుచేతనే ఈ శాస్త్రాన్ని 'నాగరికతకు మణిముకుర' మని కొందరు పేర్కొన్నారు. ప్రపంచంలో వెల్లివిరిసిన అనేక నాగరికతల చరిత్రలు తిరగేస్తే గణితశాస్త్రం ప్రతి నాగరికతలోనూ ఎంతో ఉపయుక్తమైనట్లుగా తెలుస్తుంది.

సంగీతంలో, చిత్రలేఖనంలో, వాస్తుశాస్త్రంలో, వ్యాయామాది క్రీడాకలాపాల్లో, వ్యవసాయ రంగంలో, వ్యాపారంలో, వైద్యశాస్త్రంలో, నాట్యశాస్త్రంలో ఇంకా అనేక సామాజిక వైజ్ఞానిక శాస్త్రాల్లో గణితం ప్రయుక్త గణిత రూపంలో ప్రవేశించి ఆయాశాస్త్రాల ఉత్పత్తి, వికాసాలకు కారణభూతమవుతున్నది.''[4] అని చెప్పవచ్చు.

---

3. పుట, 52, డా॥ వంగిపురం శ్రీనివాసన్, ''విజ్ఞాన దీపిక - II'' - సం॥ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ముద్రణ : 1984.

4. పుట: 58, విజ్ఞాన దీపిక - II, సం॥ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ముద్రణ : 1984.

1. <u>ఆంధ్ర బీజ గణితము</u> : ఇది శ్రీ తడకమళ్ల వెంకటకృష్ణారావు తెలుగులో రాసిన 54 పత్రాల అసమగ్ర తాళపత్రగ్రంథం.

ఇందులో బీజగణిత విశేషాలు పద్యరూపంలో వివరించబడి ఉన్నాయి. గణితశాస్త్రంలో బాగా ప్రావీణ్యం ఉన్నవారికి దీనిలోని విశేషాలు అవగతమవుతాయి.

2. <u>క్షేత్రగణితము</u> : ఇది శ్రీ పింగళి వెంకటాద్రి తెలుగులో రాసిన 4 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

ఇందులో కవి ఇష్టదేవతా ప్రార్థన చేసి తర్వాత తన పూర్వ వంశీకుల కీర్తిని వివరిస్తూ, వారికి దీటుగా తాను గణితశాస్త్ర లక్షణాలను వర్ణించెదనని ఒక పద్యంలో రాశాడు. గ్రంథమంతా పద్యరూపంలోనే ఉంది.

3. <u>క్షేత్రగణితము</u> : ఇది తెలుగులో రాసిన 86 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో క్షేత్రగణితాన్ని గురించి చెప్పారు. అక్కడక్కడ రేఖాంశాలు చిత్రించారు. గణితశాస్త్రానికి సంబంధించిన గ్రంథంలో ఏమాత్రం లోపించినా విషయం అర్థంకాదని ఇందులో రాసారు.

4. <u>క్షేత్రగణితము</u> : ఇది 26 పత్రాల అసమగ్ర తెలుగు తాళపత్రగ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు లేవు.

ఇది మూడు ఆశ్వాసాలున్న గ్రంథం. ఇందులో రేఖాగణితానికి సంబంధించిన విషయాలు కూడా ఉన్నాయి.

ఈ గ్రంథం మండి ఛాయయొక్క పొడవును కొలిచి దానితో కాలాన్ని గుర్తించటానికి చెప్పిన ఉదాహరణ --

పాదచ్ఛాయ ఘటికా నిర్ణయము :

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్. నం. 2274.
2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు, ఆర్. నం. 2275.
3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, హైదరాబాదు, ఏసిసి. నం. 3675, కాల్. నం. చి. 14 - 7.

శ్లో ॥ నవత్యష్ట పదాదేకానాడికా తత్ర ఉచ్యతే
పంచార్థ చత్వారింశద్వే అష్టా వింశతయస్త్రథా
ఏకోన వింశచ్ఛత్వారి చతుర్థ శ్చాంత్యపంచకమ్
దశార్ధేనాడి కాషట్కు నవకే సప్తనాడికా:
షట్పదే చాష్టకం విందాచ్చతుర్ధే నవసప్తకమ్ ?
త్రింశార్ధేదశకం విందాద్ద్విర్ధ ఏకాదశస్తథా
ఏకత్రిపాదే ద్వాదశకం పాదమే కంత్రయోదశ
చతుర్దశార్ధ పాదేచ శూన్యేపంచదశస్మృత: ॥

తా ॥ 98 అడుగులకు ఒక ఘడియ, 45 1/2 అడుగులకు రెండు గడియలు, 28 అడుగులకు మూడు గడియలు, 19 అడుగులకు నాలుగు ఘడియలు, 14 అడుగులకు ఐదు ఘడియలు, 10 1/2 అడుగులకు ఆరు ఘడియలు, 9 అడుగులకు యేడు ఘడియలు, 6 అడుగులకు యెనిమిది ఘడియలు, 4 1/2 అడుగులకు తొమ్మిది ఘడియలు, 3 అడుగులకు పది ఘడియలు, 2 అడుగులకు పదకొండు ఘడియలు, 1 అడుగుకు 13 ఘడియలు, 1/2 అడుగుకు 14 ఘడియలు, శూన్యచ్ఛాయ అయితే 15 ఘడియలు అని తెలుసుకునేది [4]

ఈ విధంగా గ్రంథమంతా రేఖాగణితానికి సంబంధించిన ప్రశ్నలు శ్లోకాల్లోను, వాటిని సాధించే విధానం గద్యంలోను ఉండి ప్రతిశ్లోకానికి తాత్పర్యం ఉంది.

5. <u>గణిత శాస్త్రము</u> : ఇది తెలుగులో రాసిన 10 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో వీశెలు, సవాశేర్లు, రకరకాల తూనికలు కొలమానాల గురించి రాసారు. వీటికి సంబంధించిన లెక్కలున్నాయి.

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం.319.
5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నెం. 1216
కాట్.నెం. బి. 14 - 5.

6· గణితశాస్త్రము : ఇది తెలుగులో రాసిన 160 పత్రాల అసమగ్ర తాళపత్రగ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో అస్థిరకాల మానములు, లెక్కలు ఉన్నాయి. క్షేత్రగణితముకూడ ఉంది. లెక్కలన్నీ పద్యరూపంలో ఉన్నాయి. ఇందులో కొన్ని లెక్కలు సాధింపబడ్డాయి. ఈ గ్రంథం మధ్యలో బాలగ్రహదోషాలు, వాటికి యంత్రాల గూర్చి వివరించారు.

నేడు వాడుకలో లేని కొలమానాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

7· గణితశాస్త్రము : ఇది తెలుగులో రాసిన 42 పత్రాల సమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామవివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో లెక్కలన్నీ పద్యరూపంలో ఉన్నాయి. కొన్ని సూత్రాలను సాధించే విధానం కూడ పద్యరూపంలోనే ఉంది. కొన్ని శ్లోకాలు వాటికి టీకలు ఉన్నాయి.

ఈ గ్రంథంలో అనేక రకాలైన లెక్కలు - చక్రాలు ఉన్నాయి.

8· గణితము (త్రైరాశికము) : ఇది 14 పత్రాల తెలుగు అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో త్రైరాశిక గణిత సూత్రాలు, కొన్ని లెక్కలు, వాటిని సాధించే పద్ధతులు ఉన్నాయి. ఉదాహరణకు,

''పచ్చము రాశికానకు'' :

వెడల్పు 2, నిడివి (పొడవు) 12, ఇటువంటి వస్త్రాలు నగలు 100కి దీని క్రయం. గుణకానకు వెడల్పు 3, పొడవు (నిడివి) 15, యిటువంటి వస్త్రాలు నగలు 80కి క్రయం. 4135.''

ఇందుకు సూత్రం : ''తుది నుంచి గుణకం 80, 15ల్లు, 1200, 1200, 3,3600 3600, 90లు, 324000 ఇందుకు భాగాహారం నగలు 100 నుంచి 100, 12, 1200,

---

6· ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారం, హైదరాబాదు, ఏసిసి·నెం·3905, కాల్ నెం· టి·14 - 9

7· ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారం, హైదరాబాదు, ఏసిసి·నెం·3875, కాల్·నెం· టి·14 - 8·

2, 2400 చేత భాగించగా గ.135'' అని రాసి ఉంది.

ఇందులో పావులూరి మల్లన గణితంలోని కొన్ని అంశాలు, వేరే గణితశాస్త్రాల్లోని కొన్ని అంశాలు కనబడుతున్నాయి.

9. గణితము (త్రైరాశికము) : ఇది 8 పేజీల అసమగ్ర తెలుగు తాళపత్రగ్రంథం. గ్రంథ కర్త, నామ వివరాలు దొరకలేదు.

ఇందులో 4 ఆశ్వాసాలున్నాయి. త్రైరాశికము కూడా అసమగ్రంగా ఉంది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''రెండు వేల పోక ప్రతితోడు తనమ్ము -
ఫలము లొక్క మూడు పాతికయును.

రెండువేల వక్కలు అమ్మగా కొంత ప్రతిఫలము వచ్చినచో, అదే వెలకు మూడు లక్షల వక్కలు అమ్మితే ఎంత షేకము వస్తుంది ? అనే సమస్య ఒక పద్యంలో చెప్పిదానికి జవాబు కూడ పద్యంలోనే ఈయబడింది.

10. గణిత ప్రపంచం : ఇది శ్రీధర చంద్రశేఖర శాస్త్రి తెలుగులో రాసిన 92 పేజీల గణితశాస్త్ర గ్రంథం. తాళపత్ర ప్రతి

ఈ గ్రంథంలో, చతుర్విధ ప్రక్రియలు, బేసి సంఖ్యల ప్రత్యేకత, కొన్ని అంకెల ప్రత్యేకత, ప్రఖ్యాత శాస్త్రజ్ఞుల వివరాలు, గణిత ప్రక్రియలు, గుణకారం, కూడికలు, కూడికల ద్వారా గుణకార ఫలితాన్ని సాధించటం, వేగగణితం, 5తో గుణించటం, '37' ప్రత్యేకత, గుణకారంలో చిత్రాలు, వర్గం, గుణకారంలో మరొక అద్భుత సంఖ్య '1089', '1089' యొక్కు ప్రత్యేకతలు, పర్ఫెక్టు నంబర్, గుణకార ప్రక్రియలో మరికొన్ని సులభ పద్ధతులు మొదలైన విషయాలున్నాయి.

---

8. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2276.
9. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2277.
0. ఆంధ్ర రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం.4319.

11. గణిత_విజ్ఞానము_ : ఇది శ్రీ టి. సత్యనారాయణ రాజు తెలుగులో రాసిన 63 పేజీల గణిత శాస్త్ర గ్రంథం.

ఇందులో రచయిత ఒకటి, రెండు,...... మొదలైన అంకెల్ని మొదట గేయ రూపంలో రాశాడు. తరువాత చేతి బొమ్మ దాని వేళ్ళ మీద అంకెవేయటం బొమ్మ రూపంలో రాశాడు. ఇలా చిన్న చిన్న లెక్కల్ని సులభ పద్ధతిలో వివరించారు. ఇది ప్రాథమిక స్థాయికి బాగా ఉపయోగపడుతుంది. అలాగే 19 ఎక్కాల వరకు సులభ పద్ధతిలో చెప్పటం జరిగింది.

ఇవేకాక కాలమానం, ద్రవమానం, తులామానం, చదరపు పరిమాణాలు, వైశాల్యానికి సూత్రాలు, ఘనపరిమాణాలు మొదలైన విషయాలు కూడ చెప్పారు.

12. దేశీయ_స్కేలు_కొలత_చంద్రి_: ఇది శ్రీ వప్ప దేశయ చౌదరి తెలుగులో రాసిన 65 పేజీల గ్రంథం. ఇందులో స్కేలు కర్రలను, టేపులను ఉపయోగించి స్కేలు కొలతలను సులభంగా తెలుసుకునే విధానాన్ని వివరించారు.

13. తిథి_చక్రము_ : ఇది తెలుగులో రాసిన 38 పత్రాల అసమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. అయితే ప్రతి విలేఖనలలో ''సంస్కృతములో మల్లికార్జునుడను విద్వాంసుడు రాసిన పంచాంగానికి ఇది తెలుగు అనువాదం''. అని రాసారు.

దీనిలో గణిత సూత్రాల్ని పద్యాల్లోను, వివరణ గద్యంలోను ఉన్నాయి. అంతేకాక ప్రతి పద్యానికి తాత్పర్యం ఉంది.

ఈ గ్రంథంలో రాశులు, తిథులు, నక్షత్రాలు ఏ విధంగా ఎప్పుడు అమృత మౌతాయో వివరించడం ఉంది.

14. ప్రావులూరి_గణితము_: ఇది తెలుగులో రాయబడిన 36 పేజీల అసమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త నామ వివరాలు దొరక లేదు.

---

11. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 10783.
12. ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 29989.
13. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారం, మద్రాసు, ఆర్. నం. 2278

ఈ గ్రంథంలో,

''ఇది శ్రీ శంకరస్వామి పదకమల మధుకరాయమాణ మల్లికార్జున ప్రణీతంబైన దశగణిత శ్లోకంబునందు సర్వంబును సమాప్తము'' అని రాయబడింది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''అందు ప్రథమ గుణహారం పరికర్మ గుణకారంబు చెప్పిన తదనంతరంబు ద్వితీయ భాగాహారంబు చెప్పెదనది యెట్లిదనిన -- ''

మరియు,

''క.......యునారులోను
పాతికెయు రెంటిలోన పాతికెయు ము
పాతికె కట్టలు నాల్గిట
నేరడి నదుచ ....... నె....... కట్టిల్'' అని

రాయబడింది.

15. పావులూరి గణితము : ఇది తెలుగులో రాయబడిన 58 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. ఇందులో శ్రీ పావులూరి మల్లన రచించిన సార సంగ్రహ గణిత భాగాలున్నాయి.

ఈ గ్రంథంలో,

''వ. అందు ప్రథమ గుణకర్మ పరికర్మ గుణకారంబులు చెప్పి తదనంతరంబు ద్వితీయ భాగహారంబు చెప్పునది యెట్లనిన'' అని రాయబడింది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''పరిగింజలివి వాల్గు గురుగింజ యెత్తగు
గురుగింజ లవి వాల్గు గూడ రూక
రూకలు రెండర రూపింప.......

---

14. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 1036.

........... .. మాడ యగును
మాడలు నాలుగు మానుగా కరిశెత్తు,
కరిశెలు నాలుగు గలుగ పలము`` అని రాసి ఉంది.

16. పావులూరి గణితము : ఇది శ్రీ పావులూరి మల్లన తెలుగులో రాసిన అసమగ్ర గణిత శాస్త్రం.

ఈ గ్రంథంలో తృతీయ ప్రకీర్ణము, చతుర్థత్రైరాశికము, షష్ఠ క్షేత్ర గణితము, సప్తమ ఖాతగణితము, నవమ సువర్ణ గణితము మాత్రం ఉన్నాయి. తృతీయ ప్రకీర్ణ గణితం మొదటిలో నవమ సువర్ణ గణితం ఉంది. ఇందులో గణిత విషయాలను తెలిపే పద్యాలున్నాయి.

`` సీ. శ్రీధాన్య పురనాథ ! శృంగార సాగర ! విష్ణుపంబవధారు విభవ చంద్ర ! `` మొదలైన సంబోధనలతో రచన ఉంది.

17. పావులూరి గణితము : ఇది శ్రీ పావులూరి మల్లన తెలుగులోకి అనువదించిన 24 పత్రాల అసమగ్ర కాగితపు ప్రతి.

ఈ గ్రంథం ఆరంభంలో ఇష్ట దేవతా స్మృతి ఉంది.

ఇందులో,

క. కావున గణితము తెను గున
గావింపంగణ గితిని సుక విమల్లు, డగా``. అని ఉంది.

18. లీలావతి గణితము : ఇది సంస్కృతంలో శ్రీ భాస్కరాచార్యుల వారు రచించిన గ్రంథానికి శ్రీ తడక మళ్ళ కృష్ణారావుగారి తెలుగు అనువాదం. ఇది 350 పేజీల అసమగ్ర కాగితపు ప్రతి. ఈ గ్రంథాన్ని రచయిత బదర్ నారాయణ స్వామికి అంకిత మిచ్చాడు.

ఇందులో గుణకార, భాగహారాలకు సంబంధించిన విషయాలు ఉన్నాయి. ఇది పద్య గ్రంథం. అక్కడక్కడ తెలుగు టీకలున్నాయి.

---

15. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 918
16. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 511.
17. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 505.
18. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 2279.

19. లీలావతి గణితము : ఇది తెలుగులో రాసిన 105 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త, నామ వివరాలు దొరకలేదు.

అధ్యాయాలుగా, పరిచ్ఛేదాలుగా గాని, ఈ గ్రంథాన్ని విడదీయ లేదు. ఈ గ్రంథాన్ని పద్యరూపంలో రాసారు. దీనిలో మాసాది గణితమే కాక కళాఖాది గణితాలు ఉన్నాయి.

ఆధునిక గణితాల్లో, ఇప్పటికీ లీలావతి గణితానికి ప్రాముఖ్యముంది.

20. వేంకటేశ గణితం : ఇది 34 పత్రాల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథ కర్త, నామ వివరాలు దొరకలేదు. ఈ గ్రంథాన్ని రచయిత వేంకటేశ్వరునికి అంకిత మిచ్చాడు.

ఇది పద్య గ్రంథం. ప్రతి పద్యానికి తాత్పర్యం ఉంది. ఇందులో గుణకార విషయాలే ఎక్కువగా ఉన్నాయి.

ఉదాహరణకు,

''ఒడ్డు - శరధి చతుస్సముద్రాలు 4, యుగ—చతుర్యుగాలు 4, సోమ - చంద్రుడు 1, గుణకం - నాగ - అష్టదిగ్గజాలు,8, లబ్ధం - కర - చేతులు - బాణ - పంచబాణాలు 5, శశాంకే చంద్రుడు 1, ఇందు —చంద్రుడు 1''.

దీనిలో ఆయా సంఖ్యల సంకేత పదాలు తెలుపబడ్డాయి.

21. వేగ గణితము - 7 : ఇది యస్. ఉషాదేవి గారు తెలుగులో రాసిన 16 పేజీల పుస్తకం.

ఈ వేగ గణితం 7 భాగాల పుస్తకం. మిగిలిన భాగాలు దొరక లేదు. ఇప్పుడు దొరికిన 7వ భాగంలో వర్గం, వర్గ గుణకారం మొదలైన విషయాలున్నాయి.

---

19. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నెం. 3356.
20. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2281.
21. రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 28142.

22. సమతల రేఖాగణిత శాస్త్రము : ఇది శ్రీ యమ్. లక్ష్మణ మూర్తి, తెలుగులో రాసిన 282 పేజీల గణిత శాస్త్ర గ్రంథం.

ఇది మూడు భాగాలుగా విభజించి రాసిన గ్రంథం. మొదటి భాగంలో బిందువు వద్ద కోణాలు, త్రిభుజం, బహుభుజి యొక్క కోణాలు, సమాంతర చతుర్భుజాలు, త్రిభుజ నిర్మాణం మొదలైన అంశాలున్నాయి.

రెండో భాగంలో సరళ రేఖాత్మక ఆకృతుల విస్తీర్ణం, పైథాగరస్ సిద్ధాంతం, దాని ప్రయోగాలు మొదలైన అంశాలున్నాయి

మూడో భాగంలో జ్యా, సిద్ధాంతాలు, స్పర్శ రేఖలు, వృత్తం, దానికి సంబంధించిన దీర్ఘ చతురస్రాలు, సరూప త్రిభుజాలు మొదలైన అంశాలున్నాయి.

23. సర్వే గణిత చంద్రిక : ఇది శ్రీ చదలవాడ కోటి నరసింహం తెలుగులో రాసిన 106 పేజీల గణిత శాస్త్ర గ్రంథం.

ఇందులో చతురం, ఘనం, చతురస్రమానం, వర్గం, వర్గమూలం హెచ్చువేతలోని తప్పులు తెలుసుకోవటం, భాగాహార వర్గమూలాల్లోని తప్పులు తెలుసుకోవటం, కర్ణాన్ని, లంబాన్ని తెలుసుకోవటం, చతుర్భుజ చతురాన్ని తెలుసుకోవటం, పరిధి వలన వ్యాసాన్ని తెలుసుకోవటం విషమకోణ సమ చతుర్భుజ చతురాన్ని తెలుసుకోవటం మొదలైన విషయాలున్నాయి.

ఇందులో గణితశాస్త్ర సూత్రాలు పద్యరూపంలో ఉదాహరణలుగా వివరించారు.

24. సిద్ధాంత సంగ్రహము : ఇది శ్రీ తడకమళ్ళ వెంకట కృష్ణారావు తెలుగులోకి అనువదించిన అసమగ్ర గ్రంథం. సూర్య సిద్ధాంతము, జ్యాగణితము, గ్రహలాఘవము మొదలైన సంస్కృత గ్రంథాలకిది తెలుగు అనువాదము.

---

22. ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నెం. 3063.
23. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నెం. 4319.

ఈ గ్రంథంలో గ్రహస్ఫుటము, లగ్నస్ఫుటము, గ్రహమందోచ్చాదులు, గ్రహణ నిర్ణయము మొదల్గైన విషయాలు ఉదాహరణలతో సహా వివరణతో ఉన్నాయి. అక్కడక్కడ పద్యాలు కూడ ఉన్నాయి.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''క. లోక ప్రసిద్ధ సంఖ్యలు
వాకొనుటయు న ందు నందు వలనగుచలిను
చేకొన నగుతోనా(౪౮)దులు
సాకల్యముగాగ (౬) నంద సంఖ్యలు దిశలన్ ౧౦

విగడియలు ౧౭౩ కి గడియలు ౨.౫.౩ గత గడియలు ౪.౫౨ తీసి వేయగా శేషం గడియలు ౦.౪౮ కి విగడియలు ౧౦౮ ఇది మీన లగ్నం లంకోదయ విగడియలు ౨౭౮ కంటే...... '' అని రాసి ఉంది.

25. <u>సార సంగ్రహ గణిత శాస్త్రము</u> : ఇది పావులూరి మల్లనచే తెలుగులో రాయబడిన సమగ్ర తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథంలో సంజ్ఞ, గుణక, భాగాహారాది సప్తవర్గుల గూర్చి చెప్పారు.

26. <u>సార సంగ్రహ గణితశాస్త్రము</u> : ఇది మహావీరాచార్యులు తెలుగులో రాసిన 7 పత్రాల సమగ్ర తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథం అంతా సంస్కృత శ్లోకాలున్నాయి. అక్కడక్కడ కొద్దిగా తెలుగు అర్థం ఉంది.

ఈ గ్రంథంలో చివరి గద్యాన్ని బట్టి ఇది ప్రథమ భాగమని తెలుస్తుంది.

---

24. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 1037
25. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నెం. 2811.
26. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, హైదరాబాదు, ఏసిసి.నెం. 1215.

27. స్రారసంగ్రహ గణితము : ఇది తెలుగులో రాయబడిన 117 పేజీల అసమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఇందులో భిన్న గణితం, ప్రకీర్ణ గణితం, క్షేత్ర గణితం అనే మూడు ప్రకరణాలుగా విభజించి రాయబడింది. ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''ఎనిమిది వేలును, నూటను - నెనయగ దొంబదియు
రెండు హేమంబులచే
కొని యఱువది నలువుఱకును - ఘనముగ నందొకని
కెన్ని గణిత విధిజ్ఞా ! ''.

ఎనిమిది వేల మూటతొంబయిని రెండు బంగారు నాణాలతోకొని అరవయినాలుగు మందికి పంచగా ఒక్కొక్కనికి ఎన్ని వస్తాయి అని దీనిలో ప్రశ్నింపబడింది.

ఈ గ్రంథమంతా ఇదే విధంగా ప్రశ్నోత్తరాలతో పద్యాల్లో రాయబడింది.

28. సారసంగ్రహ గణితము : ఇది శ్రీ వీరాచార్య రచియించగా పావులూరి మల్లన్న తెలుగులో అనువదించిన 60 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథ కర్త తన ఇష్టదైవమైన శివుని స్మరించి గ్రంథరచనకు పూనుకున్నాడు. ఇందులో సంఖ్యా గణితం వివరించబడింది. ప్రథమ గుణకారం, పరికర్మ గణితం, త్రైరాశిక గణితం ఇందులో ఉన్నాయి.

ఉదాహరణకు,

''ఈ ప్రతే వేరాతి స్తంభములు - నే.16, వెడల్పు 4, పొడుగు మూళ్ళు 2, ఇటువంటి రాళ్ళు 4, ఆట కోసుల నుండి తెస్తే పదహారు వరహాలు ఇస్తాం తెమ్మంటేను, ఆ చొప్పున వెళ్ళి వస్తే అక్కడ లేవు గనక అవతలికి వెళ్ళి నిడుపు మూళ్ళు 12, వెడల్పు 4, పొడవు 2, రా.6 కోసులు, పదింట నుండి తెచ్చినారు. గనుక పేదికెంతాయనంటే 24 వరహాలు చెప్పేది.''

---

27. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు. ఆర్.నెం. 2294.

ఈ విధంగా అనేక లెక్కలు, వాటి సూత్రాలు శ్లోకాల్లోను, వాటి భావం తెలుగు వచనంలోను రాయబడింది.

29. <u>సారసంగ్రహ గణితము</u> : ఇది తెలుగులోకి అనువదించిన 38 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. మహావీరాచార్యులు సంస్కృతంలో రచించిన సారసంగ్రహ గణిత శాస్త్రానికి ఇది తెలుగు అనువాదం. దీనిలో దశవిధ గణితమని, పావులూరి గణితమని గ్రంథాంతంలో పేర్కొనబడింది.

ఈ గ్రంథంలో కృత్యవతరణిక, సంజ్ఞాధికారం, ప్రథమ గుణ కార సూత్రం, భాగాహార సూత్రం, త్రైరాశికం వివరించబడ్డాయి. ఇందు ప్రతి విలేఖనమున,

''ఇది శంకర పదకమల మధుకరాయ (మాణ) పావులూరి, మల్లి కార్జునభట్టు ప్రణీతంబైన సార సంగ్రహ గణిత ప్రకారంబునందు, గుణకార, భాగాహార వర్గ, మూల ఘన, ఘనమూల సంకలిత వ్యుత్కలితంబున (?) శేషునాష్ఠ నెనిమిది పరి కర్మంబుల యందు, సకలాధికారంబులకు సమయంబులైన ప్రవర్తిల్లు ప్రథమ గుణకారం''. అని రచయిత పేర్కొన్నాడు. ఇందులో రెండు ఆశ్వాసాలున్నాయి. మొదటిదానిలో దశగణిత నిర్ణయం, రెండవ దానిలో ఏకాదశ రాశికం చెప్పబడ్డాయి.

ఈ గ్రంథంలో కృత్యవతరణిక, సంజ్ఞాధికారం, ప్రథమ గుణకార సూత్రం, భాగాహార సూత్రం, త్రైరాశికం వివరించబడ్డాయి.

30. <u>సారసంగ్రహ గణితము</u> : ఇది శ్రీ మాచేటి సర్వేశలింగం తెలుగులో రాసిన 78 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథంలో క్షేత్ర గణితానికి రేఖావిన్యాసాలతో లక్షణాలు చిత్రించబడ్డాయి. అనేక రకాలైన గణిత శాస్త్ర పత్రాలున్నాయి. అవి పావులూరి గణిత శాస్త్ర విషయాలను పోలి ఉన్నాయి.

---

28. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2295.
29. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2282.

గ్రంథంచివరి ప్రతి విలేఖనమున,

''శంకరపదకమల మధుకరాయ మాణ మల్లికార్జున ప్రణీతంబైన సార సంగ్రహ గణిత శాస్త్రము నందు అష్టమ పరికర్మణ ఉత్కలిత సూత్రంబును అష్టాధికార సర్గంబును సంపూర్ణము'' అని రాయబడింది.

31. సారసంగ్రహ గణితము: ఇది 136 పత్రాల తెలుగు అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథ కర్త, నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో లెక్కలకు సంబంధించిన ప్రశ్నలు పద్యాల్లోను, వాటికి తాత్పర్యాలు, లెక్క చేసే పద్ధతి గద్యంలోను ఉన్నాయి.

ఇందులో క్షేత్ర ఘాతాది గణితాలకు, రేఖా విన్యాసాలతో కూడిన లక్షణాలు చిత్రించబడ్డాయి. ఇందులో రకరకాల గ్రంథాలకు సంబంధించిన పత్రాలు చేరి ఉన్నాయి. పావులూరి మల్లన్నకు సంబంధించిన గ్రంథ విషయాలే ఎక్కువగా ఉన్నాయి.

మొదటి సర్గలో, ''ఇది శ్రీ శంకర పదకమల మధుక రాయ (మాణ) పావులూరి మల్లికార్జున ప్రణీతంబయిన గణిత శాస్త్రము నందు సార సంగ్రహ గణితంబున ప్రథమ పరికర్మంబున గుణకార సూత్రం సమాప్తం'' అని ఉంది.

రెండవ సర్గలో, ''అంగీరస నామ సంవత్సరం ఆడి నెల ఇరవై ఒకటవ తేది శనివారం వరకు శ్రీమతు వెంకటాచలశాస్త్రి పుత్రుడైన విశ్వేశ్వరుడు స్వహస్తాలతో స్వంతానకు వ్రాసుకున్న పావులూరి గణిత శాస్త్రం'' అని ఉంది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''తొమ్మిది సున్నయు నాలును, నిమ్మహిలో నొకటి బెట్టి యిందులతోనన్
నెమ్మి బఘవాది గూడిన, సమ్మతముగ జెప్పవమ్ము శక వర్షంబుల్''

అని క్షేత్ర గణిత విశేషాలు వివరించడం ఉంది.

---

30. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2286.
31. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2283.

32. సారసంగ్రహ గణితము : ఇది 91 పత్రాల తెలుగు అసమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త నామ వివరాలేమీ దొరకలేదు.

ఈ గ్రంథంలో పరికర్మ గణితం (అసమగ్రం) భిన్న గణితం, ప్రకీర్ణ గణితం, త్రైరాశిక గణితం, క్షేత్ర గణితం, ఖాత గణితం, (అసమగ్రం), ఛాయాగణితం, సువర్ణ గణితం అని తొమ్మిది ప్రకరణాలు విభజించి వివరించడం ఉంది.

33. సారసంగ్రహ గణితము : ఇది 38 పత్రాల తెలుగు అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఇందులో ప్రథమ పరికర్మ గణితంలోని ప్రథమ గుణకారం మాత్రమే ఉన్నట్లు ప్రతి విలేఖనంలో ఉంది. ఈ ప్రతిలో సంగీత శాస్త్రానికి సంబంధించిన కొన్ని పత్రాలు కలిసి ఉన్నాయి.

34. సారసంగ్రహ గణితము: ఇది 38 పత్రాల తెలుగు అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథ కర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో దశగణితం వివరించటం ఉంది. రాశుల గమనాన్ని, వేగాన్ని తెలిపే లెక్కలు ఉన్నాయి.

ప్రతి విలేఖనంలో ''ఆత్మకూరి తమ్మయ్య గారి గణితం'' అని ఉంది కాని పావులూరి మల్లన్న రాసినటువంటి సారసంగ్రహ గణిత శాస్త్రంలోని విషయాలే గ్రంథంలో చెప్పినట్లుగా కన్పిస్తుంది.

35. సార సంగ్రహ గణితము : ఇది 210 పత్రాల తెలుగు అసమగ్ర తాళ పత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. కాని చాలా వరకు పావులూరి మల్లన రచించినదని చెప్పవచ్చు. ఇది పద్య గ్రంథం.

---

32. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2291.
33. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు , ఆర్. నెం. 2292.
34. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2293.

ఇందులో కొన్ని పద్యాల్లో, దాక్షారామ భీమేశ్వర స్వామి ప్రస్తావన ఉంది

ఈ గ్రంథంలో ప్రకీర్ణ గణితం, సూత్రగణితం, భిన్నగణితం,

సువర్ణ గణితం ఉన్నాయి.

36. సారసంగ్రహ గణితము : ఇది పావులూరి మల్లన తెలుగులో రాసిన 192 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

ఈ గ్రంథారంభంలో కవి తన ఇష్టదైవాన్ని స్మరించాడు.

ఇందులో గణిత సూత్రాలు పద్యాల్లోను, వాటిని సాధించే విధానం గద్యంలోను ఉన్నాయి. ఈ గ్రంథంలో కుత్కవకరటిక, సంజ్ఞాధికారం, ప్రథమ గుణకార సూత్రం, భాగాహార సూత్రం, త్రైరాశికం అనే ఆరు ఆశ్వాసాలు ఉన్నాయి. అంతేగాక, ఇందులో అష్ట మధ్యాయ గణితం, నవమ సువర్ణ గణితం ఉన్నాయి.

37. సార సంగ్రహ గణితము : ఇది 10 పత్రాల తెలుగు అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరక లేదు.

ఇది 4 ఆశ్వాసాల గ్రంథం. మొదటి రెండవఆశ్వాసాలలో సూత్ర గణితం, మూడవ ఆశ్వాసంలో జ్యోతిషం, నాలుగవ ఆశ్వాసంలో భంగ పంచకం, త్రైరాశిక గణితం ఉన్నాయి.

ఉదాహరణకు,

కాలసూత్రం :

''ఉన్నతము నిడుపు వెలుపును.......
బన్నుగ నవవసుల గిరుల పదిరాళ్ళకున్నె
ఎన్నుగ వెల్లుటనగ వన ...... రసంబు రాళ్ళు
తీరంశేతి కెంతో. ....... .......''

---

35. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం.2287.
36. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం.2289.

''కాశవానికి మొదల నిర్ణయం చేసుకొన్నది నిడుపు గజాలు 9, వెడల్పు గజాలు 8, మందం గజాలు 7, ఇటువంటి రాళ్ళు పదికి విలువగల ఇరవై లెక్క చేసుకుంటే మరికొన్ని రాళ్ళ నిడుపు 7, వెడల్పు 8, మందం 7, గల ముక్కకి విలువ ఎంత అని అడిగితే..... తుదరాళ్ళు, ముక్కైన్నీ, మధ్యం ఆరుగుణిస్తే 180 న్నీ, తర్వాత ఎనిమిది గుణిస్తే, 10080 న్నీ, ధనము 20 ట గుణిస్తే 201600. ఇది మొదటి.... నలు 9, దీని 8 న్నీ, గుణిస్తే 272 ను, మధ్యంట గుణిస్తే 504 న్నూ, రాళ్ళు 10 ట గుణిస్తే 5040. ఇది బెట్టికొనరాశి....... ండు లక్షలు. దీట్నని ఆరు నూరు భాగిస్తే వచ్చి..... లబ్ధం, క్రియం వరహాలు. రాళ్ళు 30 కి 40 కి వచ్చును. తొమ్మిదేసి లెక్కలు అంకెలు చెల్లును. ఈ ప్రకారాన నవరాశి కానమస్తే వచ్చును. తెలుసుకొనేది.'' అని వివరించబడింది. పద్యంలో వివరణలో కూడ కొంత భాగం శిథిలమైనందున భావం స్పష్టంగా తెలియటం లేదు.

38. <u>సార సంగ్రహగణితము</u> : ఇది శ్రీ పావులూరి మల్లన అసమగ్ర గణితశాస్త్ర గ్రంథం. ఈ గ్రంథం రచయిత ఇష్టదేవతాస్మృతి చేస్తూ, తానెవరో, తన తల్లి దండ్రులెవరో రెండు పద్యాల్లో రాశాడు.

ఈ గ్రంథంలో పరికర్మ గణితానికి సంబంధించిన సూత్రాలు వివరణ ఉంది. ఇతర గ్రంథాంశాలు కూడ కొన్ని కనబడుతున్నాయి.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''తురగ గగనేందు దిగ్గజతోయజారి - కరశరక్షితి హిమకర
గతులనిల్పి
అగ్ని సంఖ్య బెంచి యమరంగ జెప్పుమా, గణక తిలక మాకు
గ్రమము తోడ.

గుణకం 3, వచ్చు 4115218107'' అని వివరిస్తూ,

---

37. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2288.

'' ఇది పావులూరి మల్లనార్య ప్రణీతంబైన వీరాచార్య కృతసార సంగ్రహ గణితశాస్త్రంబు నందు ప్రథమ పరికర్మ గణితంబు నందు ప్రథమ గుణకారం సమాప్తం ''. అని పేర్కొన్నాడు. దీనిలో ఆయా సంఖ్యలకు బదులుగా తురగ, గగన మొదలైన సంకేత పదాలను వాడటం జరిగింది.

39. సార సంగ్రహ గణితము : ఇది శ్రీ పావులూరి మల్లన 7 పేజీల అసమగ్ర గణితశాస్త్రం. ఇందులో భాగాహారానికి సంబంధించిన విశేషాలు ఉన్నాయి. ఉదాహరణకు,

''అందముగ భాగ్యమానము క్రిందను దద్భాగహారము గ్రొద్దడ విడిత
దుండ సదృశోపవర్తన నందిన నదియయ్యె భాగహారంబిలలోన్''.

అని వివరించబడింది.

'' ఇది వీరాచార్య కృత పావులూరి మల్లనామాత్య నిర్మితంబైన సార సంగ్రహ గణితము నందు ప్రతిపిలేఖనమున భాగహారం సమాప్తం '' అని పేర్కొన్నాడు.

పరికర్మ కరణ సూత్రం చెప్పెదనిన,

మూడు వేల మీ ద మున్నూట ముప్పది
మూడు గలయ గూడి ముదము తోడ
నిలిపి దాని వర్గ వలయక కొని కన్న
ఫలము చెప్పు గణక తిలక మాకు.

వాడ్కు // 3333 // లబ్ధం // 11108889''.

దీనిలో 3333 అనే సంఖ్యను అదే సంఖ్యతో గుణకారం చేయగా వచ్చిన లబ్ధం (వర్గం) ఎంతో చెప్పబడింది.

40. సూత్ర గణితము : ఇది తెలుగులో రాసిన 16 పత్రాల అసమగ్ర తాళపత్రగ్రంథం.

---

38. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2284.
39. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2285.

ఈ గ్రంథకర్త పావులూరి మల్లికార్జునుడు (మల్లన్న).

ఈ గ్రంథం పద్యరూపంలో ఉంది. దీనికి ఆద్యంతాలు లేవు. ప్రతిలో కొన్ని పత్రాలు వదలటం, పద్యాలు కొన్ని ముందు, వెనుక రాయటం కనిపిస్తుంది. గ్రంథం చివర్లో ద్వితీయా శ్వాసము అని రాసారు.

41. <u>సూత్ర గణితము</u> : ఇది తెలుగులో రాసిన సమగ్ర తాళపత్ర గ్రంథం. ఈ గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో "విజయనామ సం|| చయిత్ర శు. 15ల వర్కు తాళ్ళకొండ్న సుబ్బారాయుడి సూత్రగణితం చూసి ఆకుమాన పిల్లర పట్టాభిరాయుడు చదువుకునే నిమిత్త్రం వ్రాసుకొనెను" అని రాయబడింది.

ఇందులో సూత్రాలు, సమస్యలు పద్యరూపంలో ఉన్నాయి. వీటికి సంబంధించి (టీక) వచనంలో వివరణ ఉదాహరణ లెక్కలు, వాటిని చేసే విధానం, గూర్చి చెప్పారు.

42. <u>సూత్ర గణితము</u> : ఇది తెలుగులో రాయబడిన 27 పత్రాల తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరక లేదు. ఇది అసమగ్రప్రతి.

దీనిలో గణితసూత్రాలు పద్యాల్లోను, వాటి సాధనా పద్ధతి వచనంలోను రాయబడింది. ఇందులో త్రైరాశిక గణితం, ప్రకీర్ణ గణితం, ఛాయా గణితాలకు సంబంధించిన సూత్రాలు, లెక్కలు, మొదలైనవి ఉన్నాయి. ఇది మూడు ఆశ్వాసాల గ్రంథం. ఇందులో మొదటి రెండు ఆశ్వాసాలలో గణితానికి సంబంధించిన విషయాలు, మూడవ ఆశ్వాసంలో జ్యోతిషానికి సంబంధించిన విషయాలు చెప్పబడ్డాయి.

43. <u>సూత్ర గణితము</u> : ఇది తెలుగులో రాయబడిన 45 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

---

40. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నెం. 2812.
41. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఏసిసి.నెం. 448.
42. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం. 2296.

గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. గ్రంథకర్త తన ఇష్టదైవాన్ని స్మరించి గ్రంథారంభం చేశాడు. ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''మున్నూటరువది మాడలు
వెన్నుగ బడి యుంగరములు నెంతెంతేసో
యెన్నాళ్ళ జీతమ డిగిన
నన్నాళ్ళకు నుంగరంబు లారాజిచ్చున్''.

''ఒకటి రెంట మూట నొనరంగ నాలుగు
నవియు బెట్టి సున్నల మర బెట్టి
కూర్చి పెట్టి మూటయేబది పెట్టిన
నుంగరముల లెక్క యొనరవచ్చు.''

''సిడిపి ఖండెములు నెట్టనా వెడల్పుతో
గలియ బెంచి లోతు కలియ బెంచి
సగము చేసి కల్గు సంఖ్య మూళ్ళ గునసి
ఘాత గణిత సూత్ర కొరుడనియె.''

ఈ విధంగా ఘాత గణిత సూత్రాలు వివరించబడ్డాయి.

44. <u>సూత్ర గణితము</u> : ఇది తెలుగులో రాయబడిన 39 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఇందులో పావులూరి మల్లన్న సార సంగ్రహ గణితశాస్త్రంలోని విషయాలే ఉన్నట్లు చెప్పవచ్చు. ఈ గ్రంథం పద్యరూపంలో ఉంది. ఉదాహరణకు,

''మేలుగ నెనిమిది యొక్క శి
వాలయమున కంబులంబులర్పి లచినచో

---

43. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, హైదరాబాదు, ఆర్.నెం.2297.

నీ లెక్క నూట నలుబది

వాలుగు భువనముల కెన్ని నలినములయ్యెన్ .

గుణకము8, ఓడ్డు 144, లబ్ధం 1152, '' అని రాసి ఉంది .

45. <u>సూత్ర గణితము</u> : ఇది తెలుగులో రాసిన 38 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

ఇందులో సూత్రాలన్నీ పద్యాల్లో ఉన్నాయి.

''శ్రీ ధాన్యపురనాథ శృంగార సారంగ
విన్న పంబవధారు విభవ చరిత
కమతంబు బోయుండు కడుమేడ్వనొక చేను
కూలి వారిని......కొయ్యనిచ్చె.
వారును నా చేను వరుసతో గొయ్యంగ
గడగడ కెనమండ్రుమును.......
అందులో నొక కుప్ప యమరంగ నూర్చిన
ఆబుప్పుట్లును నేడు కుమరనయ్య
చేని పంట యెంత జేసిన పుజాల యెంత
కూలి కొలుచెన్ని కుప్పలెన్ని
గణిత మెరిగినట్టి కరణాలను బిలిపించి
యడగ వలయు దేవ య వధరింపు.''

అని కోస్తా జిల్లాల్లోని పంట లెక్కలు పద్య రూపంలో రాయబడ్డాయి.

46. <u>సూత్ర గణితము</u> : ఇది తెలుగులో రాసిన 7 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

---

44. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, ఆర్.నెం.2298.
45. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, ఆర్.నెం.2299.

ఇందులో పరికర్మ గణితం, అష్టాధికార గణితం, ప్రథమ గణితం, గుణకార గణితం వివరించబడ్డాయి. ఉదాహరణకు,

''మున్నూటతొంబది మాడలు
నెన్నంగంబది యుంగరములు వెంతెంతేసో
యెన్నాళ్ళు జీత మడిగిన
నన్నాళ్ళకు నుంగరంబు లారాజిచ్చున్''.

ఈ పద్యంలో రాజులు వస్తువులను తాకట్టు పెట్టుకుని డబ్బిచ్చే విధానం ఉంది.

47. <u>సూత్ర గణితము</u> : ఇది 45 పత్రాల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో రాశికాలకు సూత్రం, త్రైరాశికం, శాఖాఫల నిర్ణయ సూత్రం, పుష్పమద్యులకు సూత్రాలు వివరించబడ్డాయి.

ఉదాహరణకు,

''మూడ్నెదు నేడు తొమ్మిది
కూడిన వహము లందనరు కుముదాప్తకళా,
చోడాంగ్రి భక్త వినుమా,
వేడుకతో రాశికములు వివరింతు దగన్'' ఈ విధంగా గ్రంథమంతా పద్యాల్లో, ఉండగా కొన్ని పద్యాలకు తాత్పర్యం ఉంది.

48. <u>సూత్ర గణితము</u>: ఇది 13 పత్రాల తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఈ గ్రంథం పావులూరి మల్లన సూత్ర గణితాన్ని పోలి ఉంది. ఇది పద్య గ్రంథము. కాని అక్కడక్కడ గద్యం కూడ ఉంది.

---

46. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2300.

47. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్. నెం. 2301.

ఉదాహరణకు,

'' ఒక దిక్కు గడలు వంద ఇవి 8 చేత హెచ్చు
గుణించగాను కూలి పజలు 800. ఈ పజల 4
చేత భాగాహరించగాను కూలి కొల్లు ఖ 200
ఇందులో ఒక సున్నా తీసివేస్తే, చేను ఖ 20
పుట్టి, ఈ చేను 320 మానికల చేత హెచ్చు
గుణించగాను, కుషులో 6,400. ఇందులో ఒక
కుషు ఒక్కటికి ధాన్యం ఖ 61. లెక్కను జేసి
పంట ధాన్యం, 40,000. పుట్టి ఇందులో
కూలి కొల్లు ఖ 200 పుట్టి, తీసివేస్తేను నికరం
39,800 పుట్టి, సరి.'' అని ఉంది.

49. <u>సూత్ర గణితము:</u> ఇది తెలుగులో రాసిన 23 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఉదాహరణకు,

''మదగజం మొదటి దినం 400 ఆమడలో
సింహం, మొదటి దినం 28 ఆమడలు పోగా
372. ఈ శేషం ద్విగుణితం. 744. ఈ పిదప
హరివృద్ధి 12 గూడితే 756 వేరే ఉంచుకొని
ఇందులో వృద్ధి, సింహం నడిచిన ఆమడ 12
ఇందున పాల్వొంటే 63 దినములు. ఇందుకు
ఏనుగు నడిచిన ఆమడలు దినము ఒక్కటికి
400 చొప్పున 25,200. సింహం మొదటి
10 మొదలుకొని 12 వృద్ధి చేతను, 63 దినముల
కు నడిచిన ఆమడలు 25,200 , సరి''.

---

48. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారం, మద్రాసు, ఆర్.నం.2302.

అని రాయబడింది. దీనిలో నడకల కాలం, దూరం, వేగాలకు సంబంధించి లెక్కలను చెప్పటం జరిగింది.

50. <u>సూత్ర గణితము:</u> ఇది 21 పత్రాల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇది పద్య గ్రంథం. ఇందులో గణితంలోని సూత్రాలను పద్యరూపంలో రాసారు. ఉదాహరణకు,

''తూములెన్మియైన తుదలెక్క దొలగించి
సగము సేయ బుట్టు సంఖ్య వచ్చు
నెన్నిపుట్ల యైనమున్నూట యిరువది
చేత బెంప మానల్క తనర్చు
పుట్ల యెన్ని యైన పుష్కర వసునేత్ర
సోమ సంఖ్య బెంప సోలలయ్యె
అదియు దొమ్మనూట నరుదార బెంచిన
గింజలాయనయ్య కృత్తివాస'' అని రాయబడింది.

దశవిధ గణితాల్లోని సూత్ర గణిత భాగం ఇందులో ఉంది.

51. <u>సూత్ర గణితము:</u> ఇది 17 పత్రాల అసమగ్ర తెలుగు తాళపత్ర గణిత శాస్త్రం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇది దశవిధ గణితాల్లోని సూత్రగణితము. ఈ గ్రంథంలో,

''వ. అందు సువర్ణ గణి తంబు చెప్పిన తదనంతరంబ సూత్ర గణితంబు చెప్పెద'' అని పేర్కొనటం వలన దీని కంటే పూర్వంసువర్ణ గణితం చెప్పినట్లు తెలుస్తున్నది. ఇది పద్యాల్లో రాయబడింది.

---

49. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం.2303.
50. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం.918.
51. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నెం.701.

నాల్గవ అధ్యాయం

# వాస్తు శాస్త్రం

### i. వాస్తుశాస్త్రం - నిర్వచనం :

"మానవ నివాసయోగ్యమైంది, పంచభూతాల్లో ప్రముఖమైనది భూగృహం. ఆ భూగృహాన్నాధారం చేసుకుని నిర్మించే ప్రాసాదాలు, గృహాలు మొదలైనవన్నీ 'వాస్తువు' లంటారు. అంతేకాక వస్తువులచే నిర్మించేవి 'వాస్తువు' లని చెప్పవచ్చు. ఆధునిక కాలంలో వాస్తుశాస్త్రాన్నే 'ఇంజనీరింగు' అని విస్తృతార్థంలో వాడుతున్నారు - నిఘంటువుల్లో ద్వారాగా ఈ విషయం స్పష్టపడుతుంది. కొన్ని గ్రంథాల్లో ఇంటి నిర్మాణానికి యోగ్యమైన భూమిని, భూమి మీద నిర్మించిన కట్టడాన్ని వాస్తువన్నారు. 'వాస్తువు' అనే పదానికి గృహ నిర్మాణ యోగ్యమైన భూమి, పురం, గృహం, సరిహద్దు - సురంగం అనే అర్థాలున్నాయి."[1]

కట్టడాలకు నిర్దుష్టమైన సూత్రాలు, నియమ నిబంధనలు వివిధ అంశాలను వివరించి చెప్పేది 'వాస్తుశాస్త్రం'. 'శిల్పశాస్త్ర' మని అంటారు.

### ii. వాస్తుశాస్త్రం - చరిత్ర :

బ్రహ్మదేవుడు, దేవేంద్రుడు, యముడు, శుక్రుడు, బృహస్పతి, గౌతముడు, గార్గేయుడు, మనువు, వేదవ్యాసులు, భృగువు, విశ్వకర్మ - మొదలైన వారు వాస్తు శాస్త్రానికి ఆద్యులు. వీరందరు ఈ శాస్త్రాన్ని మానవ కళ్యాణానికై ఉద్భవింపజేసిన వాస్తుశాస్త్రజ్ఞులు.

''ధర్మరాజు కోరికపై మయసభను అత్యంత రమణీయంగా, మాన నీలాసభరితంగా, 'మయసభ' అంటే అదొక మాయగా ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా భ్రమించేట్లు నిర్మింపజేసిన విశ్వకర్మ 'వాస్తుశిల్పి' గా పేర్కొనబడ్డాడు.''[1] నాటికి, నేటికీ, వాస్తుశాస్త్రజ్ఞులకు ఆరాధ్యుడుగా అనుసరణీయుడుగా, పూజ్యుడుగా చెప్పబడుతున్నాడు.

---

1. శ్రీరామ రాయ వాస్తుశాస్త్రము - శ్రీ ముదిగొండ రామారావు.

ఈ వాస్తుశాస్త్రం కశ్యపాది మహర్షులు కూడ చెప్పారు. అయితే 'ఇంజనీరింగు' అనే శబ్దానికి 'నిర్మాణ శాస్త్రం' అనే మాట వాడాలి. ఈ పదం నిర్మించే కట్టడానికి కావలసిన పాటవం, గట్టితనం - మొదలైన వాటి గురించి చెప్పుతుందే గాని ఆ కట్టడాల వల్ల కలిగే ఫలితాల్ని చెప్పదు. ఈ ఇంజనీరింగు ప్రాంత కాలమాన పరిస్థితులను బట్టి భూమి (నేల) ని బట్టి మారుతుంది. ప్రాంత కాల మాన పరిస్థితులను బట్టి మార్పులేకుండా మనిషి జీవితంలో సుఖదుఃఖాలకు, భోగ భాగ్యాలకు మార్పులేనట్టి దిక్కులకు సంబంధం కలిగినది ఈ వాస్తుశాస్త్రం. కాబట్టి 'ఇంజనీరింగు' కు 'వాస్తుశాస్త్ర' నికి సమానార్థాలు కల్పించడం సరియైన పద్ధతి కాదు.

''మనకు దగ్గరలోని వారైన శ్రీ యోగి వేమన ఆయన తపోబలము వల్ల శుద్ధాంతః కరణతో కొన్ని వాస్తు సూత్రాలను వెల్లడించారు.''[2]

iii. వాస్తుశాస్త్రం - విశిష్టత :

వాస్తుశాస్త్రం చాలా విశిష్టమైనది. ఈ శాస్త్రంలోని వివరాలు క్షుణ్ణంగా ఎరిగిన వారికి ధర్మార్థకామమోక్షాలు సులభంగా లభిస్తాయి. దీన్నే 'శిల్పశాస్త్ర' మని కూడ అంటారు. ఈ శాస్త్రాన్ని ఆయా ప్రాంతాల్లో ఆయా రకాలుగా పిలుస్తారు.

శాస్త్ర బద్ధంగా ఇంటిని కట్టి, అలా కట్టిన ఇంట్లో నివసించేవారికి స్త్రీ, పుత్ర, మిత్ర బంధు వర్గాలతో కూడిన పురసౌఖ్యాలు లభిస్తాయి. ''వాపీ దేవ గృహాది పుణ్య మఖిలం గేహోత్థముత్పద్యతే'' అని బావులు తవ్వించటం, దేవాలయాల్ని నిర్మించటం వంటి పుణ్య ఫలాలు కేవలం గృహ నిర్మాణం వల్లనే కలుగ గలవని విశ్వకర్మ మొదలైన వాస్తుశాస్త్ర కోవిదులు చెప్పారు.

---

2. శ్రీరామ రాయ వాస్తుశాస్త్రము - శ్రీ ముద్దగౌడ రామారావు.

''గృహస్థ స్వక్రియా న సిధ్యంతి గృహం వినా''

మానవుడాచరించే శ్రౌతకర్మలు అంటే వైశ్వదేవ పౌండరీక అశ్వమేధాది యజ్ఞాలు, స్మార్తకర్మలంటే వివాహోపనయన వ్రతాద్యనేకాదులు, దైవకర్మలు మొదలైనవన్నీ గృహం లేనియెడల నిష్ఫలాలు కాగలవని శాస్త్రప్రమాణం.

1. వాస్తుశాస్త్రం -- ఆవశ్యకత :-

మనిషి జీవించడానికి అవసరమైనవి కూడు, గూడు, గుడ్డ. వీనిలో ఈ గూడు (ఇల్లు) అనేది ఎండ, గాలి, వాన, చలి వల్ల, క్రూర జంతువులు, మృగాల వల్ల కలిగే ఆపదల నుండి మనిషిని కాపాడుతుంది. అసలు మనిషి మనుగడకు అవసరమైన ఇళ్ళు, వివిధరకాల కార్యాలయాలు, వాణిజ్యపరమైన నిర్మాణాలు, ఇది అది అనికాక ఏదైనప్పటికి 'కట్టడం' అనే ప్రతిదీ వాస్తుశాస్త్రం ప్రకారం నిర్మించబడితేనే మనిషికి సుఖం, శుభం కలుగుతాయి.

'పంచభూతాలైన వాయువు, అగ్ని, నీరు, ఆకాశం, భూమి, ఇవన్నీ మనం చేసిన అన్ని పనులను నమోదు చేసుకుని మరల మనచేత దానికి తగిన రూపాలైన పనులను చేయిస్తున్నాయి. ఆ మొదటి పనులను మనకు కర్తృత్వమున్నా తర్వాత దాని ననుసరించి మళ్ళీ మనం చేసే పనుల్లో మన కర్తృత్వశక్తి తగ్గుతుంది. దానివల్ల మనం తప్పించుకుని ఇంకొక రీతిలో చేయటానికి ఎక్కువ కష్టమౌతుంది. కాబట్టి కర్మ బలీయమైందని చెప్పవచ్చు. ఈ విధంగా సిద్ధమైన కర్మ మన గృహం, మనం నివసించే స్థలాలు, వాటి చుట్టూ ఉన్న పరిసరాల రూపంలో ఉంది. దీని ఎదురు సన్నాహాన్ని భంగం చేసి మనం సుఖపడే నిమిత్తమై వాస్తుశాస్త్ర ప్రకారం గృహనిర్మాణం జరిగించాలి. అలా నిర్మించినచో మనమీద కర్మ దండెత్తుతుంది. ఈ ప్రకృతి మనల్ని జయించటానికి (తన ఉద్దేశాలను జరుపుకోవటానికి) అతి తీవ్రమైన కృషి చేస్తుంది. దాని నుండి తప్పించుకోటానికి మనకు భగవంతుడు ప్రయత్నమనే సాధనాన్నిచ్చాడు. ఈ ప్రయత్నం మనమెంతవరకు చేస్తామో అంతవరకే మన

కర్మను దిద్దుకొనగలం గాని ఎక్కువను పొందలేము. కాబట్టి శాస్త్రమార్గాన గృహనిర్మాణం అత్యావశ్యకం. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్నవారు నివసిస్తున్న గృహాలు, వారికి కలిగిన ఇబ్బందులు ఈ వాస్తుశాస్త్రం ప్రకారం చూసుకుంటే రుజువు కాగలవు. అప్పుడు ఈ శాస్త్రాధారంతో అవసరమైనంత వరకు సరిదిద్ది ఆ గృహస్థులను మనశ్శాంతి గలవారిగా చేయవచ్చు.

ప్రపంచం ముందుకు సాగిపోతుంది. రోజు రోజుకు ప్రపంచంలో ఎన్నో మార్పులు కలుగుతున్నాయి. దాని ననుసరించి మనదేశం నడిచినా వాస్తుశాస్త్రం మాత్రం ఇంకా వెనకబడే ఉంది. దీనికి కారణంమనం ఉన్న దాంతోనే సంతోషపడటం, కొత్త సంగతులను కనిపెట్టడానికి పూనుకోకపోవటం.

అలాగాక 'గృహమే కదా స్వర్గ సీమ' అని ప్రతి మనిషి సంతోషించాలంటే ఆ ఇల్లు ఖచ్చితంగా శాస్త్రం ప్రకారం కట్టి తీరవలసిందే. అంతేకాక ఈ వాస్తుశాస్త్రాన్ని విపులంగా చర్చించి ప్రజల్లో ప్రచారం చేసి వారిచే ఆచరింపజేసి ప్రజా సహకారంతో ప్రభుత్వం చేత గుర్తింపజేసి దేశ శ్రేయస్సుకు, ప్రపంచ శ్రేయస్సుకు దీక్ష బూనాలి. అపుడే ప్రతి ఇంటికే కాక దేశానికీ, ప్రపంచానికే శోభ చేకూరుతుంది.

ఈ వాస్తుశాస్త్రానికి సంబంధించి అనేక గ్రంథాలు రాయబడ్డాయి. అందులో వ్యాసకర్తకు లభించిన కొన్నిటిని గమనించండి.

1. <u>కామేశ్వర వాస్తు సుధాకరము</u> : ఇది శ్రీ అరసపల్లి కామాచార్య తెలుగులో రాసిన 313 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో భూ పరీక్షా ఖండం, క్షేత్ర పటాలు, క్షేత్ర అర్ఘ ఖండం, గృహ అర్ఘ ఖండం, దిశ అర్ఘ ఖండం, ద్వారం ఖండం, వాపీకూప తటాకాదులు, ముహూర్త ఖండం, అనుభవ ముహూర్తాంశాలు, గృహ గణిత క్రమ ఖండం, పూర్ణాంక గృహ గణిత పదాలు, గృహ గర్భ గణిత పదాలు, భిన్నాంక గృహ గణిత పదాలు, దిశగల గృహపటాలు, దిశ గల గృహ పటాలు, గురించి వివరించబడింది

---

1. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.31954, కాల్.నం. 720, కె 11 కె.

2. కుమార వాస్తు శాస్త్రము : ఇది తెలుగులో రాసిన 55 పేజీల సమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో గృహ నిర్మాణ క్రమం, నిర్మాణ కాలం, ద్వారకవాట లక్షణాలు, వాస్తు పురుష లక్షణం, ఇల్లు కట్టటానికి పనికిరాని వృక్షాలు మొదలైన విషయాలు వర్ణించారు.

ఉదాహరణకు,

''పశ్చిమే ధనహాసించ వాయవ్యే కలహం భవేత్
ఉత్తరే నవరత్నం చ ఈశాన్యే తుష్టిరేవ చ
వాస్తుశాస్త్రం సంపూర్ణమ్''. అని రాసి ఉంది.

3. గృహవాస్తు ప్రకాశిక : ఇది శ్రీ వడ్లాది వీరాజు సిద్ధాంతి తెలుగులో రాసిన 72 పేజీల వాస్తు విజ్ఞాన గ్రంథం.

ఈ గ్రంథంలో ఇష్టదేవతా ప్రార్థన, వాస్తుశాస్త్రం అంటే ఏమిటి ? భూమి లక్షణాలు, భూ పరీక్షా విధానాలు, భూమి దోషాలు వివరించబడ్డాయి. గృహ నిర్మాణం జరపగూడని ప్రదేశాలు - స్మశాన భూమికి దగ్గరగా ఉండరాదు - దేవాలయానికి దగ్గర్లో ఉండరాదు , అని వివరించారు. ఇంకా ఈ గ్రంథంలో వివరించబడిన విషయాలు , —

పర్వతానికి పశ్చిమాన సమీపాన గ్రామ నిర్మాణం తగదు,
గృహారంభ ప్రవేశాదుల్లో పూజా విధానం,
శిల్పి అధీనాలు, అన్యజాతి శిల్పి వలన కలిగే ఫలం,
గృహావరణలో ఉండే వృక్షాల శుభాశుభాలు,
గృహ నిర్మాణానికి శుభకరమైన ప్రదేశాలు,
పదహారు విధాలైన క్షేత్రాలు, జీర్ణగృహం పునరుద్ధారణం,

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2314.

వెన్నుపోటు ఫలం, వాకిలి శూలలు, ఇంటికి భూత దోషం, వెన్నుపోటు తప్పటం వల్ల ఫలం, వీధిపోటు, గృహానికి గర్భనిర్ణయం, దాయాదుల ఇళ్ళు, పారుదక్షిన దోషం, గృహాలు కట్టరాని స్థలాలు, ద్వారబంధం నిర్ణయం, వీధిశూల, శూల ఫలాలు, స్తంభహీన వెన్నుపోటు ఫలం, గృహ నిర్మాణానికి వాస్తు పురుష స్థితి, గ్రామార్ణం, గ్రామార్ణం తెలుసుకోవటానికి మరొక పద్ధతి, ద్వార సంఖ్యకు ఫలాలు, షోడశ విధాలైన గృహాలు, బావి తవ్వించవలసిన ప్రదేశాలు, గుడి దగ్గర ఇళ్ళు కడితే దోషం, వాకిలి శూలాలు, గృహకోణ శూలలు, జలనాడులుండు ప్రదేశాలు దిక్కు శూలలు, యమతుల్యం, గృహనిర్మాణానికి తగిన మాసాలు, మతాంతరం, పక్ష ఫలం, పక్ష నిర్ణయం గృహ నిర్మాణానికి వింధ్యభూములు, భూశోధనం , ఎత్తు పల్లాలుగా ఉండే ప్రదేశాలు, బావులు తవ్వేందుకు శుభనక్షత్రాలు, జలనాడులుండని ప్రదేశాలు, కొత్త ఇంట్లో వంటగది మొదలైన గదుల నిర్ణయించటం, గృహాలకు దిక్కుల నిర్ణయం, భూశోధన సమయంలో లభించే వస్తువుల ఫలాలు, భూమిలో జలనాడి కనిపెట్టు విధం, వరాహమిహిరాచార్యుని అభిప్రాయం, వాస్తు సంగ్రహం, వాపీ కూప తటాకాలు తవ్వటానికి యోగ్యమైన కాలాలు, కుమార వాస్తువు, మొదలైన విషయాలతో పాటుగా శంకుస్థాపన విధానం, వాస్తుచక్రం, ధనఋణాలు తెలుసుకోవటం, ఆల మాలు, గృహ నిర్మాణానికి తగిన ముహూర్తాలు, గృహ ప్రవేశానికి తిథివార నక్షత్రాలు మొదలైన 105 అంశాలు విశేషంగా వివరించబడ్డాయి.

4. <u>గృహ వాస్తు సామ్రాట్</u> : ఇది దోగుపర్తి స్వామిగుప్త సిద్ధాంతి తెలుగులో రాసిన 252 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఎవరైనా గృహాన్ని కట్టేవారు ఈ గ్రంథాన్ని చదవటం మంచిది. ఇందులో రాశులు, నామావళి, నామ నక్షత్రాలు, పుష్పవర్గం వారికి శుభగ్రామాలు, శుభ స్థలాలు, స్థల పరీక్ష, స్థల పరిణామం మొదలైన విషయాలు వివరించాడు. ఇందులో ప్రాచీన గ్రంథాల్లోని విషయాలు కూడ పొందుపరచాడు.

---

3. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం. 37650, కాల్.నం.:728, వి 517 జీ.

4. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం. 728, కాల్.నం.:యస్ 21 జీ.

5. <u>గృహసృష్టి</u> : ఇది శ్రీ ఆళ్ళ సుబ్బారావు తెలుగులో రాసిన 240 పేజీల గ్రంథం.

ఈ గ్రంథంలో గ్రహాలు - జీవులపై వాటి ప్రభావం, భూగోళ, ఆకాశ గోళాలు, నక్షత్ర రాశులు, రాశిఫలాలు, గ్రహ దోషాలు, గ్రహ దోపాలు, వివిధ లగ్న ఫలాలు, జాతకుని జన్మ లక్షణాలు, దేహం, సంపద, దారిద్ర్యం, వృత్తి, వివాహం, ఆయుర్దాయం, కుటుంబ సభ్యులు, విదేశయానం, వాహనాలు, స్నేహితులు, శత్రువులు, వ్యాధులు, సంతానం, విద్య, సుఖ సంతోషాలు, ఆకస్మిక ప్రమాదాలు, గ్రహాష్టక వర్గులు, సౌర సంవత్సర దశాఫలాలు మొదలైన నూతన అంశాలు వివరించబడ్డాయి.

6. <u>గృహవాస్తు గణిత దర్పణం</u> : ఇది శ్రీ మల్లేపద్ది రామకృష్ణ తెలుగులో రాసిన 174 పేజీల వాస్తు విజ్ఞాన గ్రంథం.

ఈ గ్రంథంలో శాస్త్ర పరిచయం,

గర్భశుద్ధి మరియు సర్వాయ గణితాలు, మూడు గదుల పంచ, ఐదు గదుల పంచ, ఏడు గదుల పంచ, పదకొండు గదుల పంచ, పదమూడు గదుల పంచ, పదిహేను గదుల పంచ, చిన్న ధాన్యపు మిల్లులు, ఎక్కువ గర్భం, సినిమా హాళ్ళు - ఫ్యాక్టరీలు - మండపాలు, దర్వాజాలు, కిటికీలు, అంగుళాలకు సరియైన సెంటి మీటర్లు, అడుగులు, మీటర్లు మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

7. <u>గృహసృష్టి (పూర్వార్ధం)</u> : ఇది శ్రీ ఆళ్ళ సుబ్బారావు తెలుగులో రాసిన 240 పేజీల వాస్తు గ్రంథం.

ఈ గ్రంథంలో ముహూర్త భాగాలు - యోగాలు, వాస్తు భాగాలు - యోగాల గూర్చి రాసాడు. ఇందులో ఎన్నో ఉదాహరణలతో కూడిన చిత్రాలు గీయబడ్డాయి. ఇంకా వాస్తుకు సంబంధించిన అనేక విషయాలు వర్ణించాడు.

---

5. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.3545, కాల్.నం.728, యస్ 14 జి.

6. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.25116, కాల్.నం. 728, ఆర్ 14 జి.

7. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.728, కాల్.నం. యస్ 14 జి.

8. <u>గృహ వాస్తు శాస్త్ర రహస్యాలు</u> : ఇది శ్రీ సుబ్రహ్మణ్య మారుతి తెలుగులో రాసిన 100 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఇందులో స్థల నిర్ణయం, గృహ నిర్మాణ పద్ధతులు, ప్రహరీ గోడలు, ఇళ్ళుకట్టడం, శాళ్ళల ఏర్పాటు, మెట్ల నిర్మాణం, మంచి నీటి కుండీ (ఓవర్ హెడ్ ట్యాంకు). పూజా మందిర నిర్మాణం, వాస్తు పుట్టుక, అష్ట దిక్కులు - దిక్కుల పాలకులు, చేయకూడని పనులు, ఇంటికి వీధి శూలలు, సరిహద్దు గోడపై గృహ నిర్మాణం, ఈశాన్య దిక్కున నీరు, వంట గదులు ఉండాల్సిన పద్ధతి, మరుగుదొడ్లు, ఇంటికి అవసరమైన అరుగులు, దిక్కులు - ఉండాల్సినవి, ఉండకూడనివి, గోడల నిర్మాణం, ఉపగృహ నిర్మాణ పద్ధతులు మొదలైన విషయాలను వివరించారు.

9. <u>గృహవాస్తు గణిత రత్నావళి</u> : ఇది గోనుగుంట బ్రహ్మయాచార్యులు తెలుగులో రాసిన 218 పేజీల వాస్తుశాస్త్రం.

ఇందులో గృహారంభ కాలాలు, దుష్ట నక్షత్రాలు, గృహో కర్షికా చక్రాలు, సింహద్వారం మొదలైన విషయాలను గురించి వివరించారు.

10. <u>గృహవాస్తు శిరోమణి</u> : ఇది శ్రీ వడ్లాది వీరాజు సిద్ధాంతి తెలుగులో రాసిన 148 పేజీల గ్రంథం.

ఇందులో భూపరీక్ష, వాయువ్య భూములు, పిశాచ భూములు, వైష్ణవ భూములు, స్థలాలు - ఆకారాలు - ఫలితాలు, గృహాలు కట్టరాని స్థలాలు, గృహ దిక్కుల నిరూపణ, గృహ నిర్మాణావాసాలు, సింహద్వారం - పద్ధతి, రెండు గర్భాల నిరూపణ, గృహపరిసర ప్రాంతాలు, తలుపులు - లక్షణాలు, శంకుస్థాపన విధానం, జాతులు, వేదికలు, తారీఖు - నక్షత్రాలు మొదలైన 90 అంశాలను చక్కగా వివరించారు.

---

8. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి:నం: 28496
9. ,, ,, ,, ,, ఎసిసి. నం: 27807
10. ,, ,, ,, ,, ఎసిసి. నం: 58077

11. శ్రీపుర వాస్తు : ఇది శ్రీ కాళహస్తి, అయ్య తెలుగులో రాసిన 256 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఇందులో గృహ నిర్మాణ వారాలు, గృహ నిర్మాణ రాశి కూటమి, గృహ నిర్మాణ లగ్న శుద్ధి, దేవాలయ సమీప భూమి, పునాదుల యొక్క లోతు ప్రమాణాలు, గృహ నివాసయోగ్యాలు, సాధారణ గృహ నిర్మాణ క్రమం, ధాన్యశాల, కోళ్ళు, గొర్రెలు మేకల నివాసాలు, గోడల యొక్క ఎత్తు ప్రమాణాలు, నూతన గృహ ప్రవేశాలు, గృహ నిర్మాణ విషయంలో చెడు సమయాలు, గృహానికి గవాక్షాలు మొదలైన విషయాలను చెప్పారు.

12. భారతీయ వాస్తుశిల్పు విజ్ఞానము : ఇది గడియారం రామకృష్ణ శర్మ తెలుగులో రాసిన 69 పేజీల వాస్తు శాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో ప్రామాణిక వాస్తుశాస్త్రాలు, మాన ప్రమాణాలు, భూ పరీక్షలు, ఉపపీఠ - అధిష్ఠానాలు, గ్రామ నగర విన్యాసాలు, దేవాలయవాస్తు, వాస్తు విశేషాలు, తారా విన్యాసం, భూమి - లంబపద్ధి, గృహ లక్షణాలు మొదలైన విషయాలు విపులంగా ఉన్నాయి.

13. రామకృష్ణ గృహవాస్తు మర్మములు : ఇది శ్రీ వల్లెపద్ది రామకృష్ణ తెలుగులో రాసిన 82 పేజీల గ్రంథం.

ఇందులో తక్కువ గర్భం, గర్భంపైన, గర్భముస్థర , రెండు గర్భాలుపైన, సినిమా హాళ్ళు, కళ్యాణ మంటపాలు మొదలైన వాటిని ఎంతెంత ఖాళీల్లో నిర్మించాలి అనే విషయాలు చెప్పారు.

14. వాస్తు పద్మాకరమ్ : ఇది శ్రీ కె.యస్.శర్మ తెలుగులో రాసిన 115 పేజీల వాస్తుగశాస్త్ర గ్రంథం.

---

11. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 5858
12. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నెం. 722.44
13. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 690

ఇందులో వాస్తు అంటే ఏమిటి ? వాస్తు ఎన్ని విధాలు, ఏయే గృహాల్లో చరవాస్తు నియమం అవసరం లేదు, గోడల ఎత్తు ఎంత ఉండాలి, గోడలు వేటితో నిర్మించాలి ? గృహ విభాగానికి శాస్త్ర నియమం ఉందా ? మొదలైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

15. వాస్తు విషయము (సటీకము) : ఇది తెలుగులో రాసిన 19 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

సనత్కుమార వాస్తుశాస్త్రానికి తెలుగు అనువాదమైన కృష్ణ వాస్తువులోని పద్యాలు కొన్ని, సంస్కృత శ్లోకాలు కొన్ని ఈ గ్రంథంలో ఉన్నాయి. ఉదాహరణకు,

''శ్రావణాషాఢయోశ్చైవ రోహిణీ చోత్తరాద్వయమ్
ఆశ్లేషా మృగశీర్షం చ గురూణాం సంహాసంస్థితమ్
గురువారే కృతం సేవ్యం రాజయోగమిహోచ్యతే
తద్గృహం జాతపుత్రస్య రాజ్యం భవతి నిశ్చితమ్''.

క. ధరశుద్ధతదియ మొదలుగ, సరసంబుగ గృష్ణపక్ష సప్తమిదాకా
సరియగు సితపక్షంబున , బరగు సిద్ధంబు బహుళ పక్షము కృష్ణా !

మార్గశిరం పుష్యమాఘం ఈ మూడు మాసాలు దక్షిణం తలగడ చేసి పడమర చూస్తూ ఉండును. పడమట కంభాలుగాని శంభుగా పాతేది. ఫాల్గునం చయిత్రం వైశాఖం ఈ మూడు మాసాలున్ను వాస్తు పురుషుడు పడమర తలగడ చేసి ఉత్తరం చూస్తూ ఉండును గనుక ఉత్తరాన స్తంభం పాత వలెను. జేష్ఠం, ఆషాఢం, శ్రావణం ఈ మూడు మాసాలున్ను వాస్తుపురుషుడు ఉత్తరం తలగడ చేసి, తూర్పు చూస్తూ ఉండును అది గనక తూర్పున స్తంభం పాత వలెను''. అని వివరించారు.

---

14. ఆంధ్రప్రదేశ్ కేంద్రగ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 10802

15. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2375.

16. <u>వాస్తుసార సంగ్రహము</u> : ఇది గణపయ్య తెలుగులో రాసిన సమగ్ర తాళపత్ర గ్రంథం. దీనిలో గృహ నిర్మాణానికి సంబంధించిన సంస్కృతశ్లోకాలు వాటికి టీకలు, కొన్ని లెక్కలు ఉన్నాయి.

17. <u>వాస్తుసార సంగ్రహము</u> : ఇది గణపయ్యచే తెలుగులో రాసిన సమగ్ర తాళపత్ర గ్రంథం. దీని ప్రారంభంలో కొంత భాగం లేదు.

ఈ గ్రంథంలో గృహారంభానికి కావలసిన ఆయాదులు, కాలాలు విస్తారంగా చెప్పాడు.

ఉదాహరణకు,

''శంఖుదారువు....... మద్రి కానుగుశ్రీ
చందనంబగురువార్క్షవ ముకాంచన మరది టేకు
కొడిశ వెదు రేప మారేడు కడిమి మేడి
చండ్ర మొదలయిన దారువులే శంఖులభవా''.

చెక్క పోటుకు,

సీ. సము హార్మ్యమున పరిశుద్ధుడై వడ్రంగి
ధర్మదేవతను బ్రార్థనము చేసి
ప్రాగ గ్రముగ మ్రాను బరపి చక్కగ చెక్కు
పాటున ఫలములు తేట పడును
చెక్కిన చెక్కుడా చక్కగా పడినపా
టునసుంన్న శుభము కీడగును నెగశి
పడునేని వెలకల బడినచో రోగంబు
తిరుగుడు నేని తిప్పుటగును

---

16. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 845.

మంచాలకు పీటలకు —

శయ్యాసన యంత్రంబులు
చయ్యనరచియింప ధ్వజ వృషభసింహముల
నెయ్యంబగుతరి క్రియ
మొయ్యన రచియింప ధ్వజమె యుత్తమముహరే.
కంచములు తొలిచి చల్లిన దిశాఫలం --

గీ. యలమి భజింపు - కంచుముల్ తొలిచి చల్లు
దిశల ఫలమెంత, సురపతి - దిక్కు మొదలు
గాగ కల్మియు మాన - భంగమును మృతియు
చెపులు శిరిపగ ధనము భూతియును కృష్ణ''.

అని వివరించబడింది.

18. <u>వాస్తుసార సంగ్రహ లక్షణము (సటీకము)</u> : ఇది గణపయా మాత్యునిచే తెలుగులో రాసిన సమగ్ర కాగితపు ప్రతి.

ఈ గ్రంథంలో ఇళ్ళు కట్టేందుకు శుభాశుభ స్థితులు మొదలైన విషయాలు వర్ణించాడు. ఇందులో పద్యాలకు టీక కూడ ఉంది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''క. వాస్తుగతుల్ బహువిధములు
విస్తర మొనర్చు గ్రంథవిస్తారముల
బ్రస్తావన కొల దిని గృహ
వాస్తువు మాత్రం బొనర్చువసుధం తెలియ .

---

17. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 938.

గీ.　　ఎలమి భుజియింను కంచముల్ తొలిచిదల్ప,
దిశల ఫల మెల్పు సురపతి దిక్కు మొదలు
గా గ గర్భియు మానభంగంబు మృతియు
దెగులు సిరియును భగయు భూతియును గుప్త''

19. వాస్తు విద్య : ఇది యమ్. సత్యనారాయణ సిద్ధాంతి తెలుగులో రాసిన 412 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో వాస్తు శబ్దార్థం, వాస్తు విశిష్టత వివరించారు. వీటితో పాటుగా క్షేత్ర ప్రకరణము, చతుర్విధ వాస్తు భూములు, షోడశ భూలక్షణం, శల్య ప్రకరణం, సంజ్ఞా ప్రకరణం మేలన ప్రకరణం, ముహూర్త ప్రకరణం, మాన ప్రకరణం, వర్గాయ ప్రకరణం, శంకు విన్యాస ప్రకరణం, గ్రామాది నిర్మాణ ప్రకరణం, శాలా నిర్మాణ ప్రకరణం, దోష నిరూపణ ప్రకరణం, సంకీర్ణ ప్రకరణం, నమూనా గృహచిత్రాలు అనే 15 అధ్యాయాలు విపులంగా చర్చించారు.

20. వాస్తు సుధ : ఇది భూశిపాళ రామమూర్తి తెలుగులో రాసిన 116 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో వాస్తుశాస్త్రం, గృహ నిర్మాణం, జ్యోతిషం, గ్రహాలు, రాశి చక్రాలు, నవాంశ విధానం, కుడ్యమానాలు, తిథులు, కర్తెర - దాని దోషాలు విపులంగా వివరించాడు.

కర్తెర - దాని దోషాలు : సూర్యుడు తన గ్రహరాశి సంచారంతో మేషరాశి ప్రవేశించి అందులో అశ్విని నక్షత్రం దాటి భరణిలో సగం జరగటంతో అంటే ప్రథమ, ద్వితీయ పాదాలు జరగ్గా, తృతీయ పాదం ఆరంభం నుండి 'డొల్లు కర్తరి' గా నిర్ణయించారు. తర్వాత కృత్తికా నక్షత్రంలో రవి ప్రవేశించిన వెంటనే నిజకర్తరిగా పరిగణించబడుతుంది.

---

18. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, 494.
19. తెలుగు విశ్వ విద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.25096, కాల్.నం.: 720, యస్ 81 వి.

కృత్తికా నక్షత్రం - 4 పాదాలు
రోహిణీ నక్షత్రం - 1 పాదం

----------

కర్తరి

ఈ కర్తరి (కత్తెర)లో ఏ కొత్త పని ప్రారంభించకూడదని అంటారు. ఒక వేళ ప్రారంభిస్తే అన్నీ నష్టాలే అని రచయిత వివరించాడు.

21. <u>వాస్తు చింతామణి</u> : ఇది శ్రీ ముండూరు వీరభద్ర సిద్ధాంతి తెలుగులో రాసిన 180 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఇందులో ప్రశ్న అడిగే లక్షణం, గృహ విధాయకం, గృహం వల్ల కలిగే ఫలితాలు, ఆకులు మొదలైన వాటితో ఇల్లు కడితే కలిగే ఫలితం, వాస్తు పురుషుని గురించి, వాస్తు చెప్పటం, అడిగే విధానం మొదలైన విషయాలు క్లుప్తంగా వివరించారు.

22. <u>వాస్తు సాంప్రదాయాలు</u> : ఇది శ్రీ కాలనాధ భట్ల వెంకటరమణ మూర్తి తెలుగులోకి అనువదించిన 35 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం. ఇది సంస్కృతంలో రాసిన 'వాస్తు దుందుభి' కి అనువాదం.

ఈ గ్రంథంలో ప్రకృతి భేదాలు, ధరు స్థితి విషయం, వీధిశూల, ఎత్తు పల్లాలు, ఆవరణ వైశాల్య నియమం, ఆయ పరిమాణ పరీక్ష విషయం, కుడ్య సంజ్ఞ, స్నాన, పాక గృహాలు, సింహద్వారా విశేష వీధి, నీటి కుండి మొదలైన విషయాలను వివరించారు.

23. <u>వాస్తు శాస్త్ర రహస్యాలు</u> : ఇది శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు తెలుగులో రాసిన 40 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

---

20. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నం. 728
కాల్.నం : ఆర్ 14 వి.
21. ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 53772
22. ,, ,, ,, ఎసిసి. నం: 31208

ఇందులో ఒక్కొక్క దిక్కులో ఉండే అధిష్ఠాన దేవతలు, ఇల్లు వాడకంలో ఉండవలసిన పద్ధతులు, ఇందిలో వాస్తు దోషాలు సరిచేసుకోవటం ఎలా ? మొదలైన విషయాలు అందరికీ ఉపయోగ పడే రీతిలో వివరించారు.

24. <u>వాస్తుశాస్త్రము</u> : ఇది శ్రీ యమ్. సత్యనారాయణ సిద్ధాంతి తెలుగులో రాసిన 144 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఇందులో దిక్ మౌఢ్య దోష ఫలాలు, స్థలంలో గృహం నిర్మించదగిన భాగాలు, వాస్తు దేవతలు, గృహ నిర్మాణ విధి, శంకుస్థాపన, గృహ దశ, గర్భ నిర్ణయం, పూర్ణాంక పద గణితాలు, ఒకే గోడపై రెండు నిర్మాణాలు, గోడలు, దుష్ఫలితాలు, ద్వారాలు, పై అంతస్తులు, మెట్ల నిర్మాణం, వృక్షాలు, ముఖ ద్వారాలు మొదలైన విషయాలున్నాయి. అంతేకాక ప్రాచీన శాస్త్ర పద్ధతులు, సులభ గణిత పద్ధతులు స్పష్టంగా తెలియజేసారు.

25. <u>వాస్తు</u> : ఇది శ్రీ కె. శ్రీనివాస రెడ్డి తెలుగులో రాసిన 250 పేజీల వాస్తు శాస్త్ర గ్రంథం.

ఇందులో వాస్తు అంటే ఏమిటో వివరించారు. దీంతోపాటుగా ప్లాటు వివరాలు, రకాలు, వివిధ రకాల కప్పుల నిర్మాణాలు, గోతులు, బావులు, చెరువులు స్నానపు గదులు, ప్రహరీ గోడల ఎత్తులు, పనికి రాని స్థలాలు, స్త్రీలను వ్యభిచారం చేయిస్తున్న గృహాలు, పడక గది నిర్మాణం మొదలైన విషయాలను కూడ చెప్పారు.

26. <u>వాస్తు దర్పణము - వాస్తు దీపిక</u> : ఇది శ్రీ చల్లా లక్ష్మీనృసింహశాస్త్రి తెలుగులో రాసిన 84 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఇందులో దేవాలయాలు, గోపురాలు, శంకుస్థాపన లగ్నఫలాలు, వివిధ దేవతల ప్రార్థనలు శ్లోకాల్లోను, వాటికి తెలుగులో తాత్పర్యాలు కూడా రాశారు.

---

23. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 71536
24. ,, ,, ,, ,, ,, నం: 31328
25. ,, ,, ,, ,, ,, నం: 31689
26. ,, ,, ,, ,, ,, నం: 7321

27. <u>వాస్తు భూమి సలహాలు</u> : ఇది శ్రీ సాయిశ్రీ దంతూరి పండరినాథ్ తెలుగులో రాసిన 112 పేజీల గ్రంథం.

ఇందులో వాస్తుశాస్త్రం అంటే ఏమిటి ? దాన్ని ఎందుకు నమ్మాలి. ? దిక్కులు - హద్దులు, దిక్కులకు మనిషి చేస్తున్న అపచారం ? దిక్కులు మనిషిని శాసిస్తాయా ? బరువులు పెట్టకూడని స్థలాల్లోనే బరువులు పెట్టవలసి వస్తే ఏం చేయాలి ? యజమాని ఇంటి పట్టున ఉండాలంటే ? ద్వారాలు ఎన్ని ఉండవచ్చు ? మొదలైన సందేహాలకు సమాధానాలు చక్కగా చెప్పారు.

28. <u>వాస్తు డిండిమమ్ (తెలుగు తాత్పర్య సహితము)</u> :

ఇది శ్రీ కాలనాథ భట్ట వేంకట రమణమూర్తి, రాసిన 83 పేజీల గ్రంథం.

ఇందులో వాస్తు కర్మ అనర్హాకాలం, వాస్తు పురుష శయన క్రమం, వాస్తు ప్రతిమ విషయం, గృహారంభ ప్రవేశాల్లో నింద్య మాసాలు, సింహద్వారం ప్రధానంగా గల గృహాలు, మొదలైన విషయాలు శ్లోకాలుగా రాశారు. వాటికి తెలుగు తాత్పర్యాలు కూడా ఇచ్చారు.

29. <u>వాస్తుశాస్త్ర రహస్యాలు</u> : ఇది శ్రీ వోలేటి రామనాథశాస్త్రి తెలుగులో రాసిన 97 పేజీల వాస్తు శాస్త్ర గ్రంథం.

ఇందులో గృహం, వాస్తు, శాస్త్రం, ఇల్లు కట్టకూడని సమయాలు, భూమి ఆకారాలు, గృహ స్థలం ఎత్తు పల్లాలు, నివసించకూడని దిక్కులు, వాస్తు కర్మల పరిజ్ఞానం, వాస్తు పూజలు చేయకూడని సమయాలు, గృహ జాతకం, నూతులు, గోతులు, ముఖద్వారం మొదలైన విషయాలు చెప్పారు.

---

27. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 31374
28. " " " " నం: 31199
29. " " " " నం: 21583

30. వేంకట రమణ వాస్తు పాయింటు : ఇది శ్రీ ఆళ్ళ మునెయ్య తెలుగులో రాసిన 121 పేజీల గ్రంథం.

ఇది మొత్తం 150 పాయింటులుగా రాశారు. 18 పాయింటులు తాటాకు ఇళ్ళకు సంబంధించినవి. మిగిలినవి మేడలు, గోడౌన్లు, గవర్నమెంటు ఆఫీసులు మొదలైన వాటికి సంబంధించినవి.

31. శ్రీ రామరాయ వాస్తుశాస్త్రము : ఇది శ్రీ ముదిగెడ రామారావు తెలుగులో రాసిన 240 పేజీల వాస్తుశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథం ప్రథమ పరిచ్ఛేదం, ద్వితీయ పరిచ్ఛేదం, తృతీయ పరిచ్ఛేదం, చతుర్థ పరిచ్ఛేదం, పంచమ పరిచ్ఛేదం, షష్ఠ పరిచ్ఛేదం అని ఆరు భాగాలుగా విభజింపబడి విశదీకరించబడింది. ఈ గ్రంథంలో వాస్తుశాస్త్రం - దాని ప్రాశస్త్యము, వివరించబడింది. ఇందులో భగవంతుని క్రీడా వినోదం, ప్రకృతి (పంచ భూతాలు) అవతరణ, వాస్తుశాస్త్రాన్ని ఆదరించి విస్తరింపచేయవలసిన ఆవశ్యకత మొదలైన అంశాలు అందరికీ అర్థమయే రీతిలో వివరించబడ్డాయి.

32. శాస్త్రీయంగా గృహనిర్మాణం : ఇది శ్రీ వెల్లేరు చంద్రశేఖర్ తెలుగులో రాసిన 127 పేజీల గ్రంథం.

ఇందులో ఇంటికప్పు నిర్మాణ వివరణ, ద్వారాలు, కిటికీలు, వెంటిలేటర్లు, గృహకర్మికాచక్రం, గృహం యొక్క గుణదోషాలు, మరుగుదొడ్లి, తూముల నిర్మాణ పద్ధతి, స్థలం యొక్క శుభాశుభ ఫలాలు మొదలైన విషయాలు చర్చించారు.

33. సనత్కుమార గృహవాస్తు మయవాస్తు - శిల్పవాస్తు : ఇది శ్రీ వడ్డాది వీరాజు తెలుగులో రాసిన 128 పేజీల కాగితపు గ్రంథం.

---

30. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 2671
31. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.35487, కాల్.నం. 728, ఆర్ 14 ఆర్.
32. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 72085

బ్రహ్మ మానసపుత్రుడైన సనత్కుమారుడు చెప్పిన వాస్తుశాస్త్ర విధానాలు, మయునిచే చెప్పబడిన విధానం, మయవాస్తు, శల్య వాస్తు ఈ గ్రంథంలో ఉన్నాయి. ఈ గ్రంథంలో గృహ విభాగాలు, నాట వలసిన వృక్షాల, వాటి స్థానాలు ఆయాలు, ద్వారాలు, భూపరీక్ష మొదలైన వాటిని వివరించాడు.

'వాస్తు' శబ్దానికి 'వసు' భూమి అని, వస్తువులతో నిర్మించిందని. వాస్తు అంటే గృహం అనే రెండర్థాలు చెప్పాడు. 'వాస్తుశాస్త్రం' అంటే గృహనిర్మాణ విధానాన్ని తెలిపేదని అర్థం.

''లోకానికి ఉపయోగార్థమై ప్రాచీన కాలంలో ఈ శాస్త్రం మహర్షులు చెప్పారు. మానవ జీవితానికి గృహం (స్థలం) అత్యంత శ్రేయోదాయకమైంది. అలాంటి గృహస్థాశ్రమ ధర్మాన్ని నిర్వర్తించటానికి గృహం ముఖ్యావసరం. అట్టి గృహ నిర్మాణం చేసే విధానాలు - దైవాంశ సంభూతులు, త్రికాల వేదులు, మహా మేధావులు, లోకోపకార పరాయణులైన మహాఋషులు తెలియజేశారు. ఆ విధానానికే శాస్త్రమని పేరు''.

ఈ విధంగా వాస్తు అర్థం, వాస్తు విధానాల గురించి ఈ గ్రంథం తెలియజేస్తుంది.

34. <u>సమీక్షా వాస్తు మయూఖమ్</u> :- ఇది శ్రీరామ కవచం వెంకటేశ్వర శర్మ తెలుగులో రాసిన 352 పేజీల వాస్తు శాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథకర్త ప్రాచీన, నవీన పండితులు రాసిన 59 ప్రామాణిక గ్రంథాలు చదివి ఈ గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో అత్యవసరమైన జ్యోతిషం, వాస్తు, ధర్మశాస్త్రాల నుండి అనేక విషయాలున్నాయి. వేరే గ్రంథాలు చదివితే కలిగే సందేహాలు ఈ గ్రంథం ద్వారా తీర్చుకోవచ్చని ఈ గ్రంథం గురించి శ్రీ గడియారం రామకృష్ణ శర్మ తన అభిప్రాయం వెలిబుచ్చారు.

---

33. ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 728

34. తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం.728, కాల్.నం: వి 55 యస్.

ఐదవ అధ్యాయం

# సంగీత శాస్త్రం

i. నిర్వచనం :

శ్రుతులు, వాటిభేదాలు, ఉత్పత్తి, సమ్మేళనం, సెకండుకు వేపన సంఖ్య, స్వరాలు, వాటి స్వర స్థానాలు, స్వరభేదాలు, వాటి కలయికచే ఏర్పడే జనకరాగాలు, వాటి నుండి పుట్టే జన్యరాగాలు, విభాగాలు, తాళాలు, జాతులు, అంగాలు, మాత్రలు, అక్షరకాలాలు మొదలైన స్వర, రాగ, తాళ వివరాలు తెలియజేసే శాస్త్రాన్ని 'సంగీతశాస్త్రం' అంటారు.

ii. ఆవిర్భావం :

''ఓంకారమనేది పరబ్రహ్మ స్వరూపం. ఆ ఓంకారంనందే జగత్తంతా పుట్టింది. అందులో 'అ' కార, 'ఉ కార, 'మ' కారాలనే మూడక్షరాలచేత సంగీతం పుట్టిందని కొందరు పరిశోధకుల అభిప్రాయం. అందులో 'అ' కారం విష్ణు స్వరూపమని, 'ఉ' కారం బ్రహ్మ స్వరూపమని, 'మ'కారం రుద్ర స్వరూపమని ఈ త్రిమూర్తుల స్వరూపమే 'ఓం' కారమని అర్థం చెప్పేది.''[1]

iii. సంగీత విభాగం :

''తత్తద్దేశీయ యా రీత్యా యతాల్లో కాను రంజనమ్ ।
దేశే దేశేను సంగీతం తద్దేశీ త్యభిధీయతే ।।

మార్గ సంగీతమని, దేశీయ సంగీతమని సంగీతం రెండు రకాలు. అందులో మార్గ సంగీతమనేది భరతఋషి ప్రకటించారు. ఆయా దేశ సంబంధమైన రీతి చేత జనులను రంజింపజేసే సంగీతమే 'దేశీయ సంగీతం' అన్నారు.[2]

భారత శాస్త్రీయ సంగీతంలో 'హిందుస్థానీ సంగీతం' 'కర్నాటక సంగీతం' అని రెండు రకాలున్నాయి. ఉత్తర హిందూ దేశంలో అమలులో ఉన్న సంగీత

---

1. పుట సంఖ్య - 1, 'కొత్త సంగీత విద్యాదర్పణము' - శ్రీ ఏకా సుబ్బారావు.

2. పుట సంఖ్య - 2, 'కొత్త సంగీత విద్యాదర్పణము' - శ్రీ ఏకా సుబ్బారావు.

విధానానికి, 'హిందూస్తానీ సంగీత' మని పేరు. దక్షిణ భారతదేశంలో ప్రచారంలో ఉన్న సంగీతానికే 'కర్నాటక సంగీతమ' ని పేరు.

iv. సంగీతం - చరిత్ర :

''పరమాత్మ శరీరమైన 'అనాహత చిదాకాశం' లో అభివ్యక్తమైన నాదబ్రహ్మం సర్వయోగి ప్రత్యక్షం. అది ప్రణవ రూపమై వేద వేదాంగాలకు, సకల పురాణ, ఇతిహాస ఛందస్సులకు, సప్తస్వర ప్రకృతికి, సర్వకళలకు మాతృక అయ్యింది. దీనికి శ్రుతి స్మృతులు ప్రమాణాలై ఉన్నాయి. నారాయణుడికి శుద్ధచైతన్య ప్రతిబింబమైన నారదుడు లోక గురువు. ఇతిహాసాలు పురాణాలన్నీ అతడి వల్లనే రూపొందాయి. నారం జ్ఞానం, దదాతి ఇచ్చువాడు, కాబట్టి నారదుడని పిలువబడ్డాడు. అతని స్వరూప స్వభావాలు ఒకే రకంగా ఉన్నాయి.

నారదుని దివ్యానుగ్రహం వల్లనే వేదవ్యాసుడు సామవేదసారమై, సప్త స్వర సమ్మిళితమైన గాంధర్వ వేదానికి (సంగీతం), 'వ్యాసకటకము' అనే పేరు మీద నిబంధన గ్రంథాన్ని రాశాడు. అలాగే 'నారదకటకానికి' స్వరార్ణవమనే పేరు ఉంది. అలాగే 'హనుమత్కటకము' జాత్యరాగ సంగీతానికి మార్గదర్శకమని సంగీతశాస్త్ర మర్యాదను పెద్దలు నిర్ణయించారు.'' 3.

''సంగీత మకరంద' గ్రంథకర్త అయిన నారదుడి కాలంలోనే హిందుస్తానీ సంగీత విభజన జరిగినట్లు తెలుస్తుంది.'' 4.

''కర్నాటక సంగీతంలో ప్రారంభమైన, అభ్యాసం చేయడానికి వీలైన స్వరావళి, అలంకార, పిళ్లారి గీత, ఘనరాగ గీత, సూళాదులే కాక లక్షల కొద్దీ సంగీత రచనలు (దేవర నామాలు) రచించి తరించిన మహాభక్తుడైన శ్రీ పురందర దాసు విఠలు కర్నాటక సంగీత పితామహునిగా ప్రసిద్ధిచెందాడు.'' 5.

---

3. పుట : 7, 'త్యాగరాజ కీర్తనలు - విశేషణ వివరణలు (ప్రథమ సంపుటి) - శ్రీ కె. వీరభద్ర శాస్త్రి, ముద్రణ 1975.
4. సంగీత శతాబ్ది చంద్రిక' - ఏ.సత్యనారాయణ మూర్తిగారు, పుట - 510, ముద్రణ: 1954
5. పుట : 83, 'శబ్దార్థ చంద్రిక' - ఎ.సత్యనారాయణమూర్తి గారు, ముద్రణ: 1954.

'శిశుర్వేత్తి, పశుర్వేత్తి, వేత్తిగాన రసం ఫణి', అని నానుడి. అంతేకాక సంగీతం రాళ్ళను కూడ కరిగించేదని, మేఘాలను వర్షింపజేసేదని ప్రతీతి. ఇది దైవ ప్రసాదితం. సంగీత శాస్త్రానికి సంబంధించి లెక్కకు మించిన గ్రంథాలున్నాయి. వాటిలో వ్యాస కర్తకు లభించిన కొన్నింటిని గమనించండి.

1. ఆంధ్ర భరతము : ఇది తెలుగులో రాసిన 40 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు. ఇది ఒక సంకలన గ్రంథంగా కనిపిస్తుంది.

ఇది భరతశాస్త్రంలోని తాళాధ్యాయానికి తెలుగు అనువాదం. ఇందులో 180 తాళాల లక్షణాలు, వాటి మార్గదేశి మొదలైన భేదాలు, వాటి ప్రస్తారం, వాటి అధి దైవతాలు వర్ణించారు.

ఉదాహరణకు,

''క. చతురశ్రలఘువు ద్రుతమును
జతయై రూపక మనంగ జగతిం బరగు
అతి చిత్ర మహిమ పద్ధతి
అతి నిర్మల హృదయ వేంకటాచలనిలయా''.

2. సంగీత సార సంగ్రహము : ఇది 48 పత్రాల అసమగ్ర తెలుగు కాగితపు ప్రతి. గ్రంథకర్త తిరువేంగడ కవి. ఈ గ్రంథాన్ని శివునికి అంకితమిచ్చాడు. గ్రంథంలోని పత్రాలు ముందు వెనకలైనాయి.

ఈ గ్రంథంలో వీణా భేదాలు, వాటి లక్షణాలు, రాగ భేదాలు, వాటిలో జన్యజనక భేదాలు మొదలైన విషయాలు చెప్పబడ్డాయి. వీణాదుల లక్షణాలు సంస్కృత శ్లోకాల్లో రాయబడ్డాయి. ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2485.

సీ. జ్యోతిష్మతియు నల్ల జ్యోతిస్స్వరూపిణి
యందు జాంతంబయ్యె నిందు మౌళి
ధౌత పంచమమును ధాతువర్ధినిలోన
జాతమ్మైనది యండ్రు భూత నాథ !
ఘననాసికా భూషణిని నాసికా మణి
పుట్టె బెబ్బులి తోలు గట్టినయ్య !
కోసలం జనియించె గుసుమా వళొక్కటి
రసమంజరి యు బుట్టె రసిక ప్రియను

జ్యోతిష్మతి యొక్కటియు జ్యోతిస్వరూపిణిలో బుట్టినది. ధౌత పంచమ మొకటియు ధాతువర్ధినిలో బుట్టినది. నాసికామణి యొకటియు నాసికా భూషణిలో బుట్టినది. కుసుమావళి యొకటియు గోసలయందు బుట్టినది. రసమంజరి యొకటియు రసకప్రియలో బుట్టినది.`` అని వివరించబడింది.

ఈ గ్రంథంలో ప్రథమాశ్వాసము సంపూర్ణంగా ఉంది.

3. కొత్త సంగీత విద్యా దర్పణము : ఇది శ్రీ ఏకా సుబ్బారావు తెలుగులో రాసిన 576 పేజీల తెలుగు గ్రంథం.

ఈ గ్రంథారంభంలో వాగ్గేయకారుల చరితలు చెప్పబడ్డాయి. తర్వాత స్వరావళి మొదలు అలంకారాలు అభ్యాసం చేసే వరకు అన్ని రాగాలు స్వర స్థానాలు తెలిసే విధంగా స్వరావళి మొదలైనవి రాగాలలో రాయటం జరిగింది. గీతాలు, స్వరజతులు, కృతులు మొదలైన వాటి రాగాల యొక్క స్వరస్థానాలు తెలుసుకుని తమకు తామే విద్యార్థులు నేర్చుకునే విధంగా వివరించబడ్డాయి. మరియు ఫిడేలు మొదలైన జంత్రాలయందు తమకు తామే శృతి చేసుకుని వాయించుకునే విధంగా వాటి కొలతలతో సహా తేట పరచి రాయబడ్డాయి.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం.641.

అలంకారాలను ఆయా తాళాలయందు సరిపడేట్లు పాడవలసిన విధం, మంద్ర మధ్యమ స్థాన భేదాలు, ద్వావింశతి శ్రుతిజాతి లక్షణాలు, రాగప్రస్తారం, ప్రకృతి వికృతులచే కలిగిన 72 మేళకర్తలు, ఈ మేళకర్తల వల్ల పుట్టిన అనేక జన్యరాగాలు, రాగ రూపాలు ఏర్పడే వ్యాస సంగ్రహ లక్షణం, మిశ్ర రాగాల లక్షణం, ఆయారాగాల మూర్ఛనలు, తాళ వ్యుత్పత్తి, ధ్రువాది సప్తతాళాల లక్షణం, తాళ జాతులు, జాతులచే కలిగిన 35 తాళాలు, దశ ప్రాణ లక్షణం, ఇంకా అనేక విషయాలను రచయిత ఈ గ్రంథంలో వివరించారు.

శ్రీ వేంకటమఖి మేళకర్త, రాగ పద్ధతి, 72 మేళకర్త రాగాలకు 12 చక్రాలకు శ్రీ వేంకటమఖి పెట్టిన నామాలు, 111 సంగీత ప్రశ్నోత్తరాలు ఇందులో ఉన్నాయి. ఈ గ్రంథంలో ఉన్న కృతులు మొదలైన వాటి రాగాలకన్నిటికీ రాగ లక్షణాలు కూడా రాయబడ్డాయి. ఈ గ్రంథంలో పిళ్ళారి గీతాలు, ఘనరాగ గీతాలు, జతిస్వరం, స్వరజతులు, పదవర్ణం ఆది తాళ తాన వర్ణాలు, అటతాళ తాన వర్ణాలు, శ్రీ త్యాగయ్య కృతులు, శ్రీ దీక్షితుల వారి కృతులు, పురందరదాసువారి కీర్తన, శ్రీ జయదేవ కవి అష్టపది, శ్రీ ధర్మపురి సుబ్బారావు మొదలైన వారి జావళీలు, జాతీయ గీతాలు, భైరవి రాగంలో పల్లవి మొదలైనవి తాళానికి సరిపడేట్లు, లఘుద్రుతము లేర్పరబబడి మంద్ర మధ్యస్థానాలకు, కాల, షట్కాల, సంగతులకు, గుర్తులు మొదలైనవి వేయబడి సులభంగా తెలిసే విధంగా ఈ పుస్తకం రాయబడింది. ఈ విధంగా ఇది అధ్యాపకులకు, విద్యార్థులకు అందరికీ సులభంగా అర్థమయే రీతిలో ఉన్నది.

4. <u>మృదంగ లక్షణము (సటీకము)</u> : ఇది కూడా 5 పేజీల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో మృదంగ లక్షణం వివరించబడింది.

ఉదాహరణకు,

---

3. పుట సంఖ్య 12 - 13, ఆర్.నం. 1638, జె.యస్.వి.జి.యల్., హైదరాబాద్.

'' మద్దెల క్రమం -

శ్లో. పురా మురాసురో నామ దేవానామంత కోబలీ
మృతాసురస్య బలవా యుతాయుత బలోత్కటో ॥
సత్ర యాగ ప్రవృత్తేతం గంగాతీరే మనోహరే ।
హిమ వత్ప్రాంత కాంతారే మునిభిః కలితే వదే ॥

ఊ ఊ

మహా ప్రళయకాలస్య తాండవస్యచ సన్నిధే ।
మృదంగం వాదయా మాస మహానందీ లయానుగం ॥

టీక. పూర్వ మందు మురాసురడ నేటి రాక్షసుడు గంగాతీరమందు మునీశ్వరులు సత్రయాగం చేస్తూండగాను దేవపతి మొదలయిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులున్ను పురోడాశన నిమిత్తమై వచ్చేను, ఆ దేవతలకు రాక్షసులకు యుద్ధమైతేను ఆ కాలమందు విష్ణువు మూరాసురుని పట్టుకొని, కాళ్ళుచేతులు, శిరస్సు మూడున్ను భేదించి వాని శిరస్సు రెండు కప్పులు చేసి రెండు పార్శ్వాలు తీసి కట్టెను. వాని పాదాల చర్మములు తీసి రంధ్రాలు చేసి కొట్టి మూసెను. వాని కడుపులో వున్న అన్నం తీసి బోనంగా చేసి ఆరు అంగుళాల ప్రమాణంగా యెడమ పార్శ్వం చేసి, కుడి పార్శ్వ మందు చెట్టుమున్ను విభూతిన్ని అన్నమున్ను ఈ మూడును గూర్చి మర్దనం చేసి ముఖ మందు ఎనిమిది అంగుళ ప్రమాణం కరిణవేసి వాయించగా యెడమ పార్శ్వమందు ధిమిధిమా అనే శబ్దం పుట్టెను. కుడి పార్శ్వ మందు ధ్వని పుట్టెను. అట్టువంటి మృదంగం తీసుకొని దీని స్వరూపం ఏమని అడిగితేను, ఓయి నందికేశ్వరుడా ! మురాసురుని దేహం దీనికి రెండు ముఖాలు. అది ఏది అంటేను, కతమున్ను పృష్ఠమున్ను, ముఖ మందు ధ్వనిన్ని పృష్ఠమందు ధిమిధిమా యనే శబ్దం పుట్టెను. ఈ ప్రకారాన నా చేత చేయబడిన మృదంగం నీకు యిస్తిని. నీవు తీసుకొని దేవదేవ మహాదేవుండైన యీశ్వరుని వద్ద వాయించుమని

చెప్పితే ఆ నందికేశ్వరుడు ఆ మృదంగం తీసుకొని మహాప్రళయ కాలం తోడ వరుసమయ ? మందు వాయించెను. లయననుగుణముగా నదియింపగా వాయించెను ?'' అని వివరించబడింది.

5. తాళ లక్షణము (సటీకము) : ఇది 15 పేజీల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో తాళ లక్షణాలతో పాటుగా మృదంగ లక్షణం వివరించబడింది. గ్రంథమంతా శ్లోకాల్లోను, వాటికి తెలుగు టీకల్లోను రాసారు.

ఉదాహరణకు,

శ్లో॥ ధ్రువో మఠ్యో రూప కశ్చ ఝంపస్త్రిపుట ఏవచ ।
అట తాళైక తాళశ్చ సప్తతాళాః ప్రకీర్తితాః ॥

టీ. క॥ ధ్రువం, మఠ్యం, రూపకం, ఝంపె, త్రిపుట, అటతాళం, ఏకతాళం, యివి సూళాది సప్తతాళాలు'' అని ఉంది.

6. తాళ విషయము : ఇది 65 పేజీల అసమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో ప్రాచీన సంస్కృత సంగీత గ్రంథాలోని తాళ విషయక శ్లోకాలు, వాటికి తెలుగు టీక, లోకంవాడుకలోని డోలు, పేరణం, మొదలైన కొన్ని ఆంధ్ర పదాలు, నృత్తోపయోగమైన తాళక్రమం, వానికి ఆంధ్ర మహారాష్ట్ర గేయాలు ఉదాహరణలుగా వివరించారు.

ఉదాహరణకు,

''భరత లక్షణము —

---

4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2563.

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2538.

శ్లో. భకారేణోచ్యతే భావో రాగో రేఫేణ వర్ణితః ।
తకారేణోచ్యతే తాళో భరతాద్యవిచక్షణైః ॥

టీక. భకారం చాత భావాధ్యాయమును, రకారంచాత రాగాధ్యాయమును, తకారం చాత తాళాధ్యాయమును భావాధ్యాయ రాగాధ్యాయ తాళాధ్యాయములతో కూడుకున్నవి. గనుక భరతమనిపించుకొనును.

తాళం పుట్టిన క్రమం —

శ్లో. తకారశ్శంకరః ప్రోక్తః లకారశ్శక్తిరుచ్యతే ।
శివశక్తి సమాయోగాత్తాళ మిత్యభిధీయతే ॥

టీక. తకారం శంకరుని యుచ్చారణ వల్లను పుట్టెను. లకారం పార్వతీదేవి యుచ్చారణ వల్ల పుట్టెను. ఈ రెండు అక్షరాలును శివశక్తి సమాయోగమైనది గనుక తాళమని పుట్టెను.'' అని ఉంది. అలాగే వేరణం పుట్టిన క్రమం పద్య రూపంలో ఉంది.

7. తాళ లక్షణ టీక (సమూలము) : ఇది తెలుగులో అనువదించబడిన 101 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం. సంస్కృత గ్రంథం కోహలాచార్య కృతం.

ఈ గ్రంథం చివర్లో ''ఈ తాళాధ్యాయం సంపూర్ణంగా వ్యాఖ్యాన పూర్వకంగా...... అలవెల్లి అన్నప్ప వ్రాసివాడు.'' అని రాసి ఉంది.

ఈ గ్రంథంలో తాళ లక్షణం చెప్పటం జరిగింది. ఇంకా సూళాది నూటొక్క తాళాల ప్రకరణము, రత్నాకర ప్రకారము (సంగీత రత్నాకరమందలి విధము ?) మద్దెలగాని లక్షణము, డోలు లక్షణము, భరతశాస్త్ర ప్రవర్తకులు, వేరలక్షణము (తెలుగు పద్యాలు), సభలక్షణము (తెలుగు పద్యాలు) వివరించబడ్డాయి.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

---

6. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం.2539.

'' శ్లో. ప్రస్తారేస్మిన్ విజానీయాదల్పం ప్రత్యధికం మహత్
ఇచ్ఛాతాళం లిఖేత్పూర్వం దక్షిణాద్యమ ? గామినమ్.

టీక. తన మనసునకు వచ్చిన తాళం తాళగతమైన అంగం మొదట వ్రాసి ఈ ప్రస్తారమునందు అధికం ప్రతి...... అల్పమైన అంగం మహత్తుగా జేసుకొని ప్రస్తారం వృద్ధిపొందింపబడ్డది భవేత్ - అవుతున్నది''. ఈ విధంగా గ్రంథమంతా శ్లోకాల్లోను వాటికి తెలుగులో టీకలు రాయబడ్డాయి.

8. సంగీత విద్యా దర్పణము : ఇది ఏకా సుబ్బారావు తెలుగులో రాసిన 463 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఇందులో ధనాసి, మాయా మాళవికగేళ, భైరవిరాగం, మధ్యమా వతి రాగం, మోహన రాగం, కాంభోజి రాగం, కమాస్ రాగం, శంకరా భరణ రాగం, కేదారం, బిళహరి రాగం, కళ్యాణి రాగం మొదలైన వాటిని సుందరంగా వివరించాడు.

9. సంగీత శబ్దార్థ చంద్రిక : ఇది గానకళా విశారద ఆరిపిరాల సత్యనారాయణ మూర్తి రాసిన 575 పేజీల ప్రాచీన, నవీన, వాగ్గేయ కారక, గాయక, వాదక రచయితల సహిత నిఘంటువు.

ఈ నిఘంటువులో సంగీతశాస్త్రమంతటికి సంబంధించిన వివిధ లక్షణ, లక్ష్యములకు చెందిన శ్రుతి, రాగ, తాళ, వాద్య, గ్రంథ, ముద్రా, బిరుద, రచన, నృత్య, అభినయాది అనేక విధాలకు చెందిన శబ్దాలను సమకూర్చి, వాటిని అకారాది వరుస క్రమంలో ఏర్పరచి, ఆయా పదాలకు నేటి సంగీత శాస్త్ర సంప్రదాయానుగుణమైన అర్థాలు అన్వేషించి పొందుపరచారు. 1943వ సంవత్సరంలో ప్రారంభించి, 1948 వ సంవత్సరంలో పూర్తి చేయగలిగారు రచయిత.

---

7. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 452.
8. రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం. 1798.

ఈ నిఘంటు గ్రంథంలో 'అ' నుండి 'క్ష' వరకు అంతవరకు లభ్యమైన 6026 సంగీత పారిభాషిక పదాలు, వాటికి అర్థాలు పేర్కొనబడ్డాయి. అంతేకాక ప్రాచీన కాలమునుండి అప్పటి వరకు (రచయిత గ్రంథ రచన చేసిన కాలం వరకు) ఈ సంగీత కళాభివృద్ధికి కృషి చేసిన మహనీయులలో గ్రంథకర్తకు లభించిన 414 మంది సుప్రసిద్ధ వాగ్గేయకారక, గాయక, వాదక, రచయితలను గురించిన ముఖ్యాంశాలు కూడ అనుబంధంగా చేర్చారు.

10. సంగీత రత్నాకరము : ఇది శార్ఙ్గదేవుడు సంస్కృతంలో రాసిన గ్రంథానికి గ్రంథం శ్రీరామ మూర్తి తెలుగులో చేసిన అనువాద గ్రంథం. ఇది 87 పేజీల సంగీత గ్రంథం.

ఇందులో ఏడు అధ్యాయాలున్నాయి. 1. స్వర 2. రాగ 3. ప్రకీర్ణక. 4. ప్రబంధ, 5. తాళ, 6. వాద్య, 7. నృత్య విశేషాలు దీనిలో ఉన్నాయి.

ఇందులో మొదటి అధ్యాయానికి అనువాదం మనకు లభించింది. అది స్వరాధ్యాయం. ఈ అధ్యాయంలో పదార్థ సంగ్రహం, పిండోత్పత్తి, నాదం, స్థాన, శ్రుతి, స్వర, జాతి, కుల మొదలైన ఏనిమిది అంశాలను చక్కగా వివరించాడు.

11. సంగీత శిక్ష : ఇది 74 పేజీల సమగ్ర తెలుగు తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు తెలియలేదు.

ఈ గ్రంథంలో సంగీత విద్య నేర్చుకునే విద్యార్థులు అభ్యాసం చేయవలసిన స్వరాలు, జంట స్వరాలు, అలంకారాలు, గీతాలు, కృతులు క్రమంగా ఉన్నాయి. కొన్ని త్యాగరాజ కృతులు, ఇతర కృతులు కొన్ని ఉన్నాయి. మువ్వ గోపాల పదాలు, విజయ రాఘవ రాయలు మొదలైన వారి మీద కీర్తనలు కూడ ఉన్నాయి. ఇంతకు ముందు సంగీత విద్యార్థులు విద్యాభ్యాసం చేసే పద్ధతి ఈ గ్రంథం ద్వారా తెలుస్తుంది.

---

9. ముద్రణ : 1954, ములుకోల ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ - 2.

10. రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి.నం. 65228.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''ప్రథమ శిక్షా ప్రకరణము.

లొలుదొలుత సంగీతశాస్త్రము నభ్యసించు క్రమము.

మాళవగౌళ రాగము - ఆది తాళము.

అక్ష - 8. ప్రథమ కాలము. ఆరోహి, అవరోహి.

సరిగమపధనిస । సనిధప మగరిస,

చతరస్ర జాతి వరుసలు —

సరిగమ, పరిగమ, పరిగమ, పధనిస,

సనిధప, సనిధప, సనిధప, మగరిస,''

12. స్వరరాగ సుధారసము : ఇది శ్రీ సోమనాథుడు రాసిన 35 పేజీల అసమగ్ర తెలుగు కాగితపు ప్రతి.

గ్రంథం మధ్యలో ''ఇతి స్కాందపురాణే షణ్ముఖ విరచితే తృతీయో ధ్యాయః'' అని రాసి ఉంది. ఇందులో స్వర రాగ తాళ విషయాలు వివరించబడ్డాయి.

13. రాగతాళ చింతామణి : ఇది 240 పేజీల తెలుగు సమగ్ర కాగితపు ప్రతి. గ్రంథ కర్త పోలూరి గోవింద మంత్రి. కట్టమూరి బుసు భూపతి ఈ గ్రంథ రచన చేసేందుకు కవికి ప్రేరకుడు.

ఈ గ్రంథం నాట్యశాస్త్రాన గల రాగతాళాలు మొదలగు విషయాలను గూర్చి తెలియజేస్తుంది.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

''క.నాలుగు ధ్రుతమును లఘువును

మాలికగా పంచభూత దురావహాయమ్మై

---

11. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 773.

12. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్. నం. 2591.

తాళమున మూడు మాత్రలు
కీలితముగ రామభూప కీర్తికలాపా.

ఇది శ్రీమద్రామ భద్రాంచిత కరుణాకటాక్ష వీక్షణా సంలబ్ధ సారస్వత విచిత్ర వీలూరి వోబయ నామ పుత్ర సకల సజ్జన విధేయ గోవింద నామధేయ ప్రణీతంబైన రాగతాళ చింతామణియను సంగీత శాస్త్రీయ మహాప్రబంధమున నానావిధ నాట్యలక్షణంబును, నట నటీ మర్దలికా లక్షణంబును, చతుర్విధ వాద్య నిరూపణంబును, తాళమను వర్ణనంబును, తాళదశప్రాణ నిర్ణయంబును, చూళాది సప్తతాళ లక్షణంబును, చతుర్వింశాత్యుత్తర శతాది శుద్ధతాళ భేద నిరూపణంబులైన పంచమాశ్వాసము.''
అని రాయబడింది.

---

13. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2564.

ఆరవ అధ్యాయం

# నాట్య శాస్త్రం

**నాట్యశాస్త్రము :**

''నాట్యమంటే రూపక ప్రయోగం లేదా ప్రయోగింపబడుతున్న రూపకం. (అర్వాచీన కాలంలో రూపక - నాటక పదాలు, నాట్య - నృత్య పదాలు పర్యాయ పదాలు అయినాయి) కాబట్టి నాట్యం అన్నప్పుడు రూపక రచన, రూపక ప్రయోగం - రెండు ప్రధానమౌతున్నాయి. ఆ రెండిటినీ గురించి వివరించే శాస్త్రం ''నాట్యశాస్త్రం'' అవుతుంది.

**ఆవిర్భావం :**

నాట్యోత్పత్తిని గురించి నాట్యశాస్త్రంలోని ప్రథమాధ్యాయంలో ఈ క్రింది విధంగా కథ వుంది..... ప్రతి మన్వంతరంలోనూ కృతాయుగం సమాప్తమై త్రేతా యుగం ప్రారంభమయ్యే సంధికాలంలో ప్రజలు అరిషడ్వర్గానికి లోనై గ్రామ్య ధర్మ ప్రవృత్తిని అవలంబించి (స్వధర్మాలను విడిచి) సుఖ దుఃఖ సమ్మిశ్రితములయిన జీవితాలను గడుపుతూ ఉంటారు. అటువంటి ఒకానొక సమయములో ఇంద్రుడు మొదలైన లోక పాలురు ధర్మ ప్రతిష్ఠాపన పరులై ప్రజలను స్వధర్మ నిరతులను చేయటం కొరకు బ్రహ్మను సందర్శించి ''క్రీడ నీయక మిచ్ఛామో దృశ్యం శ్రవ్యంచ యద్భవతే'' (చూడ దగిన వినదగిన వినోదాన్ని కోరుతున్నాము) అని ప్రార్థించారు. అంతేకాదు ''శూద్ర జాతులకు నేట వేదాలపై అధికారము లేదు. కాబట్టి సార్వ వర్ణికమైన ఇంకొక వేదాన్ని సృష్టించండి'' అని కూడా కోరినారు.

అంతట బ్రహ్మ సమాధిగతుడై, ''ధర్మ ప్రతిపాదకం, చతుర్విధ పురుషార్థ సాధకము, యశస్కరం , ఉపదేశ్య సహితం, సమ్యక్ జ్ఞాన ప్రదం, ముందు తరాల వారికి సత్కర్మ మార్గ ప్రదర్శకం, సర్వశాస్త్రార్థ సంపన్నం, సర్వ శిల్ప ప్రవర్తకం, ఇతిహాస సహితం ఐన 'నాట్యము' అనే పంచమ వేదాన్ని నిర్మిస్తాను

---

పుట సంఖ్య - 1, నాట్య శాస్త్రము - డా॥ పి.అప్పారావు
1988

అని సంకల్పించి ఋగ్వేదం నుంచి పాఠ్యం, సామవేదం నుంచి గీతం, యజుర్వేదం నుంచి అభినయం, అథర్వణ వేదం నుంచి రసం, గ్రహించి వేదోపవేదాల సారంగా లలితాత్మకమైన నాట్యవేదం (నాట్యశాస్త్రం) అనే పంచమ వేదాన్ని సృష్టించినాడు. ఇంద్రుని సూచనను అంగీకరించి బ్రహ్మ ఈ నాట్య వేదాన్ని భరతమునికి బోధించాడు. పిమ్మట భరతముని యోగ్యులైన తన పుత్ర, శిష్య బృందానికి నాట్యం నేర్పి ప్రయోగవిధానాలని గూడా బోధించాడు.

తరువాత భరతముని ప్రార్థనను మన్నించి బ్రహ్మ లలితాత్మకమైన కైసికీ వృత్తి ప్రయోగార్థం మంజకేశి మున్నగు ఇరవై నాలుగురుని అప్సరసలను సృష్టించి భరతమునికి అప్పగించెను. అంతేగాదు, శిష్య సహితుడగు స్వాతిమునిని వాద్య నిర్వాహణలో నారదన గంధర్వులను గానక్రియలో నియోగించినాడు. ఈ విధంగా తొలి నాట్య బృందం ప్రారంభమైంది. ఈ బృందం వారు బ్రహ్మ నిర్మితమైన 'అమృత మదనం' అనే నాట్యాన్ని ఇంద్ర ధ్వజోత్సవ సమయంలో ; 'త్రిపుర దాహం,' అనే నాట్యాన్ని శివుని ఎదుట ప్రదర్శించారట. ఈ నాట్యాన్ని తిలకించిన శివుడు పూర్వ రంగ విధులలో నృత్యాన్ని చేరిస్తే గీతాలలోని అర్థాలు చక్కగా అర్థమవుతాయని భావించాడు. అంతట మహేశుని ఆదేశాన్ని అనుసరించి తండువు భరతమునికి నృత్యం నేర్పినాడు. తండువు నేర్పినది కావటం చేత నృత్యం 'తాండవం' అనబడింది.

ఈ విధంగా ప్రారంభమైన నాట్యశాస్త్రం భరతముని ప్రణీతమైనదిగా ప్రసిద్ధిపొందిన నాట్యశాస్త్రంలో కవి దృష్టితో రూపక రచనా విధానం, ప్రయోక్త దృష్టితో రూపక ప్రయోగ విధానము విపులంగా వివరింపబడ్డాయి. అందుచేతనే నాట్యశాస్త్రము 'కవి ప్రయోక్తృరూప దేశపరం' అని నాట్యశాస్త్ర వ్యాఖ్యాత అయిన అభినవ గుప్తాచార్యులు స్పష్టంచేసారు. రూపక రచనా ప్రయోగాలకు ఛందో - వ్యాకరణ - అలంకార - నృత్త - గీత - వాద్య అలంకరణాదులుజ్ఞానము, కవి - ప్రయోక్తలు కు ఇరువురికి ఇవి అవసరమే. కావున ఈ విషయాలన్నియు అనుసంగితంగా నాట్యశాస్త్రంలో వివరించబడ్డాయి.

---

పుట సంఖ్య - 25, నాట్యశాస్త్రము - డా॥ పి.అప్పారావు.

కాగా భారతీయ విజ్ఞాన సర్వస్వంగా వెలసిన భరతముని నాట్యశాస్త్రం ప్రధాన గ్రంథంగానే కాక ప్రథమ గ్రంథంగా కూడా అయ్యింది.

ఈ నాట్యశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలను ఈ క్రింద పొందు పరచటం జరిగింది. వాటిని గమనించండి.

1. అభినయ దర్పణము :

ఇది శ్రీ విచిత్ర రాయవతంసచే రాయబడిన గ్రంథం. అసమగ్ర తాళపత్ర గ్రంథం. దీనిలో 28 పత్రాలున్నాయి.

దీనిలో నాట్యానికి సంబంధించిన విషయాలు తెలియజేసాడు.

ఈ గ్రంథం నుండి ఉదాహరణకు,

"క ॥ ఎనయ బతాకగ వేశయుగ, మునస్వస్తిక మొప్ప
రెండు భుజముల నిడినే
ఘన నారు కాంక్ష జూప గ, మనుహేమంతాభినయము
మదగజ యానా.

2. తాళదశాప్రాణ ప్రదీపిక :

ఇది శ్రీ గోవిందకవి తెలుగులో రాసిన 41 పత్రాల తాళపత్ర గ్రంథం. ఇది అసమగ్ర ప్రతి.

ఇది నాట్యశాస్త్రాన్ని గురించి తెలిపే గ్రంథం.

దీనిలో ఉదాహరణకు,

క ॥ మునపును పరువతనారద, మునినాముల చరితము
సమున్నత ఘనికిన్
ఘన కావ్యంబుగ నొనరిచి, తనకిచ్చిన ఘనుడవౌగదా
ప్రమదమున కృత పూర్వసుకవి గోవిందకవి.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 718.

తే ॥ బహువిధంబులయిన భరతశాస్త్రంబుల, లోన ముఖ్యమును ప్రధానమగును
నాదీ భరతముని మహానటప్రోక్తంబు, వెలయు దాని యందు విస్తరిలెను.

అని చెప్పాడు.

3. తాళదశా ప్రాణ లక్షణము :

ఇది తెలుగులో రాసిన 39 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

ఇది నాట్యశాస్త్రానికి సంబంధించిన గ్రంథం.

4. నాట్యవిషయము :

ఇది సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన 37 పత్రాల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

దీనిలో నాట్య విషయం గురించి రచయిత వివరించాడు.

ఈ గ్రంథం నుండి ఒక ఉదాహరణ,

అర్థం ॥ అంగుళ్యోని కుంచి తాంగుష్ఠః అంటే అంగుష్ఠ వేలును
ముడించేది. ససుష్ఠ ప్రసృతాయది, అంటే కడమ వేళ్ళు నిడుపుగా
చూచేది. సపతాకాకరః ప్రోక్తః, అంటే పతాకాహస్తమన బడును.
నృత్యకర్మ విచక్షణైః, అంటే నాట్యారంభానికి వచ్చునని యెరుంగుట''.

ఈ గ్రంథకర్త పేరు తెలియదు.

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 719
3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 720 - 721.
4. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 722 - 723.

5. <u>అభినయ దర్పణము</u> :

ఇది శ్రీ మాతృభూత కవి తెలుగులో రాసిన 44 పేజీల సమగ్ర కాగితపు ప్రతి.

ఇది మూడు ఆశ్వాసాల గ్రంథం. ఇందులో నృత్య లక్షణం, తాళ లక్షణం, పతాకాది హస్త లక్షణాల గురించి వర్ణించాడు.

ఉదాహరణకు,

"సప్త స్వరాలకు హస్త లక్షణాలు —
సీ. భానువారమునకు పద్మకరంబును
ఇందువారము కర్ధ చంద్ర కరము
అలభౌమ వారాన కా త్రిపతాకంబు
సౌమ్యవారానకు సందశంబు
దనరగ గురువారమునకును శిఖరంబు
వర ప తాకము భృగు వారమునకు
మరి ముష్టి హస్తంబు మందవారమునకు
చెలువొంది మిగులను చెన్ను మీరు".

6. <u>అభినయ దర్పణము (సటీకము)</u> :

ఇది తెలుగులోకి అనువదించిన 46 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం.

దీనిలో నాట్య విషయాలు చెప్పాడు.

---

5. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం: 2283

"పుష్పచాప ఇతి ॥ పుష్పాలు విల్లుగా గలవాడు, పువ్వులు అనే శబ్దానికు సందంశ హస్తమున్ను, విల్లు అనే శబ్దానికు,

ఉన్మత్తకంటక ఫల ప్రతియోగి బుద్ధ్యా
వైరంమ్మధాకురు చ మాపనసేన సాకం,
సంతోషసన్త్వ న భజన్తి భజంతి చేత్రాం
భ్రాంతా భజంతి సర్వసేతి జగత్ప్రవాదః"

అని రాయబడింది.

7. <u>తాళ విషయము</u> :

ఇది తెలుగులో రాసిన 63 పేజీల అసమగ్ర కాగితపు ప్రతి. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో నాట్యోపయోగమైన తాళ విషయం, శబ్దాలకు ఉదాహరణలతో సహా వివరించారు. ఈ ఉదాహరణ గేయాల్లో, తంజాపురాన్ని ఏలిన మహారాష్ట్ర రాజులు ప్రతాపసింహుడు, తులజేంద్రుడు, శరభోజీల గుణ సంకీర్తనలు ఉన్నాయి.

ఉదాహరణకు,

"ద్విజ రాజశేఖర తాళం, చేరుమానం, అలరిపు త్రికాలం,
ధంధంధం, తద్ధిమిత్త కిట్టతక్కి తద్ధంతాం తద్ధిమిట్టు కిట్టు తకిట! ధి!

త్రికాలం తీరుమానం —

---

6. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు, ఆర్.నం. 2484.

తగ్గి ధిగధిర్ఝుంతా తకధళంగు తకధికి తధింగిణతోం
తగ్గిధి గధిర్ఝుంతా తకగధి గధిర్ఝుంతా తకధళంగు
తకధికి తధింగిణతోం ధ దిగ్గి ''.

8• సప్తతాళ ప్రదీపిక :

ఇది తెలుగులోకి అనువదించిన 36 పత్రాల తాళపత్ర ప్రతి. ఇది అసమగ్రమైంది. గ్రంథకర్త వివరాలు దొరకలేదు.

భరతతాళ స్వరూపం గూర్చి దీనిలో కొంత వివరించారు. గ్రంథం ప్రారంభం, చివర్లో భరత విషయం, మధ్యలో ఇంద్రప్రోక్తమైన తాళ లక్షణాన్ని అర్జునుడు విరాట నగరంలో ఉత్తరకు బోధించినట్లుగా ఉన్న సప్తతాళ ప్రదీపిక అనే సంస్కృత గ్రంథాన్ని వ్యాఖ్యలో సహా అనువదించబడింది.

" నవ వినాయక తాళచర.
తియత్త - తాయిత్త - తయితయి తేయి తేయిత్త తేయిత్తత్తె తేయితేయిత్తత్తె
తేయితేయిత్త తేయితేయిత్త తేయిత్త తేయిత్త తేయిత్త తేయిత్తత్తె శ్రీ.

తేయితేయిత్త తేయిత్తత్తె తేయితేయిత్త తేయితేయిత్త తేయిత్త
తేయిత్త తేయిత్తత్తె.

శ్లో. విరాటనగరే రమ్యేవసన్నంతః పురేపురా ।
ఉత్తరామర్జునః ప్రాహ నమస్కృత్యపురందరమ్ ॥
ఉత్తరేపరితుష్టోస్మి భక్త్యాశుశ్రూష యాతవ ।
ప్రబ్రువేందోదితాంవక్ష్యే సప్తతాళ ప్రదీపికామ్ ॥

---

7• ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2540
8• ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్ నం. 810.

9. దక్షిణ దేశములు - నాట్యము :

ఇది శ్రీ తుమ్మలపల్లి సీతారామారావు తెలుగులో రాసిన 230 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో భారతీయ నాట్యకళ, నాట్యోదయం, భరతనాట్యం, నాట్యాభినయం, దక్షిణ రాజ్యాల్లోని నాట్య పద్ధతులు, నాట్యోపాంగాలు, గురించి వివరించాడు.

దీన్ని పూర్వ చరిత్ర, చరిత్ర, మధ్య చరిత్ర, ఆంగ్లేయులు అనే భాగాలుగా వివరించి రాశాడు.

10. అభినయ దర్పణము :

ఇది డా|| పి. శ్రీరామ అప్పారావు సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన 410 పేజీల గ్రంథం.

ఇది టీకా తాత్పర్యాలతో ఉంది. ఈ గ్రంథంలో నృత్యావతరణ, అభినయ భేదాలు, శిరోభేదాలు, దృష్టి భేదాలు మొదలైన అంశాలు వివరించాడు.

11. నాట్య శాస్త్రము - విశ్లేషణాత్మక అధ్యయనం :

ఇది డా|| పి శ్రీరామ అప్పారావు తెలుగులో రాసిన 192 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఇందులో కర్త-కాలం గ్రంథం, నాట్యోత్పత్తి, సర్వకాలిక సత్యాలు,

---

9. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం:7934
నం:7933
10. " " " " " "

భావాలు - రసాలు, రసనిష్పత్తి, ప్రకృతాలు - ప్రయోక్తలు, రూపకం - రచన, ధర్మ - వృత్తి - ప్రవృత్తి అనే విషయాలు వివరించాడు.

ఇందులో కొందరు శాస్త్రకర్తల గ్రంథాలు కూడ పేర్కొన్నాడు. అవి,

| | | |
|---|---|---|
| శిలాలి | - | కృశాకము, |
| మధ్య చవలుడు | - | నాట్యశాస్త్రం. |
| నందికేశ్వరుడు | - | అభినయ దర్పణము |

12. <u>ఆంధ్రుల నాట్య కళ</u> :

ఇది శ్రీ నటరాజ రామకృష్ణ తెలుగులో రాసిన 67 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఇందులో వివిధ నాట్య పద్ధతులు వివరించాడు. అవి, ఆరాధన నర్తన రీతి, నాట్యమేళం - ప్రచార నర్తన రీతి, నట్టువ మేళం - ఆస్థాన నర్తన రీతి, జానపదనర్తనలు, గిరిజనుల నర్తనలు, కోస్తా, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా నాట్యరీతులు అనేవి.

13. <u>కూచిపూడి - నాట్యమంజరి</u> :

ఇది శ్రీ యమ్. సాంబశివరావు తెలుగులో రాసిన 192 పేజీల గ్రంథం.

---

11. ఆంధ్రప్రదేశ్ కేంద్రగ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 34583
12. " " " " నం: 70171

ఇందులో నాట్యరీతులు, నాట్యశాస్త్ర అనుకరణలు, వాటి భేదాలు, అడవు విన్యాసం, జాతులు, నాట్యంలో రకాలు, మొదలైన అంశాలు ఉన్నాయి. ఇది నాట్యాన్ని నేర్చుకునే వారికి ఎంతో ఉపయోగపడుతుంది.

14. ఆంధ్రుల నృత్య కళ :

ఇది శ్రీ సప్పా దుర్గాప్రసాద్ తెలుగులో రాసిన 81 పేజీల గ్రంథం.

ఇందులో రకరకాల నృత్యాలను గురించి వాటి పద్ధతులను గురించి చెప్పాడు. వాటికి రేఖా చిత్రాలు కూడా ఇచ్చారు.

15. నృత్యజ్యోతి :

ఇది శ్రీ నటరాజు రామకృష్ణ తెలుగులో రాసిన 223 పేజీల గ్రంథం.

ఇందులో కాపాడవలసిన నాట్యనామాలు, బక్కుల నూకరాజు, వెన్నెల తిరిగితే నాథా, రారాదా మొర తిమ్మెంద్ర కుమారా, అమరసింహ వీరతనం, ప్రతాపసింహ, భరత నాట్యం - భాగవత సంప్రదాయాలు, ఆంధ్రుల నర్తన రీతులు, మన నాట్యశాస్త్రాలు, ప్రతాపరాయస్వామి - పరాకశలం మొదలైన విషయాలు ఉన్నవి.

16. నృత్యాంజలి :

ఇది నటరాజ రామకృష్ణ తెలుగులో రాసిన 221 పేజీల గ్రంథం.

---

13. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 5120
14. " " " " నం: 7753
15. " " " " నం: 173.3

ఈ గ్రంథంలో కళ, జాతీయ సంగీత కళ, ప్రాచీన నృత్య పద్ధతులు, దేవదాసి, శివతాండవం, భరతనాట్యం, కథక్, మణిపురి, కథాకళి మొదలైన అంశాలు వివరించాడు. ఇది 3 భాగాలుగా ఉన్నది.

17. కూచిపూడి - భాగవతము :

ఇది శ్రీ చింతలపాటి లక్ష్మీ నరసింహశాస్త్రి తెలుగులో రాసిన 362 పేజీల గ్రంథం.

ఈ గ్రంథంలో, కూచిపూడి, పగటి వేషాలు, భాగవతులు - పగటి వేషాలు, దేవదాసీలు, సిద్ధేంద్రయోగి - భాగవతులు, కూచిపూడి - నాట్యం - శైలి మొదలైన విషయాలు చక్కగా వివరించాడు.

18. అభినయము - ఆంధ్రనాట్యము :

ఇది శ్రీ నటరాజ రామకృష్ణ తెలుగులో రాసిన 158 పేజీల గ్రంథం.

ఇందులో ఆంధ్ర కళాకారుల పరిచయాలు వారి ముఖ చిత్రాలతో సహా ఇచ్చారు.

19. నాట్యసుందరి :

ఇది శ్రీ నటరాజ రామకృష్ణ తెలుగులో రాసిన 111 పేజీల గ్రంథం.

---

16. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఏసిసి. నం: 10108
17. " " " " " నం: 18250
18. " " " " " నం: 16860

ఇందులో నాయకాభినయం, సామాన్యనాయిక, అభిసారిక, వాసకసజ్జిక, విప్రలబ్ధ, విరహోత్కంఠిత మొదలైన విషయాలు వివరించారు.

20. <u>నర్తనవాణి</u> :

ఇది శ్రీ నటరాజ రామకృష్ణ తెలుగులో రాసిన 221 పేజీల గ్రంథం.

ఇందులో మండపేట నాట్యకళా విశిష్టత, కాళహస్తి నాట్య సంప్రదాయం, కథక్ నృత్యం, కథాకళి, ఒడిస్సీ మొదలైన నాట్యాల గురించిన వివరణ ఉంది.

21. <u>కూచిపూడి కళాసాగరము</u> :

ఇది శ్రీ వేమావ్రి చిదంబర దీక్షితులు తెలుగులో రాసిన నాట్యశాస్త్ర గ్రంథం.

ఇందులో భరతముని నాట్యశాస్త్రం, నందికేశ్వరుని అభినయ దర్పణం, జయసేనాని నృత్య రత్నావళి, భరత కల్పలతా మంజరి, మృదంగ తత్వం మొదలైన శాస్త్ర గ్రంథాల సారాంశం ఇచ్చారు.

22. <u>స్త్రీకాభినయం</u> :

ఇది పి.యస్. అప్పారావు తెలుగులో రాసిన 596 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

---

19. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 10707
20. " " " " " నం: 7754
21. " " " " " నం: 70177

ఇది ప్రధానంగా భరతముని నాట్యశాస్త్రంలోని అంశాలను ఆధారం చేసుకుని, ఇతర లాక్షణికులు చెప్పిన విషయాలు కూడ దృష్టిలో పెట్టుకుని అవసరమైన చోట్ల వాటికి ఉదాహరణలిస్తూ, రాసిన గ్రంథం. ఇందులో సాత్వికాభినయం, వివరం, నాయకులు, నాయికలు, భావాలు, అనుభావాలు, స్థాయీ భావాలు, వ్యభిచార భావాలు, రసాలు, రసమీమాంస అని పది భాగాలుగా విభజించి వివరించారు.

23. <u>సప్తతాళాత్మక ఈశ్వర విజయము : ప్రకరణము</u> :

ఇది శ్రీ డి.వేణుగోపాల్ తెలుగులో రాసిన 48 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఇందులో తాళప్రక్రియలు, వాటి విశేషాలు క్లుప్తంగా వివరించారు. సాంప్రదాయమైన తాళాలు, అంగ సంజ్ఞలతో అవగాహన చేసుకోవటమే కాక వివిధ తాళాల్లోని లక్షణ రచనలు నాట్యం నేర్చుకునే వారికి ఉపయోగపడటమే కాక ప్రదర్శన యోగ్యమైనవిగా ఉన్నాయి.

24. <u>మనము - మన నృత్యాలు</u> :

ఇది శ్రీ పోలవరపు కోటేశ్వరరావు తెలుగులో రాసిన 147 పేజీల గ్రంథం.

ఇందులో నృత్యం పుట్టుక మొదలుకొని తెలుగునాట ఈ కళ పొందిన బహుముఖ వికాసం వరకు ఉన్న విశేషాలు చాలా అందంగా చెప్పారు.

---

22. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం:5166
23. " " " " " నం: 27245
24. " " " " " నం: 6994

25. <u>దక్షిణ దేశములు - నాట్యము</u> :

ఇది శ్రీ తుమ్మలపల్లి సీతారామారావు తెలుగులో రాసిన 230 పేజీల గ్రంథం.

ఇందులో నాట్యకళ మనదేశంలో ఎప్పుడు, ఎలా పుట్టింది, ఎలా వృద్ధి పొందిందీ వివరించారు. అంతేకాక ఏయే రాజులు ఈ నాట్యకళను పోషించారో, వారి ఆదరణలో ఎలా ప్రసిద్ధి చెందినదో మొదలైన విషయాలు కూడ చర్చించారు.

26. <u>నృత్య రత్నావళి</u> :

దీన్ని సంస్కృతంలో జాయసేనాపతి రచించగా శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ తెలుగులోకి అనువదించారు. ఇది 448 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో నృత్య ప్రశంస, నాట్య లక్షణాలు, చతుర్విధాభినయాలు, శిర లక్షణాలు, శిరో భేదాలు , రస దృష్టులు, స్థాయి దృష్టులు, సంచారి దృష్టులు, దంత కర్మాలు, హస్త లక్షణాలు, కరణ ప్రయోగ రహస్యం, కరణ లక్షణాలు మొదలైన అనేక ఆసక్తికర విషయాలు 8 అధ్యాయాల్లో వివరించారు.

27. <u>దాక్షిణాత్య నాట్యము</u> :

ఇది శ్రీ ముట్నూరి సంగమేశం తెలుగులో రాసిన 192 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

---

25. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 793.3
26. " " " " " నం: 793.3

ఈ గ్రంథంలో రచయిత, ఆదిమ నటీ నటులు, నాట్యోత్పత్తి, నాట్యకళా చరిత్ర, దక్షిణ దేశంలో నాట్యం, నాట్య లక్షణం, అభినయం, భరతనాట్యం, నాట్య వాఙ్మయం మొదలైన అంశాలను విపులంగా చర్చించారు.

28. నాట్యశాస్త్రము (విశ్లేషణాత్మక అధ్యయనం) :

ఇది శ్రీ వీణంగి శ్రీరామ అప్పారావు తెలుగులో రాసిన 192 పేజీల నాట్యశాస్త్ర గ్రంథం.

ఇందులో నాట్యోత్పత్తి, భావాలు, రసాలు, రసనిష్పత్తి, రూపకాలు, రూపకరచన, ఆహార్యాభినయం, ఆంగికాభినయం, వాచిక, సాత్త్వికాభినయం, నృత్యాలు మొదలైన విషయాలు వివరంగా ఉన్నాయి.

---

27. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 2098
28. " " " " " నం: 7933

ఏడవ అధ్యాయం

# యోగశాస్త్రం

''యోగేన చిత్తస్య పదేన వాచాం మలం శరీరస్య చ వైద్యకేన ।
యో పా కరోత్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రాంజలిరానతో స్మి ॥

యోగం ద్వారా మనోదోషాలను, వ్యాకరణం ద్వారా శబ్దదోషాలను, ఆయుర్వేదం ద్వారా శరీర దోషాలను తొలగించిన పతంజలిని స్మరిస్తూ చెప్పిన శ్లోక మిది. పతంజలి వ్యాకరణము, వైద్యంతో పాటు యోగశాస్త్రాన్ని కూడ రచించాడని దీనివల్ల తెలుస్తుంది.

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి రూపమైన అష్టాంగ యోగం తన యోగదర్శనము' లో సూత్రీకరించిన పతంజలి మహాశయుడు మానవ శ్రేయస్సుకై ''మహాభాష్యాన్ని', ''చరక సంహిత'' ను కూడా రచించాడు.

భగవద్గీతలో, 'సమత్వం యోగః' అని, 'కర్మసుకౌశలం యోగః' అని ఉంది. ఒక పనిని అత్యంత నైపుణ్యంతో చేయుటమే 'యోగం'. అభ్యాసం వల్ల, ఏకాగ్రత వల్ల, ఆ పనిని అత్యంత సామర్థ్యంతో నెరవేర్చవచ్చు. సుఖదుఃఖాలను, శీతోష్ణాలను, మానావమానాలను సమానంగా సహించటమే యోగం అన్నారు.

'పతంజలి', ''చిత్తవృత్తి నిరోధమే యోగం'' అన్నాడు. అంటే ఇంద్రియాలను అనుసరించి, పదార్థంతో లగ్నమైన చిత్త వృత్తులను (మనో వ్యాపారాలను) నిరోధించటమే 'యోగం'. ప్రాణశక్తి అనే బంధం ద్వారా చిత్తాన్ని నిరోధింప వీలౌతుంది.

సృష్టిలోని ఎనభై నాలుగు లక్షల జీవరాశులన్నింటిలో మానవ జన్మ ఉత్తమమైంది. నిద్ర, భయం, మలమూత్ర విసర్జన అనేవి అన్ని ప్రాణులకు సామాన్య విషయాలు. కాని నియమ నిబద్ధ జీవితం పశుపక్ష్యాదులకు ఉండదు. కేవలం మానవులకే అలాంటి స్పృహ ఉంది కాబట్టి బుద్ధి విషయంలోనే మిగిలిన ప్రాణులకన్న మిన్నగా ఎంచబడుతున్నాడు.

మానవుడు సాధించాల్సిన నాలుగు రకాల పురుషార్థాలు ధర్మార్థ కామ మోక్షాలు. వీటి సాధనకు ఆరోగ్యమే మూలం. (ధర్మార్థ కామ మోక్షాణామ్, ఆరోగ్యం మూలముత్తమమ్). ఆరోగ్యమే మహాభాగ్యమన్నట్లుగా ఆరోగ్యవంతులే పురుషార్థా లను సాధించగలరు. ధర్మసాధనాల్లో శరీరమే మొదటి సాధనం. శరీర మాద్యంఖలు ధర్మ సాధనమ్ అని అభియుక్తోక్తి.

మానవజన్మ దుఃఖకారణమైంది కాబట్టి మానవుడు మోక్ష ప్రాప్తికై పాటుపడుతున్నాడు. అందుకే ప్రతి మానవుడు ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ, అర్థాన్ని సంపాదించుకుని, న్యాయమైన (ధర్మబద్ధమైన) కామసుఖాలను నెరవేర్చుకుని మోక్షసాధనకు కృషి చేయాలని శాస్త్రాలు చెప్తున్నాయి.

క్రూర మృగాలు, విషసర్పాలు, సాటి ప్రాణుల వల్ల కలిగేవి భౌతిక దుఃఖాలు. వీటిని నివారించటానికి మానవుడు కొంత శ్రమపడవలసి వస్తుంది. ఇంక అనారోగ్యం వల్ల శరీరంలో కలిగే మానసిక దుఃఖం ఆధ్యాత్మికం.

ఇరవై నాలుగు తత్వాలతో ఏర్పడిన మానవ దేహాన్ని తెలుసుకుని ఆధ్యాత్మిక దుఃఖ నివారణకు పూనుకోవాలి. శరీరంలోని జ్ఞానేంద్రియాలు ఐదింటిని, (కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మం) కర్మేంద్రియాలు ఐదింటిని (కాళ్ళు, చేతులు, నోరు, గుదం, జననేంద్రియం) ఉపయోగించి మనం ఆయా విషయాలను గ్రహించగలుగుతున్నాం. కాని వాటి విషయాలు సూక్ష్మాలు. వీటికంటే మనసు సూక్ష్మమైంది. మనసు కంటే బుద్ధి, బుద్ధి కంటే ఆత్మ సూక్ష్మమైనవి. అలాంటి ఆత్మలో విస్తరించి ఉన్న పరమాత్మతత్వం అత్యంత సూక్ష్మం. నిగూఢమైన ఆధ్యాత్మిక విషయాన్ని గ్రహించటానికి నిత్యసాధన అవసరం.

మోక్ష సాధకులకు యోగసాధన అవసరం. ఈ యోగ సాధన చేసేవారు మూడు రకాలుగా ఉన్నారు. ఇహలోక సుఖాల ప్రమేయం లేకుండా కేవలం మోక్ష

ప్రాప్తి కోసం యోగ సాధన చేసేవారు కొందరైతే, ఆరోగ్యమే ప్రధానమని శారీరక, మానసిక ఆరోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడు కోవటానికి ఆసనాలను అభ్యాసం చేసేవారు కొందరు. ఇక తాత్కాలిక ఉపశమనం కోసం కేవలం వ్యాధి నివారణే ధ్యేయంగా ఆసనాలు అభ్యసించే వారు మరికొందరు. ప్రయోజనం ఏదైనప్పటికి యోగాసనాలు, యోగ వ్యాయామాలు. అన్ని రకాల వారికి మేలు కలగజేస్తాయి.

1. <u>యోగ విషయము:</u> ఇది తెలుగులో 34 పత్రాల సమగ్ర తాళపత్రగ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు దొరకలేదు.

ఈ గ్రంథంలో యోగ వేదాంత విషయాలకు సంబంధించిన విషయాలు పాటల రూపంలో చెప్పబడ్డాయి.

ఉదాహరణకు ఒక పాట గమనించండి.

''భక్తురాల యిటురమ్మననుచే
పట్టి పిలుకుకొనెనే
రక్తియైన సంసారము విడిచి వి
రక్తి బొందుమనునే - భక్తి
.....................
జలజనయన యిది శాంభవి ముద్రకు
జనన స్థలమనునే
కలికిరోయున్మని యనుముద్రకు సం
కలిత భూమియనునే ।భక్తు॥

ఎల్లలోకముల నిండి వెలంగెడు
యెరుకేనేవనునే
సలలిత హృత్క మలాంతరంగమున
సౌఖ్యమొందుమనునే ॥భక్తు॥

2. యోగదర్శన విషయము : ఇది తెలుగులో 41 పేజీల అసమగ్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామవివరాలు గాని తెలియరావు.

ఇది చాలా పురాతనమైన శివయోగ గ్రంథం కావచ్చు. ఈ గ్రంథం స్కంధాలనే పేర విభజింపబడింది. మూడవ స్కంధానికి విమర్శ స్కంధమని, నాల్గవ స్కంధానికి విభూతి స్కంధమని పేర్లు. సంస్కృత శ్లోకాల్లో చెప్పబడిన విషయాలు ఇందులో తెలుగులో వివరింపబడ్డాయి. ఈ వివరణ రీతికి ఒక ఉదాహరణాన్ని గమనించండి.

''రవిసోమేతి, సూర్యుడు చంద్రుడు మెఱుపు వజ్రాయుధం, మేఘం, బడబాగ్ని సముద్రం గుహలు అరణ్యముల చాతను దృఢంగా భావింపబడిన ఆత్మ భావాల చాతను, యోగి ఆయా కర్మను నిరూపిస్తున్నాడు.

యాదేవతేతి —

గణపతి, సరస్వతి, హరిహరాదులు మొదలుగా గలిగినటువంటి యే దేవతలు లోకాలను చేతిలో ఆయా కార్యాలను సాధించవలెననే ఇచ్ఛకలవార్లకు ఆసాధనేచ్ఛయందు సిద్ధులు చెప్పుచున్నారు.

ధారణేతి —

ధారణ అనగా పృథివి సంగ్రహలక్షణ అనగా అప్పు పాకు లక్షణ {?} అనగా తేజసు వ్యూహలక్షణ అనగా వాయువు ప్రతిఘాత లక్షణ అనగా

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు. ఆర్.నం. 2645.

ఆకాశము ఏత్మై: పంచభూత్మై: ఈ పంచభూతముల చేత ఉత్తమ తమ యందు ఉండే అహంతల చేతను ప్రత్యహంతను దృఢ మాత్మత్వంగా అనుసంధానము చేతను యోగికి యిష్టమయిన క్రియలు జరుగుతున్నవి.

ఇతి తన్మాత్రేతి —

పంచతన్మాత్రలు 5, కర్మేంద్రియాలు 5, జ్ఞానేంద్రియాలు 5, మనస్సు, బుద్ధి, అహంకారం, ప్రకృతి, పురుషుడు 7 ఈ తత్వాలందు పూర్వోక్త ప్రకారమయిన సాధన కలిగిన పురుష డు ఆయా తత్వ సిద్ధులను పొందును.

3. <u>యోగతారావళి</u> : ఇది శ్రీలోకారెడ్డి కుమారార్యుచే సంస్కృతం నుండి తెలుగులోకి పద్యరూపంలో అనువదింపబడిన 7 పేజీల సమగ్ర తాళ పత్ర గ్రంథం. గ్రంథకర్త తన ప్రతి విలేఖనం చివరలో ఇది సంస్కృతానికనువాదమని చెప్పుకున్నాడు.

ఇందులో లయ యోగాలలో ముఖ్యమైన నాదాను సంధానం గూర్చి వివరించబడింది.

ఈ గ్రంథం నుండి ఒక పద్యాన్ని గమనించండి.

'' క. పవనము నెలయేడి గతిన్
జవనమునన్ బ్రహ్మరంధ్ర సంగతమగుచో
శ్రవణాతీతంబగు నొక
రవము వినంబడును నదియె ప్రాణ్యం బనఘా ! ''

4. <u>యోగామృతం</u> : ఇది శ్రీ పి. సుదర్శన్ రెడ్డి తెలుగులో రాసిన 152 పేజీల పుస్తకం.

ఇందులో యోగ సాధన ఆవశ్యకత, అష్టాంగయోగం, యోగాసనాల అభ్యాసానికి సంబంధించిన సాధారణ నియమాలు, యోగాసనాలు,

---

2. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2172.
3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 2171.

యోగ సూక్ష్మ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, బంధాలు - ముద్రలు, ష షట్క్రియలు, ప్రాణాయామం ఫోటోలతో సహా వివరించబడ్డాయి.

మలక్ యోగకేంద్రం, బరువు పట్టిక, సమతుల ఆహార పట్టిక , శక్తి, వినియోగం, ఆరోగ్యవంతుల బ్లడ్ ప్రెషర్, ఆరోగ్యవంతుల నాడీ స్పందన, పళ్ళలో, పాలలో పోషక పదార్థాలు, కాయగూరల్లో పోషక పదార్థాలు, ఆకు కూరల్లో పోషక పదార్థాలు, యోగచికిత్స, 15 నిమిషాల్లో, యోగశిక్షణ, 30 నిముషాల్లో యోగశిక్షణ, 60 నిముషాల్లో యోగ శిక్షణ అనే అంశాలు అనుబంధంగా ఇచ్చారు.

5. <u>యోగాసనములు</u> : ఇది శ్రీ లంక సూర్యనారాయణ రాసిన 189 పేజీల యోగశాస్త్ర గ్రంథం.

ఇందులో వజ్రాసనం, ముక్తాసనం, గుప్తాసనం, స్వస్తి ఆసనం సుఖాసనం, సమాసనం, బద్ధ పద్మాసనం, ఉత్థిత పద్మాసనం, జానుబద్ధ ఉత్థితాసనం, కుక్కుటాసనం, హస్తపాదాసనం మొదల్గైన 107 ఆసనాలు తెల్పారు. వాటికి తగిన రేఖా చిత్రాలు కూడ ఉన్నాయి.

6. <u>హఠయోగ ప్రకాశిక</u> : ఇది శ్రీ ధూళిపాళ రామమూర్తి, తెలుగులో రాసిన 184 పేజీల యోగశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో స్వస్తి సనం, సమాసనం, కూర్మాసనం, పశ్చిమోత్తా నాసనం, మయూరాసనం, పద్మాసనం, సర్వాంగాసనం, శలభాసనం, ఏకపాదాసనం మొదల్గైన ఆసనాలు తెల్పారు.

ఇవేకాక హఠయోగం - జ్యోతిర్దర్శనం హఠయోగం - దాని ప్రభావం అనే విషయాలు కూడా ఇందులో వివరింపబడ్డాయి.

---

4. యోగామృతం - పి. సుదర్శన్ రెడ్డి. ముద్రణ : 1994.

5. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం : 71784

6. " " " " నం : 46655

ఎనిమిదవ అధ్యాయం

# ఖగోళ శాస్త్రం

ఖగోళశాస్త్రం :-

విశ్వంలో మనం ఉంటున్న భాగాన్ని 'సూర్యకుటుంబం' అంటారు. దీన్లో సూర్యుడు, భూమి, చంద్రుడు, ఇతర గ్రహాలు, వాటి ఉపగ్రహాలు, గ్రహశకలాలు, తోకచుక్కలు, ఉల్కలు ఉన్నాయి. సూర్యకుటుంబానికి చాలా దూరంలో సూర్యుణ్ని పోలిన నక్షత్రాలున్నాయి. ఇవి ఒంటరిగా గాని, జంటగా (అరుంధతి) గాని, గుంపులు (కృత్తిక)గా కాని ఉంటాయి. ఇవి లెక్కకు మించిన సంఖ్యలో ఉన్నాయి. నక్షత్రాల మధ్య ప్రదేశం అతి పలుచగా, వాయువు, ధూళితో ఉంటుంది. దీన్నే నక్షత్ర అంతరాళ పదార్థం (Interstellar matter) అంటారు. రాత్రిపూట నిర్మలాకాశంలో అర్ధవృత్తాకారంలో ఉన్న తెల్లని మేఘవర్ణపు చారను 'పాలపుంత' అంటారు. ''కంటికి కనిపించే నక్షత్రాలు, సూర్యుడు, నెబ్యులాలు అన్నీ పాలపుంతలోని భాగాలే. ఇందులో సుమారు నూరు బిలియన్ల ($100 \times 10^9$) నక్షత్రాలున్నాయి. ఈ నక్షత్ర సముదాయాన్ని 'మన జ్యోతిర్విశ్వం' (Galaxy) లేక 'పాలపుంత' అంటారు. విశ్వంలో ఇలాంటి జ్యోతిర్విశ్వాలు కోటానుకోట్లున్నాయి.[1]

ఈ విధంగా ఖగోళ విజ్ఞానశాస్త్ర పరిధి అనంతమని తెలుసుకోవచ్చు. భౌతిక, రసాయనిక శాస్త్రాల్లా ఖగోళశాస్త్రంలో ప్రయోగాలు చేసి సిద్ధాంతీకరించటం ఉండదు. ఖగోళ మూర్తుల అవలోకనం మీదనే ఖగోళశాస్త్రం ఆధారపడి ఉంటుంది. ఖగోళశాస్త్రంలోని ప్రయోగాలు నక్షత్రాల ఉపరితలం మీద, వాటి కేంద్రాల వద్ద నక్షత్రాల మధ్య ప్రదేశాల్లో జరుగుతాయి. ఈ ప్రయోగాలన్నీ భూమ్మీద చేయటానికి వీలుపడదు. ఖగోళశాస్త్ర పరిశోధనలు చాలావరకు భౌతికశాస్త్ర పురోభివృద్ధికి తోడ్పడతాయి. ''నక్షత్రాలనుండి వికిరణమయే శక్తికి మూలం. ''తాప కేంద్రక ప్రక్రియ''

---

1. పుట. 995. విజ్ఞానదీపిక - సం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, ముద్రణ. 1984.

ఈ శతాబ్దం మొదటినుంచి ఖగోళశాస్త్రజ్ఞులు పెద్ద దూరదర్శినుల సహాయంతో గ్రహాలు ముఖ్యంగా సూర్యుని గురించి నెబ్యులాలు, జ్యోతిర్విశ్వాల స్వభావాల గురించి తెలుసుకోవటానికి అన్ని దేశాల్లోను పరిశోధనలు జరుపుతున్నారు. నక్షత్రాల నుంచి వైజ్ఞానిక సమాచారాన్ని, దృశ్యకాంతిలోనే కాక విద్యుదయస్కాంత వర్ణపటం (Electromagnetic Spectrum) లోని అన్ని తరంగ దైర్ఘ్యాల నుండి సేకరించటం మొదలు పెట్టి గత రెండు దశాబ్దాలుగా ఖగోళశాస్త్రంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు ప్రవేశపెట్టబడ్డాయి.

అంటే మనమిపుడు సంపూర్ణ తరంగ ఖగోళశాస్త్ర యుగంలో నివసిస్తున్నా మనటంలో అతిశయోక్తి లేదు.

తొలిరోజుల్లో, మానవులు ఆకాశాన్ని చూసినపుడు, వారికి గ్రహాలు కనిపించాయి. ఇవి రోజురోజుకు తమ ఉనికిని మారుస్తుంటే, నక్షత్రాలు మాత్రం స్థిరంగా ఉన్నాయి. అందుచేత కుతూహలం కలిగిన మానవుడు ఆకాశాన్ని అంటే విశ్వాన్ని పరిశీలించటం మొదలు పెట్టాడు. గ్రహాలు తిరుగుతూ నక్షత్రాలు తిరగకపోవటం వల్ల, గ్రహాలు, వాటి కదలికలు భూమిమీద ఉన్న వారి జీవితాలను నడిపిస్తాయనే నమ్మకం కలిగింది. ఈ నమ్మకమే ఫల జ్యోతిషానికి (Astrology) దారి తీసింది. ఈ విధంగా ఖగోళవిజ్ఞానశాస్త్రానికి, ఫల జ్యోతిషానికి సంబంధం ఉంది. అప్పుడు గ్రహాలపై పరిశోధనా ఫలితంగా తరువాత కాలంలో కెప్లరు, న్యూటనులు అనేక సిద్ధాంతాలు చేయటానికి వీలైంది.

మనపూర్వులు సూర్యుణ్ణి, చంద్రుణ్ణి కూడా గ్రహాలలో చేర్చి లెక్కించారు. కాని ఆధునిక విజ్ఞాన పరిశోధనలవల్ల సూర్యుడు కేంద్రస్థానమని, భూమికూడా ఒక గ్రహమని, చంద్రుడు దానికి ఉపగ్రహమని నిర్ణయించటమైంది. ప్రాచీనులు రాహు కేతువులు అనే ఛాయాగ్రహాలను పేర్కొనగా నేటి ఖగోళశాస్త్రంలో వాటి ప్రసక్తి కనిపించదు.

అని తెలిసిన తరావాత హైడ్రోజన్ బాంబు తయారయిం ది.''[1] రాకెట్లు, కృత్రిమ ఉపగ్రహాల ప్రయోగాలు ఖగోళ విజ్ఞానం లేకపోతే జరిగేవి కావు.

సూర్యుడు, దాని చుట్టూ తిరుగుతున్న గ్రహాలు, వాటి ఉపగ్రహాలు తోకచుక్కలు, ఉల్కలు, గ్రహశకలాలు (Asteroids) వీటన్నిటి సముదాయాన్ని సౌరకుటుంబం అంటారు. ఇందులో ఇంతవరకు తెలిసికొన్న గ్రహాలు తొమ్మిది. అందులో బుధుడు (Mercury) శుక్రుడు (Venus) కుజుడు (Mars) గురుడు (Jupiter) శని (Saturn) అనే ఐదు గ్రహాలు. ఇవి కంటికి కనబడటంచేత వీటిని పూర్వీకులే కనిపెట్టారు. భూమికూడా సౌరకుటుంబంలో చేరిన గ్రహమని ఆధునికులు కనుగొన్నారు. ''క్రీ.శ. 1609లో ఖగోళ దర్శిని నిర్మించబడిన తరావాత సూర్యునినుండి శనిగ్రహం కన్న ఎక్కువ దూరంలో ఉన్న గ్రహాలు కనిపెట్టబడ్డాయి. క్రీ.శ. 1781లో యురేనస్ (Uranus) , క్రీ.శ. 1846లో నెప్ట్యూన్ (Neptune) క్రీ.శ. 1930లో ప్లూటో (Pluto)అనే మూడు గ్రహాలు కనిపెట్టబడ్డాయి.[2]

గ్రహాలన్నీ తమచుట్టూ తాము తిరుగుతూ, సూర్యునిచుట్టూకూడ తిరుగుతుంటాయి. ఇంతవరకు సౌరకుటుంబంలో కనుగొన్న ఉపగ్రహాలు 32. బుధుడు, శుక్రుడు, ప్లూటో అనే గ్రహాలకు ఉపగ్రహాలు లేవు. గురు గ్రహానికి పన్నెండు, శని గ్రహానికి పది, యురేనస్ గ్రహానికి ఐదు, నెప్ట్యూన్ గ్రహానికి రెండు, కుజ గ్రహానికి రెండు, భూమికి ఒకటి ఉపగ్రహాలున్నాయి.

---

1. పుట. 997. విజ్ఞానదీపిక - . సం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, ముద్రణ. 1984.

2. పుట. 1014 - 1015, విజ్ఞానదీపిక - సం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, ముద్రణ, 1984.

## 1. ఖగోళ స్వరూపము :-

ఇది అసమగ్ర తెలుగు ఖగోళశాస్త్ర తాళపత్ర గ్రంథం. గ్రంథకర్త నామ వివరాలు లేవు.

ఈ గ్రంథంలో ఆధార కక్ష్యలు, స్వస్తికాలు, నక్షత్రకక్ష్య, అహోరాత్ర వృత్తాలు, క్రాంతి, పరమప్రకాశం, భూగోళం, వ్యోమకక్ష్య, జ్యోతిశ్చక్రం మొదలైన ఆకాశగోళానికి సంబంధించిన విషయాలు ఉన్నాయి.

స్వరూపాన్ని తెలుసుకోవడానికి ఇందులో నుండి మనకు ఈ క్రింది వాక్యాలు గమనించండి.

ఆధారకక్ష్యలు : భూచక్రము రెండు ఆధారకక్ష్యలతో జేరికొని యున్నది. ఆ కక్ష్యలలో నొక్కటి యూర్ధ్వాధో ధ్రువాలకు సంబంధించి చక్రవాళ పర్వతము యొక్క పూర్వ పశ్చిమ దిక్పార్శ్వముల గుండా నిర్గమించి చేరి యున్నది.

రెండవదియు నూర్ధ్వాధో ధ్రువల సంబంధించి చక్రవాళ పర్వతము యొక్క దక్షిణోత్తర పార్శ్వముల గుండ నిర్గమించి చేరి యున్నది.

విరక్ష దేశమున బట్టి వ్యవహరించిన పక్షమందు ధ్రువలు దక్షిణోత్తరులౌటవల్ల నక్షత్రకక్ష్య పూర్వపశ్చిమాయత మౌచున్నది. ఇదేతీరున నితర స్థలములయందు నూహింపదగినది.

---

1. ఆర్.నెం. 306 ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు.

తొమ్మిదవ అధ్యాయం

# కామశాస్త్రం

<u>కామశాస్త్రం - నిర్వచనం</u> :

కామం అంటే భౌతిక అవయవాల ద్వారా పొందే ఒకానొక శృంగార ప్రక్రియ. అంటే నూతన సృష్టికోసం ఆడ, మగ సంగమించడం. మానవ ప్రాణికోటి పంచేంద్రియాల ద్వారా కామం రుచి చూస్తోంది. ఆ కామం రసాస్వాదన ద్వారా సకల జీవరాసులు ఆనందాన్ని పొందుతాయి. ఇది అవసరం, అనుసరణీయం. కొన్ని జంతువులు కొన్ని కొన్ని ఋతువుల్లో సంగమిస్తే, మానవుడు అన్నికాలాల్లో కామ వాంఛకు లొన్నె, తృప్తిని, ఆనందాన్ని పొందుతాడు. ఇది ప్రకృతి మానవుడికి ప్రసాదించిన దివ్యవరం. పంచేంద్రియాల ద్వారా ఒక వ్యక్తి, మరొక వ్యక్తితో పంచుకునే సౌఖ్యాన్నే 'కామం' అనవచ్చు. ఆ కోర్కెను జయప్రదం చేసే బాధ్యత పంచేంద్రియాలకు సృష్టి కల్పించింది. పంచేంద్రియాలంటే కన్ను - ముక్కు - చెవి - నాలుక - చర్మం. ఈ ఐదింటి ప్రణయబంధమే 'కామం.'

కామశాస్త్రం అనగానే వాత్స్యాయనుడు గుర్తుకువస్తాడు. ఈయన సంస్కృతంలో రాసిన 'వాత్స్యాయన కామ సూత్రాలు' ప్రసిద్ధి చెందిన గ్రంథం. అసలు ఎవరీ వాత్స్యాయనుడు ? అతని జీవితకాలం, అతని విశేషాలు నేటికీ వివాదాస్పదమే.

కొందరు క్రీ.పూ. 150 సంవత్సర ప్రాంతం వాడని, కామసూత్రాలకు అతడే ఆద్యుడని అంటారు. మరికొందరు క్రీ.శ. 3వ శతాబ్దికి చెందిన వాడంటారు. కొందరు వాత్స్యాయనుని కన్నా ముందే కామసూత్రాలు రాయబడ్డాయంటారు. ఆదివారిలో మహాదేవుని శిష్యుడయిన ''నంది'' ఈ కామసూత్రాలపై వెయ్యి అధ్యాయాలు రాశాడట (?).

''నంది'' రాసిన కామసూత్రాల్ని ఐదు వందలకు, ఉద్దాలకుని పుత్రుడు 'శ్వేతకేతి' సంక్షిప్తీకరించాడు.

'శ్వేతకేతి' 500 అధ్యాయాల్ని, దక్షిణ ఢిల్లీ వాసి బాభ్రవ్యుడు 150 అధ్యాయాలకు కుదించాడట.

ఈ శాస్త్రానికి సంబంధించి పరిశోధనలో లభించిన గ్రంథాలు కొన్నిందిని పరిశీలిద్దాం.

1. కళాశాస్త్రము[1] : ఇది కొక్కోక రతిరహస్యం నుంచి కామశాస్త్ర విషయాలను గ్రహించి ఆలూరి పురుషోత్తమ కవి తెలుగులో రాసిన గ్రంథం.

2. కామ వాంఛ[2] : ఇది రాంషా మరియు శిరీషలు రాసిన గ్రంథం.

ఈ గ్రంథంలో భావప్రాప్తి, ప్రేరణ, వ్యభిచారం, కామోద్రేకం, జడురాలు, నిషేధముద్ర, వాంఛ లేకపోవటం, జడత్వానికి కారణాలు, సాంబంధికం, మరికొన్ని కారణాలు, యథామాతా తథాసుతా, మానసిక - భౌతిక కారణాలు, దురభ్యాసాలు, హిస్టీరియా, మగవాడి దోషం, విషాద రాత్రులు, స్వజాతి సంపర్కం, నపుంసక పురుషులు, యవ్వనం, భర్త దగ్గరే జడత్వమా ? ఇటువంటి విషయాలు విపులంగా వివరించాడు.

3. కామ కళానిధి[3] : ఇది కొక్కోకుని రతి రహస్యాన్ని అనుసరించి నెల్లూరి శివరామ కవిచే పద్యరూపంలో రాయబడిన సమగ్ర కాగితపు ప్రతి. దీనిలో మూడు ఆశ్వాసాలున్నాయి.

4. సెక్సు క్లినిక్ : ఇది డా॥ జి.సమరం తెలుగులో రాసిన 232 పేజీల కామశాస్త్ర గ్రంథం.

ఇది రెండు భాగాల నవల. డాక్టరుగా తన దగ్గరకు చికిత్స కోసం వచ్చే వారిని దృష్టిలో పెట్టుకుని, తన అనుభవాలను కూడ కలిపి కొంత భావుకత, కొంత వాస్తవికత కలిపి ఈ రచయిత రాశాడు. ఇందులో నిత్య జీవితంలో జరిగే లైంగిక విషయాలు రాశాడు.

---

1. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 460.
2. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 24430
3. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 320.

మొదటి భాగంలో అపోహలు, అనుమానాలతో జీవితాన్ని దుర్భరం చేసుకున్న వారి మానసిక పరిస్థితిని వివరించాడు. రెండో భాగంలో ఆ సమస్యలకు పరిష్కార మార్గాన్ని సూచించాడు.

5. <u>కుటుంబ నియంత్రణ - పద్ధతులు</u>: ఇది డా॥ జి.సమరం తెలుగులో రాసిన 212 పేజీల గ్రంథం.

ఇందులో రచయిత గర్భనిరోధక మాత్రలు, నిరోధ్, లూప్, డయా ఫ్రం, వేసక్టమి, ట్యూబెక్టమి వంటి ఆధునాతన పద్ధతులను సమగ్రంగా విశ్లేషించాడు.

6. <u>గర్భధారణ - సుఖ ప్రసవం</u>: ఇది డా॥ జి. సమరం తెలుగులో రాసిన 188 పేజీల కామశాస్త్ర గ్రంథం.

ఇందులో పెళ్ళి అయిన తర్వాత ఎంతకాలానికి గర్భం వస్తుంది, గర్భం రాకపోవటానికి గల కారణాలు, గర్భం రావటానికి సరైన వయస్సు, ఎవరికి, ఎప్పుడు గర్భం వస్తుంది ? గర్భం రావటానికి వీర్యకణాల సంఖ్య ముఖ్యమా? గర్భం వచ్చిందీ లేనిదీ తెలియటానికి రెండు చుక్కల మూత్రం చాలు, సిఫిలిస్ వల్ల గర్భస్రావాలు జరుగుతాయి.అందువలన సిఫిలిస్ ఉంటే ఏం చేయాలి ? మొదలైన ప్రశ్నలకు సమాధానాలు వివరించాడు.

7. <u>రతిరహస్యము</u>: ఇది కూచనామాత్యుని పుత్రుడు, 'అష్టభాషా కవితా ప్రవీణ', 'నవఘంటాసురతాణ' అను బిరుదాంచితుడైన ఎల్లయచే రచింపబడిన కామశాస్త్ర గ్రంథం. ఇది పద్యాల్లో రచితమైంది. ఇది అసమగ్ర కాగితపు ప్రతి.

ఈ గ్రంథంలో ఇష్టదేవతా ప్రార్థన, కృతిపతి వంశ వర్ణన, స్త్రీ జాతులు, కళాస్థానాలు, దిన భోగ క్రమాలు, వాత పైత్య శ్లేష్మ ప్రకృతులు,

---

4. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 71937
5. " " " " " నం: 28383
6. " " " " " నం: 28932

షణ్ణవ ద్వాదశాంగుళ భేదాలు, దేశ సాత్మ్యంబులు, ఆలింగన నఖదంతక్షతాది బాహ్య సురతోపచారాల గురించి వివరింపబడింది. దీనిలో ప్రథమాశ్వాసం మాత్రమే లభ్యమవుతున్నది.

ఈ గ్రంథంలోని ఆరంభ వాక్యాలీ విధంగా ఉన్నాయి.

''వ. అభ్యుదయ పరంపరాభి వృద్ధిగా నా యొనర్పంబూనిన కొక్కోకంబను రతి రహస్య కళా శాస్త్రంబునకు గథా సూత్రం బెట్టిదనిన.

క. శ్రీ మైన్య దత్త కౌతుక
భావిత కొక్కోక సత్ప్రబంధని గుంభ
ప్రావీణ్యాధిప కల్పక
కా వాక్యము లెట గు లెట గులరయ గ వలయు.

8. <u>రతి రహస్యం</u> : ఇది రాంషా మరియు శిరీషలు తెలుగులో రాసిన కామశాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథంలో జాతి భేదాలు, స్త్రీ పురుష వయో భేదాలు, శరీర తత్వాలు, స్వభావాలు, వివాహం, భార్య ధర్మాలు, భర్త ధర్మాలు, కామ స్వభావం, రతి ప్రకరణం, ఆ లింగన విధానాలు, చుంబన విధానాలు, నఖక్షతాలు, దంతక్షతాలు, అభ్యంతర రతి, రతి క్రీడలు మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

9. <u>వాత్స్యాయన కామసూత్రాలు</u> : శ్రీ గోపాల కృష్ణ ఈ గ్రంథ రచయిత. ఇది సంస్కృతంలోని వాత్స్యాయనుని కామసూత్రాలకు అందరికీ అర్థమయే రీతిలో తెలుగులో రాయబడిన అనువాద గ్రంథం.

ఇందులో మానవుడికుండే 64 కళలు, వాటి విలువలు, కామాన్ని ప్రేరేపించేది ప్రేమే, వనితను వశం చేసుకోవటమెలా ? స్త్రీపురుషుల జాతులు - వర్గీకరణ,

---

7. ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు, ఆర్.నం. 320.

8. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 24892

ప్రాంతాల వారీగా పడతుల పరిస్థితి, మంచి కన్య, చెడు కన్య లక్షణాలు, రతి బాగోగులు, వేశ్య వృత్తి, ప్రవృత్తి, కృత్రిమ సాధనాల ప్రయోగం మొదలైన విషయాలు ఇందులో వివరించాడు.

10. శీఘ్ర స్ఖలనం కారణాలు - చికిత్స : ఇది డా॥ పుష్ప (పి.హెచ్.డి) తెలుగులో రాసిన 86 పేజీల గ్రంథం.

ఇందులో, భర్తకు శీఘ్ర స్ఖలనం - భార్యకు ప్రాణ సంకటం, శీఘ్ర స్ఖలనం ఎందుకు జరుగుతుంది, శీఘ్ర స్ఖలనానికి చికిత్స, బ్రహ్మచారులకు భార్యా దూరులకు స్ఖలన నిగ్రహ పద్ధతులు, తొలి రాత్రి విషయాలు, భార్యాభర్తల పొరపాట్లు, పరిష్కారాలు, శీఘ్ర స్ఖలనాలు - మొదలైన విషయాలు వివరించాడు.

11. సెక్స్ సైన్స్ : సెక్స్ ఎడ్యుకేషన్ గురించి తెలిపే గ్రంథం. గ్రంథ రచయిత డా ॥ జి.సమరం. ఇది మొత్తం ఐదు భాగాలుగా విభజించబడింది.

మొదటి భాగం : స్త్రీ,పురుష జననాంగాల విశేషాలు, కన్నెపొర అపోహలు - అగచాట్లు, రతిలో తృప్తి పొందటం ఎలా ? వీర్యం పోతే సెక్సు బలహీనత కలుగుతుందా ? పెళ్ళికి పనికి రాడా ? ఇటువంటి 214 సమస్యలు - సమాధానాలు వివరించబడ్డాయి.

రెండో భాగం : స్వప్న స్ఖలనాలు నరాల బలహీనత వల్లనా ? శీఘ్ర స్ఖలనాన్ని నిరోధించటమెలా ? అంగ పరిమాణం చిన్నదిగా ఉంటే స్త్రీకి సుఖం కలగదా ? హస్త ప్రయోగం హానికరమా ? నపుంసకత్వానికి చికిత్స ఏంటి ? సుఖ వ్యాధులకు మందులు ఏంటి ? ఇటువంటి 185 సమస్యలకు పరిష్కారం చూపబడింది.

మూడో భాగం : బహిష్టులో కడుపునొప్పి వస్తే ఎలా ? తెల్లబట్ట ఉంటే సంతానం కలగదా ? ఒక్కసారికే గర్భం వస్తుందా ? వేవిళ్ళ బాధ లేకుండా చేసుకోవటం ఎలా ? గర్భస్రావ పద్ధతులు ఏంటి ? కాన్పు తర్వాత సంయోగం ఎంతకాలానికి . ఇటువంటి 194 సమస్యలకు సమాధానం ఇచ్చాడు.

---

9. ముద్రణ: జనవరి 1993, నాగార్జున పబ్లికేషన్స్, విజయవాడ - 2.
10. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి.నం: 12047

నాల్గో భాగం : వశీకరణానికి పెట్టుడు మందులున్నాయా ? మానభంగం జరిగిందని ఋజువేమిటి ? భార్య కంటే భర్త వయసు ఎక్కువ ఉండాలా ? సెక్సులో విపరీత ధోరణులు ఎలా ఉంటాయి ? ఆడవారికి కోరికలు మేలుకోవటం ఎలా ? ఇటువంటి 173 సమస్యలకు సమాధానం చెప్పాడు.

ఐదో భాగం : జడత్వం ఉన్న భార్యతో సంసారం ఎలా ? ప్రౌఢ స్త్రీ అలంకరణలో అంతరార్థం ఏమిటి ? మానసిక వ్యభిచారం అనర్థదాయకమా ? అతి సెక్సు - తక్కువ సెక్సుతో దంపతుల మధ్య వచ్చే గొడవలు ఎలా ఉంటాయి ? ఇటువంటి 173 సమస్యలకు సమాధానాలు వివరంగా చెప్పాడు.

---

11. ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, హైదరాబాదు, ఎసిసి. నం: 12047.

పదవ అధ్యాయం

# రత్నశాస్త్రం

<u>రత్నశాస్త్రం</u> :

సముద్ర గర్భంలో ఉన్న అలెచిప్పల్లో లభ్యమౌతున్న అమూల్యమైన పదార్థమే ''రత్నం''. ఈ రత్నాలు పుట్టుకను గురించి, వాటిని శుద్ధిచేసే విధానాన్ని గురించి, వాటితో గ్రహాలకున్న సంబంధాన్ని గురించి తెలిపే శాస్త్రమే ''రత్నశాస్త్రం'' అంటారు. ఈ రత్నాలను మానవులు వివిధ ఆభరణాలలో అమర్చుకుంటారు. వీటిలో తొమ్మిది రకాలు ఉన్నాయి. వీటిని నవరత్నాలని అంటారు. అవే కెంపు, పగడం, గోమేధికం మొ॥ వీటికి సమాజంలో బాగా విలువ ఉంది. ఈ రత్నాలకు సంబంధించి వ్యాసకర్తకు లభించిన కొన్ని గ్రంథాలు కింద పొందుపరచటం జరిగింది.

1. రత్నశాస్త్రము : దీని రచయిత పేరు, వివరాలు తెలియవు. తాళపత్ర ప్రతి ఉంది. ఇది సమగ్ర ప్రతి పద్యరచన.

ఇందులో నవరత్నాల స్వరూప స్వభావాలు, లక్షణాలు వివరించటం జరిగింది. ఇందులోని పద్యాలు కొన్ని గమనించండి.

'' ఆ॥ వజ్ర మౌక్తిక ప్రవారంబు ఫలభేద, జాతులున్ను మణులు వాని జనన జాతి
వర్ణ గుణాగుణ ప్రకృతి తెర గు పరగు పరతు క్రమముతోడ ?

వ॥ అమ్మణి రాజంబునకు దేజంబులారు తెరంగులగుటం జేసి, పద్మరాగంబును,
సౌగంధికంబును, కురువిందంబును, మాంసగంధియు, నీలగంధియు, కెంపును
నను నామాంతరంబులారుగలవ వి యెయ్యవనిన.

సీ॥ ఉదయార్క బింబసముజ్జ్వల ప్రభకల్గి, కరమొప్పు పద్మరాగంబు మొదల
అసమాన దాడిమకుసుమ మంజరి ఛాయ, గల్గి శోభిల్లు సౌగంధికంబు
సలలిత మత్తకోకిలలో చనద్యుతి, నలరారు కురువిందమనెడు కెంపు
మండిత నవ మాంసఖండంబుగలి నుండు, మందతేజంబుతో మాంసగంధి

తే॥ నలుపు నెక్కుతనము మీరితమ్మె నెగడెడు, డాలుగలుసదియె నీలగంధి
లాలు లేతకోమలంబుల సంజ్ఞలం, గాలుకెంపుచాల రంగులేక

క॥ అసదృశవికసితలోధ్ర, ప్రసవాశోక ప్రసూన బంధూకలస
త్కు సుమౌఘముల సువర్ణము, లెస గిన కెంపులకు విలువ లేరింగెడి చాలు .

క॥ గోమేధిక మణినిర్మల, గోమూత్రచ్ఛాయ జాల గోమఱ్ఱె మ్మెనం
ప్రేమ ధరింపును సురజయ, ధామంబగు నది విధోక్తత ప్రియ మమరన్.

వ॥ ఈ రత్నాల ఫలము. కెంపు భూదానఫలము, ముత్యము, కన్యాదానఫలము, వజ్రము కోటి యజ్ఞఫలము, పచ్చ రాజవ్రసు, పుష్యరాగంబు గోదాన ఫలము నీలము అన్నదాన ఫలము, గోమేధికము సూర్యప్రీతి, వైడూర్యంబు మితము లేని పుణ్యము, ఈ నవరత్నాలెవ్వరికిం గలవు వారిని నవగ్రహాలున్ను రక్షింతురు.

ఇతి రత్నశాస్త్రం సంపూర్ణమ్ '' అని ఉంది.

2. రత్నశాస్త్రము - క్షీరవకవి
క్రీ.శ. 1410 - 1480

...

---

1. ఆర్. నెం. 806 ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భండాగారము, మద్రాసు
2. తెలుగు సాహిత్య కోశము - ప్రాచీన సాహిత్యము, 1980, తెలుగు అకాడమి, హైదరాబాదు.

పదకొండవ అధ్యాయం

# తుపాకీ శాస్త్రం

తుపాకిశాస్త్రం :-

భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన ప్రారంభం నుండి ఈ తుపాకి ప్రస్తావన మనకు కనిపిస్తుంది. కనుకనే తుపాకి తయారి, ఉపయోగించే విధానం మొదలగు విషయాలు తెలుగువారికి కూడా తెలుసుకోవలసిన అవసరం ఏర్పడింది. దీనికి కారణం ఆంగ్లేయులను భారతదేశం నుండి తరిమి, స్వేచ్ఛగా బ్రతకాలన్న ఆశ కావచ్చు. తుపాకి తయారుచేసే విధానం. దానికి ఉపయోగపడే పరికరాలు, దానికి ఉపయోగించే విధానం మొదలగు అంశాలను తెలియచేసే శాస్త్రమే తుపాకిశాస్త్రం.

1. తుపాకిశాస్త్రం:

ఈ శాస్త్రానికి సంబందించిన గ్రంథం ఒకటిమాత్రమే కనిపిస్తుంది. ఇది 36 పత్రాల సమగ్ర కాగితప్రతి. ఈ గ్రంథకర్త వివరాలు తెలియవు.

ఇందులో తుపాకి పేల్చటానికి ఉపయోగపడే మందులు, తుపాకి తయారి విధానం, ఉపయోగించవలసిన పద్ధతి చెప్పబడింది.

...

---

1. ఆర్.నెం. 517 : ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము, మద్రాసు.

# ఉపసంహారం

## ఉపసంహారం

తెలుగు సాహిత్యంలో కేవలం కావ్యప్రబంధాదులేకాక వివిధ శాస్త్ర గ్రంథాలు కూడ ఎన్నో వెలువడ్డాయి. ఐతే ఈ శాస్త్రగ్రంథాలు సాంకేతికమైన విషయాలను ప్రతిపాదించేవి కనుక ఆయా శాస్త్రాలపై అభినివేశం ఉన్న ఏ కొద్దిమంది మాత్రమే వాటిని అధ్యయనం చేయడం కనిపిస్తుంది. అంతేకాక ప్రాచీనకాలపు శాస్త్రగ్రంథాలు ఛందస్సులో రచింపబడడంవల్లా, వాటిలోని శాస్త్ర పరిభాషను, పారిభాషిక పదాలను అర్థం చేసుకోలేక పోవడం వల్లా ఇతర కారణాలవల్లా అవి క్రమక్రమంగా మూలపడి పోతున్నాయి. ఇపుడు వాటిలో కొన్నింటిని ఉనికియే తెలియరాని దుస్థితి కూడా ఏర్పడింది. ఈకాలంలో ఆయాశాస్త్రాలు పాశ్చాత్య భాషలలో, పాశ్చాత్యశాస్త్ర సంప్రదాయానుగుణంగా రచింపబడి, అధ్యయనాదుల్లో ప్రచురంగా ఉండడంవల్ల ప్రాచీన శాస్త్ర పరిభాషలను గుర్తింప లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. కాని తెలుగులో ఎంత శాస్త్ర వాఙ్మయం వెలసిల్లింది? శాస్త్రవాఙ్మయ రచనలో తెలుగువాళ్ళ పాత్ర ఎంతటిది? అని స్థూలంగానైనా తెలుసుకోవడం అవసరం. ఈ దృష్టితోనే ''తెలుగులో శాస్త్ర వాఙ్మయం'' అన్న ఈ విషయాన్ని పరిశోధనకు గ్రహించడం జరిగింది. ఈ సిద్ధాంతగ్రంథం 11 (పదకొండు) అధ్యాయాలుగా విభజింపబడింది.

మొదటి అధ్యాయం ఆయుర్వేదశాస్త్రానికి సంబంధించినది. ఇందులో శిశువైద్యం, స్త్రీవైద్యం, నేత్రవైద్యం, నాడీవైద్యం, వ్రణవైద్యం, సుఖరోగవైద్యం, లేహ్యాలు, భస్మాలు, రసాలు మొదలైన వాటి తయారీ - శుద్ధిచేసే విధానం, మూలికా గుణాలను తెలిపేశాస్త్రం, కూరగాయ గుణాలను తెలిపే శాస్త్రం, పక్షివైద్యం, పశువైద్యం, విషవైద్యం, యంత్రవైద్యం, శస్త్రచికిత్స, నిఘంటువులు, సాధారణవైద్యం అని ఉపభాగాలు చేసి వాటికి సంబంధించిన గ్రంథాలను పేర్కొని వాటి వివరాలను వివరించడం జరిగింది.

రెండవ అధ్యాయం జ్యోతిషశాస్త్రానికి సంబంధించినది. జాతకుని జన్మ నక్షత్రాన్నిబట్టి జాతకం చెప్పటం, హస్తసాముద్రికం, ప్రశ్నశాస్త్రం, జాతకుని ప్రశ్నకు గవ్వలు - పాచికల సహాయంతో జాతకంచెప్పటం, పక్షిశాస్త్రం, నాడీశాస్త్రం, పుట్టుమచ్చల శాస్త్రం , స్వప్నశాస్త్రం, శకునశాస్త్రం, బల్లిశాస్త్రం, రెట్టమతశాస్త్రం గురించి వివరిస్తూ, ఆయా శాస్త్రాలకు సంబంధించిన గ్రంథాలలోని విషయాలు వివరించడం జరిగింది.

మూడవ అధ్యాయం గణితశాస్త్ర సాహిత్యానికి సంబంధించినది. ప్రాచీనమైన పావులూరి మల్లన గణితశాస్త్రం మొదలైన గణితశాస్త్ర గ్రంథాలను గూర్చి ఇందులో వివరించడం జరిగింది.

నాలుగవ అధ్యాయం వాస్తుశాస్త్రానికి సంబంధించినది. ఇందులో వాస్తు శాస్త్రానికి సంబంధించిన ప్రాచీన, అర్వాచీన గ్రంథాలను గుర్తించి వాటిలోని విషయాలను పేర్కొనడం జరిగింది.

అయిదవ అధ్యాయం సంగీతశాస్త్రానికి సంబంధించినది. ఇందులో సంగీత నిరూపణం, ఆవిర్భావం, సంగీత విభాగం, చరిత్ర, ఈ వివరాలు తెలియజేస్తూ, ఆశాస్త్రానికి చెందిన సంగీత రత్నాకరాద్యనువాద గ్రంథాలతోపాటు ఇతర సంగీతగ్రంథాల వివరాలు ఇవ్వబడ్డాయి.

ఆరవ అధ్యాయం నాట్యశాస్త్రానికి సంబంధించింది. ఇందులో శాస్త్ర ఆవిర్భావం, మొదలైన అంశాలు పేర్కొని తెలుగులో వచ్చిన నాట్యశాస్త్ర గ్రంథాలు వివరించటం జరిగింది.

ఏడవ అధ్యాయం యోగశాస్త్రానికి, ఎనిమిదవ అధ్యాయంలో ఖగోళశాస్త్రానికి, తొమ్మిదవ అధ్యాయంలో కామశాస్త్రానికి, పదవ అధ్యాయంలో రత్నశాస్త్రానికి, పదకొండవ అధ్యాయంలో తుపాకిశాస్త్రానికి సంబంధించిన గ్రంథాల వివరాలు పేర్కొబడ్డాయి.

వివిధ శాస్త్రాలకు సంబంధించిన మరికొన్ని తాళపత్రగ్రంథాలు, ముద్రిత గ్రంథాల వివరాలను అనుబంధంలో పేర్కొనడం జరిగింది.

...

# అనుబంధం

# ఆయుర్వేదం

# నుడిజాడలు: పొడి గుర్తులు

పేరు గుర్తులు

1. ఆం. ప్ర. కేం. గ్రం: ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయం, అఫ్జల్‌గంజ్, హైదరాబాదు.
2. తె. వి. వి. గ్రం: తెలుగు విశ్వవిద్యాలయ (కేంద్ర గ్రంథాలయం) విద్యానగర్, హైదరాబాదు-500 007.
3. ప్రా. లి. పు. భాం: ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం, అబిడ్స్, హైదరాబాదు.
4. ప్రా. లి. పు. భాం: ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం, మద్రాసు విశ్వ విద్యాలయం, మద్రాసు

.........

5. ఆం. ప్ర. ఆ. లి. ఇం. ట్రస్ట్: ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేదిక్ లిటరేచర్ ఇంప్రూవ్ మెంట్ ట్రస్ట్, హైదరాబాదు.

| క్ర.సం. | గ్రంథం పేరు / ముద్రిత సంవత్సరం / ముద్రించిన వారు / భద్రపరిచిన వారు. | గ్రంథకర్త |
| --- | --- | --- |
| 1. | ఆశ్విన్, 1940, ఏసిసి.నం. 19276, కాల్.నం. 615.532. తె.వి.వి.గ్రం., హైదరాబాదు. | శ్రీ. జి.వి.యస్. చారి. |
| 2. | అశ్వశాస్త్రము, ఆర్.నం. 2401, ప్రా.ప్రా.లి.పు.భం., మద్రాసు. (తాళపత్ర గ్రంథం) | వివరాలు దొరకలేదు. |
| 3. | అశ్వ పరీక్ష, అర్.నం. 2402, ప్రా.ప్రా.లి.పు.భం., మద్రాసు. | వివరాలు దొరకలేదు. |
| 4. | అనుభవ వైద్యం, 1949, యస్.పి.గోపాల్ అండ్ కంపెనీ, మద్రాసు. | శ్రీమాన్ దిగంబర నాథ సిద్ధులు |
| 5. | అనుభవ వైద్యము (ఔషధయోగాలు), 1951, ప్రా.ప్రా.లి.పు.భం., మద్రాసు. | ములుగు విశ్వేశ్వరశాస్త్రి |
| 6. | అనుపాన మంజరి, 1954, వావిళ్ల రామస్వామి అండ్ సన్స్, మద్రాసు. | శ్రీ.పి.యస్.రావ్. |

| 1. | 2. | 3. |
| --- | --- | --- |
| 7. | అనుపాన మంజరి, 1957,<br>కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్స్,<br>సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి. | ధవళేశ్వరపు సోమలింగాచార్యులు |
| 8. | అశ్వ చికిత్సా యోగములు,<br>ఆర్.నం. 2400, ప్ర.ప్రా.లి.పు.భాం.<br>మద్రాసు. (తాళపత్ర గ్రంథం) | వివరాలు దొరకలేదు. |
| 9. | ఆయుర్వేదౌషధ రత్నాకరము, 1954,<br>హిందీ ప్రచార ముద్రాక్షరశాల<br>చెన్నపురి. | డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి |
| 10. | అష్టాంగ హృదయము, 1950,<br>వావిళ్ల రామస్వామి అండ్ సన్స్,<br>మద్రాసు. | వివరాలు దొరకలేదు. |
| 11. | ఆయుర్వేద విజ్ఞాన గ్రంథం, 1965,<br>శ్రీనివాస ప్రింటర్స్, 2-2-1100/1 బి.,<br>న్యూ నల్ల కుంట, హైదరాబాదు. | డా॥ మల్ల వీరభద్రశాస్త్రి. |
| 12. | ఆంధ్రభైషజ్య రత్నావళి, 1954,<br>సుజన రంజని ముద్రాశాల,<br>రాజమహేంద్రవరము. | శ్రీపాద కృష్ణమూర్తి. |
| 13. | ఆయుర్వేద చికిత్స, 1986,<br>ఏసిసి.నం. 25021, తె.వి.వి.గ్రం.,<br>హైదరాబాదు. | డా॥ చిన్మయ. |

| 1. | 2. | 3. |
| --- | --- | --- |
| 14. | ఆయుర్వేదము - ఆధునిక శాస్త్రీయ వికాసము, 1959, ఏసిసి.నం.25021, తె.వి.వి.గ్రం., హైదరాబాదు. | డా॥ ఆర్య సోమయాజులు. సుబ్బారావు |
| 15. | ఆయుర్వేద శిక్ష జ్వరములు, 1958, ఏసిసి.నం. 19365, తె.వి.వి.గ్రం., హైదరాబాదు. | శ్రీ ఆచంట లక్ష్మీపతి |
| 16. | ఆయుర్వేద యోగసింధు, 1974, ఏసిసి.నం. 9392, తె.వి.వి.గ్రం., హైదరాబాదు. | శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య |
| 17. | ఆయుర్వేద ఇతిహాసము - ఆయుర్వేద పరిచయము, 1987, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదిక్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్, హైదరాబాదు. | డా॥కె.వి.శర్మ. |
| 18. | ఆయుర్వేద వైద్యశాస్త్రము, ఏసిసి.నం. 658, కాల్.నం. బి.7-3, ప్రా.లి.పు.భం., హైదరాబాదు. (తాళపత్ర గ్రంథం) | శ్రీ వల్లభాచార్య |
| 19. | ఔషధ ప్రయోగములు, ఆర్.నం. 2417, ప్రా.లి.పు.భం., మద్రాసు. | వివరాలు దొరకలేదు. |

| 1. | 2. | 3. |
|---|---|---|
| 20. | ఔషధయోగములు, ఆర్.నం. 2407, ప్ర.ప్రా.లి.పు.భం., మద్రాసు. (తాళపత్ర గ్రంథం) | వివరాలు దొరకలేదు. |
| 21. | ఔషధయోగములు, ఆర్.నం. 2417, ప్ర.ప్రా.లి.పు.భం. మద్రాసు. (తాళపత్ర గ్రంథం) | శ్రీ అనంతనామాత్యుని కుమారుడు శ్రీకృష్ణయ్య. |
